సాధన గ్రంథ మండలి 100.


అథర్వశీర్షగత

# శ్రీ లక్ష్మీ హృదయము

[ఆంధ్ర వివరణ సహితము]

శ్రీరంగమ్మ్యుటాని
విద్యాశంకర
శ్రీ శ్రీరామానందనాథుఁడు
రేజశ్వర సత్యనారాయణశర్మ
శ్రీకాకుళము.

ప్రోత్సాహ ప్రదాత్రి :
కీ. శే. శ్రీ కాకాని గంగరాజుగారి సతి
శ్రీ సూర్యకాంతమ్మగారు
గంగలూరు. (పశ్చిమగోదావరి జిల్లా)




ప్రకాశకులు :
సాధన గ్రంథ మండలి, తెనాలి.



[వెల రూ. 3-00

* *
*

తొలిముద్రణ :
[illegible] విజయదశమి.



పాండురంగా ప్రెస్
తెనాలి.

# పీఠిక

శ్రీ పోలూరి సుబ్రహ్మణ్యశాస్త్రి
M. A , M. Litt., Ph. D ,
Head of the Dept. of English, Nagapur University,
NAGAPUR.

పరాశక్తి అనుభవైకగమ్య, భక్తిసులభ, నానావిధ, అనేకనామములతో విలసిల్లు మాతృస్వరూపిణిని యంత్రరూపమున మంత్రరూపమున పెద్దలు నిరూపించియున్నారు. అనాది కాలమునుండి సాధకులు జ్ఞానమార్గమున, భక్తిమార్గమున, యోగమార్గమున అన్వేషణలు సలిపి కృతార్థులైనారు. ఈ సాధన అనబడు నిదిధ్యాసనకు శ్రవణ మననములు పూర్వాంగములు. ఈ రెంటిని సేవించు యత్నమునకు బయల్వెడలినవి స్తోత్రములు. ఇట్టి స్తోత్రములలో ఉత్తమమైనవి సాధనాంగములైన హృదయములు. దేవతాహృదయమును చక్కగా అనుసంధానము చేసికొనినచో సాధకునకు సరియైన లక్ష్యము కుదురును. హృదయమనగనే దేవతను అంతర్యామి రూపమున, అవ్యక్త రూపమున భావన చేయవలసియున్నది. ఇట్టి హృదయములలో శ్రేష్ఠమైనది "శ్రీ లక్ష్మీహృదయము."

శ్రీ అనగా శ్రీదేవి. శ్రీదేవిని ఉద్దేశించి వచ్చినది శ్రీవిద్య. ఆ విద్యకు ప్రతీక శ్రీచక్రము. మాతృకకు తత్ప్రతీకకు అభేదమును చెప్పు శ్రీచక్రమున ప్రతిష్ఠితమైన శ్రీదేవిని శ్రీచక్రరాజనిలయగా కూడ భావించుట కలదు. గనుకనే దేవతకు తత్సాధకునకు తాదాత్మ్యమును సాధించుట

ఈ హృదయముల తాత్పర్యము. కావుననే దేవతను పరమ శివమయి, సకలజనని, సనాతని, అంతర్యామి అని పిలుచుటయే గాక — "తన్నాస్తి యత్ తద్వ్యతిరిక్తవస్తు" అనినారు. ఆమెకంటె భిన్నమైనదేమియు లేదు. దుర్గాసప్తశతిలో చెప్పిన రూపముల నన్నిటిని లక్ష్మీరూపమున ఈ హృదయములో ప్రస్తుతించిరి.

ఈ శ్రీలక్ష్మీహృదయమును హృదయంగమమైన అనువాద, వివరణములతో మనకొసగిన శ్రీ శ్రీయానందనాథాపర నామధేయులగు బ్రహ్మశ్రీ ఈశ్వర సత్యనారాయణశర్మగారు సాధన గ్రంథ మండలికి గాని, సాధకలోకమునకు గాని అపరిచితులు గారు. ఈశ్వరవారు ఈశ్వరానుభూతిని పలుగ్రంథములలో వివరించి యున్నారు. కాని ఈ గ్రంథము వారికృషిలో సర్వాగ్రగమువంటిది. వారింతకుముందు రచించిన గ్రంథములలోని సారము నిచట ప్రస్తుతించుచు, వివరముల నాయా రచనలలో చెప్పినట్లు వ్రాయుచు ఈవివరణమును తమ ప్రధాన సిద్ధాంత ప్రతిపాదకముగా నిచ్చియున్నారు. అందుచే నీ గ్రంథము సులభముగా అవగతము కాజాలదు. కాని ఈశ్వర వారి రచనలలో ప్రత్యేకత ఉన్నది. చెప్పదలచినదానిని వారెంత సూత్రప్రాయముగా ఉచ్చరించినను, అది సర్వజనులకు తేలికగా బోధపడగలదు. వారిశైలి అట్టిది. అట్టిచో శ్రీ సత్యనారాయణశర్మగారు శ్రీయానందసార్థకనామముతో లక్ష్మీహృదయమును సమగ్రముగా వివరించ సమర్థులు. ఆంధ్రులు ధన్యులు.

నారాయణస్య హృదయే భవతీ యథాస్తే ।
నారాయణోఽపి తవ హృత్కమలే యథాస్తే ॥

అని ఒక శ్లోకముకూడా ఇందే ఉన్నదిగదా!

తమ విశిష్టవైదుష్యము నాధారముగా చేసికొని లక్ష్మీ హృదయమును మనకు కరతలామలకమువలె ఇచ్చిన శ్రీ ఈశ్వరవారికి మన మీయగల్గినది కేవలము భక్త్యంజలియే. ఇట్టి మహత్తర గ్రంథముల నాంధ్రులకిచ్చి, ఆధ్యాత్మిక వికాసమునకు గట్టిపునాదులను ఇంకనువేసి, దానిపై రమ్యమైన ధర్మసౌధమును శ్రీ ఈశ్వరవారు నిర్మింపవలెననే ప్రార్థనయే సమంజసమని ఈ గ్రంథము చాటుచున్నది.

నాగపురము
19-9-67

ఇట్లు
పోడుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి

—।—

# శ్రీలక్ష్మీ హృదయతంత్రప్రరోచన

ఈ లక్ష్మీహృదయ తంత్రమునకు తాత్పర్యవ్యాఖ్యా విశేషములు వ్రాసినవారు శ్రీకాకుళ వాస్తవ్యులు శ్రీ శ్రీయానందనాథ దీక్షానామధేయులు శ్రీ ఈశ్వర సత్యనారాయణ శర్మ మహాశయులు.

విశ్రుతసాధకశ్రేష్ఠులు పండితులు కవులు భిషగ్వరులు నగు వీరిని తెలుపుట యన జ్యోతిషాంపతిని కరజ్యోతితో చూపుటయే.

కవితారూపమును ధరించిన హరికథలు వైద్యగ్రంథములు పెక్కు వ్రాసినప్పటికిని వీరి రచనములు వచనములు గాని, కైతలుగాని తల్లిపై ముచ్చటలే యధికము.

జాగతికములగు సమస్తపదార్థములయందును అలౌకికములగు సల్లభావములందును వీరికి నిరంతరమును తల్లిరూపే కనుపట్టుచున్నందున ఎట్టి గ్రంథమునందును మంత్రతంత్రాదికములకును మాతృవ్యాఖ్యానమే వీరికి గోచరించుచుండును. అందులో దేవీసంబంధములగు గ్రంథములందు వీరి వ్యాఖ్య అపారముగ సారగర్భితముగ సాగుచుండును.

శ్రీలక్ష్మీహృదయము అల్పశబ్దపరిచయము మున్నవారికిని సులువుగ అర్థమగు రచన.

అట్లయ్యు వీరి విశేషతాత్పర్యములు చదువుచున్నచో అట్టి మన అభిప్రాయములు అనాలోచితములుగా తోచకట్టును. ఉదాహరణమున కొక్కటి తెల్పుచున్నాను.

శ్లో॥ శ్రీధరే శ్రీమహాభూతే త్వదంతస్థం మహానిధిం,
శీఘ్రముద్ధృత్య పురతః ప్రదర్శయ సమర్పయ.

వసుంధరే శ్రీవసుధే వసుదోగ్ధ్రి కృపామయి,
త్వత్కుక్షిగత సర్వస్వం శీఘ్రం మే సంప్రదర్శయ.

విష్ణుప్రియే రత్నగర్భే సమస్తఫలదే శివే,
త్వద్గర్భగత హేమాదీన్ ప్రదర్శయ ప్రదర్శయ.

ఈ శ్లోకములలో సంబోధనలుతప్ప నీ గర్భస్థములగు మహానిధులను నాకు జూపుమనునదియే మూడుశ్లోకము లందును పౌనఃపున్యముగ నొక్కే భావము మనకు తోచును. మరి వీని విశేషవివరణము శీలకించినచో మన అభిప్రాయ మెంత యథాజాతమో విదితమగును.

ముప్పదియెనిమిదవ శ్లోకములోని "మహానిధి" అను దానికి శంఖాదిక నవనిధులను ధరియించి యున్నదానవే కాదు, సకలసంపదలను ధరియించియున్నావు, కావున జ్ఞానానందమయి వనియు, ముప్పదితొమ్మిదవ శ్లోకమున "త్వత్ కుక్షిగత సర్వస్వం" అని ప్రచ్ఛన్నముగా నీయందున్న ధనము లన్నియు ఇష్టవస్తువు లన్నియు నాకొసంగుమనియు, నలుబదవ శ్లోకమున "త్వద్గర్భగత హేమాదీన్" అని యున్నచోట హేమాదిరత్నములు విద్యలు మొదలగునవి నీగర్భమున నున్నందున రత్నగర్భవైతివి — మొదలగు విశేషములు తెల్పి యున్నారు. ఈ యుదాహరణములవలన వీరి వివరణ మెంతటి సారగర్భితమో మనకు తెలియగలదు.

వీరు పెక్కేండ్లు ఉపాధ్యాయపదవి యందుండుటచే బాలావబోధమునకై యలవడిన పునరుక్తులు వీరి రచనములో అధికముగ గన్పట్టుచుండును. అట్టివి శ్రీశబ్దవ్యుత్పత్తి మొదలగు వానియందు మనకు గాన్పట్టును.

స్పష్టావబోధనకై పునః పునర్విచారణ అవసరమనియే నాఅభిప్రాయము.

ఇక వీరి రచనలలో ఎన్నో గ్రంథములనుండి ఉదాహృతులు కోకొల్లలుగా నిచ్చుచుందురు. శ్రీ శంకరుల శారీరక మీమాంసనుండియు, భగవద్గీతనుండియు, ఉపనిషత్తుల నుండియు, వేదములనుండియు అట్టి యుదాహరణము లెక్కలేనన్ని దొరలుచుండును.

ఇట్టి మహనీయుని గ్రంథమున నల్పప్రజ్ఞుడ నగు నాయట్టివాడు పీఠికారూపప్రరోచన వ్రాయుట సాహసమే. అయినను శ్రీగురుదేవుల యభిప్రాయానుసారము నా యెఱిగినంత తెల్పికొన్నాడను. పాఠకపండితులు నాసాహసమును మన్నింతురుగాక యని ప్రార్థన.

ప్లవంగ-భాద్రపద శుద్ధ ౧౦
మ త్త కా ద
13—9—1967

ఇట్లు
గురుదేవ శిష్యుడు
ఆకిలి శ్రీరామశర్మ



"పద్మినీ ప్రియాం శరణ మహం ప్రపద్యే"

ఓం ఈం శ్రీమాత్రే నమః

సాధకపాఠకులకు

# నావి రెండు మాటలు

గాయత్రి మొదలు సర్వమంత్రాత్మక దేవతలకు హృదయాది (హృదయము, మూలము, కవచము, మాల, స్తుతి, నామావళి) షడంగములు సుప్రసిద్ధముగా ఋష్యాదితములు, విధిగా నాచరింపఁబడుచున్నవి. అందు హృదయము మొదటిది. హృదయమనఁగా నుపాస్యదేవతపేరఁ బఱఁగు సర్వాకారగా భాత శ్రీగురుని పారమ్య మహిమాది వర్ణనరూపతత్త్వముఁ బ్రకాశింపఁజేయు గ్రంథము. దీనితోడి సమగ్రపరిచయము లేని సాధకుఁడు ఉపాసక నామాపన్నుఁడు. కావున సంగములలోఁ బ్రధానాంగమైన హృదయమునే మననము సేయనివాఁడు అఖండచైతన్యమయవస్తుతత్త్వము నెఱుఁగఁజాలఁడు. ఆత్మవస్తువునుగూర్చి పలుకఁ జెప్పఁ జాలఁడు. తాదాత్మ్యముతో నుపాసింపఁ జాలఁడు. ఉపాసనముకొఱకే యుపాసనముఁ జేయుచు మిథ్యాసంతుష్టితోనే కనులు మూసికొనును. కనుకనే హృదయాంగమును దొలుతఁ జెప్పిరి.

శ్రీమాత నాచేత వ్రాయించిన పుస్తకములతో నాంధ్రసాధకలోకమునకుఁ గొంత పరిచయముండి యుండును. వానియెడఁ దద్విద్యాసంపన్నులైనవారిలోఁ గొందఱు తమ తమ యభిప్రాయములను వెల్లడించిరి. పలువురు కనియుందురు.

ఈ మన శరీరయంత్రములు శ్రీమాత తనసంకల్పములను నెరవేర్చుకొనఁ బన్నుకొన్నవె. జనికాల గ్రహస్థితి చారాదులను బట్టి యాయా యంత్రముల యాయుఃపరిమితి అనఁగా విశ్వాయురూపమునను, సర్వాయురాకారమునను ప్రసిద్ధమైన శ్రీమాత యంత్రమందు నిర్ణయించిన కాలమే సమర్థదైవజ్ఞులచే నిర్ణయింపఁబడుచుండును. అయినను ఆత్మ స్వతంత్ర. చేయను చేయకుండను, చేసినది మార్చనుంగలది. ఆత్మార్పణశీలుఁడైన సాధకపుత్రుని మొరఁ జూచి యానిర్వర్తింత్ర్యశక్తిని వినియోగించి యాయువును పెంచి, కర్మఫలంబులను గుదించి, జన్మముల సంఖ్య తగ్గించి, పూర్ణకరుణ కలిగినప్పుడు ఈతనువుతోనే సమాప్తముఁ జేయును. "అమ్మతో ముచ్చటలు" అను నాపుస్తకమునందు "కరుణను నాగ్రజన్మముల కర్మఫలమ్ములు నేఁడె కుడ్చి నాదొసఁగి సమకొందు నిన్ను" అను పద్యమును వ్రాసినది. దైవజ్ఞులెల్లరు నీ సాధకుని వయస్సు డెబ్బదిరెండుకంటె పెరుగ నేరాఁడను గానని చెప్పుచు వచ్చిరి. కాని యిప్పుడు ఎనుబదిరెండు సంవత్సరములు.

దృష్టి బొత్తిగా మందగించిపోయినది. సర్వమునకుఁ పరాధీనమె. కాని శ్రీసాధు లతీఫులు తెలుపుచుగా నన్ను గ్రహించుచునె యున్నారు. కాని తనసంకల్పము లింకెన్నియో నెరవేర్చుకొనఁ దలఁచిన యాయురూపిణి యమ్మ యాయుర్వేదమును గూర్చిన(ఆత్మానుభవజ్ఞానమును గూర్చిన) చినచిన్న పుస్తకములను వెలువరింప నీయంత్రమును విడువక, చక్రములరిగిపోయినను, గీర్పు సడలిపోయినను, వాడుకొనుచునే యున్నది.

ఈ లక్ష్మీ హృదయ వివరణము పేరి రచనము కేవల బాలకోపయోగి. మంత్రాధికారి సాధకుల నెంతయు తరియింపఁగలది. నాకైనను చిన్ననాఁడు సంధ్యావందన కర్మమందలి యుపాస్య దేవతయైన సంధ్యానామక గాయత్రిని "ఆయాతు వరదా దేవి అక్షరం బ్రహ్మసమ్మితమ్" యనుమాటతో దేవిని పిలిచి "బ్రాహ్మణేభ్యో హ్యనుజ్ఞాతా గచ్ఛదేవి యథా సుఖమ్" యనుమాటతో సంతసముగ విసర్జనకర్మమును చక్కఁగా సాగింప నేర్చినవాడైనప్పుడె రవ్వంత తెలివి నొందఁగలను. గాయత్రీ నామక కుండలినీ పరాశక్తిని ఎక్కడనుండి ఎక్కడకుఁ దెచ్చుటో తెలిసికొని మఱల నక్కడనే యుత్సర్జనముఁ జేయ నేర్చు లేనప్పుడును, అది బాలసర్పాకృతియును, జపముకొఱకే జపమగును. "షడ్విన్యాసం ప్రతిపద్యేత గాయత్రీం బ్రహ్మణా సహ,(సోఽహం) సాహమస్మీత్యుపాసీత విధినా యేన కేనచిత్" "మధ్యేఽర్క మనుస్మరన్" మున్నగు శ్రీశంకరభగవత్పాదాచార్యుల యుపదేశముల కలవాటుపడి "శ్రీయమాహాహయామి" యనుచు గాయత్రీనామక శ్రీదేవి నుపాసించు ధన్యత నొందినవారి కింతటి విషయము నిజముగా బాలకోపయోగియె.

ఇందలి శ్లోకరూపమంత్రములకు నోపినంతగా సామాన్య శాస్త్రార్థముతోఁబాటు యోగార్థము వివరింపఁబడినది. నా వలన మంత్రదీక్షఁ గైకొన్న శిష్యులకెల్లరకు మంత్రార్థమును, ధ్యానశ్లోకపరమార్థమును సుషుమ్నాపథమందలి మూలాధారాది శక్తికేంద్రములందు మంత్రన్యాసవిధిని దెలిసినంతగా శిక్షించుటయు నంతతో విడువక హృదయాది నామావళ్యంతమగు షడంగముల యర్థములను దెలియఁజెప్పుటయు నాకు

దప్పనిపని. శ్రీమంత్రగ్రాహులకు హృదయంగమముగా నభవ్యశీర్షోక్తమయిన యీ లక్ష్మీహృదయమునే యిచ్చుచుంటిని. కనుక దీని తాంత్రవ్యాఖ్య, యోగికార్థములతోఁ గలిపి సంగ్రహముగా వివరించి ప్రకటించుట, నావారికేగాక, శ్రీదేవ్యుపాసకులైన తదితరులకును ఇంచుకంత రంజకము కాకపోదని సాహసించి యీ గ్రంథము నవతరింపఁజేసితిని.

ఉ॥ వ్రాయుట నామవంతు, అది భక్తవరుల్ గని మెచ్చ నచ్చులో
వేయఁగఁజాలు పుణ్య మెవనివెంట నిల్చుట నీమవంతుగా
నేయులవారుఁ జేసితివి కేటికిఁ జింతలు ! అమ్మ మెప్పు న
చ్చెయికిఁ జేయి యంటగు నె భక్తసురద్రుమ! దేవి! భార్గవీ!

అను నాయనుభవము వ్యర్థముకాకుండఁ జేసినది శ్రీదేవి.

శ్రీకాకుళం జిల్లా ఇ. ఇ; పి. షబ్బ్యా. డి; శ్రీయుత చి॥ సత్తిరాజు విశ్వనాథం పంతులను, శ్రీమాత నన్ను నిమిత్తముగాఁ జేసి శ్రీవిద్యాదీక్షతో ననుగ్రహించినది. శ్రీవారు ఈ లక్ష్మీహృదయాంధ్రవ్యాఖ్యను విని సంతసించి, దీని ముద్రణ వ్యయాది భారము మాది యని చెప్పి మన్నించిరి. తనకుం బూర్వజమైన సోదరీవర్గములో ద్వితీయమైన శ్రీ కామాని సూర్యకాంతమ్మగారు (శ్రీ॥ వే॥ గంగరాజుగారి భార్య) దీని ముద్రణావ్యయభారము తనపై వేసికొన్నట్లు తెలిపి యానంద పెట్టిరి. కనుక వారల నాశీర్వదించుట దగియుండెనగు నాపని కదా ! పండిత సాధక మహాశయులారా ! నా దీవన హారముతో హారముఁగలిపి యుష్మాల్యాశీర్వాద సుధాసేచనముతో వారిని దనుపుదురుగాతమని యర్థించుచున్నాను.



కీ. శే. కాకాని గంగరాజుగారు
జంగారెడ్డిగూడెం. పశ్చిమగోదావరి జిల్లా.



శ్రీ గంగరాజుగారి ధర్మపత్ని
శ్రీ సూర్యకాంతమ్మగారు

-: ప్రశంసాశీస్సులు :-

కం. సిరి కిరవై వెలసిన భా
సుర కాకానికులసంజ్ఞ శోభిలు కంజా
కరవరము సూర్యకాంతా
కర సద్గుణమహిమ క్రమ్మ క్రాలుతఁ జిరమున్.

గీ. విమలసత్కీర్తి తనువును వీడి స్వర్గ
గతి వరించిన విప్రుఁడౌ గంగరాజు
కాంత, పేరిట శ్రీసూర్యకాంత శివుని
ప్రేరణమ్మున వచ్చునఁ బెట్టె దీని.

సీ. స్త్రీరమై జనించియు స్త్రీశబ్దపరమార్థ
మెఱుఁగని కొలఁ దొలగించుకొనగ
శ్రీ తనంతట వచ్చి చేరిన; దాని త
త్త్వమ్మెఱుంగని తప్పుఁ బాచికొనగ
శ్రీభామలాంధ్రధనియుడి సూక్తులోఁగల
పరమార్థమును బట్టబయలు చేసికొనగ
శ్రీ శ్రీ పతిత్వమ్ము నెనసెను బూనుపో
త్తముఁడను బాని సత్యమ్మెఱుఁగగ

గీ. వృత్తిపుట్టిగ నన్నింట వృత్తి యాచుఁ
దనదు శ్రీదేవి "లక్ష్మీహృదయవివరణ"
మనెడి కృతిఁ జూచి తత్ప్రకాశసభరమ్ముఁ
బూనుమని ప్రోత్సహించె నీ పుణ్యవతిని.

గీ. సోదరీకులవృద్ధికై సుగుణి పుత్రి
నప్పనము గొప్ప కాదు; మాయుప్పమనసు
శ్రీజననిపాదముల వైపె త్రిప్పిన నను
సోదరుని విశ్వనాథుని బోధన మిది.

చం. సరుఁడిల సత్త్విరాజయిన నాఁడె యుతండగు విశ్వనాథుఁ డీ
పరమపదార్థముల్ దెలిసి భక్తిని శ్రీసుధ గేశ్వరీ లల
చ్చరణసమర్థసేవ్య గురుసన్నిధిఁ జేరి గడించి విద్య భా
సురమతి శాస్త్రబుద్ధుల ప్రబోధనముల్ బొనరింపకుండునే.

సీ. పలికెనా పల్కుడి పరదేవతా స్వరూ..
పము దెల్పునదె యూచు నలలుచుండు
పట్టినా లేఖనిఁ భద్రాస్తన మరంద
కణములె దాని యగ్రమున నుట్టు
కాంచెనా యొకదిక్కు కామేశ్వరీభిన్న యై
కారిక మే యని గణనసేయు
తాకెనా చేతఁ బుస్తకమది శ్రీమాతృ
తత్త్వ విచారసందర్భమగును
తే.గీ. అట్టి శ్రీవిశ్వనాథాఖ్యుఁ డతని శక్తి
సత్యలక్ష్మియె పురికొల్ప సహజపుత్రి
బంధు మిత్రాది ముఖము నిర్బంధపెట్టి
శ్రీపదార్థ సుఖమ్ముగఁ ద్రిప్పుకున్న.

సీ. వేయిరూకల భృతి పెట్టు నుద్యోగమ్ము
సాధనమ్మున కెటు సమయమిచ్చు?

పదినాళు లింట నిల్వఁగనీని పని కదా
        శ్రీసపర్యల కెడ చిక్కుటిట్లు?
ఎడమొక గడలేని యిరఁడు శ్రీవిశ్వను
        గుఱుఁ జేరి మ్రొక్కు నేర్చుకొనఁగలిగెనా!
తనకె తీరిక లేదు తద్విద్య యర్థాంగి
        కెప్పుడు నేర్పఁగఁ దఱి నెన్నుకొనెనొ

గీ. అనుచు నచ్చెరువడు వార లతని విసులు
కావ్యములు వ్రాయుచే మహాకాలకర్త
తన సపర్యల కనకాళదాత్రి యనుచు
నేలుకొనుచుంట నింతయు నెన్న లేను.

ఉ. క్షేత్రఫలంబు నెంచి పలు క్షేత్రాల గాల్వలఁ బాఱఁజేసి స
స్యత్రయ లాభకారియగు సత్ఫలఁ దారసి యెన్నొ యాపద
క్షేత్రసమంబులైన జనచిక్కము లిట్లు ఫలింపఁగా బగ
ద్ధాత్రిని దెల్పు నెల్ల బహుధా ప్రసహింపఁగఁ జేయు సద్ధిరా!

కం. కులకరియు గోత్రకరియును
గులసుందరి; యామె ప్రీతికొఱకె యనిని
ష్కులుషుండై తనసోదరి
కులవృద్ధికిఁ బుత్రి నొసఁగ కొఱ తీర్చఁ బలే!

చం. ఘనఁ బరవంశవృద్ధికయి దాన మొనర్తురు కన్యలన్ సహో
దరి కులవృద్ధికై తనయదానము చేయుట దానికంటెనుం
బరగ్ఘలదాయియంచు హరినాయక పుత్రి నొసంగె నౌర! శ్రీ
హరికృప విశ్వనాథుని యనంతసుఖాప్తికె మూలమౌనటుల్

మ. తనకా ధ్యాత్మధనమ్ము లింటను సమృద్ధమ్ముంగ మానాంత శే
తనమా రూకలు వేయి చూడఁగఁ బవిత్రంబై సహోదర్యమున్
ఘనధర్మంబు శతంబుగా నొకసుతున్ దానమ్ముఁ జేసెన్ సుధీ
ధనుఁడై; యొప్పగ విశ్వనాథుని మహాధర్మంబు నగ్గింపఁగాన్.

గీ. గ్రంథకర్తను గ్రంథప్రకాశకునను
సమఫలం బబ్బ నను రహస్యమ్ము నెఱిఁగి
యడిగివంతి నె సూర్యకాంతమ్ము కీర్తి
హృదయగతలక్ష్మి నను ప్రోత్సహింప దీని.

గీ. పుస్తకా లమ్ముకొని మను బుద్ధిలేని
ప్రతిను చెవకుంత నేలు భారతికి మ్రొక్కు;
అచ్చువని బస్య నీకేల యని యొకప్పుడు
భయము వాపిన సౌభాగ్యవతికి మ్రొక్కు.

కం. హరివంశము పరిచిని (శ్రీ)
హరివంశము వేఁగుమళ్ళ కాదియగుచిల్కన్
బరహిత దీక్షారతితోఁ
చిరకాలము వెలయుగాత శ్రీమాతృకృపన్.

సీ. కాకాని వంశశాఖలు పెక్కులై సుమ
ఫలసంపదన్ బరోపకృతిఁ జేయ
సూర్యకాంతాఖ్యాణి శోభ నిత్యముగ; శ్రీ
హరియశోవ్యాప్తుల నమరుచుండ

శ్రీభూపతిత్వమ్ము శ్రీహరి కల్పిన
ఫలము కాకానిసత్కులముఁ జనుప
విశ్వనాథుని కృపావీక్షణజ్యోతిచే
సంతతస్థమంబెల్ల సంతరింప
తే.గీ. అవని కాదర్శమై యశోవ్యాప్తి యునర
నిహపరసుఖానుభవమున కిక్క యగుచు
వెలయుఁగావుతఁ గాకానికులసమృద్ధి
శ్రీ శ్రియానందనాథు నాశీర్బలమున.

## కృతజ్ఞత

చదువ వ్రాయలక్ష్యమను శక్తి లేని యీ ముదిమియందు మూఁడేండ్లయి సుగూహాగ్ని చేసగల్గి సంరక్షించుటయందుఁ బ్రమాదపడక కనిపెట్టుచున్న బుద్ధిశాలిని, కవయిత్రి, ప్రియశిష్య, శ్రీవిద్యోపాసిత యగుటచే నా చేయుచుండిన లక్ష్మీహృదయ వివరణమును వ్రాసిన చి॥ సౌ॥ బులుసు సావిత్రమ్మను పుత్త్రికానిర్విశేషస్నేహముతోను; ఆ వ్రాతను భ్రమప్రమాదాది దోషములు సవరించుచుఁ బరిశోధించి ముద్రణయోగ్యముగా వ్రాసిన చిరప్రియశిష్యుఁడు చి॥ కర్నేపల్లి భోజరాజును శ్రీమాతృచరణములకడఁ బెట్టి వారి యాయురారోగ్యవిద్యాభివృద్ధికై దీవించుచున్నాను.

అవ్యాజప్రేమతో మున్ను నా కొన్ని రచనములయెడ సదభిప్రాయము లిచ్చి, బాధ్యతానిర్వహణభారము బహుముఖములుగా నున్నను, శ్రమఁగొని వీలు కల్పించుకొని

యిప్పుడు దీనిమీద నభిప్రాయము లిచ్చి నన్నలరించిన మహాశయులు (1) బ్రహ్మశ్రీ డా॥ పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి, M. A., M. Litt., Ph. D., Head of the Dept. of the English, Nagapur University, Nagapur. గారికిని, (2) బహుభాషా కవితా కళామృతస్నాతులు, బ్రహ్మశ్రీ విద్వాన్ ఆకిలి శ్రీరామశర్మ (ముత్తుకూరు, నెల్లూరుజిల్లా) గారికిని శ్రీమాతాశీర్వాదములతోను కృతజ్ఞతాపూర్వక వందనములతోను నమస్కృతుఁడ నగుచున్నాను.

సాధనగ్రంథమండలి పేరు సార్థకముచేయ శ్రమపడుచు లోకోపకారదీక్షితులై నా రచనముల నెన్నిటినో భక్తివిశ్వాసాగ్రహంబులతో బయల్పెట్టుచు నిప్పుడీ "లక్ష్మీహృదయ వివరణ" ప్రకాశనము నెడ లక్ష్యముంచి నన్ను ధన్యుని జేసిన బ్రహ్మశ్రీ విద్వాన్ బులుసు సూర్యప్రకాశశాస్త్రిగారిని శ్రీలక్ష్మీకటాక్షమున కొప్పగించి వారి సంపత్సమృద్ధికై వారికి శ్రీమాత నర్థించుచున్నాను.

శ్రీకాకుళం
25—9—67

ఇట్లు,
శాస్త్రిబంధుఁడు
శ్రీ శ్రీయోగానందనాథుఁడు
చతేర్వేర సత్యనారాయణశర్మ

—•—

# మండలి మాట

పూర్వులగు మహాత్ములు ఐహికములు-ఆముష్మికములు నగు సకలసుఖములను బడయుటకు ఆయాస రహితముగాఁ బయనింపఁదగిన వెలుఁగు బాటల నెన్నిటినో యనుగ్రహించిరి. ఈ మానవుని తెలివి యేమోకాని వాఁడా బాటలయందుఁ బయనింపఁడు. సుఖము లేదనును; లేమి తన్ను వరించిన దనును; అర్థకామములకై యుంగలార్చును. ఇట్టివారిని గూర్చి వ్యాసుఁడు భారతమునం దిట్లు వాపోయెను.

శ్లో॥ ఊర్ధ్వబాహుర్విరౌమ్యేష నచకశ్చిచ్ఛృణోతిమే.
ధర్మాదర్థశ్చ కామశ్చ సధర్మః కిం న సేవ్యతే॥

"ధర్మాచరణమువలన అర్థకామములు ఫలించును. ధర్మము నాచరింపవేల?" అని నేను చేయెత్తి మొఱవెట్టుచున్నాను. కాని నామాటల నొక్కఁడును నాలకింపఁడు.

ఇది లక్ష్మీహృదయము. తత్త్వమెఱిఁగి యుపాసించువారల కిది తఱుఁగని సిరులనుఁ బ్రసాదించును. దీని యుపాసనము ధర్మాచరణమై అర్థకామములనే కాక మోక్షమును గూడ ఫలింపఁజేయు ననుటలో సందియము లేదు. దీనికిఁ దెనుఁగున వివృతిరచించిన బ్రహ్మశ్రీ ఈశ్వర సత్యనారాయణ శర్మగారి పాండిత్యము లోక విశ్రుతము. మంత్రశాస్త్రములోని మర్మములను వారివలె వివరింపఁగల విద్వాంసు లాంధ్ర దేశమునం దన్యులు కానరారనుట యతిశయోక్తికాదు. వారి యొక్క యీ లక్ష్మీహృదయ వివరణము సాధకుని కుదయించు సకలసందేహములను దొలఁగింపఁ గలదనుటయే కాక, ఇట్టివానియందు, స్థిరవిశ్వాసము లేనివారియందు విశ్వాసమును

నామకోలిపి వారికిఁ గూడ తెలుఁగుముద్రయైన యమ్మ నాలింగింపఁగల్గియున్నది. వారి యాపంక్తులను జూడుఁడు.

(17వ పేజీలోని "......కోపములు కారణముగా- అన్నది మొదలు ......ఇంతలో ఁదలపించి పోవుచున్నది" అన్నంతవరకు గల పేరా.)

ఇట్లు లలితము, అర్థవంతము, సర్వసంశయవిచ్ఛేదము నగు శైలిలో రచింపఁబడిన యీ గ్రంథము సాధకపాఠకులకు మిక్కిలి యుపకరింపఁగలదు. ఇట్టి యుత్తమగ్రంథమును మా మండలి కనుగ్రహించిన శ్రీ శర్మగారి నేమని ప్రస్తుతింపగలము! మా మండలి మనుగడకు శ్రీ శర్మగారు ఆధారస్తంభము. ఇంత వరకు శ్రీ శర్మగారి రచనలనేకములు ఫలాపేక్షరహితముగా సర్వస్వామ్యములతో ప్రచురించుట కంగీకరించి యనుగ్రహించుటయేగాక ముద్రణవ్యయమును గూడ యథావకాశముగా భరించుచున్న పితృతుల్యులగు శ్రీ శర్మగారికి యనేక ధన్యవాదము లర్పించుచున్నాను. లోకోపకారములగు నిట్టి గ్రంథముల ననేకములను రచించుటకుఁ దగినయారోగ్య భాగ్యమును వారికిఁ బ్రసాదింపుమని నాలింగించిన యమ్మ నొక్కటనే దోయిలించుచున్నాను.

సాధకపాఠకలోకము చిరకాలముగా గోరుచు నిరీక్షించుచున్న "సౌందర్యలహరి" శ్రీ శర్మగారి వివరణతో "ఆనందలహరి" తో మండలిలో నచిరకాలమున వెలువడనున్నదని చెప్పుట కెంతయు సంతసించుచున్నాము.

ఇట్లు

తె నా లి
27—9—67

బులుసు సూర్యప్రకాశశాస్త్రి
వ్యవస్థాపకుఁడు : సాధన గ్రంథమండలి.



సద్గురు :

శ్రీ శ్రీ [illegible]

[illegible]

శ్రీ మాత్రేనమః

ఓం శ్రీం నమః

# శ్రీ లక్ష్మీ హృదయము

లక్ష్మీహృదయస్తోత్రమనెడి యీ మహామంత్రమునకు భార్గవుడు ఋషి. త్రిష్టుభాదులు ఛందస్సులు-మహాలక్ష్మి దేవత. శ్రీం బీజము- హ్రీం శక్తి-ఐం కీలకము-అలక్ష్మీపరిహారపూర్వకదీర్ఘాయురారోగ్యవిజయాధి ఐశ్వర్యసకలావాప్తి కొఱకు లక్ష్మీహృదయపాఠమందు వినియోగము.

శ్రాం, శ్రీం, శ్రూం, శ్రైం, శ్రౌం, శ్రః అనెడి బీజములతోఁ గరాంగన్యాసములు చేసికొనవలయును. న్యాసవృత్తి త్రయములో (ఓం భూర్భువస్సువః) అనెడి దిగ్బంధనము నాభాచ మాత్రతోఁ జేయవలయును.

## ధ్యానము

శ్లో॥ హస్తద్వయేన కమలే ధారయంతీం స్వలీలయా।
హారనూపురసంయుక్తాం మహా లక్ష్మీం |దేవీం| విచింతయే॥

తా॥ రెండు చేతులతో రెండుతామరలను లీలామాత్రముగాఁ బట్టుకొన్నట్టియు, హారము ముత్యాలహారములను, అందెలను ధరించినట్టియు, దేవతశ్రేష్ఠమైన లక్ష్మిని విశేషించి ధ్యానింతును.

వి॥ రెండుతామరలను బట్టుకొనుభావమేమనఁగాఁ దన్నాశ్రయించు భక్తులకు ధనదారసువర్ణాదిభాగ్యసంపద నిచ్చుటను దెల్పుట కొకటియు; తన భక్తులకు బ్రహ్మవిద్య నొసంగి దానివల్లనైన యశస్సును బద్మగంధమును వాయువు వలె దిసలకు వ్యాపింపఁజేయుటను దెల్పుట కొకటియు ధరించెనని భావము. ముత్యాలసరులు ధరించుట శ్రీదేవి సత్త్వగుణప్రాధాన్యమును, అందెలు దాల్చుట శబ్దమయ త్వమును అనఁగా నాదమయస్వరూపత్వమును దెలుపును. ఆయుమలక్ష్మి, అనగా సర్వసులక్షణసంపన్న. సర్వైశ్వ ర్యవతి, భక్తులను సర్వదా యొకకంట లక్షించునది. ఎల్లర చేతను జూడఁబడునది. దేవియనఁగా స్వయంప్రకాశశీల, క్రీడనశీల. అనఁగాఁ దన్ను దాను జగదాకారముతో బయలు పఱచుకొనుటయే కాక దానితో సృష్టిస్థితిలయతిరోధా నానుగ్రహములనెడి క్రీడాటలాడుకొనునదనియు నర్థము. అట్టి జగన్మాతను నిన్ను విశేషించి సేవింతును.

పృథివ్యాదిపాంచభౌతికబీజములతో గంధాదిపంచోప చారములను బరికల్పింపవలయును.

శ్లో॥ వందే లక్ష్మీం పరశివమయీం, శుద్ధజాంబూనదాభాం,
తేజోరూపాం కనకవసనాం సర్వభూషోజ్జ్వలాంగీం।
బీజాపూరం కనకకలశం హేమపద్మే దధానాం,
ఆద్యాం శక్తిం, సకలజననీం విష్ణువామాంకసంస్థామ్॥

తా॥ పరశివమయియు ననఁగాఁ బరమాత్మస్వరూపి ణియు; పుటము పెట్టిన బంగారు వన్నె కలదియు, జ్ఞానము

శక్తిరూపముగాఁ గలదియు, బంగారు పుట్టము గల దియు, ఎల్లవస్తువులలో వెలయు విగ్రహము గలదియు, మాతు లుంగమును (మాదీఫలము, లేక గజదబ్బపండు) బంగారు గిండిని, రెండు బంగారుతామరపువ్వులను ధరించినట్టియు, సృష్టికంటెఁ బూర్వమందున్నట్టియు శక్తిస్వరూపిణియు సర్వ జగత్తులను గన్నట్టియు విష్ణుని దేహమందు పుష్టిస్థిరముగా నుండునట్టియు, లక్ష్మీదేవిని నోరు గొనియాడుచు నమస్క- రించుచున్నాను.

౪. "ఆయాతు వరదా దేవీ అక్షరం బ్రహ్మసమ్మితం" అనెడి సంధ్యావందన గ్రంథమందలి వాక్యము "శక్తి శక్తిమతోరభేదః" అనెడి శ్రుత్యర్థమును బ్రతిపాదించు చున్నది. కనుక బ్రహ్మమునకు బ్రహ్మశక్తికిని భేదము లేదు. కనుక మహాలక్ష్మి పరమాత్మస్వరూపిణియే. పుటము పెట్టిన బంగారువన్నె కలదిగా వర్ణించుట యేల యనఁగా పరమాత్మయొక్క ప్రకాశశక్తి విమర్శశక్తియనెడి వానిలో విమర్శశక్తియనఁగా "అహమస్మి అహంజానామి అహంపశ్యామి" మున్నగు భావములలో వ్యాపించి యుండుశక్తి: అట్టి విమర్శశక్తిని వేదములు రక్తవర్ణ గానే వర్ణించినవి. పుటము పెట్టిన బంగారము ఎఱ్ఱగా నుండును. కనుక యీపోలిక తగియే యున్నది. తేజస్సు అనఁగా జ్ఞానము వీర్యము శక్తియు స్వరూపముగాఁ గలది. కాఁగా జ్ఞానము స్వరూపముగాఁ గలదియు, సృష్ట్యాదిశక్తిని స్వరూపముగాఁ గలదియు నని భావము. బంగారుచీర కట్టినది యనఁగా శరీరమును గప్పియుంచు వస్త్రము కనక మయ మగుటచేత విమర్శశక్తిస్వరూపిణియే శ్రీమాత.

యని భావము. దేవదేవీమూర్తులు సర్వాభరణశోభితులను వర్ణనము సాధారణముగాఁ గానవచ్చును. ఈవర్ణనము సర్వవిభూతులును భగవంతునివే యని చెప్పుటకే. శ్రీదేవి చేతఁ గలబీజపూరము జీవుల కర్మఫలబీజములను తన యధీనమందుంచుకొని సకలమును సృష్టించునది యని తెలుపును. ఆమె చేతఁ గల బంగారుగిండి వట్టిది గాదు. అది యమృతపూర్ణము. విద్యయు నానందమును అమృతముతోనే యుపమింపఁబడును. కనుక శ్రీదేవి తన యాశ్రితులకు జ్ఞానానందముల నొసఁగునదని భావము. రెండు చేతులందు రెండు పద్మములను ధరించు భావము ధ్యానశ్లోకమందు వివరింపఁబడినది. ఇచట హేమపద్మములని చెప్పఁబడుటచే యౌగికార్థము చెప్పికొనుట యుక్తము. అవి అధఃసహస్రారము, ఊర్ధ్వసహస్రారము, ఈ రెండు సహస్రదళపద్మములును శక్త్యుపాసనస్థానములే. మూలాధారనిలయమైన అధఃసహస్రదళమే కులపద్మము. ఊర్ధ్వసహస్రదళపద్మమే అకులపద్మము. క్రింది కులపద్మమునుండి సుషుమ్నామార్గమున మీఁది అకులపద్మమునకు ఎక్కించి, మఱలఁ గులపద్మమునకు దించుచుండుటే కులాచారమనెడి కుండలినీయోగసాధనము. కులమనఁగా సుషుమ్నామార్గము. కుండలినీరూప శ్రీదేవిచేత నీమార్గమునందు ఆరోహణావరోహణములను జేయించుటే కులాచారమనెడి యోగసాధనము. ఊర్ధ్వాధఃసహస్రదళపద్మముల సంధానించు నాళమును బోలి నడుమ బిసతంతుసన్నిభమైన సూక్ష్మతమమార్గమునే కులమని, సుషుమ్నయని యోగశాస్త్రము వివరించినది. మఱియు శ్రీదేవి ఆద్యశక్తిగా వర్ణింపఁబడినది.

ఈశక్తి సర్వవ్యాపకమైన విష్ణుని (పరమేశ్వరుని) నాదవు లోదలయందు సుస్థిరముగా నుండుననుట బ్రహ్మమును బ్రహ్మశక్తి, వీడియుండనిదనియు, బరమాత్మకంటె వేఱు కాదనియు చెప్పుటకే. ఈశక్తి అవ్యక్తయనగా జగత్సృష్టి కంటె ముందుండినదే. సృష్టికంటెను మున్నుండి అనంది స్పందనరూపమునం దనయందు సంకల్పరూపమున వికసించిన శక్తియే అవ్య. ఇది పరమాత్మకంటె భిన్న కాదు. వ్యాసదేవుడును బ్రహ్మసూత్రములందు బ్రహ్మమనగా నేమో చెప్పవలసివచ్చినపుడు "జన్మాద్యస్య యతః" దేని వలన జగత్సృష్టిస్థితిలయము లగుచున్నవో యదియే బ్రహ్మమని శక్తినే సూచించెను. దేవుడనగా నెవ్వడను నపుడు సృష్టిస్థితిలయములను జేయునదియే దేవుడని నేటిపడమట పాశ్చాత్యులు G - Generation = సృష్టి O - Organigation = పరిపాలనము, D - Destruction = లయము అను అక్షరములతో నైన God అనియే వ్యవహరించుచున్నారు. సకలమును దనలోనుండియే సృష్టించినది. అనగా వెలికి విడిచినది. కావుననే శ్రీమాత సకలజనని.

శ్లో॥ శ్రీమత్ సౌభాగ్యజననీం స్తౌమి లక్ష్మీం సనాతనీం।
సర్వకామఫలావాప్తి సాధనైక సుఖావహామ్॥ 3

తా॥ శోభాయుక్తమైన సౌభాగ్యము గల్గించునట్టియు, భక్తుల నెల్లప్పుడు రక్షించునట్టియు, శాశ్వతమైనట్టియు, ఎల్లకోర్కెల పంట నొందుటకైన సాధనమై

మహానందమును గల్గించునదియైన శ్రీదేవిని కొనియాడు చున్నారు.

వి॥ భగమే భాగ్యము, సుభగమే సౌభాగ్యము. భగ మనఁగా షడైశ్వర్యసంపత్తి. సాముగ్ర్యములెట్టి. సర్వజ్ఞత, నిత్యతృప్తి, అనాదిబోధము, స్వతంత్రత, నిత్యాలుప్తి, అనంతత్వము అనునవియే షడైశ్వర్యములు. మతాంతరమున ఉత్పత్తి, వినాశము, భూతములరాక, భూతముల పోక, విద్య, అవిద్య అనువానికే భగమందురు. సు = శ్రేష్ఠమైన, భగము = షడైశ్వర్యసంపత్తి. 'సు' అనుమాట పరమాత్మకే చెల్లును. అట్టి యాఱు విధములైన యైశ్వర్య సంపత్తిని గలిగించునది కావున సౌభాగ్యజనని. లక్ష్మీదేవి; సనాతని. బ్రహ్మమెట్లు సనాతనమో యటులే బ్రహ్మము కంటె వేఱుకాని తచ్ఛక్తియైన లక్ష్మియు సనాతనియే. సనాతనియనఁగా త్రికాలాబాధ్య. అనఁగా మున్నుండినది, యిప్పుడున్నది, ముందుండునది. ఈలక్షణమునే 'సత్, సత్య, శాశ్వత, సనాతన, సదాతన, అను పదములలో వ్యవహరించిరి. కావున బ్రహ్మశక్తియైన లక్ష్మి బ్రహ్మము వలెనే సనాతని. ఆశ్రితుల కోర్కెలెల్లఁ బండించి, యానందము నొందించుశక్తి లక్ష్మీదేవియే. అనఁగా లక్ష్మ్యుపాసనము భోగమోక్షకరసాధనము.

శ్లో॥ నమామి నిత్యం దేవేశి, త్వయా ప్రేరితమానసః।
త్వదాజ్ఞాం శిరసా ధృత్వా భజామి పరమేశ్వరి॥ ౮.

తా॥ దేవనాయకా! నీచేఁ బ్రేరణచేయఁబడిన మనస్సు గలవాఁడనై మఱవక నీకు మ్రొక్కుచున్నాను. ఓపరమేశ్వరి! నీయానను దలఁదాల్చి నిన్ను భజించుచున్నాను.

వి॥ అమ్మా! నీవు దేవేశివి. దేవులను వాని వాని పనులయందు నియమించుదానవు. దేవులనఁగా నింద్రియ శక్తులు. విశుద్ధాఖండచైతన్యస్వరూపిణివైన, నీవే ఖండఖండ చైతన్యసర్గముగానై మనస్సు మున్నగు పదునొకండింద్రియములకడ నుండి జ్ఞానకర్మేంద్రియాధిష్ఠానచైతన్యమును పేర వెలయుచు నాయాశక్తులను నీవే నియమించుచున్నావు. ఇపుడు "నమామి" అనుచోట నుభయాత్మకమైన (జ్ఞానకర్మేంద్రియాత్మకమైన) మనస్సును పాణిపాదాదులైన కర్మేంద్రియములును నీవే. ఇంద్రియాధిష్ఠాన దేవతారూపముతో నీవే నియమింపకున్న నమస్కారమనెడి పని జరుగదు. అందు అంతఃకరణమైన మనస్సే ప్రధానము. "నేను", అనునది నీవే కాని వేఱొండు కాదనుటయు, అంతయు నీవే యనుటయు మనఃకార్యమే కాని, మఱియొకటి కాదు.*

"యా దేవీ సర్వభూతేషు వృత్తిరూపేణ సంస్థితా" (సప్తశతి) ఇమ్మహాలక్ష్మియే సర్వభూతములందును మానస వ్యాపారరూపముతో వెలయును. ఎట్టి మనోవృత్తియైనను అపరాశక్తి ప్రేరణమే. తనకు మ్రొక్కుటయనెడి మనో

---

*(నా వ్రాసిన "దేవపూజా రహస్యమనెడి" గ్రంథమందో, సాధనసామగ్రియందో ప్రణామతత్త్వమను భాగమును జదువుచో విశిష్టాంశము లెన్నియో తెలియఁగలవు.)

వృత్తియుఁ దనరూపమే. కనుక నే సాధకుఁడు "నీ ప్రాణాహముు చేతనే నిను బ్రేమించుచున్నాను"- అనుచున్నాఁడు. "ఈశ్వరః సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి। భ్రామయన్ సర్వభూతాని యన్త్రారూఢాని మాయయా" అనెడి భగవద్వాక్యాభిప్రాయమును నిదియే. మాయానామకపరాశక్తియైన మహాలక్ష్మియే ఈశ్వరీనామముతో సర్వభూతములలోను నిల్చి సర్వకార్యములందును జీవులను ప్రేరణచేయుచుండును. కనుక నే సాధకుఁడు "నిరుగానను దలఁదాల్చి నిన్ను భజించుచున్నాను". అనెను. కృతపుణ్యులైన జీవులనే పరమేశ్వరి తన్ను భజింప నాజ్ఞాపెట్టును. ఈశ్వరి యనఁగా సర్వభూతనియామకియని యర్థము. అనఁగా భూతములను గట్టుబాటునఁ బెట్టునది. లక్ష్మీదేవి; పరమేశ్వరి. పరములనఁగా శ్రేష్ఠులు. అట్టివారిని నైతము నియమించునది. బ్రహ్మాదులు పరములు-బ్రహ్మవిష్ణుమహేశ్వరసదాశివులు సృష్టిస్థితిలయతిరోధానానుగ్రహములనెడి కార్యములను జేయువారు. పరమార్థమేమనఁగా సృష్ట్యాదిపంచకృత్యములను జేయునది పరమేశ్వరియే. ఆశ్రీదేవిశక్తులనే పురుషులుగా భావించి బ్రహ్మాదినామములతో వ్యవహరించిరి. ఫలితార్థమేమనఁగా సృష్ట్యాదిపంచకృత్యపరాయణ శ్రీమాతయేయని యర్థము. పక్షాంతరమున "పరమా+ఈశ్వరి = పరమయైన యీశ్వరి— పరం మాతీతి పరమా— మోక్షమును గల్గించునది కాఁగా "పరమా" ఎవ్వని సంకల్ప మమోఘమో యాతఁడీశ్వరుఁడు. తచ్ఛక్తి ఈశ్వరి. కావున లక్ష్మియే పరమేశ్వరి. ముక్తిదాత్రి. అట్టి పరమేశ్వరిని నేను భజింతును: అని యనుచున్నాఁడు.

"భజ్" ధాతువునకు "సేవించు" యనునర్థమొక్కటే కాదు, పూజనీయ (గుణగౌరవముగల) వస్తువు నంటిపెట్టుకొని యుండుటే భజనము. అనఁగా సాధకుఁడు దానిని గూర్చి వినుట, వినిన దానిని విడువక తలంచుచుండుట, దానిని గొనియాడుట, దానినే స్మరించుట, మున్నగు పనులను జేయుటే భజనము. ఇందలి విశేషమేమనఁగా స్మరణము ఏనాఁడో మఱచిన యొకవిషయము తలంపునకు వచ్చుటే. బహుత్వవాంఛ చేసిన బ్రహ్మకైనను మహాలక్ష్మియే సర్వావస్థలయందును "నేను" అను పేర వెలయుచున్నదను మాటయే. ఎన్నిజన్మములనుండియో మఱపైనది, ఇప్పుడు స్మృతిని బడుటే యనఁగాఁ దలంపునఁబడుటే స్మరణము. దీనినే శ్రీ శంకరాచార్యులు "మేధ" యనుచు "బ్రహ్మణామస్మీతిస్మృతిరేవమేధా" యని నిర్వచించిరి. కనుక నిచట 'భజామి' యనఁగా "నీవే నేను" అని విడువక స్మరించుచున్నానని చెప్పికొనుటయే శ్రేష్ఠము.

శ్లో॥ సమస్తసంపత్సుఖదాం మహాశ్రియం
సమస్తసౌభాగ్యకరీం మహాశ్రియం।
సమస్తకల్యాణకరీం మహాశ్రియం
భజామ్యహం జ్ఞానకరీం మహాశ్రియమ్॥ ౫

టీ॥ ఎల్లకలుములను, సుఖములను నిచ్చునట్టియు, సర్వసౌభాగ్యములను గూర్చునట్టియు, సకలశుభములను జేకూర్చునట్టియు, జ్ఞానము నొసంగునట్టియు; మహాశ్రీని, నిన్ను భజింతును.

వి॥ ఈశ్లోకపాదముల నాల్గింటను "మహాశ్రీ" శబ్దము ప్రయోగింపఁబడినది "శ్రియతే సర్వైరితి శ్రీః" అనుటచే నాశ్రయింపఁబడునది. కాఁగా శ్రీ. "మహద్భిః శ్రియతే ఇతి మహాశ్రీః" గొప్పవారనఁబడు బ్రహ్మాదులచే నైతము నాశ్రయింపఁబడునది యని యర్థము. ఆశ్రితుల యా యా కోర్కులను దీర్చునది మహాలక్ష్మి. సంపత్సుఖములను గోరి శ్రీదేవి నాశ్రయించువారును గొప్పవారే. వీరు గంధపుష్పధూపదీప నైవేద్యములతో బాహ్యపూజ చేయుచు నాశ్రయించుటచే గొప్పవారు. సర్వజ్ఞత్వాదులను అణిమాదిసిద్ధులను గోరి యుపనిషత్ మంత్రాదులయందుపదిష్టమైన రీతిని న్యాసాదికములను జేసికొనుచు మంత్రజపాద్యుపాయపూర్వకముగాఁ గులమార్గమందు వ్యక్తికుండలినీ రూపమహాలక్ష్మి నర్చించుచు నాంతరోపాసనముఁ జేయువారును గొప్పవారే. ఇఁక సాధకజీవుల కత్యావశ్యకమైన భక్తిజ్ఞానవైరాగ్యోపాసనాది కల్యాణములను, పరాంతరమున మోక్షమే కల్యాణము కావున దానినిఁ గోరి యాశ్రయించువారును గొప్పవారే. "జ్ఞానా దేవ ముక్తిః" యనుటచే నాత్మజ్ఞానమే మోక్షదాయకము. కావున దానినే కోరుచు ననన్యభావముతో 'త్వమేవాహం' అనిడి మహావాక్యార్థజ్ఞానమునందు నిల్చి యుపాసనము చేయువారును మహాత్ములే. ఏవిధముగా నైన శ్రీదేవి నాశ్రయించు మహాత్ములే, కాని ముందుముందు పరోపాసనమునకు మొదటి మెట్టును సోపానముఁగాను, బుద్ధియోగమును ప్రసాదించి యాశ్రితులను సత్యప్రాణానందములందుఁ బ్రతి

స్థితులను జేయునది శ్రీదేవియే. "సంపత్కరీ, సుఖప్రదా" సర్వసౌభాగ్యదాయినీ. ముక్తిదా, జ్ఞానదా, రాజపీఠనివేశితనిజాశ్రితా," అను నీశ్రీమాత్రనామములన్నియు స్మర్తవ్యములు. అట్టి శ్రీదేవిని విడువక సేవింతును. శవర్ణము సుఖమును, రేఫము సంపత్తును, ఈకారము కామకలను (శక్తిని) దెల్పును. ఇవి యన్నియును బిందువునఁ జేర్పఁగా బీజత్వము నొందెడ రమాబీజమగును. శ్రీం బీజము బ్రహ్మవిద్యారూపసరస్వతిని దెల్పును. కావుననే చైత్రశుద్ధ పంచమి శ్రీపంచమి. ఆనాఁడు మొదలుపదిదినములు అనఁగాఁ బూర్ణిమాంతముగా బ్రహ్మవిద్యారూపసరస్వతీపూజలు చేయుదురు. శరన్నవరాత్రములందుఁ జేయఁబడు రమోత్సవములలో మూలానక్షత్రాదిగా మూఁడుదినములు ఘనీభూత బ్రహ్మవిద్యను — అనఁగాఁ బుస్తకరూప బ్రహ్మవిద్యారూప సరస్వతిని మాత్రమే పూజింతురు. శ్రీపదమును విసర్గముతో (శ్రీః) గ్రహించునపుడు ఆవిసర్గము శ్రీదేవి యొక్క ముక్తిప్రద లక్షణమును దెల్పును.

శ్లో॥ విజ్ఞానసంపత్సుఖదాం సనాతనీం
విచిత్రవాగ్భూతికరీం మహేశ్వరీమ్।
మనోహరానంతసుభోగదాయినీం
నమామ్యహం భూతికరీం హరిప్రియామ్॥ ౬

టీ॥ విజ్ఞానమును (శిల్పశాస్త్రాదివిజ్ఞానమును) విజ్ఞానమనెడి కలిమినిబెట్టి, యానందమును, గల్గించునదియు, త్రికాలాబాధ్యయు వివిధములైన వాక్కులవైభవమును

పించునదియు, మహేశ్వరశక్తియు, పరాంతరమున స్వరూపవ్యభివాచ్యులైన బ్రహ్మాదులను సైతము సృష్ట్యాది కార్యములందు నియమించునదియు, మనస్సు నాకర్షించునట్టి యంతము లేని లౌకికములైన శ్రేష్ఠభోగముల నిచ్చునదియు అణిమాద్యష్టైశ్వర్యముల నిచ్చునదియునైన విష్ణువల్లభను మ్రొక్కుచున్నాను.

వి॥ అఖండజ్ఞానస్వరూపముతో నుండునదియు, వివిధ జ్ఞానరూపముతో నుండునదియు అమ్మయే. విశిష్టజ్ఞానమనఁగా శబ్దస్పర్శరూపరసగంధాకారమైన ఖండఖండ విషయజ్ఞాన రూపముగా నుండునదియు అమ్మయే. కనుకనే ఆమె సనాతని. అట్టి విశిష్టజ్ఞానసంపదను గల్గించి తన్మూలముగా సుఖ పెట్టునది శ్రీదేవి. అనఁగా ఖండఖండవిషయజ్ఞానరూపముతో వెలసి, వానిచే నల్పాల్పమైన యానందమును గలిగించు చున్నది అమ్మయే. ఈ ఖండఖండజ్ఞానములన్నియు అఖండ జ్ఞానస్వరూపములే యనియు, ఈయల్పాల్పమైన ఆనందములు అఖండజ్ఞానానందమయబ్రహ్మస్వరూపములే యనియు, అమ్మ రూపములే యనియు తెలిసికొన్నప్పుడు బ్రహ్మానందము కలిగించునది అమ్మయే యనిభావము. విచిత్రవాగ్భూతి యనఁగా అర్థయుక్తమైన అలంకారయుక్తమైన మృదువైన మాటనేర్పు (లాఘుట). అట్టి మాటలతో గద్యపద్యరూపమైన గ్రంథములు రచించుట మున్నగు శక్తులే వాగ్విభూతులు. అట్టి శక్తిని గల్గించునది మహేశ్వరశక్తియైన శ్రీమాతయే. అణిమ మున్నగు నైశ్వర్యముల నిచ్చునట్టిదియగు హరి ప్రియకు నమస్కారము. ఇచట హరిప్రియ హరి = సర్వము

నాశ్రయించువాఁడు, లయకాలమందు సమస్తమును లోఁగొను వాఁడు. అట్టి పరమాత్మను ప్రియురాలుగా భావింపఁబడున, యాతని శక్తియే. హకార, అకార, రేఫ, ఇకారములు కలిసి హరి ఆయినది. హకారము బ్రహ్మను, రుద్రుని, ఆకాశమును చెప్పును. అకారము వ్యాపకశక్తిస్వరూప విష్ణుని చెప్పును. రేఫము తేజస్సును అనఁగా జ్ఞానమును చెప్పును, ఇకారము శక్తిని చెప్పును. కాఁగా సృష్టిస్థితి లయములను చేయువాఁడును, ఆకాశమువలె నిర్మలుఁడును, అంతట వ్యాపించియున్న వాఁడును, జ్ఞానస్వరూపుఁడును, శక్తియుతుఁడును, పక్షాంతరమున శక్తికంటె వేఱుకాని వాఁడును అగు పరమాత్మ అని యర్థము. అట్టి హరిని ప్రేమించి తీయునది కనుక హరిప్రియ. పక్షాంతరమున హరి శబ్దమే హ్రీం అనుదాని రూపాంతరము.*

ఇప్పుడు హరిప్రియయన్నను హ్రీంప్రియ యన్నను ఒకటే. కనుక "హ్రీంకారబీజసుప్రీత" యని యర్థము. సుభోగమను పదము శ్రేష్ఠమైన లౌకికసుఖానుభవము అని మాత్రమే చెప్పి యూరకుండుటకంటె సు+భోగదాయిని = బ్రహ్మానుభవము కల్గించునది యని చెప్పుట సరసము. సు శబ్దము ఒక్క పరమాత్మనే చెప్పును కనుక బ్రహ్మానుభవము అని చెప్పుట మనోహరతరము.

---

* హ్రీం శబ్దమునుగూర్చిన వివరణమునకై నా 'సప్తశతీవ్యాఖ్యానక్రమము' అను గ్రంథమందలి తొలి నాలుగైదు పుటలు చూడనది.

శ్లో॥ సమస్తభూతాంతరసంస్థితా త్వం
సమస్తభూతేశ్వరి! విశ్వరూపే।
తన్నాస్తి యత్ త్వద్వ్యతిరిక్తవస్తు
త్వత్పాదయుగ్మం (పద్మం) ప్రణమామ్యహం (శ్రీ)॥ 2

తా॥ సత్యజ్ఞానానందస్వరూపిణీ! పరాశక్తీ! నీవే సర్వభూతములలోపల నున్నదానవు. సర్వభూతములను నియమించుదానా! విశ్వమే ఆకారముగాఁగలదానా! నీకంటె వేఱైనది మఱియొకవస్తువు లేదు. కనుక నీయడుగుఁదమ్మికే (నీయడుగు దోయికే) ప్రణమిల్లుచున్నాను.

వి॥ అమ్మా! విశ్వమనఁగా శివాదిక్షితిపర్యంతమైన ముప్పదియాఱు తత్త్వములతో నిర్మితమైన జగజ్జాలము. అదియే నీరూపము. నీతనువు. అందలి సర్వభూతములయందును శరీరముతోఁ బుట్టిన యన్నింటియందు నీవే యున్నావు. అనఁగా సర్వప్రాణులందును నేనున్నాను; "నేనెఱుఁగుదును; నేను జూచుచున్నాను; నేను వినుచున్నాను;" అనుచు నిమున్న శక్తిస్వరూపగా నీవే యున్నావు. ఇదే నీపరాప్రకృతిస్వరూపము. ఇది యొకవిధమైన నీవ్యాపకశక్తి. కనుక యీవిశ్వమందలి భూతములను గట్టిగాను పట్టుకొని నియమించు భారమును వహించుచున్నావు. కనుక నీ సర్వభూతేశ్వరివి. "ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి। భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా" (భ॥గీత) కనుక భూతనియామకత్వభారము నీది. ఇదియు నొకవిధ

మైన వ్యాపకశక్తియే. పరాప్రకృతికి చెందినదియే. అమ్మా! నీవే విశ్వాకారముతోను జడాజడాత్మకముగను వెలయుట చేతను నీవే విశ్వమందలి సర్వభూతములలోను విమర్శశక్తి స్వరూపగా నుండుటచేతను నీవు కానిది వేఱొక్కటి లేదు. విశ్వవిరాడ్రూపముతోనైన నీ వ్యాపకశక్తియే ప్రకాశపాదముగా నన్నింటిలోను చైతన్యస్వరూపముతో వ్యాపించియుండు నీశక్తినే విమర్శపాదముగాను శాస్త్రములు వ్యవహరించినవి. పాదము వ్యాపకత్వశీలము. కనుక వ్యాపకశక్తిని పాదమనిరి. ఓయీ! లోకమందు పాదములు రెండుండుట సహజము కదా! “త్వత్పాదపద్మం” అని యేకవచనము ప్రయోగించుట యుక్తమా? యని సందేహింపవలదు. భగవంతుని ప్రకాశవిమర్శపాదుకలు రెండుగా మనచేత ననుభవింపబడుచున్నను భగవంతుని వ్యాపకశక్తి యొక్కటే. కనుకనే మహాపాదుకాధ్యానమందు “స్వప్రకాశశివమూర్తిరేకికా తద్విమర్శతనురేకికా తయోః। సామరస్యవపురిష్యతే పరా పాదుకా పరశివాత్మనో గురోః॥” అని యోగమతంత్రప్రమాణము కానవచ్చుచున్నది. కనుక రెండు విధములుగా వ్యాపించు శక్తిని ‘పాదపద్మం’ అని యొక్కటిగా వర్ణించుట తప్పు కాదు. అట్టి పాదమునకు నేను ప్రణమిల్లుచున్నాను. ప్రణమిల్లుట సాధారణ నమస్కారము కాదు. ఆత్మార్పణము చేయుట. శరణాగతి నొందుట యని యర్థము. అనగా “నేను” అనెడి యల్పాహంతను శ్రీశాస్త్రనిర్ణయములచే సుప్రసిద్ధమగు పరాహంతయందు సమర్పించుటే. అనగా జీవబ్రహ్మైక్యనిష్పాదనము నొందుటే. ప్రణామతత్త్వమును గూర్చిన విశేషవివరణమును నాదేవ

పూజాకర్మసాధ్యమందో సాధనసామగ్రియందో నాకు మనోనుసది.)
శ్రీ: అనుదాని వివరణము వెనుకటి ౬వ శ్లోక వివరణము క్రింద చేయబడినది. కొన్ని ప్రతులలో "పాదపద్మం" అను చోట "పాదయుగ్మం" అని దిద్ది వ్రాయబడినది కాని మహాపాదుకాధ్యానశ్లోకప్రమాణముచే రెండు విధములైన వ్యాపకశక్తుల సామరస్యమును దెల్పు "పాదపద్మం" అనెడి ఏకవచన ప్రయోగమే గ్రాహ్యము.

శ్లో॥ దారిద్ర్యదుఃఖౌఘతమోపహన్త్రి
త్వత్పాదపద్మం మయి సన్నిధత్స్వ
దీనార్తివిచ్ఛేదనహేతుభూతైః
కృపాకటాక్షైరభిషించ మాం త్వమ్॥

తా॥ లేమివలన బాధచేతనైన చీకటిని తొలగించు తల్లీ! నీయొక్కపాదపద్మమును నాయందుంచుము. దీనుల సంకటములను తొలగింపగారణములైన నెనరుకడగంటిచూపులతో నాకు స్నానము చేయింపుము.

వి॥ దారిద్ర్యమనగా లేమి. విద్య, ధనము, జ్ఞానము ఆరోగ్యము మున్నగు వానిలో ఏదేని యొకదాని దారిద్ర్యము ప్రత్యేకజీవుని దుఃఖమునకు హేతువగుచునే యుండును. జాగతిక వస్తుదారిద్ర్యము మాట నటుంచి 'తమోపహన్త్రి' - చీకటిని తొలగించుదానా! యని సంబోధించుటచే అజ్ఞానము చీకటితోనే పోల్చబడుచుండును. గాన నిపుడు జ్ఞానదారిద్ర్యమునే సమన్వయించుకొనవలయును.

తరువాతి వాక్యము దీనినే పోషించుచున్నది. నీపాదపద్మము నాయందుంచుము.' అనుమాట దీనినే పోషించుచున్నది. శ్రీమాతృపాదపద్మమనఁగాఁ బ్రకాశవిమర్శవ్యాపకశక్తులు. వాని సంబంధమైన కాంతిని నాయందుఁ బెట్టితేని నాజ్ఞాన దారిద్ర్యము ఇట్టె తొలఁగును. ప్రకాశపాదము, విమర్శ పాదము, అపరాప్రకృతి పరాప్రకృతిరూపముతో వ్యాపించి యున్నది. అమ్మ తక్క మఱియొకటి లేదను జ్ఞానమే జ్ఞానము. అదే యద్వయబ్రహ్మజ్ఞానము. అమ్మ కరుణచే నది లభించినపుడు మానవుని యహంతామమత లణఁగిపోయి 'సోహంభావ' సహజస్థితినొంది తరింపఁగలఁడు.

అమ్మ నెనరుక్రేగంటిచూపులే దీనుల యార్తిని దొలఁగింప సమర్థములు. అమ్మా! వానితో నన్ను స్నాతునిఁ జేయుమని కోరుచున్నాఁడు. దీనుఁడనఁగా నేయుపాయము చేతను దన వనట తొలఁగక దుఃఖించువాఁడు. ఆవనటను దొలఁగించుటకు శ్రీమాత చేయు కృపాకటాక్షాభిషేక మొక్కటే యుపాయము. స్నానమొక్కటే యాప్యాయన ఫలదము. అమ్మ దయతోడి క్రేగంటిచూపు పడకున్నఁ దాపత్రయము శమించి మనుష్యునకు సుఖము కలుగదు. జననమరణబంధమున్నంతసేపు తాపత్రయము తప్పదు. కావున "అమ్మా! నాసంసారతాపత్రయశాంతి యగునట్లు నన్ను దయఁజూడు"మని సాక్షేపముగ ప్రార్థించుచున్నాఁడు. అట్టి శాంతి యాత్మజ్ఞానమువల్లనే కలుగవలయును. కనుకనే శ్లోకపూర్వార్ధమందు స్వరూపజ్ఞానమును బెట్టుమనియు

నుత్తరార్థము చేఁదత్ఫలముగా సంసారతాపత్రయ శాంతి చేయుమనియుఁ బూర్ణవిశ్వాసముతో సాధకుఁడు ప్రార్థించు చున్నాఁడు.

శ్లో॥ అంబ ప్రసీద కరుణాసుధయార్ద్రదృష్ట్యా
మాం త్వత్కృపాద్రవిణగేహమిమం కురుష్వ।
ఆలోకయ ప్రణయిహృద్గతశోకహంత్రి!
త్వత్పాదపద్మయుగళం ప్రణమామ్యహం శ్రీః॥ 7

తా॥ అమ్మా! నీ కరుణామృతముచేఁ దడుపఁబడిన చూపుతో నాకుఁ బ్రసన్నురాలవగుము. కన్నతల్లీ! యీ దీనుని నీదయాధనము దాచుకొను కొట్టుగాఁ జేయుము. నినుఁ బ్రొచుచేక్కఁగలవారి హృదయములనంటిన శోకమును బోఁగొట్టుదానా! శ్రీదేవీ! నీయడుగుఁదమ్మిదోయికి నే నెఱఁగుచున్నాను.

వి॥ "అంబ" యనుచున్నాఁడు సాధకుఁడు. తద్భవమైన అమ్మా! యనుమాటతోఁ బిల్చుటే కాదు. "అం+బమతి (వమతి) ఇతి అంబా" పరమాత్మను వెడలఁగక్కుదానా! అనఁగా శివజ్ఞానమును బెట్టుదానా! తండ్రి తత్త్వమును దల్లియే తెల్పవలయును. కావున నంబ యన నాత్మజ్ఞానదాయిని యని యర్థము. నీకృపామృతముతోఁ దడుపఁబడిన చూపు నాపైని బ్రసరింపఁజేయుము— నీవు కరుణతోఁ జూడకున్న స్వరూపజ్ఞానము నాకుఁగల్గదు, అని సాధకుని భావము. శక్తిమంత్రానికంటె భిన్న కాక గాయత్రీ, సరస్వతీ, శ్రీవిద్యాదినామములచేఁ బ్రసిద్ధ యగు మహాలక్ష్మియే

వరద. అనఁగాఁ గోర్కెలనిచ్చునది. తన వరునే (శివునే) యిచ్చునది యని రెండవ యర్థము. "అక్షరం బ్రహ్మ సమ్మితం" మహాలక్ష్మి గాయత్రి. తన్నుగూర్చి గానము చేయువారిని రక్షించునని. ఆమె అధిష్ఠాన, అవస్థాన, అనుష్ఠాన, నామ, రూపములయందు బ్రహ్మముకంటె వేఱు కానిది. ఆమెయే సరస్వతి. అనఁగా బ్రహ్మవిద్యాస్వరూప సరస్వతి. ఆమెయే శ్రీ. అందఱిచేత నాశ్రయింపఁబడునది కనుక శ్రీ. ఈమెయే సావిత్రి. అనఁగా సకలజనని. కావున సాధకుఁడు చనవుతో అమ్మా! నీదయార్ద్రవీక్షణమును దాచుకొను గదిగా నన్నుఁ జేయుమనుచున్నాఁడు. అనఁగా ధనాగారమందు ధనార్జనపరుఁడు నానాఁటికి ధనమును జేర్చుచుండును. అటులే నాయందు నీకృపాధనమును బెంపొందించి సురక్షితముగా నుంచుము" అని ప్రార్థించుచున్నాడు. అమ్మా! నిన్నుఁ జూచు వేడుక గలవారి మనసున నంటిన వనఁటను బోఁగొట్టుదానవు నీవు. అనఁగా నాత్మదర్శనలాలసుల దుఃఖమును దొలగించుట నీపని. అనఁగా నమ్మ పెట్టు తుచ్ఛజాగతిక సుఖములను గోరక అమ్మయే కావలయును' అమ్మనే చూడవలయును. అనఁగా "ఆత్మదర్శనమే నాకుఁ గావలయును." అని మొఱపెట్టు బిడ్డల దుఃఖము నెడలించుట అమ్మవైన నీపని. అట్టి లాభము నీవలనఁ బొందుటకు నీ యడుగుఁదమ్ములదోయికిఁ బ్రణమిల్లుటే ముఖ్యోపాయము. కనుక దానినే చేయుచున్నానని పల్కుచున్నాఁడు. అనఁగా శ్రీః - (బ్రహ్మవిద్యాస్వరూపిణీ!) ఎల్లరచే నాశ్రయింపఁబడుదానా! నీపాదయుగళము ననఁగా రెండు విధములైన నీ వ్యాపకశక్తిని (ప్రకాశవిమర్శశక్తులను) నీకృపవల్లను గురు

రూపముగ వచ్చి నీవే పెట్టిన పెల్లివల్లను గుర్తించి వానికే ప్రణమిల్లుచున్నాను. ఆత్మార్పణమన్నను శరణాగతియన్నను ప్రణామమన్నను నొక్కటియే. ‡

శ్లో॥ శాంత్యై నమోఽస్తు శరణాగతరక్షణాయై
కాంత్యై నమోఽస్తు కమనీయగుణాశ్రయాయై
క్షాంత్యై నమోఽస్తు దురితక్షయకారణాయై
ధాత్ర్యై నమోఽస్తు ధనధాన్యవివృద్ధిదాయై ౧౦

తా॥ అమ్మా! శాంతిస్వరూపిణీ! నీకు నమస్కారము. శరణాగతులను రక్షించుదానా! నీకు నమస్కారము. కాంతిస్వరూపిణీ! నీకు నమస్కారము. ఎల్లరు కోరదగిన మనోహరమైన గుణములకు నెలవైనదానా! నీకు నమస్కారము. క్షమాస్వరూపిణీ! నీకు నమస్కారము. పాపములను దొలంపం గారణమైనదానా! నీకు నమస్కారము. భూస్వరూపిణివియు; పెంపుతల్లివియునైన నీకు నమస్కారము. ధనధాన్యములను విశేషించి పెంపొందించు నీకు నమస్కారము.

వి॥ అమ్మా! శాంతిస్వరూపిణివైన నీకు మ్రొక్కు. విషయములను భోగించుటయందు యథార్థశాంతి లేదు. శాంతియొక్క యాభాసమేయైనను చిత్తమందు బూర్ణ ప్రశాంతభావ మేర్పడక శాంతి జాడయైనను దొరకకున్నను; విషయులను గ్రహించుటవలన వాని ననుభవించుటవలన

‡ ప్రణామరహస్యమునుగూర్చి నా సాధనసామగ్రినో దేవపూజారహస్యమునో చూచునది.

గల్గిన యస్వాభావికచిత్తవిక్షేపమందు దత్యంత శాన్తి క్షణ కాలము మాహృదయములను బవిత్రము చేసినచో నాశాన్తి మూర్తివి నీవే. సర్వభూతములయందును నేమూర్తి యింతయో, యంతయో కానవచ్చును. అది నీవ్యష్టిశాంతి మూర్తి. నీవు నీశాంతిమయమూర్తితో మమ్ము నీయొడి యందు జేర్చి కొన్నప్పుడే శాంతిస్వరూపము ననుభవింపఁ గల్గుదుము. అది క్షణమాత్రమే యైనను అపురూపమే. అమ్మా! శాంతికై వెలుపల నెక్కడనో వెదకు నీబిడ్డలకు ''నాయనలారా! శాంతి వెలిని లేదు. మీలోనే కల''దని తెలియఁ జెప్పుము. నీవు మాయమ్మవు, శాంతిరూపిణివి. నీకుఁ బ్రణామము. ఒక్క యపారశాంతి తక్క మఱేమియు లేనట్టియు; మూఁడు విధముల నుడికి పోవుచున్న మాగుండెను జల్లఁబఱచునట్టియు; నీమహాశాన్తిమూర్తి కడకు మమ్ము లను గొనిపొమ్ము. అది మధుమయము. అనిర్వచనీయము. ఆనీమహతీసమష్టిశాన్తిమూర్తికి మా ప్రణామములు.

అమ్మా! శరణాగతులగు వారిని రక్షించుటయే నీశీలము. కాన నీశాంతి స్వరూపము నర్థించియే నిను మ్రొక్కుచున్నాను. నేను శరణాగతుఁడను. ఆర్తార్పణశీలుఁ డను. నీవు రక్షణశీలవు.

అమ్మా! కాంతి (సౌందర్య) రూపముతో నీవే వెల యుదువు. జీవుఁ డెంత కఠినుఁడే కానిమ్ము; ప్రత్యేకమందును గాంతి యనునది యొకటి గలదు. మనుజుఁ డాకాంతి నింతయో యంతయో యనుభవింపఁ గలఁడు. అంతే గాదు. పూల యందు; స్త్రీలయందు, శశియందు, శిశువులయందుఁ గాన్తి

యేదే నొక విధముగా నుండుటచేతనే వానిని జూచునపుడు మాచిత్తములు వికసించును. అది నీకాంతియే. జీవదేహ మందుఁ గాంతిమూర్తితో నమ్మ యున్నంతకాలము నీకాన్తి మూర్తి ప్రత్యక్ష మగుచుండును. ప్రాణిదేహమునందే కాదు. వృక్షలతాగుల్మపర్వతనదీగ్రహనక్షత్రాదులందంతటను నీ కాన్తిమూర్తి ప్రత్యక్ష మగుచుండును. ఇదే మాయమ్మవైన నీవ్యష్టికాన్తిమూర్తి. ఇంతే కాదు; అమ్మా! వ్యష్టిగా వినయము, పరోపకారపరత్వము, నిస్స్వార్థత, సత్యమృదు హితవాక్కు, శ్రుతివ్యసనము, కృపాళుత, మున్నగు మనోహరగుణములు లక్షింపఁబడినపుడు ఆవ్యక్తి కురూపియే కానీ, అంగవికలుఁడే కానీ వానియందొకవిధమైన మనోహరకాన్తి మాకు గోచరించును; ఆకాంతియు నీస్వరూపమే. కమనీయగుణముల కన్నిఁటికి నీవాటపట్టువు. కావుననే నీవెవ్వరియందట్టి గుణముల రూపముతో వెలయుదువో వారియెడ మాకు నమ్రభావమే కలుగుచుండును. అందువనే "కమనీయగుణాశ్రయా" యనుచు నీకు బ్రొక్కుచున్నాను.

క్రమముగా వ్యష్టివస్తువులను విడచి సర్వభూతమహేశ్వరివైన నీమహాకాంతివంకఁ జూపు పాఱునపుడీసర్వజగత్తు కాంతిమయము, సౌందర్యమయము, మధుమయము నగును. ఈ మాక్షుద్రబుద్ధి సాగినంతవఱకు అమ్మవైన నీకమనీయ కాంతిఁ జూచియే మతిపోవు మేము సర్వత్ర ప్రసరించియున్న రూపహీనకమనీయరూపమును జూచి యనుభవించి యేమై పోవుదుమో? మాయహంతా కాంతి నట్టేటఁ గలిసిపోవును. అయుహాపహాపసాగరమందు మునిఁగిపోయి మేమొట్టి యని

ర్వచనీయభావముల నొందుదువో! అది యెట్టి యింద్ర జాలము, ఏరూపమును జూచి వ్రజాంగనలు మయిమఱచిరో, ఏరూపమును జూచి యాఁబసులు చైతన్యము మేఁత మాని నీయందే చూపు నిల్పినవో, ఏరూపమును జూచి జడ యమునయుఁ బ్రాణముగలదైయుప్పొంగినదో యది యమ్మా! నీరూపము కాదా! ఆమనోహరకాంతి నొకసారి కన్నారఁ గన్నవారికి నీజగమున నీడు లేదు. ఆలోకనీయకాంతి మహత్త్వము నే వర్ణింపఁగలను. విశ్వవ్యాపినియైన నీయనంతకాంతి మూర్తికి నమస్కారము. పిదప నీవ్యష్టిసమష్టికాంతి పుట్టిన యవ్యక్తబీజమైన కారణరూపకాంతిమూర్తికి నమస్కారములు. ఇఁక నీనిరంజనస్వరూపమును గుఱించి మాటిమాటికిఁ బ్రణమిల్లుదును. అచటఁ గాంతి యను నేదియు లేకున్నను గాంతి యున్నది నీకాంతియే. అది కాంతిరూపమునఁ బ్రకాశించినను దాని యవ్యయస్వరూపమునకు రవ్వంతయు వ్యయము లేదు. అపరమకమనీయపరమప్రేమాస్పద పరమాత్మస్వరూపమునకుఁ బునఃపునః ప్రణామములు.

పశులచేఁ బీడింపఁబడియు దాని బదులు సేయఁగల సామర్థ్యముండియు నయ్యపకారము నూరక యోర్చు సామర్థ్యమనెడి శాంతి(క్షమా)రూపముతో నీవే యున్నావు. నీకు నామ్రొక్కు. మాహితచింతకులు పీడించినను నోర్చుకొను పటులే మాయహింతకులను స్తైర్యము సహించు శక్తి కల్గినపు డాక్షమామూర్తితో నీవే మమ్మోపిక పెట్టుకొందువు.

అట్టి పరాపకారసహిష్ణుతయే నీక్షమామూర్తి. నీయీవ్యష్టి క్షమామూర్తికి మా ప్రణామము. ఆనీమూర్తియే మాకు శాంతిని గూర్చును.

ఆక్షమామూర్తి సర్వభూతములందు సమష్టిస్వరూపబోధముగా వ్యాపించినపు డాశ్చర్యోత్సాహరూపములతో నూరింతలుగా హృదయమందు విహరించును. అమ్మా! ఆవిశ్వవ్యాపి క్షమామూర్తియు నీవే. అమ్మవు నీవు. క్షమయే నీమూర్తి. అపరాధమింతయు లేని; యుపకారమిసుమంతయు లేని; యన్యాయము రవ్వంతయు లేని, స్వేచ్ఛాసంచారస్నేహబహిర్వికాసముగల క్షమామూర్తివి నీవే. నీవు రెప్పవేయక మావంకనే చూచుచున్నావు. కనుకనే మేమున్నాము. కాకున్న నీయకృతజ్ఞజీవజగత్తునకస్తిత్వమే యుండదు. నీసత్త నంగీకరింపని యకృతజ్ఞజీవజగత్తునుసైతము సాకుచు నీక్షమామూర్తి కపూర్వోదాహరణము. నీసమష్టిమహాక్షమామూర్తికి నా ప్రణామములు. బీజరూపిణివియు, సర్వకరుణామూర్తివియునగు నీకుం బ్రణామము చేయఁగల్గినపుడే నీనిరంజనక్షేత్రమందు మేము చేరఁగల్గుట. అచట క్షమయు నక్షమయు లేవు. దాని సత్తపైనే క్షమ నిల్చియున్నది. క్షమారూపముగా వెలసినను దాని నిర్గుణసత్తకు వ్యక్తి లేశమును లేదు.

అమ్మా! నీవు శాంతిరూపముగా 'వెలయని జీవుని హృదయమే సర్వపాపములకునునిలయమై యుండును, కనుక

నీరూపమైన ఉమయే సర్వదురితములను తొలగింపఁ గలది. కనుక మాయందు ఉమారూపమున వెలసి మమ్ము దురితదూరులను జేయుము.

అమ్మా! ధాత్రీరూపమున వెలయు నీకు నమస్కారము. భూస్వరూపమున వెలయు నీకు నమస్కారము. సర్వమున కాధారభూతవై నీవు ధరింపకున్న నెట్టి పదార్థమునకును నిల్చు శక్తి లేదు. సర్వమును నీగుంగయందుంచుకొని ధరించుచున్నావు. నీమధ్యాకర్షణశక్తిచేత నీవే సర్వపదార్థములను ధరించి యుంచుటే కాక దురూహ్యమైన వేగమున నాత్మప్రదక్షిణములు చేయుచు, అటులే దురూహ్యమైన వేగమున సవితృమండల ప్రదక్షిణములు చేయుచున్నావు. సవితృమండలమధ్యవర్తియగు విష్ణువు నిన్ను ధరించుచున్నాఁడు. నీవు మమ్ము ధరించుచున్నావు. కనుక విష్ణువునకు ధరణీధరుఁడను నామము ప్రసిద్ధము. నీ వావిష్ణువునకుఁ బ్రియవుకనుక నే ధరణీధరవల్లభవు. తన మధ్యాకర్షణశక్తిచేత విష్ణువు (సూర్యుఁడు) నిన్ను ధరించుచుండగా నీమధ్యాకర్షణశక్తిచేత మమ్ము ధరించుచున్నావు. కనుక నీవు ధాత్రివి. మఱియు ధాత్రివి అనఁగా మాపెంపుడుతల్లివి. మముఁ గన్నతల్లులు శైశవమందు స్తన్యదానమాత్రము చేతనే పెంతురు. అన్నప్రాశనసంస్కారమైన నాఁటినుండి నీవవ్యాజకృపతో మాకిచ్చు సకలవిధధాన్యాదిసస్యముల వల్లనే మాయన్నమయకోశపోషణమగుచున్నది. నీవు రత్నసువర్ణాదిధాతువులను ధరించినదానవు. వసుంధరవు. ఆరత్నసువర్ణాదులు మాభౌతికధనము. అంతే కాక పృథుశరీర

ధారిణి వగుటచే పృథ్వీనామమైన నీతత్త్వము నెఱింగి కొన్నపుడు జ్ఞానమునకే యమూల్యధనము మాకబ్బి ప్రాణమయమనోమయాదికోశములను సైతము హోమద్రవ్యము నిచ్చు ధాత్రివి నీవే యని తెలిసికొనఁగలము. నీ తెలివి గల్గినపుడే నీవల్లభుఁడైన విష్ణుని తెలివియు మాకుఁ గల్గును.

శ్లో॥ శక్త్యై నమోఽస్తు శశిశేఖరసంస్తుతాయై
రత్యై నమోఽస్తు రజనీకరసోదరాయై।
భక్త్యై నమోఽస్తు భవసాగరతారకాయై
మత్యై నమోఽస్తు మధుసూదనవల్లభాయై। ౧౧

తా॥ శ్రీదేవీ! నీవు శక్తివి. చంద్రశేఖరునిచేఁ గొనియాడఁబడినదానవు. అమ్మా! నీవే రతిదేవివి. నీవే చంద్రునితోఁబుట్టువవైన లక్ష్మీదేవివి. నీవే భక్తిస్వరూపిణివై సంసార సముద్రమును దాటించుదానవు. నీవే మతిస్వరూపిణివి. మధువను నసురుని మట్టుపెట్టిన విష్ణువునకుఁ బ్రియవు. నీకు మానమస్కారము.

వి॥ అమ్మా! నీవు శక్తివి అసాధారణసామర్థ్యరూపమున వెలయుచున్నావు. "శక్తిః కుండలినీతి, యా నిగదితా అ, ఉ, మ, సంజ్ఞా జగన్నిర్వాహే సతతోద్యతా" (త్రిపురాసారము) జగన్నిర్వాహకత్వమనఁగా సృష్టిస్థితిలయాదులైన యనన్యసాధారణమైన కార్యములయందు సామర్థ్యమే. అపుడు నీవు సమష్టికుండలినీశక్తివి. నీవే పిండాండమందుండి సర్వకార్యములను నిర్వహించుదానవు, అపుడు నీవు వ్యష్టి

కుండలినీశక్తివి, నీవు శశిశేఖరసంస్తుతవు. శక్తివైన నీతోఁ గూడుటచేతనే సృష్టిని గావించి కాముఁడనఁబడు శివుఁడు సృష్టిస్థితిలయాదిప్రభువుగా నెన్నఁబడుచుండుటచే నాతఁడును నిన్నుఁ గొనియాడుట సహజము. కనుకనే నిన్నుఁ గామేశ్వరి, కామాక్షి, కామపూజిత, కామమోహిని మున్నగు పేళ్లతో శాస్త్రము కొనియాడినది.

రత్యై నమో౽స్తు-రతిరూపవైన నీకు నమస్కారము. జగత్త్రయం దసమానసౌందర్యవతి యని వాసికెక్కిన మన్మథుని భార్యయైన రతిదేవిరూపమున నీవెయై యున్నావు. సృష్టిని గావించినపుడే శివుఁడు కాముఁ డనిపించుకున్నాఁడు. కావున కామపత్నివైన రతివి నీవే. రతికి జగద్విఖ్యాతిఁ దెచ్చిన సౌందర్యరూపమున నీవే వెలయుటచే రతిరూపవు నీవే. మఱియు రతి యనఁగా నాసక్తి. అది సృష్టికామరూపమైనది. రతిభర్తయైన మన్మథుని పేర్కొన్నియు శివునకును జెల్లును. సౌభాగ్యవిద్యాన్యాసములందు "ఈశానమనోభవమూర్ధ్నే నమః — తత్పురుషమకరధ్వజవక్త్రాయ నమః — అఘోరమన్మథహృదయాయ నమః — వామదేవకందర్పగుహ్యాయ నమః — సద్యోజాతకామరాజపాదాభ్యాం నమః" — అని తంత్రములందు మన్మథుని పేళ్లే కామేశ్వరుఁడైన నీ భర్తకును బ్రసిద్ధముగఁ జెల్లుచున్నవి. కావున శివరాజ్ఞివైన నీకు రతినామము సార్థకము — కామకళవు నీవే, అనఁగాఁ గాముని శ్రేష్ఠశక్తివి నీవే. నీ కామకళారూపము నగ్గడించు బీజాక్షరము — 'ఈం' కారము శ్రీసూక్తమందు మహాలక్ష్మీబీజముఁగాఁ జేర్కొనఁబడినది. ఇదే "పద్మిని

మీం శరణమహం ప్రపద్యే" (శ్రీసూక్తము). మఱియు మాతృకాసరస్వతీస్తుతియందు "కామీకారాక్షరోద్ధారాం సారాత్సారాం పరాత్పరాం। ప్రణమామి మహాదేవీం పరమానందరూపిణీం" అని కొనియాడఁబడినది. కనుక నీవే మహాలక్ష్మివి. నీపుట్టిన తావు సముద్రమని పురాణప్రసిద్ధము. నీతోఁబుట్టువే చంద్రుఁడనియుఁ బ్రసిద్ధము. సముద్రుఁడనఁగా మనోరూపము నొందని యనఁగా నెట్టి సంకల్పము లేని నిర్గుణపరమాత్మ. పరమాత్మకే సముద్రశబ్దము శ్రుతిప్రసిద్ధము. సముద్రమథనమనఁగా నిశ్చలానంద స్వరూప పరమాత్మయందు సంకల్పము కలుగుట. అకలుగునపుడు లక్ష్మిపేర నీవే వెలసితివి. తచ్ఛక్తివే యైన నీవు వెలసితివి, నీతోడనే చంద్రుఁడుదయించెను. "చదిఆహ్లాదనే, రకి దీప్తౌ" అను రెండు ధాతువులవలన నుత్పన్నమైనది చంద్రశబ్దము, అనఁగా నానందము దీప్తియు ననెడి రెండు లక్షణములు కలవాఁడు చంద్రుఁడు. నిశ్చలానందసముద్రుఁడైన పరమాత్మ సంకల్పముచేతనే చంద్రుఁడుదయించెను. దీప్తి యనఁగాజ్ఞానము. జ్ఞానానందస్వరూపుఁడని యర్థము. "సూర్యాచంద్రమసౌ ధాతా యథాపూర్వ మకల్పయత్" శ్రుతి. కనుకనే నీవు చంద్రసోదరి వైతివి. నీకుఁ బ్రసిద్ధమైన "ఈం"కారమే సౌభాగ్యవిద్య పేటి పంచదశాక్షరవిద్యయందు (కాదివిద్యయందు) ఇమిడియున్నది. కనుకనే ఉపనిషత్తు "ఏషా పంచదశాక్షర్యేవ షోడశాక్షరీ" అని షోడశాక్షరీమహావిద్యయందు షోడశాక్షరముగా 'ఈం' కారమునే ప్రతిపాదించినది. ఆయుపనిషత్తునందే యీవిషయము "చత్వార ఈంబిభ్రతి క్షేమయంతః" క్షేమమనఁగా

లక్ష్మీబీజము. అదే "ఈం". నీశక్తితత్త్వము నెఱింగిన వారిలో నీవే భక్తిరూపమున నుదయింతువు. భక్తిపేరిటి ప్రీతి నీమెతల నాటుకొనుటకు నిన్ను గూర్చిన తెలివియే మూలము. ఆత్మజ్ఞానమే భక్తినుత్పాదించును. జ్ఞానమే భక్తి యని శ్రీశంకరభగవత్పాదులును దమ యుపదేశ సాహస్రియందు నుగ్గడించిరి. నీమహిమాపారమ్యాదులను స్మరించుచు నీకంటె వేఱు కానిదే 'నేను' అనెడి జ్ఞానము స్థిరపడినపుడు సాధకశేఖరుఁడు నిను విడిచి యుండలేఁడు. ఆ యవస్థయే భక్తి. అనఁగా "త్వమేవాహం" అనెడి జ్ఞానమందు నిల్వఁగల్గినపుడు పరమానందస్వరూపిణివైన నీవు భక్తుల కచ్యుతవై సంసారసాగరమును దాటించు తెప్పవై ధన్యులఁ జేయుదువు.

ఓ తారాదేవీ! నీకు నమస్కారము. తాత్కాలిక ప్రయోజనమందుఁ బ్రవర్తించు మనస్సునకే మతి యని పేరు. అట్టి నీకు నమస్కారము. నీవు మధుసూదనవల్లభవు. మధువను రాక్షసుని మట్టుపెట్టిన విష్ణువునకుఁ బ్రియవు. నీకు నమస్కారము. పరమార్థ మేమనఁగా మధుకైటభులు విష్ణునాభికమలమందుండిన నలువను జంప నెంచి వచ్చినపుడు విష్ణుని కన్నులను యోగనిద్రారూపమున నీవు క్రమ్మి యుంటివి. అపుడు విష్ణువుచేతనే యా రాక్షసులను జంపించుటకై బ్రహ్మ నిన్ను స్తుతింపఁగా నిదే తాత్కాలికప్రయోజనమని నీవు యోగనిద్రారూపమును విడిచి విష్ణుని మేల్కొల్పితివి. అదే నీమతిస్వరూపము. కేశవాదులు దానినే పూజింతురు. కనుకనే మధుసూదనవల్లభవు. కావు

వనే యిచట మధుసూదనవల్లభాయై అనఁబడినది. "యాను
భూతిరుదితా మతిః పరా వేదమానపరతా శుభావహా।
తామతీవ సుఖదాం స్వయం శివాం కేశవాదిజనసేవితాం
నుమః"—(సూతసంహితా) మధుకైటభులు.ఇష్టసాధకముల
మందు ప్రయత్నించుట మనఃశక్తియొక్క యోగనిద్రా
స్వరూపము మధుకైటభనాశనము—అను వాని యాథా
త్మ్యకరహస్యార్థము నా వ్రాసిన సాధనసామగ్రి మొదటి
మాటయందు విపులముగాఁగలది చూడుఁడు. అంతే గాక
మనస్సునం దనుభూతి కల్గినపుడు దానికే మతి యనిపేరు.
అనుభవజ్ఞానమును గల్గించు సాధనము కలది. అట్టి యను
భవజ్ఞానముతోఁగూడిన మానసికావస్థకే మతి యని పేరు.
అదియే మంగళప్రద; శుభావహా; అదియే శివశక్తి.

శ్లో॥ లక్ష్మ్యై నమోఽస్తు శుభలక్షణలక్షితాయై
సిద్ధ్యై నమోఽస్తు శివసంగసుపూజితాయై।
ధృత్యై నమోఽస్త్వమితదుర్గతిభంజనాయై
గత్యై నమోఽస్తు వరసద్గతిదాయికాయై॥ ౧౨

తా॥ అమ్మా! నీవు లక్ష్మివి. శ్రీంబీజరూపిణివి.
శ్రీంబీజము లక్ష్మి యనఁగా ధనధాన్యసువర్ణరజతగృహా
పుత్రదారాదిపార్థివలక్ష్మీస్వరూపిణికిని. బ్రహ్మవిద్యారూప
సరస్వతికిని జెల్లును. తద్రూపిణివైన నీకు నమస్కారము.
శుభలక్షణలక్షితవైన నీకు నా ప్రమొక్కు. సిద్ధిస్వరూపిణివియు,
దేవసఖుఁడైన కుబేరునిచేఁబూజింపఁబడుదానవునైన నీకు

నమస్కారము. ధారణశక్తిస్వరూపిణివైన నీకు నానమస్కారము. జననమరణచపేటలనెడి దుర్గతిని బోగొట్టు నీకు నమస్కారము. గతిరూపిణివైన నీకు నా మ్రొక్కు. మోక్షమనెడి సద్గతి నొసంగు నీకు నా యేతికోళ్ళు.

వి॥ అమ్మా! నీవు లక్ష్మివి. శ్రీంబీజరూపిణివి. శ్రీం బీజము లక్ష్మికిని, అనఁగా ధనధాన్యసువర్ణరజతగృహపుత్త్రదారాదిపార్థివలక్ష్మీస్వరూపిణికిని, బ్రహ్మవిద్యారూపసరస్వతికిని; చెల్లును. తద్రూపముతోడి నిన్నుఁ బూజించు శుభతిథియే శ్రీపంచమిపేరఁ బ్రసిద్ధము. చైత్రశుద్ధపంచమినాఁడు మొదలు పూర్ణిమాంతముగా బ్రహ్మవిద్యాస్వరూపిణిగా నిన్నుఁ బూజింతురు. నీవు సర్వలక్షణసంపన్నవు. సర్వదా భక్తుల నొకకంటఁ జూచుదానవు. కనుక లక్ష్మివి. సౌందర్యరూపిణివి. సంపద్రూపవు;

అమ్మా! నీవు శుభలక్షణలక్ష్మివి. ఒక వ్యక్తియందేని, ఒకపదార్థమందేని, శుభలక్షణములు కానవచ్చినపుడు నీవే యట్టిరూపముతో నిలిచి యున్నావని గుర్తింపవలయును. ఒకవ్యక్తియందు సత్యము, శౌచము, శ్రుతివ్యసనము, ఆత్మాభిముఖ్యము, దయాళుత్వము, సత్సాంగత్యము మున్నగు లక్షణములు కానవచ్చినపుడు నీవే యట్టిలక్షణములతో నచట నిలిచియున్నావని గ్రహించుకొందుము, అట్టి నీపుత్త్రుఁడు కాయికముగా దుర్బలుఁడే కాని, కురూపియే కాని, ఏయాశ్రమమందుండనీ వానియందు నీవే లక్షింపఁబడుదువు. అట్టి నీకు నమస్కారము.

అమ్మా! నీవు సిద్ధిస్వరూపిణివి. అణిమాద్యష్టసిద్ధులును నీస్వరూపములే. అంతే గాక భగవంతుఁడు తన గీతావాక్యములలో పారలౌకికపాంథసిద్ధియే సిద్ధి యనక యాత్మజ్ఞానసిద్ధినే సిద్ధియని రూఢి చేసినాఁడు. ఆత్మజ్ఞానసిద్ధి శివసంగులకే కలుగును. కనుకనే వారు నిన్నుఁ బూజింతురు. అనఁగా శివసంగమును, బరమాత్మతో నైక్యమొందుటను, అనఁగా 'శివోఽహం' అనెడి మహావాక్యార్థసిద్ధికై శివస్వరూపవు, సిద్ధిస్వరూపవునైన నీవే పూజింపఁబడుదువు. శివసంగుఁడనఁగాఁ గుబేరుఁడు. సుప్రసిద్ధ శ్రీవిద్యోపాసకులగు పదునైదుగురిలో (శివసంగులలో) కుబేరుఁడొకఁడు. అతనిచేఁ బూజింపఁబడుదానవు. శక్తివైన నిన్నుఁ బూజింపక శక్తిమంతుని జాడ దొరకదు. సర్వదేవతాగాయత్రీమంత్రములయందును శక్తిధ్యానమే సాధకుల ధీప్రచోదనమునకు హేతువను నుపదేశము, ఆదేశము కానవచ్చుచు సాధకవ్యవహారమందుఁ దప్పనిదైనది.

అమ్మా! ధృతిస్వరూపిణివి నీవే. ధృతి యనఁగా నింద్రియములచేత గ్రహింపఁబడిన యెట్టి విషయమైనను చిత్తమునుండి జారిపోకుండుటే. దీనికే ధృతి యని పేరు. అది లేనిచో జనున కెన్ని దుర్గతులో కల్గును. ధృతి యనెడి యామానసికావస్థయే స్మృతి యనఁబడును. శ్రీశంకరాచార్యులు ధృతిరూపస్మృతినే "బ్రహ్మాహమస్మీతి స్మృతిరేవ మేధా" అని మేధగా వర్ణించిరి. అమ్మా! ధృతిరూపమున నీవు నీ బిడ్డల ననుగ్రహించినపుడే వారికి దుర్గతులుండవు. మఱియు ధృతి యనఁగా ధారణాశక్తియే, కాక ధైర్యము.

ధీరుఁడై యుండుటే ధైర్యము. ధీరుఁడనఁగా నెవ్వని చిత్తము మారిపోదగినకారణము పట్టినను మారదో వాఁడే ధీరుఁడు. "వికారహేతౌ సతి విక్రియంతే యేషాం న చేతాంసి త ఏవధీరాః" (అని కాళిదాసుఁడు) ధృతి యనెడి బుద్ధి భావము లేనివారే మారిపోవుటకైన విషయములచేత నాకర్షింపఁబడుచు మనస్సును మార్పులకై యొప్పగించి దుర్గతి పాలగుదురు. అనఁగా సుఖదూరు లగుదురు. సంసారబంధమును వీడ్కొన లేరు. కావున ధృతిరూపమున నీభక్తుని హృదయమున నీవే వెలసి, దుర్గతి భంజనము చేయుదువు. మఱియు ధృతిపదము యోగవిశేషమునకును, అధ్వరమునకును ప్రసిద్ధముగాన, నీవే ధృతియోగరూపవు; యజ్ఞరూపవునై తత్సాధనవిశేషమున వెలసి సాధకుల దుర్గతిని తొలగింతువు. కనుకనే ధృతిరూపవై దుర్గతిని భంజించు నీకు మ్రొక్కుచున్నాము.

అమ్మా! మాగతిరూపమున నీవే వెలయుచున్నావు. ప్రతి జీవుఁడును ప్రతిక్షణమందును నీవైపునకే పరుగిడి వచ్చుచున్నాఁడు. ఉపలభ్యమానగతిరూపమున నీవే వెలయుచున్నావు. నీవు స్వరూపముచే నిర్వికారవు. నీవు నిత్యస్థిరవైనను జీవుల గతిరూపమున భాసిల్లుచున్నావు. జీవులెల్లరు నీయాగతిమూర్తిని గానలేకుండుటచేతనే హతాశులై భగ్నోద్యములై విషణ్ణులై చెడుచున్నారు. తెలిసియో తెలియకో జీవుఁడు నీవైపునకే వచ్చుచున్నాఁడనుట తెలియలేకుండుటచేతనే స్వజనముతోనో, విత్తముతోనో, యెడబాటు కల్గినపుడు దుఃఖపడి చెడుచున్నాఁడు. జీవుఁడు నిన్ను మఱచుచున్నాఁడు. కాని నీవు మాత్రము జీవులను మఱువవు.

ఆమ్మా! జీవుఁడు నీగతిమూర్తిని జూచి యుద్యమశీలుఁడు కాఁగోరెనేని వానిలోలోనే యొకయసంతృప్తి, యొకయపూర్ణత, సర్వదా తలయెత్తుచునే యున్నవి. అదె నీగతిమూర్తి. నిన్నుఁజూచి యాదరించి ప్రేమింపవలయును. నిన్ను దుష్టయనుగా నెంచి మోసపోరాదు. నీ వెంత సులభముగా దొరకఁగలవో తెలిసికొనవలయును. కోరిన వస్తువొక్కటి లభించినంతనే జీవునిలో నుత్తరక్షణమందే మరల నసంతృప్తి తలయెత్తుచుండును. ఈయసంతృప్తి నీయెడనే పరిసమాప్తి నొందును. నీయందుఁ బూర్ణముగా నాత్మవిస్మృతి కలుగనంత దాఁక వాని యసంతృప్తి యణఁగదు. శుద్ధబోధస్వరూపవైన నీయందుఁ జేరిపోఁగల్గుటచేతనే యీయతృప్తి తొలఁగి పరితృప్తి లభించును. నీవే గతిరూపమైన జననమరణపరంపరను దాటించుకొనిపోవుచుందువు. జీవుఁడొక్కక్షణమైనను స్థిరముగానుండు నుపాయము లేదు. తాను దనమనస్సు చంచలమని యెంతగా ధిక్కరించుచున్నాఁడో తనకు తెలియకయె యెంతగా నకర్మణ్యుఁడగుచున్నాఁడో యూహించుకొనవలయును. కాని నీవే గతిరూపమునఁ బ్రతిక్షణము తన్నుఁ జంచలునిఁగాఁ జేయుచున్నావని కానలేకున్నాఁడు. అసంతృప్తియే గతిలక్షణము. గతి యున్నంతదాఁకఁ జిత్తము చంచలముగానే యుండును. జీవుఁడు అయ్యో! తన చిత్తవిక్షేపమును గాంచక నీగతిమూర్తిని గాంచి ముగ్ధుఁడగుచున్నాఁడు. నిన్నుఁబొందెననుచు విశ్వసింపవలయును. తన యసంతృప్తి తొలఁగిపోవుట తానే కనుఁగొనును. అపుడు

మాయయన్న మహాలక్ష్మియే సద్గతిదాయికయని గ్రహింపఁగలము. అనఁగాఁ ప్రతిబింబాభ్యపరశివస్వరూపమును జేర్చు దానవు నీవే యని జీవుఁ డెఱుంగఁగలఁడు.

శ్లో॥ దేవ్యై నమోఽస్తు దివి దేవగణార్చితాయై
భూత్యై నమోఽస్తు భువనార్తివినాశకాయై,
శాంత్యై నమోఽస్తు ధరణీధరవల్లభాయై
పుష్ట్యై నమోఽస్తు పురుషోత్తమవల్లభాయై. ౧౩

వివ॥ అమ్మా! నీవు దేవివి. ద్యోతనక్రీడనశీలవు, సర్వబ్రహ్మాండజాలరూపమున నిన్ను నీవు వెలయించుకొనుటే కాక వానితో సృష్టిస్థితిసంహారతిరోధానానుగ్రహములనెడి యైదాటల నాడుకొందువు. ఇమ్మాట తెలిసి జ్ఞానవంతులై దేవగణములలోఁ జేరినవారెల్లను సృష్టిస్థితిలయాదికారణభూతమహాదేవివి నీవే యని నిన్నే పూజింతురు. కావున నీవు దేవగణార్చితవు. నీకు నమస్కారము.

అమ్మా! నీవు భూతివి. శుద్ధసత్త్వగుణస్వరూపవు. 6 వ. మంత్రమందుఁ జెప్పఁబడినట్లు నీవు భూతికరివి మాత్రమే కావు. భూతిస్వరూపవును నీవె. అణిమాద్యష్టభూతుల స్వరూపమును నీదే. భూతి యనఁగా నైశ్వర్యము. ఎవ్వరి సంకల్ప మమోఘమో యతఁడీశ్వరుఁడు. ఈశ్వరభావమే యైశ్వర్యము. అనఁగా సర్వసమర్థత. దేనియందేని, ఏ వ్యక్తియందేని, సామర్థ్యమే దనిఁదోఁచిన, నయ్యది నీవిభూతియే. నీసామర్థ్యమే. అట్టి నీభూతిమూర్తి నెఱింగికొని

సేవించిన వారియెడ నట్టి భూతి (ఐశ్వర్య) రూపముననే సాక్షాత్కరించి వారి వారి యార్తులను దొలఁగింతువు. కనుకనే నీవు భువనార్తివినాశినివు. సౌఖ్యప్రదాయికవు. అట్టి నీకు నమస్కారము.

అమ్మా! నీవు శాంతిస్వరూపిణివి. ఇంద్రియక్షోభ మును సహించుట, బ్రహ్మచర్యాదిక్లేశముల నోర్చుకొనుట యనునదే శాంతి. ఆరూపముతో నీవే వెలయుచున్నావు. నీకు నమస్కారము.

ఓర్పునకుం బ్రసిద్ధి కెక్కినది నీస్వరూపమేయైన ధరణి. భూస్వరూపవై విశ్వమునంతటిని ధరించుటచేత నీవే ధరణివి. అట్టి యసామాన్యశక్తిస్వరూపిణివైన నిన్ను ధరించువాఁడు ధరణీధరుఁడు. విష్ణువు. సర్వంసహా (అన్నింటినిసహించునది) యనుపేర వెలయు భూరూపిణివైన నిన్ను ధరించుటచేతనే విష్ణువునకు ననఁగా సర్వత్రవ్యాపనశీలుఁడైన భగవంతునకు ధరణీధరనామము ప్రసిద్ధము. సర్వకారణభూతశక్తివైన నిన్ను ధరించుటచేతనే తాను నీకంటె వేఱుకాని భగ మనెడి షడైశ్వర్యసంపత్తికలవాఁడై భగవంతుఁడని వాసి కెక్కిన వానికి నీవే ప్రీతినిగూర్చుదానవు. ప్రీతిపాత్రమవు నీవే. కనుక నీవు ధరణీధరవల్లభవు.

పక్షాంతరమున ధరణీధరమనఁగా భూమిని ధరించునది. పర్వతము. హిమవంతుఁడనుపేర వెలయు పర్వతమునకు బొట్టెవై వెలసి, ప్రేమపాత్రమవగుటచేతను నీవు ధరణీధరవల్లభవు. ''అస్త్యుత్తరస్యాం దిశి దేవతాత్మా హిమా

లయో నామ నగాధిరాజః" (కాళిదాసుఁడు) పరదేవత వైన నీవు దేవతాత్ముఁడైన నగాధిరాజహిమవంతునకు బొట్టువై పుట్టి ప్రీతిఁ గొల్పుట వింత గాదు; ధర్మము. కావుననే హిమవంతుని బిడ్డవై వాని విజయపతాకవై ప్రీతి గల్గించితివి. చైతన్యమయివైన నీవు తన బొట్టువగుటచేతనే పార్వతీనామమునఁ బరఁగి శివునకును వల్లభవైతివి. కావున నీ స్తుతియందే "శివసంగసుప్రాణితా, శివా." మున్నగు నామములతో నిన్నుఁ జేర్కొనుట అయినది.

అమ్మా! నీవు పోషణశక్తిస్వరూపిణివి. సర్వభూతములకును బుష్టి నొసంగుచున్నావు. సకలజననివి, భూతధాత్రివి, నీవే కనుక యేని కేవిధమైన పుష్టి కావలెనో దానిని నీవే పెట్టుచున్నావు. సస్యాదులచేఁ బోషింపఁబడు శరీరములకు భూస్వరూపవై నీవే సర్వసస్యముల నీనుచున్నావు. నీవే చంద్రస్వరూపవై యోషధీలతలఁ బెంచుచున్నావు. నీవే సూర్యస్వరూపవై భూతములకు దృష్టిపుష్టి నొసంగుచున్నావు. అంతే కాదు అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయకోశములకుఁ బుష్టి నొసంగుచున్నావు. అన్నపూర్ణేశ్వరివి. దేవీ! నీకు నమస్కారము.

అమ్మా! నీవు సర్వభూతములకు సర్వవిధముల పుష్టి నొసంగుటచేతనే నీవల్లభుఁడైన విష్ణువునకు జగత్పుష్టికర్త యనుమాట దక్కినది. కనుకనే నీవాతనికి వల్లభవు. మఱియు సర్వమాఁదును నీపుష్టిమూర్తిని దర్శించి నమస్కరించు పుణ్యశ్రేష్ఠులను నీవు ప్రేమఁజూతువు. వారును

నీకమనీయమైన నీపుష్టిమూర్తిని దర్శించి మేలొందుటచే నీమొదలఁ బ్రీతిపెరి భక్తిని జూపుదును. అమ్మా! నీకు నమస్కారము.

శ్లో॥ సుతీవ్రదారిద్ర్యవిదుఃఖహంత్ర్యై
నమోఽస్తు తే సర్వభయాపహంత్ర్యై,
శ్రీవిష్ణువక్షఃస్థలసంస్థితాయై
నమోనమః సర్వవిభూతిదాయై. ౧౪

తా॥ జనులను మిగుల బాధించు లేములను వాని వల్లనైన దుఃఖములను బోగొట్టునట్టినీకు నమస్కారము. సమస్తమైన భయములను తొలఁగించుదానవును, శ్రీమహావిష్ణుని వక్షఃస్థలమందు నిలిచి యున్నదానవును, బహువిధములైన సంపదల నొసంగుదానవును, నగు నీకు మా నమస్కారము.

వి॥ అమ్మా! జనులను మిగుల బాధించు లేములను, వానివల్లనైన దుఃఖములను బోగొట్టుదానవు. నీవు మహాలక్ష్మివి, సకలజననివి. భక్తుల లేములను జూచి యోర్వఁజాలవు. ఆలేములవల్లనైన దుఃఖములను, భయములను బోఁగొట్టుదానవు నీవే. దీనిని మఱికొంత పరిష్కారభావముతోఁ దెలియ యత్నింతము. దారిద్ర్యములు వివిధములు. ధనదారిద్ర్యము, విద్యాదారిద్ర్యము, సంతానదారిద్ర్యము, మున్నగునవెన్నో కలవు. వానివల్లనే యనేకభయములు. దారిద్ర్యమనగా నభావబోధమే. అభావబోధమనఁగా లేమి తోఁచుటయే. అభావబోధ ముండుటవల్లనే దుఃఖము కల్గును.

దుఃఖముచేతనే భయము కల్గును. కనుక దారిద్ర్యదుఃఖ భయములనెడి మూడును నొండొంటితోఁ గలిసియుండును. ఈ దారిద్ర్యమనునది చిత్తధర్మము. చిత్తమందెల్లప్పుడు నేదేనోక భావముండనే యుండును. ఈ యభావబోధమును (దారిద్ర్యమును) దొలఁగించుకొనుటకే యీ జగత్తునందీ కోలాహలము పరుగులెత్తుట. ఎంత కూడఁబెట్టినీ యెంత భోగింపనీ, చిత్తక్షేత్రమందింకను క్రొత్త లేములు తలసూపుచునే యుండును. ఈ దారిద్ర్యము తొలఁగక దుఃఖభయము లెన్నఁడును దొలఁగిపోవు. త్రైలోక్యమందు దేశమందంతటను వ్యాపించి భయానకదరిద్రతామూర్తిరూపము కానవచ్చుటకు ఈ యభావబోధమే కారణము. అభావబోధ మెంత యధికముగా నున్నదో యంతగా సామగ్రిసంచయము, భోగము ననువానిఁయభావము లేదు. ఏవస్తువు లభించినంత నీయభావము తొలఁగునో చెప్పనా? అదే బుద్ధి. అట్టి బుద్ధి యోగము నిన్నుఁ గొల్చుటచేతనే మాకు లభించును. అమ్మా! నీవే కృష్ణరూపమున "బుద్ధియోగం దదామ్యహం" అని గొంతెత్తి చేయెత్తి యభయప్రదానము చేసితివి. బుద్ధి యన నేమి? "తత్త్వజ్ఞానలక్షణా బుద్ధిః". ఆ బుద్ధి యశుభముగా (మలినముగా) నుండునంతదాఁక సర్వవిధముల యభావముల నశింపఁజేయఁగల వస్తువుయొక్క స్వరూపమే గానఁబడదు, కనుకనే యభావబోధ మేవిధముగాను తొలఁగదు. గాన శుభమతి (నిర్మలినమైన మతి) యావశ్యకము. అది సర్వమంగళవైన నిన్ను స్మరించుటచేతను, మ్రొక్కుటచేతను, లభించును. ఏది లభించినంత మహోద్గాని లాభమును గొప్ప

దనిపించదో, దేనియందు నిల్వఁగల్గుటచేతఁ సహా దుఃఖ భయములు వచ్చి పడినను చెదరుపాటుండదో, యాపరమానందమయసత్యవస్తు వేదో, ఏది లభించుటచే దారిద్ర్య దుఃఖభయములు కడుందొలఁగిపోవునో దాని జాడ నెవ్వరు చూపుదురు? దాని యమ్మా! నెవ్వరిత్తురు? మా చేయు నమస్కారములవలన నీ సహజప్రసాదగుణమువలన లభించు శుద్ధ మతియే (నిర్మలబుద్ధిసత్త్వమే) ఉపనిషద్భాషయందు దీనినే ప్రజ్ఞయందురు.

“అపరోక్షానుభవపర్యంతవిచారిణీ బుద్ధిః ప్రజ్ఞా” ప్రజ్ఞ ప్రకాశించునపుడే జీవుఁడు పరమాత్మయైన నీస్వరూపానుభవము చేయఁగలఁడు. అప్పుడే లేములు, గొడవలు, భీతులు నన్నియుఁదొలఁగిపోవును. అపుడే నీకు భక్తినమ్రులమై నమస్కరింతుము. అమ్మా! జీవత్వాహంకారము విడిచి నమస్కరించుటే పుత్రత్వము; తీవ్రదారిద్ర్యదుఃఖ భయములను దొలఁగించుటే నీమాతృత్వము.

సప్తశతియందు మహిషాసురవధానంతరము శక్రాదులు చేసిన స్తుతియందలి “దుర్గే స్మృతా హరసి భీతిమశేష జంతోః, స్వస్థైః స్మృతా మతిమతీవ శుభాం దదాసి। దారిద్ర్య దుఃఖభయహారిణి కా త్వదన్యా, సర్వోపకారకరణాయ సదార్ద్రచిత్తా॥” అనునీమంత్రవ్యాఖ్యయే యీలక్ష్మీహృదయమందలి “సుతీవ్రదారిద్ర్యవిదుఃఖహంత్ర్యై నమోఽస్తు తే సర్వభయాపహంత్ర్యై॥”-అను మంత్రమునకు జెల్లును.

అమ్మా! జగత్పాలనశీలుఁడగు విష్ణుఁడు సకలజనని వైన నీసంతానమునకగు తీవ్రదారిద్ర్యదుఃఖభయములను నమస్కారమాత్రముచేతనే తొలగింపఁగల శక్తిమతివైన నిన్ను వక్షమందు సుస్థిరముగా ధరించినాఁడు, అనుటను దెల్పుటకే మంత్రమందు 'శ్రీవిష్ణువక్షఃస్థలసంస్థితా' అని చెప్పఁబడినది. శ్రీ+విష్ణు = లక్ష్మితోఁగూడినవిష్ణువు. శవర్ణ, రేఫ, ఈకారములు చేరి శ్రీశబ్దమైనది. శవర్ణమానందార్థకము; రేఫము తేజోఽర్థకము; తేజస్సు అనఁగా జ్ఞానము; ఈకారము శక్తివాచకము; "శామీంకారాక్షరోద్ధారాం సారాత్సారాం పరాత్పరాం। ప్రణమామి మహాదేవీం పరమానందరూపిణీమ్॥ (మహాత్మ్యకాసరస్వతీస్తుతి) జ్ఞానానందస్వరూపపరాశక్తి శ్రీ యని యర్థము. ఆమెయే లక్ష్మి. అట్టి తన శక్తితోఁగూడిన విష్ణువు శ్రీవిష్ణువు. మఱియు 'శ్రీయతే సర్వైరితి శ్రీః' - ఎల్లరచే నాశ్రయింపఁబడునది కనుక శ్రీః; లేదా, యిచట శోభాయుక్తుఁడైన విష్ణువనియును జెప్పవచ్చును. అట్టి విష్ణుని గుండెయందు స్థిరముగా నుండునది యని యర్థము. భావమేమనగా జననీజనకులు లక్ష్మీనారాయణులు. శక్తి లక్ష్మి; శక్తిమంతుఁడు నారాయణుఁడు; శక్తిమంతుఁడెప్పుడును శక్తిని ధరించియే యుండును. ప్రజాపాలనశక్తి జననిదే. అనఁగా శ్రీదేవి! నీదే. నీభర్తయైన విష్ణువునకు స్థితికర్తృగౌరవమును గూర్చుచు నాతని విభూతులకు (గొప్పదనములకుఁ) గారణమీవే యగుచున్నావు. నీవివిధశక్తిస్వరూపములే విష్ణుని విభూతులు నీబిడ్డలయందు నైత మేదేని విశేషభూతి కానవచ్చిన నయ్యది నీస్నేహ

ముచే నైనదే. ఈమంత్రమునందలి యుక్తార్థమున 'నమో నమః' యనుట పునరుక్తి కాదు. లక్ష్మీనైన సీతను, లక్ష్మీ ధనుండైన నారాయణునకును సమానభక్తితో ప్రమోక్కుచున్నాననుటకే. అమ్మా! ఆదిదంపతులకు వీరికి నానమస్కారములు.

శ్లో॥ జయతు జయతు లక్ష్మీర్లక్షణాలంకృతాంగీ
జయతు జయతు పద్మా పద్మసద్మాభివంద్యా।
జయతు జయతు విద్యా విష్ణువామాంక సంస్థా
జయతు జయతు సమ్యక్ సర్వసంపత్కరీ శ్రీః॥ ౧౨

తా॥ శుభలక్షణములతో కూడిన యంగములు గల లక్ష్మీదేవి సర్వోత్కృష్టయై వెలయుగాక. చేతులతో పద్మముల ధరించిన నీవు సర్వోత్కృష్టవై ప్రకాశించుదువు గాక. తమ్మిపూనీము గల బ్రహ్మచే స్తుతిపూర్వకముగా నమస్కరింపబడు నీవు జయమందు గాక. విష్ణుని యొక్క వామప్రక్క నిల్చియుండు జ్ఞానస్వరూపిణివగు నీవు సర్వోత్కృష్టవై వెలయుదువు గాక. సమస్తసంపదల నొసంగు శ్రీదేవివైన నీవు సర్వోత్కృష్టవై వెలయుదువు గాక!

వి॥ లక్షణాలంకృతాంగీ - సర్వశుభలక్షణములచే గుర్తింపబడు నంగముగల లక్ష్మీదేవి సర్వోత్కృష్టయై వెలయుగాక! లక్ష్మీ యనుటచేతనే శుభలక్షణాలంకృత యనునర్థము కాగా; లక్షణాలంకృతాంగి యనుటలో సారస్యమేమి కలదన రాదు. సత్యజ్ఞానానందములే స్వరూప

ముగాఁ గల అమ్మను సంకల్పనము చేసి శుభలక్షణములు గల శరీరము గలది యనుకొనుచు, అమ్మ శరీరము జగమే. "దేశకాలపదార్థాత్మా యద్యద్వస్తు యథా యథా తత్తద్రూపేణ యా భాతి తాం శ్రయేఽహం విభోః కలాం" (సౌభాగ్యలక్ష్మీహృదయము) దేశకాలపదార్థస్వరూపమైన వస్తుసముదాయమే యనఁగా జగత్తే తన రూపముగాఁ గలది. అట్టి పరమాత్మ యైన శ్రేష్ఠశక్తి నాశ్రయించు చున్నాను. మఱియు "యదిదం భాసతే దేవి నామరూపక్రియాత్మకం। ప్రకాశవపుస్తత్సర్వం నాతిరిచ్యతే॥"— నామరూపక్రియాత్మకమైన సర్వమును మహాలక్ష్మియొక్క ప్రకాశశరీరము. ఇఁక జ్ఞానస్వరూపమున సర్వప్రాణులలోను "అహమస్మి అహం జానామి, అహం శృణోమి, అహం బ్రవీమి," అను వివిధముగా వెలయునదే యమ్మగారి విమర్శ శరీరము. ఈ రెండు శరీరముల రూపముననే సత్యజ్ఞానానంద స్వరూపిణి మహాలక్ష్మి యంతట వ్యాపించియున్నది. వ్యాపకత్వలక్షణమొక్కటే యైనను అది రెండువిధములుగా మనచే ననుభవింపఁ బడుచున్నది. కనుక రెండుశరీరము లనిరి. కాని

"స్వప్రకాశశివమూర్తిరేకికా తద్విమర్శతనురేకికా।
తయోః సామరస్యవపురిష్యతే పరా పాదుకా పరశివాత్మనో గురోః" — ఈప్రకాశవిమర్శశరీరముల సామరస్యశరీరమే అమ్మ యంగము. ఇదే పరాపాదుకా, ఈద్వివిధవ్యాపకత్వ లక్షణమునల్లనే యమ్మ లాంగలక్షణము గుర్తింపఁబడును, లక్ష్మి యనఁగా శోభ. అమ్మయైన దేవే సర్వభూతములందు

లక్ష్మీరూపముతో వెలయుచున్నావు. ఇంద్రియగ్రాహ్యము కాకున్నను ఈ నీమూర్తి స్వానుభవమునకు వచ్చు చుండును. జీవించి యున్నవాఁడెవ్వఁడును ప్రాణాభావము ననుభవింపఁడు. జీవనమందు సదానుభవయోగ్యము ప్రాణస్వరూపమే. ఇదే నీవ్యష్టిలక్ష్మీమూర్తి. అట్టి ప్రేమరూపిణివైన తల్లీ! నీకివే నమస్సులు. మాలోపల సదా ప్రాణరూపముతో ననుభూత మగుచున్న నీవే మా వ్యష్టిలక్ష్మీమూర్తివి. మఱియు విశ్వవ్యాపిమహాప్రాణరూపమున నున్న సమష్టిప్రాణమూర్తివియు నీవే. ఒక ప్రాణసముద్రరూపిణివైన నీయందగు విభిన్నతరంగములే జీవరూపముగా నుబుకుచున్నవి. బహుకాలమునుండి జీవులు నీయంగములే యను సత్యము నెఱుంగక యవమానించుచున్నాము. అట్టి నీ వ్యష్టి సమష్టిప్రాణలక్ష్మీమూర్తులు రెండును సర్వోత్కృష్టములై ప్రకాశించుఁగాక.

పద్మస్థైన నీవు అనఁగాఁ జేతులయందుఁ బద్మములను ధరించిన నీవు సర్వోత్కృష్టవై ప్రకాశింతువు గాక. సత్యజ్ఞానానందస్వరూపిణివైన నీకు మూర్తికల్పనము చేసి చేతఁ బద్మములు కల్గుట వర్ణించిరి. పద్మధారణమువలన మాకు రెండర్థములు తోఁచుచున్నవి. ఆశ్రితులకు సర్వసంపదల నిచ్చుదానవనియు, పద్మగంధము వాయువుచే దిక్కులకుఁ బ్రసరించునట్లు నిన్నాశ్రయించిన భక్తులకు బ్రహ్మవిద్యను బెట్టి వానివల్లనైన యశస్సును దిక్కులకువ్యాపింపఁజేయుదు వనియుఁ దెలుపు నీపుత్రస్నేహము భోగమోక్షకరసాధన

దానము చేయ నెల్లప్పుడును సంసిద్ధమనియును దోచు చున్నది. అట్టి నీమూర్తి సర్వోత్కృష్టమై యొప్పుఁగాక.

మఱియు నీవు పద్మసద్మాభివంద్యవు. పద్మసద్ముఁడైన బ్రహ్మచే స్తుతిపూర్వకముగా నమస్కరింపఁబడుదానవు. అనఁగా నీవల్లనే తనకు సృష్టికర్తృపదము లభించినదను కృతజ్ఞతాసూచనము సేయుటే. "యయా త్వయా జగత్స్రష్టా జగత్పాతాత్తి యో జగత్। సోఽపి నిద్రావశం నీతః కస్త్వాం స్తోతుమిహేశ్వరః॥ విష్ణుః శరీరగ్రహణ మహమీశాన ఏవ చ। కారితాస్తే యతోఽతస్త్వాం కః స్తోతుం శక్తిమాన్ భవేత్॥ (బ్రహ్మకృతస్తుతి, సప్తశతి మార్కండేయ పురాణము)

మఱియు మూలాధారాది సహస్రారాంత సౌషుమ్న పద్మములన్నియు నీసద్మములు. అట్టి పద్మసద్మములయందు నంతర్యాగసమారాధ్యవైన నిన్ను నిల్పి సమయాచారతత్పరులైన సాధకు లభివందనము చేయుదురు. కావున బద్మవును, పద్మసద్మాభివంద్యవు, నయిన నీవు సర్వోత్కృష్టవై వెలయుదువు గాక.

అమ్మా! నీవు విద్యవు, అఖండజ్ఞానస్వరూపిణివి. ఏది తెలియఁబడినప్పుడు సర్వము తెలియఁబడునో యది విద్య. "యయా తదక్షరమధిగమ్యతే సా విద్యా" దేనిచేత అక్షర వస్తువు పొందఁబడునో యది విద్య. బహుత్వబాంధఁజేసి ప్రకాశవిమర్శశక్తిరూపమున దాను సర్వత్ర వ్యాపింపక మున్న విష్ణుఁడు విద్యాస్వరూపిణివియు, వనపాయినివియు.

నైన నిన్ను మన్నింపక తప్పినది కాదు. అనఁగా నీవల్లనే నిఖిలేశుఁడును గౌరవమును అతనికిఁ గల్గు సంకల్పములు నెఱవేఱునప్పుడును అదియు విద్యస్థైన నీవుఁ గాక మఱెవ్వరికి స్వాంతకార్యోపాదానాధికార నిర్ణయఁగలుఁగు? బ్రహ్మవిష్ణురుద్రాదుల శక్తులు అన్నియు నీవే యనుటకే శ్రుతిపురాణాదులందు నిన్నిటులు వర్ణించుట. అట్టి నీవు సర్వోత్కృష్టవై ప్రకాశించుచున్న గాక.

అమ్మా! నీవు సర్వసంపత్కారివి. సర్వసంపత్కారివైన శ్రీవి. లోకమునందేదేని యధికముగాఁ బొందఁబడినప్పుడది సంపద యనఁబడును. ఎల్లరకు సమస్తమైన సంపదల నిచ్చుదాన వగుటచే నెల్లరు నిన్నాశ్రయింతురు. కనుక నీవు శ్రీవి. అక్షరాధిగమనమునకగు విద్య బ్రహ్మవిద్య యనఁబడును. అది శ్రీ శబ్దవాచ్యమనియు. బ్రహ్మవిద్యారూప సరస్వతి శ్రీపంచమి యను పేరఁబరఁగు చైత్రశుద్ధపంచమి మొదలుగాఁ బౌర్ణమాంతముగా సమర్చింపఁబడుననియు జగత్ప్రసిద్ధము. అట్టి బ్రహ్మవిద్య నీయాశ్రితులయెడఁ దొల్త నీవు సంపత్కారీరూపమున వెలయుచున్న నీ శ్రీరూప మనుభూతము కాదు. సంపత్కారీ యనఁగా "సుఖసంపన్నయా చిత్తవృత్తిః" - అని శాస్త్ర నిర్వచనము. కేవల విషయ సుఖములు సైతము అనగా విషయములను దెచ్చిపెట్టు నింద్రియములవల్లనగు సుఖము సైతము నీస్వరూపమే యని తెలియఁబడినప్పుడు చిత్తవృత్తి విషయేంద్రియ సంయోగమున నగు తుచ్ఛసుఖమునే గాక యథార్థశాశ్వత సుఖమును తెచ్చిపెట్టఁగలదు. ఆవిధముగా సంపత్కారివగు

నిన్నాశ్రయింపక తప్పదు. కనుక నే మంత్రపూర్వ పాదమందు నీవు విష్ణుపత్నియు, నిచట సంపత్కరి పత్నియు; శ్రీవిద్యయనియు; వర్ణింపఁబడితివి. అట్టి నీవు సర్వోత్కృష్టవై వెలయుదువు గాక. (ఈ సందర్భమున "సంపత్కరీ సమారూఢసింధుర వ్రజసేవితా" యను నామవ్యాఖ్యను శ్రీభాస్కరానందనాథ లలితాసహస్రనామభాష్యమందుఁ జూడఁదగును.

శ్లో॥ జయతు జయతు దేవీ దేవసంఘాభిపూజ్యా
జయతు జయతు భద్రా భార్గవీ భాగ్యరూపా,
జయతు జయతు నిత్యా నిర్మలజ్ఞానవేద్యా
జయతు జయతు సత్యా సర్వభూతాంతరస్థా. ౧౬

వి॥ అమ్మా! నీవు స్వయంప్రకాశశీలవు. క్రీడన శీలవు. వేల్పుమూకలచేఁ బూజింపఁబడుదానవు. అమ్మా! నీవు భద్రవు (మంగళస్వరూపవు) నీవు భార్గవివి. భాగ్య రూపవు. త్రికాలాబాధ్యవు. రజస్తమస్సంపర్కము లేని తెలివిచేతనే తెలియఁబడుదువు. మఱియు నీవు శాశ్వతవు. సర్వభూతములందుండు దానవు. అమ్మా! నిన్ను నీవు సర్వ జగదాకారముతో బయల్పెట్టుకొని, వానితో సృష్ట్యాదికము లైన వైదాట లాడుకొనుచుందువు. సృష్టిస్థితిలయతిరోధా నానుగ్రహములనెడి యయిదు కృత్యములే వైదాటలు, సర్వశక్తి స్వరూపవు, సర్వశక్తి సంపుటమవునైన నీ వివిధ శక్తులే దేవనామములతో వ్యవహరింపఁబడి బ్రహ్మవిష్ణ్వాది నామములతోను, ఇంద్రాగ్నియమాది నామములతోను; ప్రసిద్ధములు. ఆ దేవతలెల్లరు, లోకమునందు గౌరవపాత్రు

లగుట నీశక్తిచేతనే. కనుక నీవు దేవసంఘపూజ్యవు. అఖండ చైతన్యస్వరూపవు. మఱియు నీవే ఖండఖండ చైతన్య వర్గముగానై ప్రత్యేక దేవతా నామములతోఁ బూజింపఁబడు చున్నావని యభిప్రాయము. గణేశులు, గ్రహములు, నక్షత్ర ములు, రాసులు, సర్వము నీశక్తిస్వరూపములు. ఇంద్రియాధి ష్ఠాన దేవతలనెడి చైతన్యవర్గము నీస్వరూపము. కనుక పూజ్య వస్తువు నీవొక్కతవే. కనుక సర్వోత్కృష్టవై ప్రకాశింతువు గాక! అమ్మా! నీవు భద్రవు. కళ్యాణస్వరూపవు. సుఖస్వరూ పవు. భద్రశబ్దము పరమాత్మను శ్రుతులందు ప్రసిద్ధము తచ్ఛక్తివి కావునను నీవు భద్రవు, "భద్రం కర్ణేభిః శృణు యామ" శ్రుతి.

అమ్మా! నీవు భార్గవివి. భర్గశక్తివి, మఱియు భ్ + ర్ + గ్ అను మూఁడు ధాతువులు చేరి భర్గశబ్దము నిష్పన్నమైనది. భేతి=భాసయతే లోకాన్; రేతి=రంజయతే జనాన్; గఇత్యాగచ్ఛతేఽజస్రం భరగో భర్గ ఉచ్యతే, జగత్తులను నెలఁబెట్టుట, వానిని రంజింపఁజేయుట, మరల లోనికిఁ గొనుట యను మూఁడు శక్తులు భర్గునివి. తచ్ఛక్తివి కనుక నీవు భార్గవివి. ఈశబ్దమే గాయత్రీమంత్రమున "తేజస్సు"నెడి యర్థమున "భర్గస్" అని సకారాంతముగా వ్యవహరింపఁబడినది. "భర్గో దేవస్య ధీమహి", శ్రుతి, కనుక సృష్ట్యాదికార్యములు చేయు దేవుని శక్తివి నీవే యగుట భార్గవివి. కామకాలాదులను గాలపాశము నొందించు వాఁడు భర్గుఁడు; పరమేశ్వరుఁడు, అతని శక్తివి నీవు గనుక భార్గవివి. నిన్నుధ్యానించుటచేతను, బుద్ధివృత్తిప్రచోదనము

చేయుటచేతను, మంత్రజపరూపమైన గానము చేయువారికి త్రాణము (రక్షణము) నొసంగుటచేత నీవే గాయత్రివి.

అమ్మా! నీవు భాగ్యరూపవు. భగమే భాగ్యము. భగమనఁగా షడైశ్వర్య సంపత్తి. సర్వజ్ఞత్వము, నిత్యతృప్తి, అనాదిబోధము, స్వతంత్రత్వము, నిత్యాలుప్తశక్తిత్వము, అనంతత్వము – అను నీయారు శక్తులను భగమనఁబడును. భగసంపత్తియే భాగ్యము. ఈషడైశ్వర్యసంపత్తి నీస్వరూపము. "ఉత్పత్తిం, ప్రళయం చైవ భూతానా మాగతిం గతిం, అవిద్యాం విద్యయో స్తత్త్వం వేత్తీతి భగవత్యసౌ" (దేవీ భాగవతము) జగదుత్పత్తివినాశములు, భూతముల రాకపోకలు, విద్యావిద్యల తత్త్వజ్ఞానము; – అను నాఱిఁటి సముదాయమునకును భగమని పేరు. అట్టి భగసముదాయము భాగ్యము. షడైశ్వర్యసంపత్తి నీస్వరూపము కనుక నీవు భాగ్యరూపవు. మఱియు శుభాశుభకర్మఫలమునకుఁగూడ భాగ్యమని పేరు. తద్రూపమున వెలయుదానవు గాన నీవు భాగ్యరూపవు. మఱియు "ఐశ్వర్యస్య సమగ్రస్య ధర్మస్య యశసః శ్రియః, జ్ఞానవిజ్ఞానయో శ్చైవ షణ్ణాం భగ ఇతీరితః" వెలితిలేని యైశ్వర్యము, ధర్మము, యశస్సు, శ్రీ, జ్ఞానము, విజ్ఞానము–అను నాఱింటికి భగమని పేరు. ఈ భగసముదాయమైన భాగ్యము నీ రూపము. కావునను నీవు భాగ్యరూపవు. అమ్మా! భద్రా! భార్గవీ! భాగ్యరూపనామములతో వెలయు నీవు సర్వోత్కృష్టవై వెలయుదువు గాక. అమ్మా! నీవు నిత్యవు–శాశ్వతవు. అమృతస్వరూపిణివి. భాగ్యరూపవను మాటయందే నీనిత్యత్వమును నీయమృతత్వమును నిమిడి

యున్నవి. భాగ్యశబ్దముచే దెలియఁబడు కర్మఫల మమృత సుధా శబ్దములచే శాస్త్రములందుఁ బ్రసిద్ధము. శ్రీ శంకరాచార్యులును కర్మఫలము నమృతమనిరి. ఉపనిషత్తులును "అన్నాత్ప్రాణో మన స్సత్యం లోకాః కర్మసు చామృతమ్" అని వర్ణించినవి. కర్మఫలాత్మక భాగ్యరూపవు నీవగుటచేత నక్షరవు నిత్యవు. విధ్యుక్త కర్మముల ఫలము నిర్మల జ్ఞానప్రకాశమే. కర్మఫల (భాగ్య) రూపవు నీవైనపుడు, జ్ఞానప్రకాశమే దాని ఫల మనునపు డట్టి నిర్మలజ్ఞాన ఫలము నీవైయుండుటే. కావున మంత్రమందు నిర్మల జ్ఞానవేద్యవని స్తుతింపఁబడితివి. అట్టి నీవు సర్వోత్కృష్టవై ప్రకాశింతువు గాక! అమృతమనఁబడు కర్మఫలబీజము యొక్క యంకురమే జగత్తు. కర్మఫలబీజసంగ్రహము చేసియే నీవు జగత్తును సృష్టించుచున్నావు. ఈ గ్రంథమునందు రెండవ మంత్రమున "బీజాపూరం కనకకలశం హేమపద్మే దధానాం" అను నీమూర్తి వర్ణనమున బీజపూరధారణము (విత్తులతో నిండినపండు నొకచేతఁ దాల్చుట) సృష్టి కాధార మగు కర్మఫలబీజసంచయము నీచేతిదనుట నుద్దేశించియే చెప్పఁబడినది. దీనినిబట్టి నీజగద్రూపనిత్యత బోధమునకు వచ్చును.

అమ్మా! నీవు సత్యవు. త్రైకాలాబాధ్యవు. నీవు లేకుండుట యెన్నఁడును లేదు. సర్వభూతములయందును జీవస్వరూపమున నాత్మస్వరూపమున నేనను పేరనంతలనల్లుకొనియున్నావు 'చేతన, ఆత్మ, అహం-' అను పేళ్లతో నొప్పెడి నీ సత్యత్వము శ్రుతిస్మృతి పురాణాదులయందుఁ బ్రసిద్ధము. జగద్రూపమున

నిత్యవై నిర్మల జ్ఞానదేహవైన నిన్నెఱింగినవారికి సర్వభూతాంతరస్థవైన నీ సత్యస్వానుభవము అరచేతి రేగుపండు. ఇట్టి నిన్నెఱుంగకున్నవారే నిన్నవమానించెడి మహాభ్రాంతులు. అమ్మా! అపరాప్రకృతి రూపిణివై వెలినిజగద్రూపములోను, సర్వాంతరము జ్ఞానస్వరూపమున నాత్మవేదినను వెలయు నీవు సర్వాత్మ-లక్ష్మివై వెలయుదువు గాక!.

శ్లో॥ జయతు జయతు రమ్యా రత్నగర్భాంతరస్థా
జయతు జయతు శుద్ధా శుద్ధజాంబూనదాభా।
జయతు జయతు కాన్తా కాన్తిమద్భాసితాంగీ
జయతు జయతు శాన్తా శీఘ్రమాయాహి సౌమ్యా॥

ఈ మంత్రము మరియు అనేకమంత్రము లందు యోగోపాసనార్థము స్మరించును. సాధకులు గమనింతురు గాక.

వి॥ అమ్మా! నీవు సుందరివి. శ్రేష్ఠవస్తువులు కడుపున గల భూమిలో నున్న దానవు. నీస్వరూపము జ్ఞానము. నీవే జాగ్రత్స్వప్నసుషుప్తుల నెడి మూడవస్థల రూపమున ప్రకాశించుచు వానికి సాక్షిణివై నేననుచు జ్ఞానస్వరూపమున శోభించుచున్నావు. ఈమూడవస్థలే మూడు పురములుగా (శరీరములుగా) వర్ణింపబడినవి. ఇవే త్రిపురములు. ఈత్రిపురములయందును నేననుచు జ్ఞానస్వరూపిణివై, సాక్షిణివై శోభించుచున్నావు. కనుక నే నీవు త్రిపురసుందరివి. మఱియు చిత్రవిచిత్రజగదాకారముతో నవంగా శివాది క్షితిపర్యంతమైన షట్త్రింశత్ తత్త్వసముదాయరూపవిశ్వాకారముతో వెలయుచున్నావు. కనుకను నీవు సుందరివి. నీవే మనోమయివై

ముప్పదియారవ తత్త్వమైన క్షిత్యాకారముతో వెలసి యనర్ఘశ్రేష్ఠవస్తువులైన రత్నస్వర్ణరజతాదులను నీగర్భమం దుంచుకొని రత్నగర్భానామనై వెలయుచు నందు సర్వరసమయివై శోభిల్లుచున్నావు. కనుకను నీవు సుందరివి.

అమ్మా! మనోమయివై బహుత్వమును, బహురూపత్వమును గామించినంతనే యాకాశాదిపంచభూతముల రూపమున వెలసి పంచీకృతపంచమహాభూతాత్మికవై నామరూపక్రియాసహితబ్రహ్మాండజాలాకారవై యందు నీవే సమష్టికుండలినీరూపమహాశక్తివై వెలయుచున్నావు.

బ్రహ్మాండమే పిండాండము, పిండాండవిషయమునను సర్వము నీవేయై యందు వ్యష్టికుండలినిమహాశక్తివై మహాలక్ష్మీనామమున వెలయుచున్నావు. బ్రహ్మాండమునందు వలెనే పిండాండమందును పాంచభౌతికతత్త్వవిశిష్టత యమరి యున్నది. రత్నగర్భాంతరమందు (భూమిలోపల) బిలమందు కుండలినివలె నీవును భూతత్త్వవిశిష్టమైన మూలాధారగత కులకుండమందుఁ జైతన్యమయివైన నీవే కుండలినిపరాశక్తివై కులసుందరీనామమునఁ బ్రసిద్ధవై సర్వకర్త్రివై శోభిల్లుచున్నావు. కనుక నీవు రమ్యవు. సుందరివి.

నీతత్త్వము నెఱింగిన సాధకోత్తముల ప్రాణాయామహఠాదిప్రయత్నముననో, భావదార్ఢ్యముననో, జాగరితవై కులనామముతో యోగశాస్త్రప్రసిద్ధమైన మూలాధారాది సహస్రారపర్యంతమైన సుషుమ్నాపథమందు నీవుచ్చరించు నపుడు అనఁగా స్వాధిష్ఠానాదికులపద్మములను భేదించుకొని

పోల్చినపుడు నిరమ్యత వర్ణనీయము. అది మంత్రమందలి యీ తరువాతి మాటలయందు వ్యక్తమగును. అమ్మ శుద్ధ. అనఁగా నవిద్యాసంబంధమైన యాణవ మాయిక కార్మికమలములు లేనిది. సంకల్పరహితయై యున్నంతసేపు పరిశుద్ధయే. "అహం బహుస్యామ్" అను సంకల్పము కలుగఁగానే రజోగుణమయి యేనాఁడు సంకల్పసహిత యయ్యెనో యనఁగా నొక యవస్థావిశేషము నందెనో; (సత్త్వరజస్తమస్సుల నడి యవస్థలకే గుణములని పేరు. నా సాధనసామగ్రియందు గుణత్రయ వివరణము చూచునది.) అఖండజ్ఞానస్వరూపిణి; పరిశుద్ధ బహుత్వమును సంకల్పించెనో; యపు డవిద్యామయి యైనది. అవిద్య యనఁగా నల్పాల్పజ్ఞానస్వరూపము. బహుత్వవాంఛ కలుగఁగానే పంచతన్మాత్రలుగాఁ దానే యయినది. అదే యమ్మగారి యవిద్యారూపము. (ఖండఖండజ్ఞానస్వరూపము) మూలాధారమందు జాగరితయై క్రియాశీలయైనపుడే యమ్మ ధ్యానగమ్య. ఇఁకఁ బిండాండమందు సుషుమ్నామార్గసంచారశీల కాఁగానే సాధకునిలోఁ గులపథమం దేవనెట్లు తోఁచునో మంత్రమందు వర్ణించుచున్నాఁడు. మూలాధారమందు శుద్ధజాంబూనదాభగా పుటము పెట్టిన బంగారు కాంతివంటి కాంతి గలదిగా వర్ణింపఁబడినది. ఇదే శ్రీసూక్తమందుఁ బ్రథమమంత్రమున "హిరణ్యవర్ణాం హరిణీం సువర్ణరజతస్రజాం। చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ" యనియు, మూలాధారమందు హిరణ్యవర్ణగాను, అనాహతమందు వెండి బంగారు గొలుసులు ధరించినదిగాను, ఆజ్ఞయందు చంద్రకాంతివంటి కాంతిగలదిగాను

వర్ణింపఁబడినది. ఇఁక సౌభాగ్యలక్ష్మీహృదయమందు
“రూపా కనకపుంజాభం హృది విస్ఫురచ్ఛ్రయోజ్జ్వలం।
ఆజ్ఞాయాం చంద్రసంకాశం మహా స్తవ మహేశ్వరి”-మూల
మందు తప్తకనకవర్ణశోభిగాను, అనాహతమందు మెఱుపుల
గుంపువలె మెఱయునదిగాను, (అదియే శ్రీసూక్తము-
నందు సువర్ణరజతస్రగ్ధారిణముగా వర్ణింపఁబడినది) ఆజ్ఞ
యందుఁ జంద్రకాంతివలెను; నీతేజస్సు ప్రత్యేకముగను
వర్ణింపఁబడినది. అట్టి తేజోమయమైన యమ్మ సర్వోత్కృ
ష్టమై వెలయుఁగాక!

అమ్మా! నీవు శాంతవు. ఎల్లరకును గమనీయవు,
కోరఁదగినదానవు. జగద్విగ్రహమైన నీవు మాకుఁ గమనీయ
వగునప్పుడే నీతత్త్వము బోధపడును. నీవే జగద్విగ్రహ
బ్రహ్మస్వరూపిణివి. అమ్మా! నీవు కాన్తిమద్భాసితాంగివి.
నీజగదాకారశరీరము నీప్రతీకములైన కాంతిమద్వస్తువు
లైన గ్రహనక్షత్రాదులచే భాసిల్లును గాన నీవు కాంతి
మద్భాసితాంగివి.

అమ్మా! మూలాధారమును విడిచి కలపథమును
దూసికొని మీఁదికిఁబోవునప్పుడు నీతేజోమయాంగము
మెఱుపుఁదీవవలె శోభిల్లుటయు, వాయుతత్త్వ కేంద్రమైన
యనాహత చక్రమందు మెఱుపులగుంపువలె శోభిల్లుటయు.
వంతర్యాగనిపుణులైన సాధకోత్తములకు ననుభూతమగును
గాన నట్టులు వర్ణింపఁబడినది. అమ్మా! నీవు సౌమ్యవు,
చక్కని తల్లివి. చంద్రునివోలి చల్లని తల్లివి. నీవు శాంతవు.
ఇంద్రియసంక్షోభ మింతయు లేనిదానవు.నీసుతులమైన మాకును

శాంతావస్థను బట్టి రక్షింప వలెగా లేచి రమ్మా. నీకృపచే మాకును శాంతావస్థను కలిగింపవలసినది నీవే. సర్వేంద్రియాధిష్ఠానచైతన్యస్వరూపమున నున్నదానవు. గాన నీవెన యున్నచో మా యింద్రియములు విషయాకర్షణము నశించి క్షోభము లేక నియతంచైతన్యస్వరూపమునై పోవును. అదే మాకోరిన శాంతావస్థ. సర్వస్వరూపములతో నున్నదానవు నీవే యనియు, సర్వకర్త్రీ శ్రేయము నీవే యనియు తెలుంగ కొనుటచేతనే నీశాంతిమూర్తిని గుర్తింప లేకున్నాము. గుర్తింపగల్గినపుడు మా సంక్షోభము లెల్ల కరచి చంద్రుని బోలి సుఖపెట్టు చల్లని తల్లివి నీవే కనుక "సౌమ్యా" యని పిలుచుచున్నాము. అమ్మా! వేగరమ్మా. సర్వోత్కృష్టమై వెలయుము.

ఈ మంత్రమందలి తొలి మూడు పాదములందును గులాబ్బ్ప్రేరకసిద్ధమైన యమ్మను గుర్తించుచు పరాశక్తిస్వరూప మహాలక్ష్మిని నిన్ను లేచి యుద్బోధింపజేయునపుడు సాధకుడు పొందునట్టి పరమానందానుభవము నెట్లు ప్రత్యక్షము చేసికొనునో కొంత వర్ణింపబడినది. అనాహతవిశుద్ధములను దాటి యాజ్ఞాచక్రము చేరించుకొని పోవునప్పటిచరిత్రము "శాంతా శ్రీభువనాహూహిసౌమ్యా" అను నాల్గవపాదవాక్యమందే గంభీరముగానున్నది. ఈయాజ్ఞాచక్రమును ప్రవేశించినంతనే మన స్తత్త్వస్వరూపిణివైన నీయనుగ్రహమువలన సాధకుని యింద్రియాశ్వములు క్షోభపెట్టకుండ సారథివై యాజ్ఞాపింతువు. కనుకనే భ్రూమధ్యస్థానమైన యాజ్ఞాదళపద్మమునకు నాజ్ఞాచక్రమను పేరు సార్థకము. హృషీకేశత్వమునీది.

నీవావిర్భత్వమును వెలయించునప్పుడే మాకు శాంతావస్థ లభించును. మంత్రజపస్తుతిరూపగానము చేయువారి క్షిప్రముగాఁ బ్రాణము నీవలనఁగల్గును. కనుకనే నీవు గాయత్రివి. గాయత్రీధ్యానశ్లోకమందుఁబడింట నొకచేతితోఁ దాల్చిన కశ (చబుకు) నీ వ్యాపీకేశత్వమునే బోధించును. అప్పుడే నీ శాంతాసౌమ్యానామములు సార్థకములు. ఇఁక నీ సౌమ్యత కులామృతైకరసికత్వము సంగ్రహముగా వర్ణించుట యప్రస్తుతము కాదు.

అమ్మా! నీవు వ్యష్టిసమష్టికుండలినీరూప పరాశక్తివని మున్నంటిని. నీవ్యష్టికుండలినీచరిత్రమే యిపుడీమంత్రమందు సాగుచున్నది. మూలాధారస్వాధిష్ఠానమధ్యమందలి నీయర్చిస్సును (ఆగ్నేయతేజస్సును) అనాహతవిశుద్ధముల నడుమనైన నీసూర్యజ్యోతియును వర్ణింపఁబడినవి. ఇఁక నాజ్ఞాసహస్రారముల నడుమనైన నీచాంద్రమహస్సు వర్ణింపఁబడును. అదే నీసౌమ్యరూపము. సోముఁడనఁగాఁ జంద్రుఁడు. సోమునకు సంబంధించినది సౌమ్యము. అమ్మా! నీవాదుఁబాము రూపమున మూలాధారము నాశ్రయించి కుండలినియను పేరితోఁ దామరతూఁడు వెలువఁగా సాగెడి తంతువువలె తనీయసినై కడుంగృశాకారముతో నవఁగా నతిశయసూక్ష్మాకారముతోఁ బ్రకాశింతువు. ఈ విషయమునే శ్రుతి "నీవారశూకవత్తన్వీ పీతాభాస్వత్యణూపమా" అని నివ్వరిధాన్యపుముల్లువలెఁ గడుసూక్ష్మాకారముతోఁ బ్రకాశించు నగ్నిశిఖగా వర్ణించుచున్నది. సాధకుఁడు వాయువు నాకుంచితముఁ జేసి దానిని పైపైకి నడిపి కుంభకము అనఁగాఁ బ్రాణాయామ

ప్రక్రియయందు (నీకంటె వేఱుగాని ప్రాణశక్తిని విస్తరింప జేయుపనియందు) పూరించిన వాయువును నిల్పుట యనెడి కుంభకక్రియయందు మనసు నిల్పి స్వాధిష్ఠాన గతాగ్ని తత్త్వమును గుంభింపఁబడిన వాయుఘాతముచే రగిల్చిన యగ్ని ఘాతముచేతను, ఆ వాయుఘాతముచేతను (కుండలినీ) రూప శక్తివైన నిన్ను లేవఁగొట్టును. అపుడు నీవు బ్రహ్మగ్రంథిని బడగొట్టి తరువాత విష్ణుగ్రంథిని భేదింతువు. తరువాత నాజ్ఞా చక్రమందలి రుద్రగ్రన్థిని భేదించుకొని యనఁగా మూలాధారాద్యాజ్ఞాంతమైన యాఱు కమలములను వేధించి సహస్ర దళకమలమందు నీవు శివునితోఁగూడి యానందింతువు. ఆ యవస్థకే పరావస్థ యనిపేరు. అదే సాధకునకు నిర్వృతిని, (సిద్ధిని) గలిగించును. అరుణోపనిషత్తునందును "ఉత్తిష్ఠ మా స్వపత అగ్నిమిచ్ఛధ్వం భారతాః। రాజ్ఞస్సోమస్య తృప్తాసః సూర్యేణ సయుజోషసః" ఓ భారతులారా (భాయాం రతాః) స్వయంప్రకాశవస్తూపాసనమందు నాసక్తి కలవారలారా! లెండు! నిదురపోకుఁడు. అప్రమత్తులరగుఁడు. స్వాధిష్ఠాన గతాగ్నిని రగుల్పుఁడు. మీరు భారతియందాసక్తులు. భారతీ సరస్వతీ శబ్దములు రెండును బ్రహ్మవిద్యార్థకములు. కనుక భారతులారా! శ్రీవిద్యోపాసకులారా! యని సంబోధించి చెప్పుచున్నాఁడు. ఇచ్ఛాదండముతోఁ గొట్టి లేపుఁడు. అనాహతవిశుద్ధ్యంతరసూర్యునితోఁగూడిన యాయగ్నిచేత ద్రవించిన సోమునియొక్క (చంద్రునియొక్క) మఱియు నుమతోఁ గూడుకొన్న యనఁగా రాజరాజేశ్వరితోఁ గూడుకొన్న

రాజరాజేశ్వరునియొద్ద యనఁగా సహస్రారమండలి చన్ద్రమండలములోని యమృతముచేఁ దనివి నొందుదు. పిండితార్థమేమనఁగా నగ్నికుండలిని లేవఁగొట్టి సూర్య కుండలినితోఁ జేర్చి వానిచేఁ జంద్రమండలమును శివశక్తి సామరస్యముచే ద్రవింపఁజేసి యా చంద్రమండలమునుండి స్రవించు నమృతధారలచే డెబ్బదిరెండువేల నాడీమార్గములను నించి తనివినొందుదు ననుట యర్థము. అమ్మా! సాధకులను దనివి నొందించు నీ యాచరణము బట్టియే నీవు సౌమ్యనామమునఁ బరఁగితివి. సౌమ్యఁగా నిన్ననుభవించుటే సాధకాపేక్షయు చరమఫలము. తొలుత నీవగ్నిస్వరూపిణివి. తరువాత జ్యోత్స్న తివి. ఆజ్ఞను దాఁటి సహస్రారమునఁ గామేశ్వరునితో మోదింపఁబోవునపుడు మహాస్వలివి. కుమారి యనెడి పేరఁ బరఁగు కులకుండమునుండి మంత్రనాదముతో లేచివచ్చు నపుడు కుమారివి. అనాహతమును మీఁటిపోవునపుడు తరుణివి. ఆజ్ఞను దాఁటి సహస్రారమునకుఁ బోవునపుడు పతివ్రతవు. ఇంకను నీయాచరితమును విశేషించి చెప్పఁగఁగోరిన సాధక పుత్రులతో విద్వాంసా! సద్గురు నాశ్రయించి నా విశేషచరిత్రము నరుణోపనిషత్తు, సనత్కుమారసంహిత, వశిష్ఠ సంహిత మున్నగు సుతంత్రములందు నేర్చుకొని యానందామృత ధారాపాయులైనచో శాశ్వతముగా నాయం దని నిలువఁగలరని నీవే చెప్పివేయుము. శాంతవు, సౌమ్యవు నైన నిన్ను దర్శించుటకే నీనోర నీమాటలు వినుటకే "శీఘ్రమాయాహి" – "వేగ రమ్ము తల్లీ" యని ప్రార్థించుచున్నారము. నీవు లలితవై ప్రకాశింతువు గాక!

శ్లో॥ యస్యాః కలాయాః కమలోద్భవాద్యా
రుద్రాశ్చ శక్రప్రముఖాశ్చ దేవాః।
జీవన్తి సర్వేఽపి సశక్తయస్తే
ప్రభుత్వమాప్తాః పరమాయుషస్తే॥ ౧౫

ఏమె శ్రేష్ఠశక్తివలన బ్రహ్మదేవుఁడు మొదలగువారును సేనాపతులును, శక్రుఁడు (ఇంద్రుఁడు) మొదలగు వేల్పులును, సశక్తులై కూడుకొన్నవారై ప్రభుత్వము సంపాదించి పరమాయుష్మంతులైరో యట్టి సకలజననిని మహాలక్ష్మిని సేవింతును.

అమ్మా! "కలాయాః శ్రేష్ఠశక్తేః స్యాత్" నీవు పరశివ శ్రేష్ఠశక్తివి. బిందునాదాత్మకములు మూలమైన కలాస్వరూపిణివి. చంద్రకళలయందుఁ బిందునాదాత్మకళ నీస్వరూపము. "చద్ + రక్ = చది ఆహ్లాదనే, దీప్తౌ" అను నర్థము నిచ్చు రెండు ధాతువుల చేరికచే నయినది చంద్రశబ్దము, ఆనందము దీప్తి (జ్ఞానము) అనునవియే స్వరూపముగాఁగల పరమాత్మను తెల్పును. కనుక నీవు పరమాత్మకంటె భిన్నకాని శ్రేష్ఠశక్తివి. నీవల్లనే స్రష్ట యనఁగా సృష్టికర్తయైన బ్రహ్మ, స్థితికర్తయైన విష్ణువు, సంహారకర్తయైన రుద్రుఁడు, మొదలగువారు శక్తిమంతులైరి. కనుకనే శ్రీ జగద్గురు శంకరాచార్యులవారును సౌందర్యలహరియందు "అతస్త్వామారాధ్యాం హరిహరవిరించాదిభిరపి" యని స్తుతించిరి. ఆదిశబ్దముచేతఁ దిరోధానకర్త మహేశ్వరుఁడు అనుగ్రహకర్త సదాశివుఁడుగాఁ జేర్కొనఁబడిరి. ఈ పంచవిధకర్తలను పురుషులనుగా భావించి శ్రుత్యాదులు బ్రహ్మాది నామము

లతో వ్యవహరించినవి. సృష్టిస్థితిలయతిరోధానానుగ్రహము లనెడి కృత్యములైదును గావించుస్వరూపిణివైన నీవెయె. అన్నింటిని మీరితి ప్రకాశించుదానవని బోధించు లలితానామప్రసిద్ధ వైన నిన్ను "పంచకృత్యపరాయణా" యని యాగమ తంత్రాదులన్నియు ఘగ్గడించినవి. రుద్రులును – ఏకాదశ రుద్రులు – అజుఁడు, ఏకపాదుఁడు, అహిర్బుధ్న్యుఁడు, త్వష్ట, రుద్రుఁడు, హరుఁడు, శంభుఁడు, త్ర్యంబకుఁడు, అపరాజితుఁడు ఈశానుఁడు, త్రిభువనుఁడు – అనెడు నామములతో వివిధ శివవిభూతులే యేకాదశరుద్రనామములతో వెలయును. పరమాత్మయొక్క సర్వవ్యాపకత్వమును దెలుపు విష్ణుఁడే కారణ బ్రహ్మముగా నెన్నినవారిచే బహువిభూతులే వ్యూహములుగా నెన్నఁబడినట్లు రుద్రుఁడే యేకాదశనామము లతో నేకాదశరుద్రులుగా నెన్నఁబడెను. శివుని విశిష్ట భూతులై రుద్రనామమునఁ బరఁగు నీపదునొకండు శక్తులును నీవియే.

శతక్రతుఁడు (నూరు యాగములు చేసినవాఁడు) ఇంద్రుఁడు – మున్నగాఁగల దేవతలెల్లరును ప్రత్యేకశక్తిమంతులై ప్రత్యేక నామములతో మనుచున్నారు. ఆయా దేవతాశక్తులన్నియు నీవియే. చంద్రకళా, బ్రహ్మకళా, సాదాకళా, కామకళా, మహావైసర్గికకళా యను పేర్ల వెలయు శ్రేష్ఠశక్తి నొందియే వివిధ ప్రాభవములతోఁ గూడినవారై పరమాయుష్మంతులైరి.

ఈమంత్రమందు "పరమాయుషః" నిరవధికాయుష్మంతులనునపుడు పైనిజెప్పిన వారెల్లరు లేఖశబ్దవాచ్యులే.

మంత్రమందు "లేఖాః" అనుపదమునకు బదులు "దేవాః" అని ప్రయోగించినను ఛందోభంగము కాదు. కాని ప్రాణుల శుభాశుభ ఫలములను వ్రాయువా రను నర్థమిచ్చు "లేఖాః" అను దేవపర్యాయపదమును బ్రయోగించిన ప్రయోజనము వక్ష్యమాణశ్లోకమందుఁ గనవచ్చును.

అమరులనఁగాఁ జావులేనివారు, హద్దులేని యాయువు గలవారని తెలియును. ఇఁక అమ్మా! నీవాయుఃస్వరూపవు. "విశ్వమసి విశ్వాయుః" "సర్వమసి సర్వాయుః" శ్రుతి. విశ్వమనఁగా శివాది క్షితిపర్యంతమైన ముప్పదియాఱు తత్త్వములచే విరచితమైన బ్రహ్మాండజాలమంతయు విశ్వము. ఆ విశ్వము నీస్వరూపము, మఱియు నీవిశ్వముయొక్క యాయుస్వరూపమున నున్నదానవు. నీవు జడముగాఁ గానవచ్చు సమస్తము నఖండ చైతన్య స్వరూపిణివైన నీ శరీరము, చైతన్యస్వరూపిణివైన నీవు జడాత్మకవుగాఁ దోఁచుట నీశక్తి లీలావిశేషము. జడాత్మకముగాఁ గానవచ్చు దానియందంతట నీచైతన్యస్వరూపము నిల్చియుండు కాల మాయువనఁబడును. కనుక నీ వాయుఃస్వరూపిణివి. ఇది సమష్టి బ్రహ్మాండ విషయము.

"సర్వమసి సర్వాయుః" అను మాట రసాదిసప్త ధాతువులు నేకాదశేంద్రియములు మున్నగువాని సంహతియో నైన పిండాండవిషయము. ఈపిండాండమందు దర్శన, శ్రవణ, గంధగ్రహణ, రసగ్రహణాది వివిధశక్తిస్వరూపములతో నుండి యాయాయింద్రియములచేఁ బనిచేయించుచున్నంత కాలము వాని యాయుష్కాలము. అనఁగా నఖండచైతన్యస్వరూప

వగు నీవు వానిలోఁ దొలఁగకున్నంత కాలము వాని యాయు ష్కాలము. రోమములు చర్మములో నంటియున్నంత కాలము వాని యాయుఃకాలము. ఇది మొదలు సర్వమును పిండాండ విషయమునఁ జూచుకొనునది. దేవశబ్దము చక్షురాదీంద్రియములకును, ప్రాణాదివాయువులకును చెల్లు నది. గాన వాని వివిధశక్తులు నీవియే యనియుఁ దెల్పుటకే గాయత్రీసంధ్యాద్యాదినామవ్యాఖ్యానపూర్వకమైన నిన్నే "దేవా నాం ధామ నామాసి" యని సంధ్యావందనభాష్యములు వర్ణించినవి.

అమ్మా! ఆయూరూపమున నిన్నుపాసించి నీ స్వరూ పమైన యాయుఃకాలము నభివృద్ధి చేసికొనఁదలఁచినవారు నీ లేఖనితో నిన్నే యుపాసింతురు. ఆయూరూపమున నెలయు నిన్ను యజించు సుష్ఠుగా సమధవజ్ఞానముతోఁ జెప్పఁబడిన గ్రంథ మాయుస్సూక్తమను పేర ప్రశ్నయందుఁ బ్రసిద్ధము. అందొక ఋక్కునందు నాయువు నీవేయనియు, నాయుర్లా భముకొఱకు నీయారాధ్యము నుగ్గడించుచు నిన్నే తృప్తి నొందింపఁదగుననియు వివరింపఁబడినది. భర్గోరూపమైన నీకు స్తుతిరూపవందనము లాచరించి మూలాధారమునుండి సహస్రారమునకు వత్తువు గాక యని "ఆయాతు వరదా దేవి అక్షరం బ్రహ్మసమ్మితం" అని ప్రార్థించి మూలాధారము నుండి సహస్రారమునకుఁ దెచ్చి, "బ్రాహ్మణేభ్యోఽభ్యను జ్ఞాతో గచ్ఛ దేవి యథాసుఖం" అని బ్రహ్మలోకమనఁబడు మూలాధారమునకు మరలిపోవ ననుజ్ఞ నిచ్చునపు డాశ్రిత సర్వార్థమైన నిన్ను సాధకద్విజుఁడు "ఆయుః పృథివ్యాం

ద్రవిణం బ్రహ్మవర్చసం మహ్యాం దత్వా"–అని తొలుదొల్తఁ బరమాయువునే యాచించి తరువాత ద్రవిణమును (ఆత్మజ్ఞానము నెడి ధనమును) పిమ్మట దానివల్ల నగు బ్రహ్మవర్చస్సును యాచించుట లోకవిదితము.

"ఓం శ్రియం లక్ష్మీమౌపలా మంబికాం గాం షష్ఠీం
చ యా మింద్రసేనేత్యుదాహుః। తాం విద్యాం బ్రహ్మయో-
నిగ్ం సరూపామిహాయుషే తర్పయామో ఘృతేన" (శ్రు॥)

అమ్మా! ప్రణవస్వరూపిణివియు శ్రియం = ఎల్లరచే నాశ్రయింపఁబడుదానవును, లక్ష్మీం = సర్వశుభలక్షితవును, భక్తుల నొకకంట లక్షించుదానవును; గాం = భూస్వరూపిణివును (ఉపలక్షణముచే మహాభూతస్వరూపవును, సూర్యాది సర్వగ్రహస్వరూపవును) తేజః = జ్ఞానస్వరూపిణివి, విద్యాస్వరూపవును, అంబికాం = సకలజననివియు ఇచ్ఛాజ్ఞానక్రియాశక్తిసమష్టిరూపిణివియు, షష్ఠీం = షష్ఠము అనఁగా షడ్వైశ్వర్యసమూహము కలదానవును, మఱియుఁ గోశపంచకము లోపల బ్రహ్మానందస్వరూపిణివై అహమ్మను పేరఁ బరఁగుచున్న దానవగుటచే షష్ఠివియు బ్రహ్మాది సదాశివాంతమైన పంచతత్త్వములకుఁ బైదైన పరమశివస్వరూపతత్త్వము నీవే యగుటచే షష్ఠివి. నీసంచారభూమియైన శ్మశానమందు – (కులమార్గమందు) సుషుమ్నాపథమందు మూలాధారాదిగా నాజ్ఞాంతమైన యారుచక్రములయందును సృష్టిశక్త్యాదిగా నైదవదైన యనుగ్రహశక్తిని మీఱిన మన స్తత్త్వవిశిష్టమైన యాజ్ఞాచక్రమందుఁ బరమాత్మతత్త్వ

స్వరూపిణివగుటచే షష్ఠీనామప్రసిద్ధవును, జయానామముతో ప్రసిద్ధమైన [illegible]నామవు నీవేయనియు సార్థకమగుచున్నది. జయశబ్దము ప్రణవార్థకము. "తతో జయముదీరయేత్" – అనునపుడు జయమనఁగా నోంకారమని భాష్యకారులు వ్రాయుటచే జయవును, జయస్వరూపిణివియుఁ దృతీయాష్టమీ చతుర్దశులు జయతిథులగుటచేఁ దత్తత్తిథిస్వరూపిణివియు నీవే యని యుగ్గడించుటకే యింద్రసేనవు. అనఁగా నింద్రుని సర్వైశ్వర్యస్వరూప పరమేశ్వరుని సేన యనఁగా జగత్కా-రణ వస్తువులుగాఁ బరిగణింపఁబడిన శివాది క్షితిపర్యంతమైన ముప్పదియాఱుతత్త్వములును నీవే యనియు గొంతెత్తి శ్రుతులు పలుకుచున్నవి.

మఱియు "యయా తదక్షరమధిగమ్యతే సా విద్యా" ఏ జ్ఞానముచేత నక్షరపరమాత్మ పొందఁబడునో యట్టి విద్యవు (బ్రహ్మవిద్యవు) అనఁగా మోక్షసాధన విద్యవును. గౌడపాదీయసూత్రములందు "చైతన్యరూపా శక్తిః విద్యాపదేన తేజోనిష్ఠకళావిశేషపదేనచ పరామృశ్యతా విద్యా" అని చెప్పఁబడుటచేతను "యా వైకర్తనమండలం వపుషి ష ష్ట్వాభ్యాత్మ్యదివ్యోజసా దూరే వ్యోమని భగ్రహాధ్వజపటాన్ క్షిప్త్వా ప్రతీకాన్ స్వకాన్ భ్రాంత్వా స్వీయపదే చిరాయ నియతం విభ్రామయత్యేవ తాన్ క్రీడంతీవ కుతూహలాద్ధి శతశో నో భద్రాణి విద్యాదిమా" తనప్రతీకములైన గ్రహనక్షత్రాదుల నాకాశమం దాడాడ నిగుడ్చి తనమాట రెప్పనఁ గట్టుఁబాటు తప్పక భ్రమింపఁజేయుచుఁ గ్రీడించుచున్నదో యా యాదిమవిద్య శుభములను మాకిచ్చుఁగాక!

యని వరాహమిహిర [illegible] చెప్పియున్నటచేత [illegible] మున్ను తత్కారణ [illegible] సిన్ను విద్యాశబ్దము [illegible] యున్నదిమాటచేతను [illegible] యోనిం" బ్రహ్మ [illegible] "సమ [illegible]" అనగా బ్రహ్మసమ [illegible] అనగా నధిష్ఠా [illegible] నామరూపములందు [illegible] తాం = పరమాత్మస్వ [illegible] మాయుర్లబ్ధి [illegible] జపస్తుతి [illegible] మాదులచే [illegible] దృష్టి నొందించుచున్నా [illegible] గొంతెత్తి పలికినది. [illegible] శ్రీ [illegible] నీవల్లనే మాకుం [illegible]

శ్లో॥ లిలేఖ నిటలే [illegible]
త్వయా విలిఖ [illegible]
తద [illegible] ఇహ [illegible] శ్రీ [illegible]
సమర్పయ [illegible]॥

తా॥ అమ్మా! [illegible] శ్రీ [illegible] నానొసట నేడో [illegible] వ్రాయవలయు"నని [illegible] ఫలము [illegible] మనస్సునందు [illegible] విరజిల్లు [illegible] తెలుప [illegible] శ్రీ [illegible] సీయుంగరమును నాకి [illegible]

అమ్మా! నీవు [illegible] నన్ను నాహృదయమ [illegible] లేదు, [illegible]

స్వరూపిణివి యగుటచే షష్ఠీనామప్రసిద్ధవును, జయానామముతో ప్రసిద్ధమైన దుర్గానామవు నీవెయనియు సార్థకమగుచున్నది. జయశబ్దము ప్రణవార్థకము, "తతో జయముదీరయేత్" – అనునపుడు జయమనఁగా నోంకారమని భాష్యకారులు వ్రాయుటచే జయవును, జయస్వరూపిణివియుఁ దృతీయాష్టమీ చతుర్దశులు జయతిథులగుటచేఁ దత్తిథిస్వరూపిణివియు నీవే యని యుగ్గడించుటకే యింద్రసేనవు. అనఁగా నింద్రుని ఐశ్వర్యస్వరూప పరమేశ్వరుని సేన యనఁగా జగత్కారణ వస్తువులుగాఁ బరిగణింపఁబడిన శివాది క్షితిపర్యంతమైన ముప్పదియాఱుతత్త్వములును నీవే యనియు గొంతత్తి గ్రంథాలు పలుకుచున్నవి.

మఱియు "యయా తదక్షరమధిగమ్యతే సా విద్యా" ఏ జ్ఞానముచేత నక్షరపరమాత్మ పొందఁబడునో యట్టి విద్యవు (బ్రహ్మవిద్యవు) అనఁగా మోక్షసాధన విద్యవును. గౌడపాదీయసూత్రములందు "చైతన్యరూపా శక్తిః విద్యా పదేన తేజోనిష్ఠకళావిశేషపదేనచ పరామృశ్యతా విద్యా" అని చెప్పఁబడుటచేతను "యా వైకర్తనమండలం వపుషప క్షభ్యాత్మదివ్యౌజసా దూరే వ్యోమని భగ్రహాధ్వజపటాన్ క్షిప్త్వా ప్రతీకాన్ స్వకాన్ భ్రాంత్యా స్వీయపదే చిరాయ నియతం విభ్రామయత్యేవ తాన్ క్రీడంతీవ కుతూహలా ద్దిశతునో భద్రాణి విద్యాదిమా" తనప్రతీకములైన గ్రహ నక్షత్రాదుల నాకాశమందు దూరాన నెగురవైచి తనమాట కొప్పనఁ గట్టుఁబాటు తప్పక భ్రమింపఁజేయుచుఁ గ్రీడించు చున్నదో యా యాదిమవిద్య శుభములను మాకిచ్చుఁగాక!

యని వరాహమిహిర [illegible] చెప్పి [illegible] పలుచోట్ల [illegible] మున్ను తత్కారణము [illegible] నిన్ను విద్యాశబ్దము [illegible] యుక్తిమంతముగ చేసెను [illegible] హోవిం'' బ్రహ్మకు [illegible] "[illegible]" అనఁగా బ్రహ్మసమ్మి [illegible] అనఁగా [illegible] నామరూపములందు [illegible] తాం = పరమాత్మస్వ [illegible] నిన్ను [illegible] మాయుర్లబ్ధికై [illegible] దృష్టి నొందించుచున్నా వని [illegible] గొంతెత్తి పలికెను. [illegible] శ్రీ [illegible] నీవల్లనే మాకుఁ గా [illegible].

శ్లో॥ లిఖిత [illegible]
త్వయా విలిఖితవ్యా [illegible]
తవ [illegible] శ్రీ [illegible]
సమర్పయ [illegible]॥

తా॥ అమ్మా! [illegible] శ్రీ [illegible] దేవుఁడు నానొసట నేఁడో [illegible] వ్రాయవలయు''నని [illegible] ఫలము [illegible] మనస్సునందు మాక్షిక [illegible] విరజిల్లు [illegible] తెలుపు [illegible] నీయుంగరమును నా [illegible]!

అమ్మా! నీవు [illegible] నిన్ను నామ్నాతయను [illegible] లేదు. [illegible]

నాశ్రయింపఁబడుదానవు కాదు. అది నావపద్రాళ వ్య
ర్ధఫల మవిలంఘ్యము. శ్లో॥'' సృష్టిని గావించినపుడే
సిద్ధ ఫలముల వ్రాయునాఁడు. వాని కళ కామకళ,
దేవుఁడు నానొసఁట నీశ్వరము సర్వశ్రేష్ఠశక్తివైన లక్ష్మిని
వాఁ డక్కులేనట్లు [ నిను వర్ణించిన శ్రీసూక్తమనెడి శ్రుతి
వాయుపలయు''? ప్రభాసాం యశసా జ్వలంతీం శ్రియం
మస్సునసఁ దేటి దారాం తాం పద్మినీమీం (పద్మినీమ్ +
నన నీయుంగరము కనుపద్యే అలక్ష్మీర్మే నశ్యతాం త్వాం
ఓవికిం చెబు వెనుకటి రాఁర్ధారాం సారాత్సారాం
లను వ్రాయువారలు హాదేవీం పరమానందరూపిణీమ్''
బడినది. దేవతలు శుభాశుభ ఫమే నీనామమనియు, జ్ఞానా
వాడు కాదు. నీవే క'వి నీవే యనియు వేదాగమ
పరమాత్మవు. ఒకపనిని కం కనుక నీవు 'ఉంకార'
దానిని వార్పను సమర్థవు. కనుక పర్గ రేఫయుక్తమైనను
యాపంక్తులను విడిచి(తుడిచి) నీకే చెల్లును. కావునసే
నని యూ వ్రాతఫలము నా'' అని శ్రుతిపల్కినది. నీనామము
వట్లు గుర్తుగా నీయుంగరపువు, మహాదేవివి, పరమానంద
చనపున నడుగుచున్నా గౌరవమును చూపుటకే శ్రీ
శ్లో॥ తదిదం తిమిరం ఘా చక్రమధ్యగతబిందు (పరమాత్మ)
నే నిల్పిరి.
శ్రియం సముద్రహ

తా॥ అమ్మా! నైపత్తు నీవే నైనపుడు, జగజ్జననివి
నొసఁట దారి తెలియని 'నీవే కావలయు'నని కోరుచే
'కనుక నమ్ము నీవే కావలయునన్నను నీస్వరూపమునైన
గించుతే పెట్టుమన్నను భావమొక్కటే కదా!

వి: అమ్మా! శ్రీ ... వసించుదానవు. లక్ష్మివి.

శ్లో॥ కళయా తే యథా దేవి ... ము లుండవు. జ్ఞాన

తథా సంప్రత్ప్రదే లక్ష్మి సర్వ ... ము నెడి చీకటిని మాప

తా॥ ఓ దేవీ! నీశక్తిచేతనే స్థావర ... గదె ... నిధి నానొసంట,

జీవించుచున్నవి. నీవు సంపత్ప్రదవు. ... బ్రహ్మ ...

నాయెడఁ బ్రసన్నవై యుండుము. ... నీ ప్రార్థనముచే

వి: అమ్మా! నీవు దేవివి. ... నములు చూపఁగిలవు.

మాతృకతనువుతో నన్ను నీవు ... చింపునట్టియు, సముద్రము

శక్తిచేతనే వానిని జీవింపఁ ... నేను చున్నాను.

నీస్వరూపము ప్రాణధారణ ... నీవే సముద్రజవు. సహా

మందును నీవు ... నాఁడు సముద్రుఁడు; పర మీ

అవియు నీకళయే. జీవన ... సమునఁగా నానందము.

వస్తువు. అమృతమన ... యందే పుట్టిన దానవు. కనుక నీవును

బ్రహ్మకళా, సాదాశ ... నిత్యత్మస్వరూపమైన మహైశ్వర్య

చరాచరాత్మకమైన దంతయును ... సముద్రుఁడు భగవంతుఁడు.

కనుక దానిని నీకళచేతనే మను ... స్వరూపిక యని సాధక

స్వరూపవు. చద్+రక - ఆహ్లా ... రూపిణీ! ఆనందమయి!

నానందము,జ్ఞానము నవ్వని స్వరూ ... సముద్రమందుఁబుట్టిన శ్రీవి

చంద్రుఁడు. వాని కళవు నీవు. ... పూర్ణమైన నీతంత్రియందు

నిన్ను దాదాత్మ్యముతో సంత ... లానందమయము. నిర్మల

సాధకోత్తముని సహస్రారమనెడు ... కారములుచేరి యయున

కళయే యానందామృతమును గురియ ... మును, దేవతర

మైన యనఁగాఁ గదలెడి కదలని దెబ్బ ... హాచరులు

నాప్లావితముఁ జేయును. నీవు లక్ష్మివి. ... క

యాశక్తి సామాన్యశక్తి కాదు. అది సకలాశక్తిప్రాప్తి. "కలా తు శ్రేష్ఠశక్తిః స్యాత్" సృష్టిని గావించినపుడే భగవంతుఁడు కాముఁడైనాఁడు. వాని కళ కామకళ, నీ శ్రీనామమందలి ఈకారము సర్వశ్రేష్ఠశక్తియైన లక్ష్మిని నిన్నే తెల్పును. ఈ వర్ణించిన శ్రీసూక్తమనెడి శ్రుతి భాగము "చంద్రాం ప్రభాసాం యశసా జ్వలంతీం శ్రియం లోకే దేవజుష్టాముదారాం తాం పద్మినీమీం (పద్మినీమ్ + ఈమ్) శరణమహం ప్రపద్యే అలక్ష్మీర్మే నశ్యతాం త్వాం వృణే" అనియు "కామీకారోద్ధారాం సారాత్సారాం పరాత్పరాం ప్రణమామి మహాదేవీం పరమానందరూపిణీమ్" అమ్మా! సర్వశ్రేష్ఠమైన ఈంకారమే నీనామమనియు, జ్ఞానానందమయ పరమాత్మస్వరూపిణి నీవే యనియు వేదాగమ తంత్రాదు లుగ్గడించుచున్నవి. కనుక నీవు 'ఈంకార' వాచ్యవు. నీనామమైన 'ఈం' కవర్ణ రేఫయుక్తమైనను కాకున్నను కామకళాపదవాచ్యమని కే చెల్లును. కావుననే "ఈంశరణమహం ప్రపద్యే" అని శ్రుతిపల్కినది. నీనామము సారాత్సారము. నీవుపరాత్పరవు, మహాదేవివి, పరమానంద రూపిణివి యని యసాధారణ గౌరవమును చూపుటకే శ్రీ విద్యోపాసకమహర్షులు త్రికమధ్యగతబిందు (పరమాత్మ) స్థానమున 'ఈం'కారమునే నిల్పిరి.

తల్లీ! శ్రేష్ఠారాధ్యవస్తు నీవే యైనపుడు, జగజ్జననివి నీవేయైనపుడు, 'అమ్మా! నీవే కావలయు'నని కోరుటే సహజ ధర్మము. నిన్నే కావలయునన్నను నీస్వరూపములైన నీ సంబంధము పెట్టుమన్నను భావమొక్కటే కదా!

శ్లో॥ కలయా తే యథా దేవి జీవన్తి సచరాచరాః।
తథా సంపత్ప్రదే లక్ష్మి సర్వదా సంప్రసీద మే॥ ౨౧

తా॥ ఓ దేవీ! నీశక్తిచేతనే స్థావరజంగమాత్మకములు జీవించుచున్నవి. నీవు సంపత్ప్రదవు. లక్ష్మివి. ఎల్లపుడును నాయెడఁ బ్రసన్నవై యుండుము.

వి॥ అమ్మా! నీవు దేవివి. స్వేచ్ఛతో స్థావరజంగమాత్మకతనువులతో నిన్ను నీవు వెలయించుకొంటివి. నీ శ్రేష్ఠ శక్తిచేతనే వానిని జీవింపఁజేయుచున్నావు. జీవన శక్తి నీస్వరూపము (ప్రాణధారణశక్తి నీస్వరూపము). ప్రత్యేకభూతమందును నీవు పరాప్రకృతిరూపముతో వెలయుచున్నావు. అదియు నీకళయే. జీవనదానము చేయునది యమృతవస్తువు. అమృతమనఁగా నానందము. అమృతాకళకే బ్రహ్మకళా, సాదాకళా, మహానైసర్గికకళా యని పేర్లు. చరాచరాత్మకమైన దంతయును నీవిసర్గకార్య స్వరూపమే. కనుక దానిని నీకళచేతనే మనుచుట నీపని. నీవు చంద్రకళా స్వరూపవు. చద్+రక్=ఆహ్లాదనము, దీప్తిని, అనఁగా నానందము, జ్ఞానము నిచ్చు నిస్వరూపమా యాపరమాత్మయే చంద్రుఁడు. వాని కళవు నీవు. చంద్రషోడశకళాత్మకవైన నిన్ను తాదాత్మ్యముతో సంతర్యాగక్రమమున నారాధించు సాధకోత్తముని సహస్రారమునకు చంద్రమండలమునుండి నీ కళయే యానందామృతమును గురియుచు నతని చరాచరమైన యనఁగాఁ గదలెడి కదలని డెబ్బదిరెండువేల నాడుల నాప్లావితముఁ జేయును. నీవు లక్ష్మివి. సాధకపుత్త్రుల నొక

కంట లక్షించుదానవు. సర్వసంపదలను (పొందదగినవాని నన్నింటిని) పొందించుదానవు. అమ్మా! నాకుఁ బ్రసన్నురాల వగుము.

శ్లో॥ యథా విష్ణు ర్ధ్రువే నిత్యం స్వకలాం సన్న్యవేశయః
తథైవ స్వకలాం సమ్యఙ్మయి లక్ష్మీ సమర్పయ॥ ౨౨

తా॥ సనాతనుఁడై యుండెడు నాత్మస్వరూపమునకు వ్యాపించియున్న విష్ణువనెడి పరమాత్మయందు నిర్దేష్టశక్తిని నీశోభను నెలకొల్పినట్లుగే ఓలక్ష్మీదేవి! నాయందును నీకళ నుంచుము. నీవు లక్ష్మివి. శక్తిస్వరూపిణివైన నిన్ను హరి లక్షించుచుండుటచేతను, సర్వమును నీచే లక్షింపఁబడు చుండుటచేతను నీవు లక్ష్మివి. నీ సంతానమేనైన సర్వమును నీవు లక్షింతువు కనుక లక్ష్మివి. జ్ఞానానందస్వరూపమైన నీకళను (శోభను) నాయందు నిల్పుము. అనఁగా "నీవు ధ్రువుఁడవు, అనఁగా శాశ్వతుఁడవు, అనిత్యుఁడవు కావు, ఆత్మస్వరూపుఁడవు, జ్ఞానానందములే నీస్వరూపము" అని మాకుఁ దెలియఁజెప్పుచు ఆ మాస్వరూపమును మాచేత ననుభవింపఁజేయుము. ఈలాభము సర్థించియే నిన్ను మేము లక్షించుట. కనుకనే అమ్మా! లక్ష్మి యని నిన్నుఁ బిలుచు చున్నాము.

శ్లో॥ సర్వసౌఖ్యప్రదే దేవి భక్తానా మభయప్రదే।
అచలాం కురు యత్నేన కలాం మయి నివేశితామ్॥

తా॥ అమ్మా! దేవి! నీవు సర్వసౌఖ్యముల నిచ్చు దానవు. నీభక్తులకు నభయము నొసంగుదానవు. కరుణించి

నీవు మాయందుంచిన కళను (శోభను) చెదరనిదానిఁగా చేయఁ బ్రయత్నింపుము.

వి॥ దేవీ! నీవు లక్ష్మీనామప్రసిద్ధ వెందుఁలకైతివో నివేదించుకొంటిని. నీవెల్లరకు నెల్లసౌఖ్యముల నిచ్చుదానవు. నిన్నాశ్రయించినవారికి ధనధాన్యపుత్రపౌత్రాది సంపత్సౌఖ్యములనిచ్చుటే కాక తుదకు మోక్షసౌఖ్యమును సైతము కూర్చుదానవు. మఱియు నీభక్తులకు నిన్నంటిపెట్టుకొని యుండి సేవించువారలకు వసఁగాఁ దాదాత్మ్యబుద్ధితో ("నీవే నేను" అనెడి యభేదబుద్ధితో) సేవించువారలకు నభయము గల్గును. అనఁగాఁ గామక్రోధాదిశత్రుభయము తొలఁగిపోవును. సాధకపుత్రుల నిత్యత్వమును (సత్యత్వమును) బోధించి సత్యప్రతిష్ఠితులఁ జేసి మృత్యుభయమును తొలఁగించి క్రమముగాఁ బ్రాణ (చిత్) ప్రతిష్ఠితులను నానందప్రతిష్ఠితులను జేసి యభయులను జేయుదువు. ఇదే నీకళానివేశనము. భక్తులను నీ స్వకళానివేశనముచేఁ గరుణింతువు. తల్లీ! ఆశోభను చెదరనిదానిఁగాఁ జేయ నీవే యత్నింపవలయును. పలువ యుగయుగాంతరములనుండి జన్మజన్మాంతరములనుండి, నిన్ను లక్షింపని కారణముచేతనే మాసత్యత్వచిత్త్వానందత్వములు విస్మృతములై యనుభూతములు కాకపోయినవి. కనుక కరుణించి మాస్వరూపానుభవము నిత్యమగునట్లు చేయు భారము వహింప నిన్నే ప్రార్థించుచున్నాను.

శ్లో॥ సదాస్త్వం మత్ఫాలే పరమపదలక్ష్మీః స్ఫుటకలా
సదా వైకుంఠశ్రీర్నివసతు కలా మే నయనయోః।
వసేత్సత్యే లోకే మమ వచసి లక్ష్మీర్వరకలా
శ్రియః శ్వేతద్వీపే నివసతు కలా సా స్వకరయోః॥ ౨౮

తా॥ అమ్మా! పరమపదలక్ష్మివైన నీకళ నానొసట నెల్లప్పుడు నిల్చుఁగాక! వైకుంఠలక్ష్మివైన నీస్ఫుటకళ నా కన్నులయం దెల్లప్పుడు నిల్చుఁగాక! ఈమర్త్యలోకమందు మానుషశరీరముతో నేనున్నంతకాలము నీశ్రేష్ఠకల నా వాక్కునందు నిల్చుఁగాక! శ్వేతద్వీపవాసినివైన శ్రీదేవీ! సుప్రసిద్ధమైన నీకళ నాచేతులయందు నివసించుఁగాక!

వి॥ అమ్మా! వైకుంఠమనియు, బృందావనమనియు వైష్ణవులును, కైలాసమని శైవులును, పరమపదమని యోగులును, వ్యవహరించు సహస్రారమందు నీ సాధక పుత్త్రుఁడు (నేను) అనుభవించు నీశోభ నాఫాలమందు సుస్థిరముగా నుండుఁగాక! సంకల్పితకార్యములయందు సఫలత, వికుంఠత (మొక్కపోకుండుట) ప్రతిఘాతము లేని శ్రీదేవివి. అమోఘసంకల్పవైన శ్రీదేవివి. జ్ఞానానందస్వరూపశక్తివి. అట్టి నీకళ నాఫాలమందు నిల్చుఁగాక! అమ్మా! నీయమోఘ సంకల్పమే జగత్సృష్టి. అందు నీకళయే నాకు గోచరించుచుండుఁగాక! నీవు సంకల్పించి పొందిన నీవిగ్రహమే యీ జగత్తు. ఇంద్రియానుభవయోగ్యము కాని నీజ్ఞానానంద స్వరూపమూర్తి నెఱుంగుటకు మున్ను మాచేయు సాధనము నీజగద్విగ్రహమును గాంచునపుడు నీశ్రేష్ఠశక్తి నామనూప

క్రియాసహితవస్తువుల నెందెందు వెలయునో కాంచి నీయాగ
మమూర్తి నెఱుంగుటకే మాకీ కన్నుల నిచ్చితివి. ఆపని
వానిచేఁ జేయించుటే మాకన్నులయందుఁ గలానివాసము.
జగత్తంతయు శ్రీకళామయముగాఁ గనఁగల్గువాఁడే యథార్థ
శ్రీమూర్తి నెఱుంగఁగలఁడు.

మఱియు వాగ్రూపమంతయు ఘనీభావ మొందినపుడు
అనఁగా నాకారాకారిత మైనపుడే లిపి యనఁబడును. అపుడే
నీవు పుస్తకరూపిణీసరస్వతివి—బ్రహ్మవిద్యవు. ఋషుల రూప
మున నీవే వెలసి నీతత్త్వము నెఱింగించు బ్రహ్మానుభూతి
వాక్యములే వేదములు. అవి శ్రవణేంద్రియముచే గ్రహింపఁ
బడునపుడు శ్రుతులనఁబడును. అవే ఘనీభూతము లైనపుడు
అనఁగా లిపిరూపము నొందినపుడు పుస్తకములనఁబడును.
తద్రూపములోను నీవే వెలయుదువు. అపుడే నీవు పుస్తక
రూపిణీసరస్వతివి. జగచ్ఛక్తిస్వరూపిణివైన నిన్నభిధ్యానించుటకును
పుస్తకరూపిణివైన నిన్నభిదర్శించి ధన్యుల మగుటకును
నీవిచ్చిన కన్నులే మాకాధారము. అవి యాత్మార్పణశీలు
రను నీయొద్దికిఁ జేర్చు సాధనములు. కనుకనే నయనములు.
వానియందు మొక్కవోని చూపుబలిమిరూపమున నీకళ
ననఁగా దర్శనశక్తిశోభను మిత్రనామఖ్యాతితో నిల్పుమని
ప్రార్థించుచున్నాను.

భాషాదేవీ! మాతృకావర్ణస్వరూపిణీ! నీవీ వచో
విలాససౌభాగ్యమును దనుజమనుజులమైన మాయందే పెట్టి
తివి. అదే నీవరకళ. శ్రేష్ఠశోభ. వరవచశ్శోభారూపమున
వెలయని మనుజశరీరములైనను నింద్యములే యగుచున్నవి.

నీ విచ్చిన శ్రేష్ఠవాక్ప్రకాశసహాయమున నే యథాశక్తిగా నిన్ను సార్థవాక్కులతో నుతింపఁగల్గుచున్నాము. నీ వైఖరీరూప వాక్సహాయముతో నక్షులకు నిన్నుఁ దెలియఁ జెప్పఁగల్గుచున్నాను. జపక్రియయందు మాలో మధ్యమావాగ్రూపమైన నీ శ్రేష్ఠశోభ చేసిన మానసికజపము నొనర్చి నీకళను (శోభను) అనుభవించి కడు మేలొందఁగల్గుచున్నాము. కనుక నీ భాషారూపశ్రేష్ఠకళ నా వాక్కునందు నిల్చి యున్నచో మేము తరించి పరులను దరింపఁజేయఁగలము. దానిచే విద్యాదానఫలరూపయశస్సు నొందఁగలము. నీవు చేయించిన జ్ఞాన స్తన్యపానముచే ధన్యుఁడై నసాధకప్రౌఢుఁడు "యశో జనేఽసాని స్వాహా" యని ఘోషించుట వింటివా?

అమ్మా! రజస్తమస్సంపర్కము లేని శుద్ధజ్ఞానానంద మయివైన నీవు మానససారమున (శ్వేతద్వీపమున) అనుసంధానింపఁబడినప్పుడు శ్వేతద్వీపనివాసినివి, శ్రీదేవివి. "సా" శబ్దముచే వ్యవహరింపఁబడుదువు. బ్రహ్మమునకు రూఢమైన తచ్ఛబ్దము స్త్రీలింగరూపము "సా". కనుక నీవు పరమాత్మ స్వరూపిణివి. అట్టి నీకళ నాచేతులయం దింద్రశబ్దముతో వ్యవహరింపఁబడు గ్రహణశక్తిరూపమున నీవు వెలయుచున్న రెండు చేతులు మోడ్చి నిన్ను మ్రొక్కుటకుఁగాని; జపాదు లందు శరీరము మంత్రమయము చేసికొనుటకై మంత్రాక్షరములను శరీరమున న్యసించుకొనునప్పు డాయాస్థానములను దాఁకుటకుఁగాని, నిన్ను సంకీర్తించునప్పుడు కరతాళములు వేయుటకుఁగాని, యోన్యాదిముద్రావిరచనమునకుఁ గాని, నీ పారమ్యమహిమాదులను శాస్త్రతపరోపకారము

నన్నై లిపిరూపము నొందించుటకుగాని, తుదకు నీస్థూల పూజాదులను చేయుటకు నుపచారక్రియలు చక్కఁగాజరు పుటకుఁ జాలియుండవు గదా! కనుకనే శ్రీదేవీ జ్ఞానానంద స్వరూపశక్తియుతపరమాత్మస్వరూపిణీ! నీశోభను ఫాలనేత్ర పదఃకరములయందు లెస్స నిల్పుమని ప్రార్థించుచున్నాను.

శ్లో॥ తావన్నిత్యం మమాంగేషు క్షీరాబ్ధౌ శ్రీకలా వసేత్।
సూర్యాచంద్రమసౌ యావద్యావల్లక్ష్మీపతిః శ్రియా॥

తా॥ అమ్మా! సూర్యచంద్రులు ఉన్నంతకాలము, శ్రీదేవితో విష్ణు వున్నంతకాలమును నాసర్వాంగముల యందును క్షీరాబ్ధియందును (సహస్రారమునందును) నీ శ్రీకళ నిత్యము చెదరకుండుఁగాక!

వి॥ జ్ఞానానందస్వరూపశక్తియుతపరమాత్మశక్తి నా సర్వాంగములయందును యోగికభాషలో క్షీరాంబుధిగా భావింపఁబడు సహస్రారమందును శ్రీకళ శాశ్వతముగా నుండుఁగాక! యని సాధకుఁడు కోరుచున్నాఁడు. కాని శరీర మనిత్యము, కావున శాశ్వతత్వము పొసఁగదు. ఇపుడు 'సూర్యచంద్రు లున్నంతకాలము, శ్రీతో లక్ష్మీపతి యున్నంత కాలము' అనుమాటల యాథార్థ్యమును సమన్వయించు కొనవలయును. శరీరమందు సూర్యచంద్రు లున్నంతకాల మనఁగా పింగళానాడియు (సూర్యనాడియు) ఇడానాడియు (చంద్రనాడియు) నడచుచున్నంతకాలమని యర్థము. హం బీజము సూర్యనాడిని, సఃబీజము చంద్రనాడిని దెలుపును. సమస్తమున హం + సః = హంసః యగును. కాఁగా సూర్య

చంద్రరూపశ్వాసములు నడుచుచున్నంతకాలమని యర్థము. ఇంక శ్రీతో లక్ష్మీపతి యుండునంతవఱకు శ్రీతో ననఁగా "నేను"తో లక్ష్మీపతి-ప్రాణనాథుఁడున్నంతవఱకు అని చెప్పవలయును. బ్రహ్మమనస్సుగాను, లక్ష్మీపతి యనఁబడు విష్ణువు ప్రాణముగా ననఁగాఁ జైతన్యముఁగాను, శివుఁడు జ్ఞానముఁగాను, శ్రుతులు వర్ణించినవి. ప్రాణము కేవలము వాయురూపవస్తువు కాదు. చైతన్యమే ప్రాణశబ్దవాచ్యము. అఖండచైతన్యమే ఖండఖండచైతన్యవర్గముగా నై సర్వేంద్రియములకడ నింద్రియాధిష్ఠానచైతన్యమనుచు మిత్ర, వరుణ, అశ్విన, ఇంద్ర, చంద్ర, విష్ణు, ప్రజాపతి మున్నగు నామములతో జ్ఞానకర్మేంద్రియముల యధిష్ఠానమై వానిచే దర్శనశ్రవణరసగ్రహణాదికార్యములను జేయించుచుండును. అదియే "నేను"తో సర్వేంద్రియాధిష్ఠానచైతన్యముండుట. అదియే శ్రీతో లక్ష్మీపతి యుండుట. కాఁగా "అహం" వస్తు వింద్రియములతోఁగూడి పని చేయుచున్నకాలము మొత్తముపై నింద్రియశక్తులు నశింపక శ్వాసము వెగిరిపోక సాగుచుండునంతవఱకు-మరణమనెడి యారవని కారము శరీరమునకు రానంతవఱకని యర్థము.

నాసుషుమ్నాంగములైన మూలాధారాదులందును, సహస్రారమందును, శక్తిశక్తిమంతులు లక్ష్మీనారాయణులు-పార్వతీపరమేశ్వరులు నాయనుభవమునకు వచ్చుచుందురు గాక. గాయత్ర్యుపాసనయందును సాధకులు "బ్రాహ్మణేభ్యోఽభ్యనుజ్ఞాతా గచ్ఛ దేవి యథాసుఖం" అని "ఆయాతు వరదా దేవీ"అని పిలిచి సహస్రారమందు

శ్రీకలాచిరావస్థానమునే కోరుకొనుచుందురు. మఱియు "యావత్ కంఠగతాః ప్రాణా యావన్నస్మృతి చేంద్రియం తావన్మే శ్రీకలా తిష్ఠేద్ధృది పర్వతమూర్ధని" — ఇచట సహస్రారమే పర్వతమూర్ధము. మూలాధారమునుండి లేవఁబడి స్వాధిష్ఠానాదుల నతిక్రమించి సహస్రారమందుఁ జేర్చుటే యోగికసాధకుని ప్రయత్నము. అదే వాని ప్రార్థనము.

శ్లో॥ సర్వమంగళసంపూర్ణా, సర్వైశ్వర్యసమన్వితా,
ఆద్యాదిశ్రీర్మహాలక్ష్మీ ర్త్వత్కళా మయి తిష్ఠతు ॥ ౨౬

తా॥ అమ్మా! ముగ్గురమ్మల మూలమైన యమ్మా! మహాకాళీ, మహాలక్ష్మీ,మహాసరస్వతులనెడి యాద్యలకాదివి నీవు. కనుకనే మహాలక్ష్మివి. (ఈవిషయమున విశేషమునకై నా 'సప్తశతీన్యాసక్రమము' చూచునది.) సర్వమంగళములతో నిండినట్టియు,సర్వసామర్థ్యములను గలిగించునట్టియు నీ శ్రేష్ఠశక్తి నాయందు నిల్చుఁగాక.

మంగళశబ్దమున కనేకార్థములుగలవు. ఈజగమం దెన్ని మంగళములున్నవో యాయన్నిటియందు నిండియున్నది నీకళయే. లోకమందు మంగళము, లెనిమిది. బ్రాహ్మణుఁడు, గోవు, హుతాశనుఁడు, హిరణ్యము, ఘృతము, ఆదిత్యుఁడు, జలము, రాజు — ఈయన్నింటికిని మంగళవిధానకారిణి నీకళయే. కనుకనే నీకళ సర్వమంగళసంపూర్ణ. సుఖమునిచ్చుట, యభీష్టమును పాలగించుట, శ్రేయస్కరత్వము, శుభకరత్వము, కోరికల నీడేర్చుట, చెడుగును

దొలఁగించుట మున్నగునవన్నియు మంగళములే. ఇవన్నియు నీ శ్రేష్ఠశక్తియందే యున్నవి. అమ్మా! నీవు సర్వమంగళ సంపూర్ణవు. అనునపుడు ముఖ్యార్థ మొకటి స్ఫురించును. సర్వమందును మంగళస్వరూపముతో నిండియున్న దానవు. నీ చైతన్యమయరూపమే మంగళము. పరాప్రకృతి నామముతో 'నే' ననుచు నంతట నిండియున్న దానవు నీవే. 'సర్వత్ర అతతీతి ఆత్మా'— అంతట చేతనరూపముతో (నేనను రూపముతో) నిండియున్న దానవు నీవే. జ్ఞానానందమయము వైన నీవే 'అహం' అను పేరితో సమాధులయందుండుట మంగళము. నీవు లేచిపోవుటే యమంగళము. మనుజ శరీరములయందు నీవున్నంతకాల మువాధికెట్టి సంజ్ఞ పెట్టుకొన్నను దానికి ముందు నీపేరు 'శ్రీ' చేర్పక తప్పదు. ఈ 'శ్రీ' సంజ్ఞ చతుర్వర్ణములవారి పేళ్ళ ముందు క్రమముగా బ్రహ్మశ్రీ, మహారాజశ్రీ, రాజశ్రీ, శ్రీ యని వర్ణజ్ఞాన మునకై చేర్పఁబడును. నాల్గింటియందును శ్రీకారము తప్పదు. తమపాలఁదీసివేయుట తప్పదు. ఇదే నీసర్వమంగళ సంపూర్ణత.

అమ్మా! నీవు సర్వైశ్వర్యములతోఁగూడిన దానవు. సంకల్ప మమోఘముగుటచే సమర్థుఁడైనవాఁ డీశ్వరుఁడు. ఈశ్వరభావమే (ఈశ్వరుఁడై యుండుటే) ఐశ్వర్యము. అనఁగా సామర్థ్యము. దీనికే విభూతి, భూతి యని వ్యవహారము. కేవల దేవసంబంధమైన దైవైశ్వర్యము లాఱు. సర్వజ్ఞత్వ, నిత్యతృప్తిత్వ, అనాదిబోధత్వ, స్వతంత్రత్వ, నిత్యమలుప్తత్వ, అనంతత్వములు. అణిమాదిసిద్ధులు నైశ్వ

ర్యములే. అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము — అనునవి. ఇవి గాక కేవల జాగతికైశ్వర్యము లెనిమిది. నిన్ను సేవించు వారికి లభించునవి. దాసీ ధన ధాన్య భృత్య వస్త్ర వాహన బంధు సుతులు. ఇందు మొదటి తెగకుఁ జెందిన యోగాలును ననన్యసాధారణమైన భక్తవిశేషములు నీకే చెల్లును. రెండవ తెగవి యణిమాదులు. అంతర్యాగక్రమమున నిన్నారాధించు సాధకులకుఁ గల్గును. మూఁడవ తెగవి జాగతికభోగ వాంఛతో స్థూలపూజాస్తోత్రాదుల నినుఁగొల్చి మెప్పించు వారికిఁ గల్గును. ఇన్నివిధముల నైశ్వర్యరూపమున నీకళయే వెలయుచున్నది. అది యెప్పుడేవిధమున వెలయఁదగి యున్నదో యప్పుడా విధమున నాయందు నిల్చుఁగాక! అని సాధకుఁడు ప్రార్థించుచున్నాఁడు.

శ్లో॥ అజ్ఞానతిమిరం హన్తుం శుద్ధజ్ఞానప్రకాశికా
సర్వైశ్వర్యప్రదా మేఽస్తు త్వత్కలా మయి సుస్థిరా॥

తా॥ అమ్మా! నీకళ యజ్ఞానాంధకారమును దొలఁగించు శుద్ధజ్ఞానమును బ్రకాశింపఁజేయునది. ఆనీకళ నాయందుఁ జెదరనిదై యుండి నాకు సర్వైశ్వర్యముల నిచ్చునది యగుఁగాక!

వి॥ విజ్ఞానము శబ్దస్పర్శరూపరసగంధాత్మకమైన ఖండఖండజ్ఞానముఁగాఁ (అల్పాల్పజ్ఞానముఁగా) వెలుఁగుచుఁ దుచ్ఛానందమునే (అల్పాల్పానందమునే) కలిగించునో యదే యజ్ఞానము. అశుద్ధజ్ఞానము. అదే మంచిచెడ్డల ననఁగా

నాత్మానాత్మవస్తువులను వివేకింపనీయదు. కనుకనే చీఁకటిగా నెన్నఁబడినది. శుద్ధజ్ఞానమనఁగా సర్వేంద్రియముల కడ నింద్రియాధిష్ఠాన చైతన్యవర్గ మనుపేర నఖండవిశుద్ధచైతన్యమే వెలయుచు దన బహుత్వసంకల్పముచేతఁ బాని వివిధ విషయాకారమున వెలయుచు వానినిఁ దన రూపమే-యైన బుద్ధికడకుఁ దెచ్చుకొనుచుఁ దానే నేత్రాదిజాల కోపాంతములందు హృత్పద్మాసనలీలతోఁ గూర్చుండి తానే "అహం" (నేను) అనుపేర మనువుగా సేవించుచున్నది. గాన "నేను" విశుద్ధాఖండచైతన్యముకంటె వేఱు కాదు. అని బహుమానించుటే విశుద్ధజ్ఞానము. దివ్వెటివలె నిట్టి తెలివి వెలయుటే యజ్ఞానతిమిరనాశము. అప్పుడే మానవు తనువు నాశ్రయించియున్న నేనునకు యథార్థోపనయన సంస్కారసిద్ధి యైనదని యెన్నవలయును. అది యైనప్పుడే బ్రహ్మకళాలాభమయి సర్వైశ్వర్యములు నబ్బును. ఈయైశ్వర్యప్రదానశీలము శ్రీదేవిదేయనెడి శ్రద్ధావిశ్వాసములతో సాధకోత్తముఁ డమ్మను గళాలాభము నర్థించుచున్నాఁడు. సర్వైశ్వర్యప్రదానశీల మమ్మదే కనుక శ్రీమాతృకళను దనయందు సుస్థిరము జేయుమనుచున్నాఁడు.

ఇచటఁ గళాశబ్దనిరుక్తి మప్రస్తుతము కాదు. క్ + అ + ల్ + అ + అ — కకారము ఆకాశమును, అకారము దానియందు నిహితమైన చైతన్యమును, లకారముపృథివిని, అకారము దానియందుంచఁబడిన చైతన్యమును, తుది అకారము శుద్ధచైతన్యమును దెలుపును. పృథివి మొద

లాకాశపర్యంతముగాఁ బరిదృశ్యమాన (ఇంద్రియాదులచే ననుభవింపఁబడుచున్న) సర్వప్రపంచము బ్రహ్మమే. "సర్వం ఖల్విదం బ్రహ్మ" శ్రుతి. శివాద్యవని పర్యంతము షట్త్రింశత్ తత్త్వరూపమునఁ బరిదృశ్యమానమగు సర్వప్రపంచమున కధిష్ఠానమైన నిర్విశేషమైన బ్రహ్మమునే నేను. (అహం బ్రహ్మాస్మి) అనెడి యఖండాత్మానుసంధానమే కళ.

అది నాయందు సుస్థిరమైనపుడు సర్వైశ్వర్యప్రదమగును. అది నీకరుణ కధీనము. షట్త్రింశత్తత్త్వసంచయ వివరణములకొఱకు నా యనువదించిన 'సిద్ధాంతశిఖామణిని' 'సౌందర్యలహరిని' జూచునది.

శ్లో॥ అలక్ష్మీం హరతు క్షిప్రం తమః సూర్యప్రభా యథా।
వితనోతు మమ శ్రేయస్త్వత్కళా మయి సుస్థిరా॥ ౫౫

తా॥ అమ్మా! (వెనుకటి శ్లోకమందు వివరింపఁబడిన) నీకళ నాయందు సుస్థిరమై ప్రొద్దువెలుఁగు చీఁకటినివలె నాయలక్ష్మిని దొలఁగించి నాకు శ్రేయస్సును కలిగించుఁగాక!

వి॥ సూర్యప్రభాప్రకాశమైనంతనే చీఁకటి తొలఁగుట తప్పదు. అటులే నీకళ నాయందుఁ జెదరక నిల్చినపుడు నాయలక్ష్మి యనఁగా నాదౌర్భాగ్యము తప్పక తొలఁగును. అంతేకాక నాకు సర్వశ్రేయస్సులును లభించును. ధనధాన్య రత్నపుత్త్రాదిపార్థివశోభ లేకుండుటే యలక్ష్మి కాదు; దౌర్భాగ్యము కాదు. 'అపస్మృతి, విషయానుధావనము, జాగ్రదాద్యవస్థల నభిమానించుటచేనగు రాగద్వేషాదులు

మున్న గునవియే యలక్ష్మి. వెనుకటి శ్లోకమున వివరించిన శ్రీకళ బ్రహ్మానుసంధాన భాగ్యము లభించి యది స్థిరపడి నపుడే యీదౌర్భాగ్యము తొలఁగును. జ్ఞానానందమయ శక్తిస్వరూప శ్రీదేవి. ఎల్లరచేత నాశ్రయింపఁబడునది కనుక శ్రీ. ఈయాశ్రయణము పైని వివరించిన దౌర్భాగ్యము తొలఁగుటకే కావలయును. అట్టి దౌర్భాగ్యము వడిగా నడంగుటకే దానిచేఁబీడింపఁబడిన సాధకుఁడు లక్ష్మీదేవిని గాఢార్థియగుచు నాశ్రయించును. ఈవిషయమున సమగ్రవివరణమునకై నావ్రాసిన శ్రీసూక్తరహస్యార్థ మండలి "చంద్రాం ప్రభాసాం (తుదిని జూడుఁడు) పద్మినీమీాం శరణమహం ప్రపద్యే అలక్ష్మీర్మేనశ్యతాం త్వాం వృణే" అను ఋగ్వివరణముఁజూచునది.

ఈదౌర్భాగ్యము శ్రీకళాస్థిరత్వముచే నడఁగుటే సౌభాగ్యము. అదే శ్రేయస్సు. కనుకనే సాధకుఁడు "వితనోతు మమ శ్రేయః" అని తనువాతిలాభమైన శ్రేయస్సు నర్థించుచున్నాఁడు. శ్రేయస్సు; నిశ్శ్రేయసము, స్వశ్రేయసము, సమానార్థకములే. మోక్షమను నర్థము నిచ్చునవియే. సాధకజీవునందు శ్రీకళాస్థిరత్వము కలుగునపుడే పైని వివరించిన దౌర్భాగ్యము తొలఁగుటయు దానివలననే శ్రేయోలాభమును(అమృతత్వమనెడి ముక్తియు)కలుగును. కావుననే తొలుత దౌర్భాగ్యనిరాకరణము నర్థించి తత్ఫలముగా ముక్తి నర్థించుచున్నాఁడు. సాధకజీవునందు శ్రీదేవి కరుణచేఁ గళావస్తుస్థిరత మైనపుడే శరీరేంద్రియములవలన నాత్మ విడువఁబడుట యనెడి ముక్తి. సంసారబంధమోక్షణ

మనెడి భాగ్యము. శరీరేంద్రియములతో నెడసిన యాత్మ యద్వితీయమై యుండుట యనెడి కైవల్యము, దుఃఖాదులు జీవునుండి నిర్గతమై పోవుట యనెడి నిర్వాణము. మరణము లేకుండుట యనఁగా జననము లేకుండుట యనెడి యమృతము. ఆత్మను సంసారపాశమునుండి విడిపించుట యనెడి మోక్షము లభించును. ఇదియే నిశ్చితమైన యవిచలితమైన శ్రేయస్సు. శ్రీదేవికళాప్రతిష్ఠచేసిన నీసౌభాగ్యమునే యీ మంత్రమందు సాధకుఁ డర్థించుచున్నాఁడు.

శ్రీసూక్తమంత్రము:- శ్లో॥ చంద్రాం ప్రభాసాం యశసా జ్వలంతీం. శ్రియం లోకే దేవజుష్టాముదారాం తాం పద్మినీమీం శరణమహం ప్రపద్యేఽలక్ష్మీర్మే నశ్యతాం త్వాం వృణే।

శ్లో॥ ఐశ్వర్యమంగళోత్పత్తి స్త్వత్కలా యా నిధీయతే।
మయి తస్మాత్ కృతార్థోఽస్మి పాత్రమస్మి. స్థితేస్తవ॥

అమ్మా! నాయందు నీకళాప్రతిష్ఠవలన నైశ్వర్య మంగళోత్పత్తి నిల్కడనొందుటచేఁ గృతార్థుఁడనైతిని. ఇంక నీనిల్కడకుఁదగిన తావైతిని. ఈమంత్రమందుఁ గానవగు నైశ్వర్యమంగళశబ్దముల వివృతి 26 వ మంత్రముక్రిందఁ బూర్తిగాఁ జేయఁబడినది. కనుక పునర్వివరణమునక్కఱలేదు. సాధకుఁడు కృతార్థుఁడై తనయందు శ్రీదేవిస్థితి నెంచి మురియుచున్నాఁడు.

శ్లో॥ భవదావేశభాగ్యార్హో భాగ్యవానస్మి భార్గవి!
త్వత్ప్రసాదాత్పవిత్రోఽహం లోకమాతర్నమోఽస్తు తే॥

తా॥ భార్గవీ! నీవు నాయందుఁ బొడసూపఁ జేయుటయనెడి సంపత్తికిఁ దగినవాఁడ నైతిని. కనుక నేనుసర్వసంపన్నుఁడనే. నీవునాయొక్క ప్రసన్నురాలవగుటచేఁ బవిత్రుఁడనైతిని. నీవు సర్వలోకజననివి. తల్లీ! నీకు నమస్కారము.

లక్ష్మీకళ యావేశించిన సాధకుఁడు తన ధన్యతను దన పరిపూర్ణసంతుష్టిని జగన్మాతతోఁ జెప్పుకొనుచున్నాఁడు.

తొలుత "భార్గవీ" యని సంబోధించుచున్నాఁడు. కామకాలపరిపాకము చేయుటచే భర్గుఁడనఁబడు భగవంతుని శక్తివి అని యభిప్రాయము. ఇంతకాలమునకు నాసత్కర్మ పరిపాకముచేసి సౌభాగ్యలక్ష్మివైన నీవు నీకళను నాయందు స్థిరపఱచితివి. ఇదే సాధకజీవుఁడాశించు సంపత్తి. కనుక నేను సంపన్నుఁడను. లక్ష్మీకళాసంపద యబ్బినపుడు దాని ఫలము పవిత్రతయే. అనఁగా ఆణవ కార్మిక మాయికము లనెడి మలత్రయము తొలఁగిపోవుటయే. అపుడే పాప సంపర్కము తొలఁగు నన్నమాట. అపుడే జీవుఁడు పవిత్రుఁ డగును. పవిపలనఁ ద్రాణము నొందినవాఁడు. పవి యనఁగా మృత్యుభయము. అది తొలఁగిపోయినవాఁడు పవిత్రుఁడు. జనన మున్నప్పుడు మరణము తప్పదు. కనుక మృత్యు భయము లేనివాఁడు, అనఁగా జననమరణరూపభయము మఱి లేనివాఁడ నైతినని తన ధీరతకు మురియుచున్నాఁడు. నీప్రసన్నతయే యీనాపవిత్రతకు హేతువు. ఆబ్రహ్మకీట జననివి నీవు. మమ్ముఁ గన్నదానవు. బిడ్డలయెడ నిట్టి ప్రసన్నత నీకు సహజము. అమ్మా! నీకు జోహారు.

శ్లో॥ పునాసి మాం త్వం కలయైవ యస్మా
దతః సమాగచ్ఛ మమాగ్రతస్త్వం,
పరం పదం శ్రీర్భవ సుప్రసన్నా
మయ్యచ్యుతేన ప్రవిశాదిలక్ష్మి॥ ౩౧

తా॥ ఆదిశక్తీ! నీకలను నాయందుఁ బ్రవేశపెట్టి నన్ను బవిత్రు నొనర్చితివి. కావున నీవు నాయెదుటికి రమ్ము. మఱియు నీవు నాయెడ సుప్రసన్నవై పరమపదము నగుము. అచ్యుతుఁడైన నీభర్తతో నాయందుఁ బ్రవేశింపుము.

వి॥ ఇపుడు సాధకుఁడు తన పవిత్రత నెంచి శ్రీకలా ప్రవేశము తనయందు ననుభవించి యంతర్యాగమనెడి పవిత్రతరసాధనము నుపక్రమించుచున్నాఁడు. అమ్మా! నీవు నాయెదుటికి రమ్ము. ఎదుటి కనఁగా మూలాధారమునుండి లేచి యాజ్ఞాచక్రమునకని తాత్పర్యము. శ్రీదేవీ! నాయెడలఁ బ్రసన్నవై శ్రేష్ఠమైన వ్యాపకశక్తిరూపము నొందుము. నీనాథుఁడు నీతో నచ్యుతుఁడనఁగా నీతో నేనాఁడును విడి యుండఁడు. కనుక నే యచ్యుతుఁడు. శక్తిశక్తిమంతుల కవినాభావసంబంధము. కనుక నీవు వానితోఁ బ్రవేశింపు మనుచున్నాఁడు. అనఁగా మీయిరువురయందును నాకు సమబుద్ధియే. మఱియు నీమంత్రమందు సాధకుఁడు తొలుతఁ దనయెదుటికి రమ్మని యమ్మ నర్థించినాఁడు. అమ్మ యెదుటికి వచ్చుట యనఁగాఁ బ్రత్యక్షమగుట. ప్రత్యక్షము, సాక్షాత్కారము, అనుభవము — అనుమాటలు సమానార్థకములే. బ్రహ్మసాక్షాత్కారమన్నను, బ్రహ్మానుభవమన్నను, సాక్ష

టిదే. అనఁగా "త్వమేవాహం" అనెడి భావము కల్గుటే యుష్మ ప్రత్యక్షమగుట. అదే పరమపదము. నీవచ్యుతునిఁ గూడి నాయందుఁ బ్రవేశింపుము అనఁగా నీనాఁడును నాలో నుండి చ్యుతి లేకుండ ననఁగా దొలఁగిపోక స్థిరముగా నుండుమని కోరుచున్నాఁడు. ఆదిలక్ష్మియని సంబోధించు భావమేమనఁగా జగత్కార్యమునకెంతముఖ్యకారణముగానున్న పరాశక్తివి నీవేయని యుగ్గడించుట.

శ్లో॥ శ్రీవైకుంఠస్థితే లక్ష్మి సమాగచ్ఛ మమాగ్రతః।
నారాయణేన సహ మాం కృపాదృష్ట్యావలోకయ॥ ౩౨

తా॥ శోభాయుక్తమైన వైకుంఠమందున్న యోలక్ష్మీ దేవీ! నాకుఁ బ్రత్యక్షమగుము. అచ్చట నారాయణునితో వచ్చి నన్ను దయతోఁ జూడుము.

వి॥ వైకుంఠుఁడు విష్ణువు. వైకుంఠము విష్ణులోకము. "శ్రీవైకుంఠస్థితే" యను పదమునకు వైకుంఠమందున్న దానా యనియు, విష్ణువునందు స్థిరముగా - అవినాభావ సంబంధముతో నుండుదానా యనియు నర్థము చెప్పఁగొన నగును. విష్ణుని దెల్పునదే నారాయణపదము. నారాయణ పదమునకు వివిధార్థములున్నను నిచట సాధకునకుందోడ్పడు నర్థములు రెండు మాత్రమే గ్రహింతము. "నారం అయనం యస్య సః", నరసముదాయమే నారము. ఇచ్చట నరశబ్దము సర్వభూతోపలక్షకము. సర్వభూతములందు నెలకొన్న వాఁడు నారాయణుఁడు. మఱియు "నారం అయనం యస్య సః నారాయణః"-జ్ఞానము తన్నుఁ జేరు దారిగాఁగలవాఁడు.

అనఁగా జ్ఞానగమ్యుఁడు. ఆత్మజ్ఞానమే భగవంతునిఁ జేర్చు దారి. యోగిశాస్త్ర మేమనఁగా వైకుంఠము, శ్వేతద్వీపము, శ్వేతగిరి, మేరుగిరి, క్షీరసాగరము, కైలాసము, సత్యలోకము-మొదలగు కొన్నిమాటలు సహస్రారమను నర్థము నందురూఢముగాఁ దంత్రాదులందు సుప్రసిద్ధములు. కావున వెనుకటి మంత్రమందు నా యాజ్ఞాచక్రమందు నిలిచి దర్శనమిమ్మనిన సాధకుఁడు పరాశక్తి దర్శనము సహస్రారమందుఁ గోరుచున్నాఁడు.

"శ్రీవైకుంఠస్థితే" యను సంబోధనమందే విష్ణునితోఁగూడి యుండుదానవు అను నర్థమగుచున్నను విశేషించి "నారాయణేన సహ మాం కృపాదృష్ట్యావలోకయ" అనుటయందలి విశేషమేమనఁగా నాత్మజ్ఞాన మొసంగి యదే సాధనముగా సాధకులను దనలోఁ జేర్చుకొనువాఁడనియు భగవంతుఁ డెక్కడనుండియో రాఁ బనిలేక సాధకునిలోనే పరాప్రకృతి రూపముతో "నేను" అను పేరితో నెలకొన్నవాఁడును, అని యర్థము తెలుచున్నది. "కృపాదృష్ట్యా" యను మాటయందు సమానార్థకమైన దయయను మాట ప్రతీతమగుటచే రక్షణము దీనిచేఁగల్గునని స్పష్టపడుచున్నది. కనుకఁ దద్రక్షణము మీవల్లనే యగునని స్పష్టముగా ధ్వనించుచున్నది. భయమున్నపుడే రక్షణము కోరఁబడును. భయమనఁగా మృత్యుభయమే. మృత్యుభయమువలన రక్షణమనఁగా జననమరణరూపసంసారభయము తొలఁగించుట యనియే భావము. సాధకునకు లక్ష్మీనారాయణదర్శనభాగ్యము సహస్రారమందగునపుడే ముక్తి యని తెలియుచున్నది. మొత్తముపై

యోగసాధకుఁడు సుషుమ్నాపథమునఁ గుండలినీ పరాశక్తిని సహస్రారమునకుఁ గొనిపోయి, యానందమయుఁడు కావలయు నని సాధనరహస్యము.

శ్లో॥ సత్యలోకస్థితే లక్ష్మి త్వం మమాగచ్ఛ సన్నిధిం।
వాసుదేవేన సహితా ప్రసీద వరదా భవ॥ ౩౩

తా॥ సత్యలోకమందున్న లక్ష్మీదేవీ! వాసుదేవునితోఁ గూడి నాసన్నిధికి రమ్ము. ప్రసన్నురాల వగుము. వరద వగుము.

వి॥ అమ్మా! శాశ్వతుఁడైన పరమేశ్వరుని లోక మందుండు దానవు. నీవు లక్ష్మివి. అతనిచే నెల్లప్పుడును లక్షింపఁబడుచుండు దానవు. అతఁడు వాసుదేవుఁడు. లోకముల నన్నిరూపములతో నున్నవాఁడాతఁడు. కనుక వాసువు. సర్వజగద్రూపమున విరాజమానుఁడై యుండి వానితో సృష్ట్యాదిక్రియలు చేయువాఁడు. కనుక వాసుదేవుఁడు. నీసాన్నిధ్యవశమున నే యాతని యాటలు సాగుచున్నవి. వాసుదేవుఁడు నీతో నెల్లప్పుడు నచ్యుతుఁడు (విడిచియుండనివాఁడు). కావున నాతనితోఁ గూడి వచ్చి నాకుఁ బ్రసన్నురాల వగుము. అంతేకాదు వరదవగుము. నాకోర్కెల నిచ్చుదాన వగుము. నీవు ప్రసన్నవగుదువేని కోరినచో నీవరునే యిచ్చివేయుదువు. అనఁగాఁ బరమాత్మజ్ఞానము నిత్తువు. అది మూలముగా వరమును (శ్రేష్ఠమైన మోక్షము) నిత్తువు. సాధకపుత్రుల నన్నివిధముల ధన్యులను జేయుదువు. కావుననే సాన్నిధ్యమిమ్మని ప్రార్థించుచున్నాను. నీవు కట్టిన

తెలిపిచే సహస్రదళపద్మాంతమైన యేడు శక్తికేంద్రములను భూలాది సత్యాంతమైన సప్తలోకములుగా నెన్నుకొను చున్నాము. సత్యలోకమనెడి సహస్రారమందు నీదర్శన మగు నపుడే పైనిచెప్పిన మూడువిధములుగా మాతవైన వరదవగుదు వను చెదరని విశ్వాసముతో నిన్ను పిల్చుచున్నాను. అని సాధ కుఁడు తనచే నెల్లప్పుడు లక్షింపఁబడు లక్ష్మీదేవిని ప్రార్థించు చున్నాఁడు.

శ్లో॥ శ్వేతద్వీపస్థితే లక్ష్మి శీఘ్రమాగచ్ఛ సువ్రతే।
విష్ణునా సహితే దేవి జగన్మాతః ప్రసీద మే॥ 38

తా॥ ఓ లక్ష్మీదేవీ! శ్రేష్ఠమైన వ్రతము కలదానా! నీవు విష్ణునితోఁగూడి వడిగా వచ్చి నాకుఁ బ్రసన్నురాల వగుము.

వి॥ ఓజగముతల్లీ! విష్ణునితోఁగూడి శ్వేతద్వీపమం దుండుదానవు. నీవును నీభర్తయు సత్త్వగుణరాసులు. అదే మీ శ్వేతద్వీపనివాసము. రజస్తమస్సుల సంపర్కము లేని మీ శుద్ధసత్త్వస్థితియే శ్వేతద్వీపము. నీవు సువ్రతవు. శ్రేష్ఠమైన వ్రతము కలదానవు. నీ శ్రేష్ఠవ్రత మాత్మార్ప ణము చేసి శరణాగతులైన పుత్రుల ప్రార్థనములను విని, యాలసింపక దర్శన మిచ్చి కోర్కులఁ దెల్లించుటయే. నీది సువ్రతము. 'సు' శబ్దము నీభర్తకొక్కనికే చెల్లును. దోష రాహిత్యము సత్వమయుఁడైన నీభర్త విష్ణునిదే. అతనితో ననపాయినివై యుండుటే నీవ్రతము. నీవు మాకన్నతల్లివి. కనుక నీబిడ్డలను దొలుత సాత్వికులను జేసి, ప్రసన్నవై వారి

కోర్కెలను చెల్లింతువు. అటులుచేసియే మమ్ములను సువ్రత
మందు ననఁగాఁ బరమాత్మ పరత్వమందు జాఱనిపట్టుదల కల
వారినిగాఁ జేయుదువు. గాన మముఁగన్న తల్లివైన నిన్ను
ప్రార్థించు చున్నాను. జన్మజన్మాంతరములనుండి రజస్తమ
స్సంపర్కము వీడక శుద్ధసత్వప్రకాశము లేకపోవుటచేతనే
యీజననమరణములనెడి తిరుగఁటిరాళ్లలోఁబడి నలఁగుచును
సహింపలేక నీసువ్రతమును స్మరించి యిపుడు విలంబమున
కోర్వక ప్రసన్నవై వడిగారమ్మని పుత్రవత్సలవైన నిన్ను
ప్రార్థించుచున్నాను. క్షితితత్వవిశిష్టమూలాధారులను వీడి
తపోలోకమనెడి మన స్తత్వవిశిష్టమైన యాజ్ఞాచక్రమును
దైతముమీఁది శ్వేతద్వీపమనఁబడు సహస్రారమును జేరి
నన్నానందమయుని జేసి. జననమరణరూపఘరట్టగ్రావసంపే
షణక్లేశము (తిరుగఁటిరాళ్లలో నలుగుట) లేకుండఁ జేయుమని
సాత్వికసాధకపుత్త్రుఁడు జగజ్జననిని ప్రార్థించుచున్నాఁడు.

శ్లో॥ క్షీరాంబుధిస్థితే, లక్ష్మి సమాగచ్ఛ సమాధవే।
త్వత్కృపావృష్టిసుధయా శ్రాంతం మామభిషేచయ॥

తా॥ అమ్మా! లక్ష్మీ! పాలకడలియందు నెలకొన్న
దానవు. నీధవుఁడైన విష్ణునితోఁగూడి రమ్ము. సంసారశోష
ణముచే శ్రాంతుఁడనైన నన్ను నీనెనరుఁజూపువేఱియమృత
ముతో నశ్రాంతము నన్నభిషేకింపుము.

వి॥ బహుయోనివిచారముచే నలసిపోయినవారిచే
నెల్లప్పుడు లక్షింపఁబడుచుందువు. గాన నీవు లక్ష్మివి.
లోకమాతవగు నీవు నీధవుఁడైన విష్ణునితోఁగూడి పాలకడ

లిని వసింతువు. కావున నన్ను గుండెను గట్టుకొన్న యాత
నితో వేగ రమ్ము. నీదయాదృష్టియనెడి యమృతముతో
బహుమలినభావులమైన మమ్ము స్నాతులఁ జేయింపుము.
అటు చేయింపకున్న మాసంసారతాపము తొలఁగదు. మా
యలయిక తీఱదు, అమృతత్వము మాకు లభింపదు. కావున
సుధామయీ! శుద్ధసత్వప్రధానసుధాసముద్రముగా నన్నుఁ
బడు సహస్రారమున మాకు దర్శనమిచ్చి రక్షింపుమని సత్వ
సంపన్నుఁడైన సాధకుఁడు ప్రార్థించుచున్నాఁడు.

శ్లో॥ రత్నగర్భస్థితే లక్ష్మి పరిపూర్ణే హిరణ్మయి।
సమాగచ్ఛ సమాగచ్ఛ తిష్ఠ స్వపురతో మమ॥ ౩౬

తా॥ రత్నగర్భమందున్నదానా! ఎందును లోటు
పడనిదానా! ఓహిరణ్మయీ! లక్ష్మీదేవీ! రమ్ము రమ్ము. నా
యెదుర నిలువుము. (దర్శనమిమ్ము.)

వి॥ ఇపుడు సాధకుఁడు రత్నగర్భస్థితా యని యమ్మను
బిలుచుచున్నాఁడు. రత్నగర్భ యనఁగా భూమి. భూతత్వ
విశిష్టము మూలాధారము. మూలాధారమందు వ్యష్టికుండలినీ
రూపమున నెలకొన్న విష్ణుశక్తిని, స్వాశ్రితుల నెల్లప్పుడు
లక్షించుచుండుదానిని, పరాశక్తిని రమ్ము రమ్మని యాత్రత
తోఁ జవపుతోఁ బిలుచుచున్నాడు. శ్రీసూక్తమందు "హిరణ్మ
యీం లక్ష్మీం జాతవేదో మమావహ" అని స్వాధిష్ఠాన
గతాగ్నిహోత్రుని నాకై లక్ష్మిని బిలువుమని ప్రార్థించినవాఁ
డిచట తానే పిలుచుచున్నాఁడు. "అమ్మా! నీవు పరిపూర్ణవు.
అనగాఁ బూర్ణకామవు. కనుక మమ్ముల నేమియుఁ గోరక

మైన భగవతియనుగ్రహమును గోరుచాని కితరుల ప్రాపేల!''
యని మీరనవచ్చును. చూడుఁడు. ప్రత్యేకనిత్యనైమిత్తిక
కర్మముల నాచరించునపుడు పలుకు సంకల్పవాక్యములందు
''భగవదనుజ్ఞయా'' యనుట కలదు కదా! దానివలన నీశ్వ
రానుగ్రహము లేక, యేకార్యమును నిర్విఘ్నపరిసమాప్తి
నొందదని, ప్రధానాధిదైవమును సాయముఁగోరుట సాధక
ధర్మము గావునను. ఉపాసనాసిద్ధులకును ఉపాస్యదేవతకును
భేదము లేకుండుటచే మంత్రసిద్ధులు, మంత్రద్రష్టలు, మంత్ర
స్రష్టలు నైనవారి యాశీర్బలప్రసన్నతలు తనకార్యసిద్ధిఁ
దోడగునను విశ్వాసముతోడి యీయాచార మనాదిసిద్ధము.
కావున నట్లు చేయుచున్నాఁడు. ఇంతేల? సదస్సులందు
వేదగానమునకో, యుపన్యాసమునకో, మఱి యేవిద్యా
ప్రదర్శనమునకో కడంగు పండితులును, సభయందున్న
పెద్దల వైపయి ''అనుజ్ఞయా'' యనుట నిత్యముం గను
చున్నారము. ఇందులకే కాదా?

ఈ మొదటి ఋక్కునందు జాతవేదుని (అగ్నిని) సాయ
మన్నపుడు బాహ్యముగా సాధానము చేయఁబడు వైది
కాగ్నియా? యనిన, నంతర్యాగక్రమము నెఱుంగనట్టియు,
దానిని సాధించు సామర్థ్యము లేనట్టియు, భక్తులకు సమి
ధలచే రగుల్పఁబడు వైదికాగ్నియే శరణము. ఉపనయన
కాలమునుండియో యిటీవలసద్గురువులవలన శ్రీవిద్యోపదేశ
మొందిన నాఁటినుండియో, ప్రాణాయామాభ్యాసము,
షట్చక్రజ్ఞానమును మంత్రార్థమననమును, మేళవించి యుపా
సించు సాధకులకుఁ గట్టెలతో రగుల్పఁబడు వైదికాగ్ని

యపేక్ష లేదు. వారపేక్షించి యభ్యాసము చేయునది పిండాండమందు (శరీరమందు) సర్వదా సిద్ధముగానుండు స్వాధిష్ఠానచక్రగతరుద్రరూపాగ్నియే.

మఱి దీని రగుల్చుటెట్టు లందురేని ప్రాణాయామక్రియ యందుఁ బూరింపఁబడి కుంభింపఁబడిన వాయువే సర్వదేహ మందును సూక్ష్మ సూక్ష్మతర సూక్ష్మతమ స్రోతస్సులందుఁ జొచ్చి సంచరించునపుడు స్వాధిష్ఠానచక్ర (ఇది యగ్నితత్త్వ పూర్ణము) మందు సర్వసిద్ధముగా నుండు రుద్రరూపజాత వేదుఁడు కట్టెలు వీవనలు లేకే ప్రజ్వలించును. అయగ్ని జ్వలనమువలనే ప్రాణాయామసాధకుని ప్రయత్నము తిప్ప నిది. ప్రాణ+ఆయామ=ప్రాణాయామ. అనగాఁ జైతన్యశక్తి యొక్క విస్తారము. ఈ ప్రాణాయామవిపులవివృతిని గూర్చి నా వ్రాసిన సాధనసామగ్రియందుఁ జూచునది. ఆ వెనుక దీని ప్రయత్నమక్కఱ-ఆపదకరమే, యాజ్వలితాగ్నిచే స్వాధిష్ఠాన సమీపమందలి దేశమైన మణిపూర (ఇది జలతత్త్వపూర్ణము) చక్రమందలి తేజు యాఱిపోవుటయు, నా దిగువ దేశమైన మూలాధారకులకుండమందుండి మణిపూరమందలి తేజుచే సదా తనియుచుండు కుండలినీపరాశక్తి యా తేజు యందఱి పోఁగానే బుస్సుమను చిన్న సీత్కారముతో లేచును. యోగశాస్త్రమందు భూతత్త్వవిశిష్టమైన మూలాధారమందలి కులకుండమునకు కుమారవను పేరు ప్రసిద్ధము. అందునుండి జాగృతమై లేచు కుండలినీశక్తికి 'కుమారీ' యని పేరు. చిన్నబిడ్డ నిదురనుండి లేచునప్పుడు చిన్న ధ్వని చేయుచూ లేచునట్లే యీశక్తియు ధ్వనిచేయుచు లేచును. ఈవిషయమే

శాస్త్రమందు "యత్కుమారీ మంద్రయతే" అనువాక్యము వలనఁ దెలియును. అప్పుడే కుండలినీశక్తికి 'కుమారీ' యను పేరు సార్థకమైనది. ఆమెను బరాశక్తిభావముతోఁ బూజించుటే "కుమారీపూజ" యనఁబడినది.

ఆశక్తి సుషుమ్నాంతర్గత సూక్ష్మతమమార్గమున నడ్డులేక మీఁదికిఁ బోవఁగడఁగి, యేనాఁడును దేవయానవీథియు క్షీరసముద్రకైలాస చంద్రమండలహిమగిరిసంజ్ఞలతో నొప్పునదియు నైన శిరోగతసహస్రారకమలమువైపు మెఱుపువలె, బాణమువలెఁ బరుగెత్తును. అపుడా సుషుమ్నాబద్ధములైన వివిధచక్రములందు వివిధ కాంతులతోను, వివిధ నాదములతోను, సాధకున కనుభూతమగును. ఇదియె కుండలీన్యుత్థాపనము. అనఁగా శ్రీదేవిని మేలుకొల్పి ప్రసన్నను జేసికొనుట. ప్రస్తుతమందు సాధకుఁడీ ప్రసన్నతనే కోరి "రత్నగర్భస్థితే లక్ష్మి సమాగచ్ఛ......తిష్ఠస్వ పురతో మమ" యనుచున్నాఁడు.

ఈప్రయత్నము తొలుత సాధకుఁడు 10 దినములు గురుసన్నిధినుండి తెలిసికొని యభ్యసింపవలసినదే.

ఆచిచ్ఛక్తిస్వరూపశ్రీదేవియే శ్రీసూక్తమంత్రములతో నర్థింపఁబడి, వికసించి తన త్రిపాద్విభూతితోఁ గలిసి యనుగ్రహించి, వరములనిచ్చి ప్రోచునది. ఈప్రసన్నతకైన ప్రాణాయామప్రయత్నమందు స్వాధిష్ఠానగతరుద్రరూపాగ్నియే తోడుపడువాఁడు గాన వానినే సాధకుఁడు తొలుతఁ బ్రార్థించుచున్నాఁడు.

"అగ్నిస్తుష్టో యజమానాయ శ్రియం ప్రయచ్ఛతి" అగ్ని సంతసించినవాఁడై యజమానునకు శ్రీనిచ్చుచున్నాఁడు. (శ్రుతి) "అగ్నిర్నారాయణో భగవాన్" అను శ్రుతినిబట్టి శ్రీదేవి భర్తయైన నారాయణుఁడే యీ యగ్ని యని వైష్ణవులును, "రుద్రో వా ఏష అగ్నిః" అను శ్రుతినిబట్టి మహాత్రిపురసుందరీ, ఉమా, పార్వతీ, దుర్గేత్యాది నామములతోఁ జెల్లు శ్రీదేవి భర్తయైన రుద్రుఁడే యీయగ్నియని తదితరులును జెప్పుచున్నారు. రుద్రనారాయణులకుఁ బరమార్థమున భేదమే లేదు. "శ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ" అను రెండు పాఠములందునుంగల హ్రీ, శ్రీ శబ్దములకు గుఱియైనది. యీమహాత్రిపురసుందరియే. శ్రీదేవియే.

## ప్రకటార్థము

ఓయగ్నిదేవుఁడా! బంగారువన్నెవంటి వన్నెగలదియు, భక్తుల పాపములను హరించునదియు, పచ్చని వన్నెగలదియు నొకప్పుడు లేడి రూపమును దాల్చినదియు (దక్షాధ్వరధ్వంసకథను జూడుఁడు) బంగారు వెండిపూలదండలు (గొలుసులు) దాల్చినదియు, వెన్నెలవలెఁ బ్రకాశించునదియు, యాహ్లాదపెట్టునదియు, బంగారు తన రూపముగాఁ గలదియు నగు లక్ష్మీదేవిని నాకొఱకుఁ బిలువుము.

ఈ శ్రుత్యర్థము నెఱింగిన రహస్యార్థముం జదువునది-

శ్రుతి:- "ఉత్తిష్ఠత మా స్వప్త అగ్నిమిచ్ఛధ్వం భారతాః

రాజ్ఞః సోమస్య తృప్తాసః సూర్యేణ సయుజోషసః॥''

హే భారతాః = ఓ భారతులారా! భా + రతాః = భారతాః — జ్యోతిరూపిణియైన శ్రీవిద్యనుపాసించు నాసక్తి గలవారలారా! ఉత్తిష్ఠత — లెండు, ఉపాసనమున కుపక్రమింపుఁడు — మాస్వప్త — నిదురపోకుఁడు — అప్రమత్తుల రగుఁడు. అగ్నిమిచ్ఛధ్వం—స్వాధిష్ఠానగతాగ్నిని ప్రజ్వలింపఁ జేయుఁడు — రాజ్ఞః సోమస్య — ఉమతోఁగూడి ప్రకాశించుచు రంజింపఁజేయువాఁడైన (చంద్రమండలాంతర్గత సహస్రార మండలి బైందవస్థానము నొందియుండుటచే సోమశబ్దసిద్ధి) చంద్రుని యమృతస్రావములచే, తృప్తాసః = తనిసినవారలు కండు. — సూర్యేణ — అనాహతవిశుద్ధ చక్రమధ్య గత సూర్యునితో, సయుజా = కూడిన, రాజ్ఞా = రాజుచే, తృప్తాసః = తృప్తులరగుఁడు — ఉషసః = ఉషఃకాలమందు ధ్యానరతులై, ఏమనఁగా ఉషఃకాలమే భగవతీ నిది ధ్యాసనాదులకు యోగ్యమైనది గావున, నప్పుడే పైనిఁజెప్పి నటుల ధ్యానవిధిని నెఱపి యమృతపానమున (సేచనమున) దనియుఁడు,

## రహస్యార్థము

హే జాతవేదః = ఓయగ్నిస్వరూపరుద్రుఁడా! (పరమేశ్వరా) వేదశబ్దము అసుప్రత్యయాంతము వేదవాచకము. ''వేదాస్త్వదర్థం జాతాశ్చ జాతవేదాస్తతోహ్యసి''—మహాభారతము. గాన రుద్రుఁడే యముఁడు, నారాయణుఁడే యముఁడు. స్వాధిష్ఠానగత యజ్ఞపురుషుఁడే.

హిరణ్యవర్ణాం = బంగరువన్నెవంటి వన్నె గలట్టియు "హిరణ్యం విష్ణురాఖ్యాతం తస్య వర్ణస్తు వైష్ణవీ। లక్ష్మీ హిరణ్యవర్ణేతి శ్రూయతే కనకప్రభా" శ్రీపురాణము. హిరణ్యమనఁగా సర్వవ్యాపకుఁడైన విష్ణుఁడు. అతనివర్ణము, అనఁగా తేజస్సు లక్ష్మీదేవి "హిరణ్యవర్ణా"యనఁబడినది. మఱియు వర్ణశబ్దమున కాకారమని యర్థము చెప్పి, పరమేశ్వరాకార యనఁగాఁ దదభిన్న యనియుఁ జెప్పుకొనుఁడు.

హరిణీం = ఉపాసకుల పాపములను, దారిద్ర్యములను హరించునది. పసుపువన్నె కలది.

సువర్ణరజతస్రజాం = బంగారు వెండి గొలుసులు ధరించినది. వానివలెఁ బ్రకాశించునది. అనఁగాఁ బలువన్నెలతో వెల్గునది యని తోఁచును గదా. 'తప్తస్వర్ణ సవర్ణాభాం' శ్రీపురాణము. పుటముపెట్టిన బంగారు పసుపు నెఱుపును గల్గియుండును. వెండి తెల్లనిది. గాన నాగొలుసులు దాల్చినది యనఁగా వాని కాంతులు గలది యనుట,

చంద్రాం = ఆహ్లాదపెట్టునది. "చది ఆహ్లాదనే చ దీప్తౌ" అనుటవలన నానందము జ్ఞానము స్వరూపముగాఁ గలది. వెన్నెలవలె శోభిల్లునది. చంద్రకాంతి. "చాంద్రీ, చంద్రికా, చంద్రా"యని సుశ్రుతము. చంద్రమండలమందు (సహస్రారమందు) ధ్యానింపఁబడునది. "అహమగ్నిశిరో నిష్ఠస్త్వం సోమశిరసి స్థితా। అగ్నీషోమాత్మకం విశ్వమావాభ్యాం సమధిష్ఠితం" శివపురాణము. నేనగ్నిశిరస్సునందుండువాఁడను, నీవు చంద్రశిరస్సునందుండుదానవు. మన యిర్వుర

చేతనే విశ్వము (బ్రహ్మాండము పిండాండమును) అధిష్ఠింపఁ బడినది. కావుననే సౌందర్యలహరియందు "ప్రపంచం సించంతీ" యనుచోట లక్ష్మీధరాచార్యాదు లుపాసకుని 72 వేల నాడుల నమృతముతోఁ దడుపునది యని వ్రాసిరి. ఇపుడు జాతవేదుఁడన స్వాధిష్ఠానగతాగ్ని శివస్వరూపుఁ డనియు చంద్రమండలమందుండునది యున్నను, దత్స్వరూపిణి యున్నను సహస్రారమందవ్యున్నవర్తి నియగుపరాశక్తి యనియు రహస్యము. హిరణ్మయీం శివశక్తిని "హిరణ్యరేతసః శంభోః శక్తిః ప్రోక్తా హిరణ్మయీ। ధనార్థిభి రుపాస్యైషా జాతవేదసి సర్వదా" శ్రీపురాణము. తేజస్సే వీర్యముఁ గాఁగల శివుని శక్తియే హిరణ్మయి. ధనకాములు (ప్రియతమ వస్తువును గోరువారు) మర్త్యులకుఁ బ్రియతమవస్తువు ముక్తియే గావ దానిని గోరువారు జాతవేదునందు (పరమశివునందు) స్వాధిష్ఠానగతాగ్నియం దుపాసింపవలయును.

అయ్యా! శివశక్తియైన ఉమనే లక్ష్మిగాఁ బల్కుట యుక్తమా యందురేని "లలితా శారదా లక్ష్మీ రేకైవ భగవత్యుమా। తత్తల్లక్షణసంయుక్తా పురుషార్థప్రదా నృణాం"—అను దేవీపురాణోక్తిని బట్టి లక్ష్మి లలితా శారదా నామములతోఁ జెప్పఁబడి. శివశక్తియైన శ్రీమహాత్రిపుర సుందరియే యాయాలక్షణములతోఁ గూడినదై యుపాసకుల కాయాపురుషార్థముల నిచ్చు త్రిపురసుందరి యను పదమున కెన్ని విధములుగానో లక్ష్మియను నర్థము చెప్పవచ్చు నైనను బ్రకృతార్థము, త్రిపురములు = బ్రహ్మ విష్ణు శివశరీరములు ఎవనియందున్నవో (యెవ్వనివో) యతఁడు త్రిపురుఁడు

పరమశివుఁడు. అతని సుందరి మహాత్రిపురసుందరి. అంతయు శ్రీమాతయే "జ్ఞానమాత్మని భా సూర్యే, చంద్రే జ్యోత్స్నా చ ఖే ధ్వనిః। వర్ణో హిరణ్యే పయసి ఘృతం త్వమసి మాతృకే" మాతృకాస్తుతి. "ఆత్మయందు జ్ఞానము, సూర్యునందు వెల్గు, చంద్రునందు వెన్నెల, ఆకసమందు ధ్వని, బంగారునందు వన్నె, పాలయందు నేయియు, తల్లీ! నీవే సుమా"- అనఁగా నీవే జ్ఞానస్వరూపిణివి. సూర్యమండలమనెడి యనాహతచక్రమందలి తేజస్సు నీవే. ఆజ్ఞాది సహస్రారాంతమైన చంద్రమండలమందలి కాంతి నీవే. హృదయాకాశమందు శ్రవణాకాశమందు గోచరించు వీణా వేణుమృదంగాదిశబ్దము నీవే. లేదా, అకారాదిక్షకారాంతమై వైఖరీవాగ్రూపమునఁ జెవికి గోచరించు ధ్వని నీవే. హిరణ్యమందు వర్ణమనునపుడు సర్వవ్యాపక పరమేశ్వరశక్తివి నీవే యని పైనే వివరింపఁబడ్డది. క్షీరసముద్రమనఁబడు సహస్రారమునందుఁ బుట్టు ఘృతమనెడి యమృతము నీవే యని రహస్యార్థము.

"ఘృతం మిమిక్షే ఘృతమస్య యోనిః, ఘృతే శ్రితో ఘృతమువస్య ధామ" అనునపుడును బరమార్థ మిదియే. "ఇపుడు నీచెప్పినదాన రహస్యార్థ మేమున్నదనినఁ జూడుఁడు. ఒక్క లక్ష్మీశక్తియే యెన్నో వర్ణములు గలదిగా వర్ణింపఁబడుట యసంభవము. దానిచే మనమూహింపఁదగిన దేమైయుండును? ఒకప్పుడొకచోట నొకవన్నెతోను, వేఱొకప్పుడు వేఱొకచోట వేఱొకవన్నెతోను, శోభిల్లుచుండునని చెప్పుటకే యీవర్ణన మేనఁ దప్పదు. సాధకుఁడు

పరమేశ్వరు ననుజ్ఞాసహాయములు గొని ప్రాణాయామ క్రియకుఁబూనుకొని వాయుకుంభన చేయఁగా శ్రీదేవి మూల కుహరమును వీడి సహస్రారమునకుఁ బ్రయాణము చేయు నపుడు సుషుమ్నామార్గమున వివిధచక్రములందు వివిధవర్ణ ములతోఁ గానవచ్చును. అందు స్వాధిష్ఠానము దాఁకనైన యాగ్నేయఖండమందుఁ బుటముపెట్టిన బంగారువలెను, అనాహతాంతమువఱకునైన సూర్యమండలమందుఁ బసుపు నెఱుపుఁ దెలుపుఁ గలిసిన మెఱుపుల మొత్తమువలెను, ఆజ్ఞాది సహస్రారాంతమువఱకునైన చంద్రమండలమునందుఁ జంద్రికవలెను శ్రీదేవీకమనీయమహస్సుల ననుభవించు రహస్యమిదియే.

ఇదే సౌభాగ్యవిద్యాహృదయమందు–"మూలే కనక పుంజాభం హృది విద్యుచ్ఛటోజ్జ్వలమ్। ఆజ్ఞాయాం చంద్ర సంకాశం మహ స్తవ మహేశ్వరి" ఓసౌభాగ్యలక్ష్మీ! నీ తేజస్సు మూలాధారమందు బంగారుముద్దసొంపును, అనా హతమందు మెఱుపుల మొత్తపు మిలమిల చెలువును, ఆజ్ఞా చక్రమునఁ జందురుతేజను, గల్గియుండు ననెడి యీ యోగానుభవమే కదా యీయుక్తివల్ల దిమిడియున్నది.

దిగువనున్న యాగ్నేయమండలమునుండి పుటము పెట్టిన బంగారుకాంతులవంటి కాంతులు మీఁదికి వ్యాపించు చుండఁగా ననాహతమనెడి ( హృదయము సూర్య మండలమునుండి సూర్యకాంతులనంటి పలుతేజస్సులు క్రింది మీఁదులకు వ్యాపించుచుండఁగా నాజ్ఞాదిసహస్రారాంతమైన చంద్రమండలమునుండి వెన్నెలవంటి జిగులు క్రిందికి వ్యాపించు

చుండఁగా నివియన్నియుం గలిసి హృదయమందుఁ జిత్రముఁగా మెఱుపుల మొత్తములవలె నుపాసకునకు గోచరించుటయే, శ్రీదేవి బంగారు మెండిగొలుసులను దాల్చినది (అనఁగా నాశోభను వహించినది.) యను వర్ణనము.

ఇచటఁ జదువరులు సాధకులై యుంచుకొంత షట్చక్రవివేకముఁ బ్రాణాయామాభ్యాసముఁ గలవారలైనపుడే నా యీ వ్రాతలు నచ్చి, యానందావహములగును. పరమేశ్వరి శ్రీసూక్తజపనిరతులగు పాఠకులలోఁ గొందఱికే నీయానందము గొలఁది కాలమున నేకలిగించుఁగాక. అది లేకయే భారతలోకము మొదలికిఁ జెడినది, చెడుచున్నది. ఇంతే కాదు. భగవద్వస్తువును స్త్రీరూపముగానో, పుంరూపముగానో, ఆ యా మంత్రజాపముతో నుపాసించునపుడు మంత్రబీజముల నర్థజ్ఞానముతోఁ జక్రములందు విన్యసించుకొనుటయు మంత్రిమంత్రమంత్రదేవతల కభేదమనెడి దృఢభావమును, దక్షు-నియమములన్నింటికంటె ముఖ్యములు. వాయుకుంభన కౌశలముతో నివి చేర్చి జపించుట సమగ్రఫలదము. అటు గాక కేవలోచ్చారణమాత్రజాపమే యైనచో భక్తిమాత్రజన్యాల్పఫలమునే చిరమున కందఁగలఁడు. పక్షికి గగన సంచారమున రెండు రెక్కలుఁ దోఁకయుఁ దోడ్పడునటులే సాధకుని సిద్ధికిఁ బైమూఁడును దోడ్పడును. నివేదనమున వివరించితిని జూడుఁడు.

శ్రీదేవి రహోయాగక్రమారాధ్య కావునఁ బైని వివరించినటు లాంతరోపాసనముం జేసినపుడు, పిండాండమున నంశరూపజీవాత్మచిచ్ఛక్తివికాసము నొందఁగానే బ్రహ్మాండ

పూర్ణమై యున్న యామె త్రిపాద్విభూతియు వచ్చి చేరును. అదియే భగవదనుగ్రహ మందురు.

కొంత తొంత జపము చేసినను, ఎన్ని మ్రొక్కులు మ్రొక్కినను భగవదనుగ్రహము కలుగకున్నదని వగతురు. భగవదనుగ్రహమన నెట్టిదో తెలిసి చేసి, దానిని సంపాదించుకొనగల్గు వారలా త్రివేళ నిటు వగచుపని యుండదు. ప్రారబ్ధ వశమునఁ బాపప్రతిబంధములున్నను వానిబలమును వేగమును సడలిపోయి సుఖింపఁగలరు. అట్లైనపుడు ప్రకట గాయత్రియే కానిండు; గుప్తగాయత్రియే కానిండు; సాధకుని యుపాసనము పితృభావముతోనే కానిండు; మాతృభావముతోనే కానిండు, ఆ యవ్యాజకరుణామూర్తి శక్తి యును గ్రహించి సర్వసిద్ధులను బ్రసాదించి తన గాయత్రీనామము సన్వర్థము చేసికొనక పోదు.

"అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం॥
(గీతాస్మరణము)

అనన్యాః – అన్నచోట, దేహాదికును, నాకును వేఱులేదను మహావాక్యబోధముతో ననుటయే, అట్టులు నిత్యము నను సంధానము చేయు జీవులకుఁ గావలసినవన్నియు నేనిత్తును. ఇచ్చినవానిని చెడకుండఁ గాపాడుదునని భగవంతుని ప్రతిజ్ఞ.

ఈ సత్క్రమోపాస్తి యుపనయనకాలమునుండియే యుపదేశింపఁబడవలసినది. దుష్కాలమహిమముచే నది యుపేక్షింపఁబడుటనే మంత్రోపాసనమహిమజన్యత్రాణము లేకున్నది. అభిమతార్థసిద్ధి కాకున్నది. వీర్యవంతములైన యోషధులను నిర్దిష్టకాలమున నుద్ధరించి తెచ్చి శాస్త్రోక్తములైన యితరద్రవ్యములతో యోగము చేసి, క్రమసిద్ధము చేసినపుడు వానియందున్న పరమేశ్వరప్రత్యక్షశక్తి మహౌషధమై రోగనిర్మూలనసమర్థ మెట్లగుచున్నదో యట్లే యీ భగవానుఁడు క్రమోపాసితుఁడైనపుడు సర్వసిద్ధులను, భుక్తిముక్తులను నీయకుండునా!

శ్లో॥ స్థిరా భవ మహాలక్ష్మి నిశ్చలా భవ నిర్మలే
ప్రసన్నే, కమలే, దేవి, ప్రసన్నహృదయా భవ॥ 32

తా॥ ఎట్టి మాలిన్యములు లేనిదానా! లక్ష్మీదేవీ! నాయెడఁ జిరముండుదాన వగుము. కదలనిదాన వగుము. ప్రసన్నురాలా! ప్రసన్నమైన చిత్తము కలదాన వగుము.

వి॥ అమ్మా! అణవాదులైన యెట్టిమాలిన్యములును లేనిదానవు నీవే. నీవు మహాలక్ష్మివి. సంశ్రితులచే నెల్లప్పుడును లక్షింపఁబడుచుండుదానవు. కనుకను సంశ్రితులను సదా లక్షించుచుండుదానవు కనుకను హరిచేఁ దన సంకల్పసిద్ధికై లక్షింపఁబడుచుండుదానవు కనుకను నీవు మహాలక్ష్మివి. నాయెడనుండి, నాలోనుండి నీనిలుకడను దొలఁగనీయకుము. మూలాధారమునుండి ప్రయత్నముతో, భక్తితో జాగరితవై నాయెడఁ గరుణించి, యాజ్ఞాచక్రమును మీఱి సహస్రారమునకు వచ్చిన నీవు నిశ్చలవై నన్ననుగ్రహింపుము.

స్వభావముచేతనే నీవు భక్తులయెడ దయగలదానవు. కనుకనే నీకు ప్రసన్నాపదము సార్థకము. జ్ఞానతృప్తులైన భక్తులు నిన్నే కోరుచుందురు. కావున నీవే కమలవు. మూలాధారాది కమలములయందు సంచరింతువు కావునను నీవు కమలవు. శక్తిరూపవైన నీవే విష్ణువునకలంకారమవుగాన నీవుకమలవు. తల్లీ! నీవు దేవశక్తివి. స్వయంప్రకాశనశీలవు, క్రీడనశీలవు నగు నీవు జగదాకారముతో నిన్ను నీవు బయల్పెట్టుకొను దానవగుటయే గాక సృష్టిస్థితిలయతిరోధానానుగ్రహము లనెడి యైదాటల నాడుకొనుదాన వగుట నీవు దేవివైతివి. ప్రసన్నాత్మవైన యోదేవీ! నాయెడ నిర్మలమైన దయ గలదాన వగుము.

శ్లో॥ శ్రీధరే శ్రీమహాభూతే త్వదంతస్థం మహానిధిం।
శీఘ్రముద్ధృత్య పురతః ప్రదర్శయ సమర్పయ॥ ౩౮

తా॥ అమ్మా! నీవు శ్రీధరవు. శ్రీమహాభూతవు. నీలో నున్న మహానిధిని వేగముగా వెలికి దీసి (లేవనెత్తి) నాకిమ్ము.

వి॥ లక్ష్మీదేవీ! సకలసంపదలను ధరించినదానవు. కనుక జ్ఞానానందస్వరూపశక్తివై విశ్వమును ధరించినదానవు. కనుకను శ్రీధరునిశక్తివి కనుకను, శ్రీధరే! యని పిల్చు చున్నాను. సకలైశ్వర్యములను ధరించుటే కాదు. రత్న స్వర్ణాదిపార్థివసంపదను ధరించుటచేతనే కాదు, పద్మ మహా పద్మ శంఖ మకర కచ్ఛపాది నవనిధులను ధరించుటచేతనే గాదు; ఒక గొప్పవిశిష్టతచే నీవు శ్రీమహాభూతవు. అనఁగా

సర్వాశ్రయణీయ పూజనీయవై యున్నావు. శవర్ణ రేఫ ఈకార
ములచే శ్రీ-జ్ఞానానందస్వరూపశక్తివగుట చేతను, (శ్రీ)
బ్రహ్మవిద్యారూపసరస్వతివగుటచేతనుమహాభూతవు. అనఁగాఁ
బూజార్హవై యున్నావు. మఱియు నీవు శ్రీమహావై
యున్నావు. బ్రహ్మవిద్యయనెడి పుష్టికర స్తన్యమును గామ
ధేనువువలె సాధకపుత్రులకుఁ బెట్టుదానవు, కనుక శ్రీమహా
భూతేయని నిన్నుఁబిలుచుచున్నాను. మఱియుశ్ + ర్ + ఈ-
శవర్ణముచే ఆనందమును, రేఫముచే తేజస్సును(జ్ఞానమును)
నీస్వరూపమని తెలియుటేగాక ఈకారముచే సారాత్సారవు,
పరాత్పరవు, మహాదేవివి, పరమానందస్వరూపిణివియునై
నీతత్త్వమును సాధకులకు బోధించుచూ నీనెలవైన చక్ర
మందు బిందుస్థానమున (శక్తియుతపరబ్రహ్మస్థానమున)
శ్రీయనెడి నీపేరేయుంచి పూజించెడి సాధకులు పరమపూజా
ర్హవైన నిన్ను 'శ్రీమహాభూతే' యని పిలువకుందురా!
జగద్గురు శ్రీశంకరాచార్యులు నిన్ను భువనేశ్వరిగా మన్నిం
చుచూ "నమస్తే నమస్తే బిందుస్వరూపే" యని యుగ్గ
డించిరి.

నీవు శ్రీధరవు. నీయందున్న మహానిధి మేము
చూడఁగోరెడిది, పొందఁగోరెడి 'శ్రీ'-బ్రహ్మవిద్యయన్నదే.
అమ్మా! ఘనీభూతబ్రహ్మవిద్యవై పుస్తకరూపిణివైన నిన్ను
శరత్కాలాదిని రమోత్సవములనుపేర నవరాత్రములును
బూజించి యాశ్వీనాదిగ నారునెలలు నీతో సహవాసము
చేయు సాధకులు నీపుస్తకరూపమును బూజగోడకే పూజిం
చుచు చైత్రశుద్ధపంచమి యనఁగా శ్రీపంచమి మొదలు

పూర్ణిమాంతముగాఁ గేవలబ్రహ్మవిద్యాస్వరూపిణిగా నెంచి పూజించి శ్రీస్వరూపులైరి యానందమయు లగుదురు. కను కనే యూరునెలలు సహవాసము చేసినచో 'వీరు వారగుదురు' రను సామెత పుట్టినది. అమ్మా! శ్రీమహాభూతే! యని సంబోధించునపుడు జ్ఞానానందమయువైన నీయానందస్పంద స్వరూపసంకల్పశక్తిచేతనే జగత్సృష్టి యైనదను శ్రుతిభాషిత మును విశ్వసించి నీవే నిమిత్తకారణమును తదుపాదాన కారణముగాఁ బంచమహాభూతరూపమున నీవే వెలసితి వనియుఁ జెప్పక తప్పదు.

జగన్మాతా! బ్రహ్మజ్ఞానమనెడి నిధినే నీయనుగ్రహ ముచేఁజూచి పొందఁగోరుచున్నాను. ఆలసింపకుము తల్లీ! యని సాధకుఁడు పునరావృత్తిరాహిత్యకారణమగు దానికై నిన్నే యాశ్రయింపవలయును. కనుకనే నీవు శ్రీవి. ఎన్ని సారులు నీప్రసిద్ధనామమగు శ్రీకారము నుచ్చరించినను దనివి తీఱదు.

శ్లో॥ వసుంధరే శ్రీవసుధే వసుదోగ్ధ్రి కృపామయి
త్వత్కుక్షిగతసర్వస్వం శీఘ్రం మే సంప్రదర్శయ॥ ౩౯

తా॥ అమ్మా!నీవు వసుంధరవు, వసుధవు,వసుదోగ్ధ్రివి. నీవు కరుణాస్వరూపవు. నీలోఁ బ్రచ్ఛన్నముగానున్న సమస్తమైన ధనమును వడిగా నాకుఁ జూపుము.

వి॥ అమ్మా!నీవు వసుంధరవు. వసువులను ధరించినదానవు. మాకు వలయు ధనములన్నియు ననఁగా నిష్టవస్తువులన్నియు నీలో నున్నవి. జాగతికములైన సువర్ణరజతరత్నాదులను

గామించు సాధకులు నిన్నాశ్రయింతురు; ఓ! శ్రీవసుధవును నీవే యని విశ్వసించి శ్రీవసుధే యని సంబోధింతుము. శ్రీశబ్దమునకు జాగతికైశ్వర్యమనియే యర్థము. కాక బ్రహ్మవిద్యయనియు నర్థమని మున్నెన్నినారులో చెప్పికొంటిమి. నీవు వసుధవు. వసుదధాతీతి వసుధా "డుధాఞ్ ధారణ పోషణయోః" అను వివరణముచే ధరించుట పోషించుట యని యర్థమునిచ్చును. కనుక నీవు శ్రీవసుధవు. బ్రహ్మవిద్యయనెడి ధనమును పోషించుదానవు. బ్రహ్మజ్ఞానమనెడి ధనము నాశ్రితుల కిచ్చుచు ధనవంతులనుఁ జేసియే బ్రహ్మవర్చస్సును బెట్టి 'జ్ఞానాదేవ ము క్తిః' అను మాటను సార్థకము చేయుదువు. దానినే పోషింతువు. అనఁగా నిచ్చిన బ్రహ్మవిద్యాధనము తరఁగకుండనే చేసూచుకొనుచుందువు. నిన్నుఁ గోరవచ్చిన, నిన్నాశ్రయింపవచ్చిన; సాధకపుత్రులకు మోక్షమనెడి ధనమును నభీష్టవస్తువును తనిన యావుపాలను వలె నిత్యము నిచ్చి పోషింతువు. కనుక నిన్ను 'వసుదోగ్ధ్రీ' యని పిలుచుచున్నాను.

నీవు శ్రీవి. అనఁగా నెల్లరచేతను నాశ్రయింపఁబడు దానవు. జాగతికతుచ్ఛధనమునకేగాని, నిన్నెఱింగికొని సరోనిధిలోనికి దుముకఁగల బలమునిచ్చు జ్ఞానసైన్యమునకే గానీ, నిన్నే యాశ్రయింపవలయును. కనుకనే వసుధారణము, వసుపోషణము, వసుదానము, నీపనులని మూడు విధములుగాను నిన్ను సంబోధింపక తప్పదు. ఎవ్వరేయాంశతో నిన్నాశ్రయించినను, కాదనక ఆయాబిడ్డల కాయాధనముల

నిచ్చుట కృపావిగ్రహవు కావున ధీరతతోఁ 'కృపామయి' యని సంబోధించుచున్నాను.

దయామయీ! నీకుక్షిలో నింకేమేమి సొమ్ములున్నవో తెలియఁగల శక్తియు, నేర్పును మాకులేదు. కృపామయివి కావునను, బహిష్కరించుటే స్వభావముగాఁగలది నీకుక్షి గావునను, ఆసొమ్ములనెల్ల వెలిని బెట్టి చూపవలసినదే. పిల్లలకిచ్చుటకే తల్లి ధనములను దాచును. తల్లి సొమ్ములన్నియుఁ బిల్లలవే. కనుక సర్వస్వము నాకుంజూపుము. అని చనవునఁ బ్రార్థించుచున్నాను. సహజమైన నీపుత్త్రస్నేహము సాధకపుత్త్రులను సర్వవస్తుసంపన్నులను జేయఁగలదను విశ్వాసమే నిన్నిన్నివిధముల సంబోధింపఁజేసినది.

అమ్మా! నీపెట్టు వసువులే మావాంఛించు శక్తులు. అవి భూతత్త్వవిశిష్టమైన నీమూలనిలయము మొదలు ఆజ్ఞాచక్రాంతమైన శక్తికేంద్రములందే నీకృపచేఁ జూడఁగలము. అదె మా యథార్థమైన సర్వస్వదర్శనవాంఛ. మాకోరిక తీర్పుము.

శ్లో॥ విష్ణుప్రియే, రత్నగర్భే, సమస్తఫలదే, శివే
త్వద్గర్భగత హేమాదీన్ ,ప్రదర్శయ, ప్రదర్శయ.॥౨౦

తా॥ అమ్మా! నిన్ను సార్థకములగు నెన్నినామములతోఁ బిలిచినను దనివి తీరదు. నీవు విష్ణుప్రియవు, రత్నగర్భవు, సమస్త ఫలములనిచ్చుదానవు, శివవు. నీగర్భమందున్న హేమాదులను నాకుఁ జూపుము; చూపుము.

వి॥ అంతటను జ్ఞానాకారముతో వ్యాపించియున్న విష్ణువనెడి పరమాత్మకు నీవు వల్లభవు. సర్వశక్తివైన నీయందు నాతఁడును గోరుచుండును. శక్తిమంతుఁడు శక్తినే చూచుచుండును. రత్నము లనఁగా శ్రేష్ఠవస్తువులు. మఱియు రత్నము లనఁగా విద్యలు, ధనములు. అవి గర్భమందుఁ గల దానవు. కనుక రత్నగర్భవు. వెలగల వస్తువులు లోనఁగలది కనుక నే భూమి రత్నగర్భయైనది. అనఁగా నీవు భూస్వరూపిణి వనుట.

ఈవిషయమే శ్రీసూక్తమందు – "ఉపైతు మాం దేవసఖః కీర్తిశ్చ మణినా సహ" – దేవసఖుఁడైన శివసఖుఁడైన ధనదుఁడు అనఁగాఁ గుబేరుఁడును, నాగని పుత్రికయైన కీర్తిదేవియును 'మణినా సహ' రత్నముతోఁగూడ, అనఁగా నీతత్త్వముఁ దెల్పు పంచదశాక్షరీమహావిద్యతోఁ గూడి 'ఉపైతు' నన్ను సమీపించుఁగాక! అని చెప్పఁబడినది. పంచదశాక్షరీమహావిద్య నుపాసించిన రాముఁడు, విష్ణువు, శివుఁడు, అగస్త్యుఁడు, లోపాముద్ర మున్నగు పదునైదుగురిలో ధనదుఁడు (జ్ఞానధనము నొసఁగువాఁడు) అనఁగాఁ గుబేరుఁడొకఁడు. ఈయుపాసకులఁగూర్చి వరివస్యారహస్యముం జూచునది.

తంత్రములయందలి దేవతాధ్యానశ్లోకములయందు రత్నకలశధారణము పలుతావులఁగానవచ్చును. అట్టిచోట సాధకస్థు లా దేవత తన్నాశ్రయించిన భక్తులకు సర్వవిద్యల నిచ్చునది యని భావమునే వ్రాసిరి. కనుక రత్నకలశమునకు విద్యార్థముం జెప్పుట యుక్తమే గదా! భూదేవీస్వరూపవైన

నీవు నీసంతానమైన సర్వమునకును దత్తదనుకూలపోషణ ద్రవ్యములను సస్యఫలాదులను బెట్టి పెంచుచున్నావు. స్థూల శరీరమును పెంచు సస్యాదులనే గాక సూక్ష్మశరీరమును పెంచు సర్వవిద్యలనెడి ఫలములను నీవే పెట్టకున్నచో నీబిడ్డ లేనాటికిని నిన్నుఁజేరు బలమును గనలేక చెడుదురు. ధర్మార్థకామములనెడి ఫలత్రయమునే గాక, తురీయపురుషార్థమైన మోక్షమనెడి ఫలమును సైతముఁ బెట్టఁగల దిట్టవు. కనుకనే నిన్ను "సమస్తఫలదే"యని సంబోధించుచున్నాను.

సాధకపుత్త్రుల యెల్లకోర్కెల ఫలింపఁజేయుదానవు. ఇహపరసాధకములైన యెట్టికోర్కెలైనను నీబిడ్డలకు నీవల్లనే తీరవలయును. నీవు శివశక్తివి. అనఁగాఁబరమాత్మ శక్తివి, మంగళస్వరూపవు, విశుద్ధాఖండజ్ఞానస్వరూపపరమ శివునికంటె నీవు భిన్నవు కావు. కనుకనే శివవు.

ఓజననీ! నీగర్భమందున్న హేమాదుల ననఁగా బంగారు మున్నగు శ్రేష్ఠవస్తువులను, సమస్తవిద్యలను నాకుఁ జూపుము. జననీ నాకుఁజూపుము అని మఱిమఱి యర్థించి సాధకుఁడు తనకౌతుకమును వెల్లడిచేయుచున్నాఁడు. తల్లిని ప్రార్థించుటయే గద సాధకపుత్త్రధర్మము. అనఁగా మూలాధారము మొదలు ఆజ్ఞాచక్రాంతమైన శక్తికేంద్రములందు హేమాదులను (స్వర్ణకాంతులను) గాంచునట్లు చేయుమని సాధకుఁడు తనసాధనకమ్మసాయము నర్థించుచున్నాఁడు.

ఇమ్మంత్రమందు| "సమస్తఫలదే"యను చోట సరసమైన మఱొకయర్థమును జెప్పికొనవచ్చును. "దా-ఖండనే"

అను భావార్థమును గ్రహించి సమ[illegible]లములను [illegible] దానా! అవపలయును, సుకృత[illegible] లన్నియు [illegible] పండబడునపుడే మరల పుట్టుక యుండదు. [illegible]ఫలము మిగ లినను దాని భోగించుటకై జన్మము [illegible] జన్మనాశః" అను సిద్ధాంతమును నమ్మినాధిగమించిట్టి యర్థముం తెల్పికొనుట సహజమె సరసమే.

శ్లో॥ రసాతలగతే లక్ష్మీ శీఘ్రమాగచ్ఛ మత్పురః।
న జానే పరమం రూపం మాతర్మే సంప్రదర్శయ॥

తా॥ రసాతలమందున్నదానా ఓ లక్ష్మీదేవీ! నాయెదుటికి వడిగా రమ్ము. నీపరమ రూపమును నేనెఱుఁగను. అమ్మా! నాకు దానిని వేగఁజూపుము.

వి॥ భూమియందుఁ బ్రతిష్ఠనొందియుండుదానా! అనఁగా భూమిలో సువర్ణరత్నాదివసురూపమున నిల్చియున్నదానా! నీవు నాయెదుటికి వడిగా రమ్ము. అనఁగా, పార్థివసంపత్స్వరూపముతో వచ్చి నన్ననుగ్రహింపుము. అందు నీ శ్రేష్ఠమైన రూపమెట్టిదో నేనెఱుఁగను. నీవే కటాక్షించి నాకది చూప వలయును. యోగశాస్త్రమేమనఁగా భూగర్భమందు అనఁగా మూలాధారకులకుండమందు వ్యష్టికుండలినీరూపమున నిల్చి యున్నదానా! నీవు లేచి యుచ్చరించి నాయాజ్ఞాచక్రమందు నిలుపుము. "ఆజ్ఞాయాం చంద్రసంకాశం మహాస్త్రవ మహేశ్వరః" (సౌభాగ్య లక్ష్మీహృదయము) కనుక నీవు చంద్ర కాంతితో నాకు దర్శనమిమ్ము. ఇంతదాఁక, అదే నీపరమ రూపమని వినుటయేగాని నాకు సాక్షాత్కరింప లేదు. పరమ

రూపమనఁగా "పరం మాతీతి పరమః"- మోక్షమును గల్గించునది పరమము. నీవు మూలాధారమునుండి జాగృతవై లేచి స్వాధిష్ఠానాది చక్రములను మీఱి వచ్చి యాజ్ఞాచక్రమందుఁ జంద్రకాంతితో దర్శన మిచ్చినప్పుడే మాకు భవపాశవిమోచనమగును. చంద్రుఁడనఁగా జ్ఞానానంద స్వరూప పరమాత్మ. చద్ + రక్ = ఆహ్లాదనదీప్తులని యర్థము. ఆహ్లాదన మానందార్థకము. దీప్తి జ్ఞానార్థకము. కాఁగాఁ జంద్రుఁడు పరమాత్మ. అదే నీస్వరూపము. మూలాధారాది చక్రములలో నాజ్ఞాచక్ర మాఱవది. ఈశరీరమును రాష్ట్రముగా భావించినపు డాఱవదియైన యీచక్ర మవంతీనామ పట్టణమగును. అయోధ్య మూలాధారము. "యోద్ధుమశక్యా అయోధ్యా" దానిపైకిఁబోయి యుద్ధము చేసి గెల్చుట యశక్యము. అనఁగా మూలాధారకులకుండమందు నిదురించు సర్పమువలెనున్న కుండలినీపరాశక్తిని లేపి తెచ్చుట కష్టము. కుండలినీమహాలక్ష్మి యయోధ్యయనెడి మూలాధారమును విడిచి యుచ్చరించి యాజ్ఞవఱకు వచ్చినపుడు సాధకజీవున కవనము-అనఁగా రక్షణము కల్గును. కనుకనే యాచక్ర "మవంతీ"యను పేరఁబరగినది. అరక్షణ మెట్టిదనఁగా నాజ్ఞాచక్రము మనస్తత్త్వ విశిష్టము. ఇంద్రియాశ్వములను బ్రచోదించు మనస్సే సారథి. ఆ సారథిచేత నింద్రియములు తమ స్వభావసిద్ధచాంచల్యము నొందకుండ నాజ్ఞ పెట్టఁబడి సాధకున కనవము గల్గించును. కనుక భ్రూమధ్యమందలి చక్రమున కాజ్ఞ, అవంతి యను నామములు సార్థకము లైనవి. అపుడే చంద్రుఁడనెడి జ్ఞానప్రద

జ్ఞానస్వరూపశివుఁడు తనస్థానమైన [illegible] అనెడి [illegible] నగరమునుండి సాధకజీవున [illegible] పొందును. అనఁగాఁ దన్నుఁ జేర ననుజ్ఞ నిచ్చి సహస్రారమునకుఁ గైకొనును. పిండోత్పత్తిక్రమమందు బ్రహ్మనష్టత్వు ప్రవేశించిన ద్వారము సహస్రారమధ్యమందలిది. కనుకనే దానికి బ్రహ్మద్వారము, ద్వారకానగరము అని పేరు. అట్టి సాభాగ్యము నొందిన సాధక జీవునకు మోక్షమే ఫలము. కావున నాజ్ఞాది సహస్రారాంతము చంద్రమండలముగాఁ జెప్పఁబడినది. కనుకనే యాస్థానము పరమము (మోక్షప్రదము) అనఁబడినది. సాధకుఁడు చంద్రజ్యోత్స్నా సదృశకాంతితోఁ బరాశక్తిని సాక్షాత్కరించుకొను పరమావస్థనే యాశించి దానినే ప్రార్థించుచున్నాఁడు. మూలాధారాదిసప్తపద్మములనే పిండాండమనెడి రాష్ట్రమందు అయోధ్యా, మధురా, మాయా, కాంచీ, కాశీ, అవంతికా, ద్వారవతీ యనెడి సప్తపుణ్యతమ పట్టణములుగా భావించి "సప్తైతా మోక్షదాయకాః" అని ప్రశంసించిరి.

శ్లో॥ ఆవిర్భవ మనోవేగా చ్ఛీఘ్రమాగచ్ఛ మత్పురః
మా వత్స! భైరితి హ్యుక్త్వా కామగౌరివ రక్ష మామ్॥

తా॥ పుత్రవత్సలా! జగదంబ! మనోవేగముతో నావిర్భవించి నాయెదుటికి వడిగా రమ్ము. "బిడ్డా! భయపడకు" మనుచు కామధేనువువలె నన్నుఁ గాపాడుము.

వి॥ మనోవేగముతో నావిర్భవింపు మనఁగాఁ దలంచినంతనే నీవు బయల్పడుము. కులకుండమందు నిద్రించు

పాముపలెనున్న కుండలినీ పరాశక్తీ! నీమూలస్థానము విడిచి చెప్పిన స్వాధిష్ఠానాదిచక్రముల మీఱి యాజ్ఞాచక్రమందు దర్శన మిమ్ము. దీని వెనుకటి శ్లోకమందును నీవిషయమే విస్తరించి వ్రాయఁబడినది. ఆజ్ఞాచక్రమందు దర్శనమిచ్చి 'అబ్బీ! భయపడకు' మనుము. వత్సా! అని పిలుచుటయందే యమ్మ పుత్రస్నేహావిర్భావమని తెలియుచున్నది. మఱియు మా భైః = భయపడకుము, అనిసాధకపుత్రుఁ డభయ మిమ్మను చున్నాఁడు. భయము దేనివలన? "అథ తస్య భయం భవతి" అనెడి తైత్తిరీయ శ్రుతివాక్యమువలన మృత్యువు వలననే భయమని తెలియుచున్నది. భయమనఁగా జనన మరణరూపసంసారమువలననే భయము. శ్రీమాతయే యాత్మార్పణశీలురైన బిడ్డలను పవినిబోలిన యనఁగా వజ్రాయుధమువలె భీకరమైన మృత్యువువలనఁ ద్రాణము నీయ వలయును. "ముకుందా ముక్తిరూపిణీ" – (లలితాసహస్ర నామ స్మృతి).

అమ్మ కటాక్షము బహుపవిత్రము. పవిత్రమనఁగాఁ బిడుగువంటి మృత్యుభయమువలన రక్షించునది అని యర్థము. అమ్మకును ముక్తిదానమునకుఁ బరికరమైన జ్ఞానమును బెట్టక భవపాశవిమోచనము సాధ్యము కాదు. ఆపరికరము జ్ఞానమే. "జ్ఞానాదేవ ముక్తిః" – "జ్ఞానవాన్ లభతే ముక్తిం" – "జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతేఽర్జున" – ఇట్టి శ్రుతిస్మృతిప్రమాణము లనేకము లుండుటచేత జ్ఞానమే దీనికిఁ బరికరము. ఈపరికరము నాసించియే సాధకుఁడు "కామగౌరివ రక్షమాం" – 'కామధేనువువలె నన్ను

రక్షింపు'మనుచున్నాఁడు. [illegible] వస్తుత్రు
శ్రీకరము, స్వస్వరూపము, జ్ఞానము [illegible] నన్ను
నపుడు శ్రీకరమనియో స్వస్వ[illegible]
భక్తుల కోర్కులను సమస్తము లేనక యిచ్చునది. కనుకఁ
గామధేనువు. "ముందుగా ముక్తిసాధనమైన యాత్మజ్ఞానము
పెట్టి రక్షింపు"మని సాధకపుత్రుఁడు కోరుచున్నాఁడు.

అంతర్యాగక్రమమందు మూలాధారకులకుండమునుండి పరాశక్తిని లేపి యాజ్ఞాచక్రమునకుఁ గొనిపోవు సామర్థ్యము కల్గినపుడు సాధకపుత్రులకు విఘ్నవినాశమునకై రక్షణమునే గాక యాత్మజ్ఞానదానముచే నైతము రక్షణము కలుగునని సాధకపుత్రుఁడు పరమశ్రద్ధతోఁ బరిపూర్ణ విశ్వాసముతో నమ్మి వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ దేవి; శీఘ్రం సమాగచ్ఛ ధరణీగర్భసంస్థితే।
మాతస్త్వద్భృత్యభృత్యోఽహం మృగయే త్వాం
కుతూహలాత్ ॥ ౪౩

తా॥ ఓ శ్రీదేవీ! భూగర్భమందున్నదానా! వేగముగా రమ్ము. నేను నీ భృత్యులకును భృత్యుఁడను. అపూర్వవస్తువైన మనోహరవస్తువైన నిన్నుఁ జూచుటయందలి కోరికతో నిన్ను వెదకికొనుచున్నాను.

వి॥ ధరణీగర్భమందున్నదానా! అని లక్ష్మీదేవిని సంబోధించుటలోని విశేషమేమనఁగా భూతత్త్వవిశిష్టము మూలాధారము. దాని గర్భమనఁగా లోపలిభాగము. అదే

కులకుండము. భూతత్త్వవిశిష్టమూలాధారకులకుండమందు లక్ష్మీదేవి చేరి వ్యష్టికుండలినీపరాశక్తి యున్నదనెడి మాట యందు శ్రద్ధావిశ్వాసములు కలవాఁడు మాత్రమే వీఁడు కనుకనే రమ్మనియు, నపూర్వవస్తువవు, మనోహరవస్తువవు నైన నిన్నుఁజూచు కోరికతో వెదకికొనుచున్నాఁడ నను చున్నాఁడు. ఈశ్రద్ధావిశ్వాసములు ఫలించి భక్తిభావదార్ఢ్య ముతోఁ బరాశక్తిని శ్రీమాతను లేవఁగొట్టి స్వాధిష్ఠానాది చక్రములందు దర్శించి యుపాసించిన సాధకులు యథార్థ భృత్యులు. "నిన్ను వెదకికొనుచున్నాను రమ్ము"-అనుచు వర్ణించిన యీ సాధకుఁడింక నాజ్ఞాసహస్రారములందమ్మను దర్శించినవాఁడు కాఁడు. కనుకనే "అమ్మా! అంతర్యాగ సమారాధనమందు శ్రేష్ఠులైన నీభృత్యులకు నేను భృత్యుఁ డను." అని తననైచ్యము ననఁగా నారాధనమందు వెనుకఁ బడియుండుటను జెప్పికొనుచున్నాఁడు. పక్షాంతరమున, "తద్భృత్యభృత్యోఽహమ్" 'నీభృత్యులలో నేనొక భృత్యుఁడ'నని చెప్పుటలో నేనును ఒక భృత్యుఁడనే, ఉత్తీర్ణభృత్యుఁడనే యని నైచ్యానుసంధానము నెపమున నిన్ను వెదకుట నాకలవాటే. కనుకనే నిన్నుఁ జక్రాంతరముల యందుఁజూచు వేడుకతో నిత్యము వెదకికొనుచున్నానని తన విశ్వాసానుసంధానప్రయత్నమును వెల్లడించుచున్నాఁ డనియుఁ జెప్పికొనవచ్చును. ఈప్రయత్నమందారితేరిన వాఁడు కనుకనే "శీఘ్రం సమాగచ్ఛ" "వేగము రమ్ము"-అని చనవునఁ జిన్నబిడ్డఁడు తల్లిని రమ్మని లెమ్మని శాసించునట్లు కోరుచున్నాఁడు.

శ్లో॥ ఉత్తిష్ఠ భాగ్యహి త్వం ... సముత్తిష్ఠ సుభాగ్యహి!
అక్షయాన్ హేమ... సువర్ణేన ...రాన్ ॥౪౪

శ్లో॥ నిక్షేపాన్ మే సమాకృష్య సముద్ధృత్య మమాగ్రతః
సమున్నతోన్నతాభూత్వా సమృద్ధైత్వం ధరాంతరాత్ ॥

శ్లో॥ మత్సన్నిధిం సమాగచ్ఛ మదాహిత కృపారసాత్,
ప్రసీద శ్రేయసాం దోగ్ధ్రి లక్ష్మీర్మే నయనాగ్రతః ॥౪౬

తా॥ ఓలక్ష్మీదేవీ! నీవు మేలుకొనుము. లెమ్ము. నాకొఱకు లెమ్ము. తరుగులేనట్టియు, సువర్ణముతో నిండినట్టియు, భూమియందుఁబాతఁబడినట్టియు, బంగారుగిండ్లను భూగర్భము నుండి పైకిలాగి పూర్తిగాఁ బైకెత్తి నాసమృద్ధికొఱకు నాసన్నిధినిఁగూర్చి నాసమీపమునకు రమ్ము. నాయందు నీకుఁగల కృపారసమువలన శ్రేయస్సులను దెంపులేక యిచ్చుదానా! లక్ష్మీదేవీ! ప్రసన్నురాలవగుము.

వి॥ కలశములతో సువర్ణములను నింపి భూమిలోపల నిక్షేపించుట, యితరులకుఁ దెలియకుండ దాచియుంచుట పూర్వకాలమందు సుప్రసిద్ధము, వలసినపుడు మఱల నాపూడ్పులను పైకితీసి యుపయోగించుటకే కాదనియు, భూమాతయగు దేవిని నావిధముగాఁ బూజించుటకే యనియు, నిష్కామముగా నెవరివల్లను ప్రతిఫలాపేక్ష లేక యటులు నిక్షేపించిన ద్రవ్యము కాలాంతరమున గృహకూపతటాకాదినిర్మాణమునకై త్రవ్వినపు డెవ్వరికే నవి లభించినచో వారి యాశీర్వాదము వడయుదుమనియు, ధర్మశాసనానుసారము భూపాల

కుల కడి సమర్పింపఁబడినపు డాధనము ప్రజోపయోగిధర్మ కార్యములకు వినియోగింపఁబడుటచే దానివలన నగు పుణ్యము తమపూర్వాపరవంశ్యులకు సైతము కలుగుననియు; నందులకై యజ్ఞాతముగా ధనములు భూగర్భమందు నిక్షే పింపఁబడుననియుఁ బెద్దలందురు. కనుకనే నేఁటికిని నిక్షేపము లు పలుతావులందుఁ బలువురకు లభించుటఁ గనుచున్నాము, వినుచున్నాము. ఇది జాగతికసువర్ణాది ధనరూపసంపల్లా భార్థము.

ఇఁక యోగికార్థము_కుండలినీపరాశక్తిరూప(శ్రీ)దేవిని నిష్కామసాధకుఁడు భక్తిభావదార్ఢ్యముతోనో, ప్రాణాయామాద్యుపాయాంతరములతోనో, మేల్కొల్పి స్వాధిష్ఠానాది చక్రములను దాటించి యాజ్ఞాచక్రమువర కుచ్చరింపఁ జేయఁగోరి ప్రార్థించునపు డాశించిన లాభముల నిందు వర్ణించుచున్నాఁడు.

అమ్మా! భక్తుల నొకకంట లక్షించుచుండు లక్ష్మీదేవీ! వేగ మేల్కొని నాయెదుటికి రమ్మని వెనుకటి శ్లోకముల యందును జేసిన ప్రార్థనము దెలిసికొంటిమి. ఇపుడు లేచి వచ్చునపుడు నాకన్నుల యెదుటికి వచ్చునపుడనఁగా నాజ్ఞా పద్మమునందు దర్శన మిచ్చునపు డూరక వచ్చుటకాక స్వభావముచే నీవిష్టులకై శ్రేయస్సంపాదనమే చేయుదానవు కనుక భూగర్భము (మూలాధారగర్భము) నుండి నీవు లేచి వచ్చునపుడు సువర్ణపూరితములైన హేమకలశములనఁగా శ్రేష్ఠమైన మాతృకావర్ణములతో నిండిన స్వాధిష్ఠానాది శక్తికేంద్రముల నిచట సుషుమ్నయందలి యాశక్తి

కేంద్రములు పద్మచక్రాదినామ[illegible] అచట [illegible]ములుగాను వర్ణించుచున్నాఁడు. [illegible] ధ్యానింపఁ[illegible] డాకుచు వచ్చినపుడు తెమ్ము [illegible] సాస్త్రే మాయాశక్తులే కనుక స్తుతిపాత్ర[illegible] [illegible] నగలయు ర్ణములు. అవే సాధకవిషయమున సమ్ము, అచ్చట యోగులచే రించి తెచ్చి నాయెదుటఁబెట్టుమనఁగా నా[illegible] త్రలను సం యమభవమునకుఁ దెమ్మని యర్థించుచున్నాఁడు. ఆకాశతత్త్వ విశిష్టమైన విశుద్ధచక్రమునఁ ఆకే సాధకునికి వివిధశక్తుల యాశే. మనస్తత్త్వవిశిష్టమైన యాజ్ఞను చేరుకొన్నప్పుడు నిర్విఘ్నపరిసమాప్తమగు జ్ఞానమనెడి ధనమే లభించును. ఆపై నిసహస్రారమునకుఁ బోయినంతనే చరమసిద్ధి మోక్షమే. ఈవిషయమునే యీతరువాతి శ్లోకమందుఁ దెల్పుచున్నాఁడు.

శ్లో॥ అత్రోపవిశ్య లక్ష్మి త్వం స్థిరా భవ హిరణ్మయి।
సుస్థిరా భవ సంప్రీతా ప్రసన్నా వరదా భవ॥ ౮౨

తా॥ ఓహిరణ్మయీ! లక్ష్మీ! నీవిచ్చటఁగూరుచుండి స్థిరముగా నుండుము. నాయందైన ననుచేఁ జాంచల్యమును బూర్తిగా విడిచి ప్రసన్నవును వరదవును గమ్ము.

వి॥ ఓకాంతిమతీ! లక్ష్మీ! నీవు నాయాజ్ఞాచక్రమందు నిలుకడతో నుండుము, నాయందలి నెయ్యముచే నీస్వభావసిద్ధచాంచల్యమును బూర్తిగా విడువుము. సాధకుఁడు సుషుమ్నామార్గసంచారిణియైన కుండలినీపరాశక్తియొక్క స్వభావసిద్ధచాంచల్యము ననుభవించిన వాఁడగుటచే నాకన్నుల యెదుట ననఁగా నాజ్ఞాచక్రమందుఁ జలింపక నిలువుమని

కుల కది సమర్పింపఁబడినపు డ్యకమే ధ్యానయోగ్యస్థానము. కార్యములకు వినియోగింపఁబడు కేంద్రములయందే గాయత్రీ పుణ్యము తమపూర్వాపరకార్యేతుకు. మూలాధారమునుండి నందుల కై యజ్ఞాతముగా నుండు నిల్పుటయు, నను సాధన పింపఁబడునదియుఁ బెద్దలంద్రువనసే యీ వేఁడుకోలు. నీవు నా షట్స్థానములందుఁ ౘరించి, మరలఁ జప్పున నీమూలనిలయము నకు దిగిపోకుండుటే నీప్రసన్నత; నీ నిర్మలకరుణాలుత యని చెప్పి, వరద వగుమనెడి ప్రార్థనమందు సహస్రారమునుఁ జేరుటయు, దానిఫలము వరదానమని సూచించుటయు, విస్పష్టముగాఁదోఁచుచున్నది. కైలాసమనెడి శివస్థానమే సహస్రారము. అక్కడ శివునితో శ్రీదేవిచేరుటయే సాధన చరమఫలము. శ్రీశంకరాచార్యులవారును, దమసౌందర్య లహరియందు "మహీం మూలాధారే కమపి మణిపూరే హుతవహం స్థితం స్వాధిష్ఠానే హృది మరుతమాకాశముపరి। మనోఽపి భ్రూమధ్యే సకలమపి భిత్త్వా కులపథం సహస్రారే రహస్యే సహపత్యా విహరసే".

అమ్మా! నీవు మూలాధారాది షట్చక్రములను మీఱి మనోహరమైన సహస్రారమందు నీపతితో నీవు కేళిసల్పుదువు. "కేలీనాం సమూహః కైలమ్, కైలం అత్ర అస్తీతి కైలాసః". సహస్రారము పర్వతమార్గమందలి యుత్తమ భూమిక గానే సంధ్యావందనముఖ్యాంగగాయత్ర్యుపాసనమందు వర్ణింపఁబడినది. ఇచ్చట శ్రీలక్ష్మీపేరి పరాశక్తిని గోరిన కోరికనే సంధ్యోపాసనమందును సాధకుఁడు కోరినాఁడు. ఇచట శ్రీదేవి యనుపేర నుపాసింపఁబడిన కుండలినీపరా

శక్తియే గాయత్ర్యుపాసన[illegible] [illegible]. అచట [illegible]
(సమ్యక్ ధ్యాయతే ఇతి [illegible]) [illegible] ధ్యానింపఁబడు
నదియు, "ధ్యాన్యోగ్ని [illegible] ఉపాస్యతే
యోగిభిరితి సంధ్యా". [illegible] నదియు
చోటు సంధి. అదియే యోగాజ్ఞాచక్రము. అచ్చట యోగులచే
నుపాసింపఁబడునదియగుటచే "సంధ్యా" యనఁబడినది.
ఇచ్చటి యుపాసనమే సమనావస్థ. ఇది దాటిపోవునప్పు డున్న
న్యవస్థ. సహస్రారమును చేరినపైని సర్వేంద్రియములతో
మనస్సు, నేను సైతము శివస్థానమందు లయమైపోవును.
అదియే సాధకుని పరము. అందులకే (శ్రీయతే సర్వైరితి
శ్రీః) యెల్లరచే నాశ్రయింపఁబడునది కనుక శ్రీ. ఈయవస్థ
యందు నేను మరి లేదు. ఆయవస్థయం దనుభవింపఁ
బడునది, యనుభవించువాఁడు, అనుభవము అనెడి
త్రిపుటీజ్ఞానము లేని యానందావస్థ. ఇదియే స్వస్థ, సమాహిత,
సమాధి యను మాటలతో వర్ణింపఁబడిన యవస్థ. ఇదియే
వరము-శ్రేష్ఠము. ఈశ్రేష్ఠావస్థయే మోక్షము. కనుకనే
సంధ్యోపాసకుఁడు 'గాయంతం త్రాయతే ఇతి గాయత్రీ'-
మంత్రజపరూపగానము చేయువానిని రక్షించునది. అనఁగా
భయమువల్లనే రక్షణము. మృత్యుభయమే, భవభయమే
భయము. అనఁగా సంసారభయమే భయము. దానివలని
విడుదలయే మోక్షము. అదే వరము. సర్వశ్రేష్ఠమైన కోరిక.
దాని నిచ్చునదియే వరద. (ఇది చతుర్వ్యూహా గాయత్రీమంత్రో
పాసకుఁ డాశింపవలసినదిగానే తోఁచును) శ్రేష్ఠమైన
మోక్షమునిచ్చునది యని భావము. ఈమంత్రభావసహాయ

యోనుపాసించువాఁడు నీవే సావిత్రివి, సవితృశక్తివి, అనఁగాఁ ప్రాణిప్రసవకారిణివి. అమ్మా! నీవే సరస్వతివి, అనఁగా నాదబ్రహ్మస్వరూపిణివి. బ్రహ్మవిద్యాస్వరూపిణివి. అకారాది క్షకారాంత వర్ణసమాలాఘటిత పదవాక్యరూప భాషాసతివి. నీవే యెల్లరచేత బ్రహ్మవిద్యాలబ్ధికొఱకును దాని ఫలమగు మోక్షలాభమునకును నాశ్రయింపఁబడుదువు. కనుకనే శ్రీవి. శ్రీశబ్దము ధనధాన్యాదిరూపపార్థివలక్ష్మికిని, బ్రహ్మవిద్యారూపలక్ష్మికిని జెల్లును. అమ్మా! ఛందస్సులు-అనఁగా వేదములు. అనఁగా నాత్మానుభవవాక్యములు. శ్రీదేవి యెవరి నోళ్లనుండి బ్రహ్మానుభవవాక్యరూపమున వెలువడునో వారే ఋషులు, ''ఋష్ దర్శనే'' (చూచుట) బ్రహ్మమును వెలిని జగద్రూపముగాను, లోన ''నేను''-''అహం'' రూపముగాను ననుభవింతురో వారే ఋషులు. కనుకనే యమ్మా! ఆ వేదములను, వానిని ప్రకాశింపఁజేసిన ఋషులను నీస్వరూపమే యని యుగ్గడించుచు సంధ్యా, గాయత్రీ, సావిత్రీ, సరస్వతీ, శ్రీ, ఛందర్షి యను పేర్లతో ''ఆవాహయామి=పిలుచుచున్నాను''. అనెను. నీవు దేవివి. అనఁగా స్వయంప్రకాశశీలవు. క్రీడనశీలవు. నీవే జగదాకారముతో వెలసి, దానితో సృష్టిస్థితిలయాదిక్రీడలు చేయుదువు. నీవు అక్షరవు. తొలఁగుఁబాటు లేనిదానవు. నీవు బ్రహ్మసమ్మితవు. పరమాత్మతో అధిష్ఠాన, అవస్థాన, అనుష్ఠాన నామరూపములయందు సమానవు. కనుక బ్రహ్మసమ్మితవు. అనఁగా పరమాత్మకంటె నభిన్నవు నగుచు నీవిషయములందైక శ్రద్ధావిశ్వాసములే బలముగా సాధకునందు వెలయుదువు. కనుకనే నిన్ను

"బలమావాహయామి" "[illegible] నిలుపుము. [illegible] అనుచుం గుండలినీమహాల[illegible]లయము లను జేయు బ్రహ్మశక్తివి! [illegible] చేయుచు ముఖ్యముగా "ఆయాతు=వచ్చుసుగాక". [illegible] గ్రంథమం దెక్కడినుండి యెక్కడికి వచ్చుటో విస్పష్టముగా నీలక్ష్మీహృదయగ్రంథమందువలె చెప్పఁబడి యుండలేదు. కాని విస్పష్టప్రార్థనమంత్రము వైదికఋషుల కాలమం దుండి యుండును. 'మన దౌర్భాగ్యముచే నీకాలమున విలుప్తములై పోయినవి. సందర్భమునుబట్టి చూడ మూలాధారము నుండి సహస్రారమునకు వేగ రమ్మనియే సాధకుని యర్థనము. "ఆయాతు వరదా దేవి అక్షరం బ్రహ్మసమ్మితం", అనుచు వచ్చి "ఉత్తమేశిఖరే జాతే భూమ్యాం పర్వతమూర్ధని బ్రాహ్మణేభ్యో౽భ్యనుజ్ఞాతా గచ్ఛ దేవి యథాసుఖం" కైలాసము, శ్వేతగిరి, హిమగిరి మున్నగు పేర్లతో వేదాగమతంత్రాదులలోఁ బ్రసిద్ధమైన చోటికి రమ్మనియే కదా 'ఆయాతు'=వచ్చుఁగాక అనియు, బ్రహ్మజ్ఞానసంపత్తికొఱకు తంటాలు పడుచున్న మావలనఁ బూర్తిగా ననుజ్ఞనొంది, దేవీ! నీవు తొట్రుపాటు లేకుండ నీమూలస్థానమునకు దిగి పోవుము. నీకే నాస్తుతిరూపవందనము నంగీకరించి, అపాన ప్రాణవాయుప్రచోదనము చేసి నాకోరిక-చోటికి వచ్చితివి. నీవు వేదమాతవు. జ్ఞానమును గల్గించుదానవు. వచ్చితివి. నేను నిన్ను యాచించునది యాయువు, (నీపీఠశరీరమందు నిల్చియుండు కాలము) దాని నభివృద్ధి నొందింపుము. ద్రవిణ మనఁగా ధనము.ఇపుడు నాకోరినది తుచ్ఛధనము కాక జ్ఞాన

ధనము. తత్ఫలముగా నగు బ్రహ్మవర్చస్సునను నీ మూడిం టిని నాకిచ్చి సుఖముగా నిష్ఠానమును జేయుము. ఈమంత్ర మందు గాయత్రీనామక మహాలక్ష్మిని భక్తిదార్ఢ్యముతోఁ బ్రాణాయామాదిప్రయత్నముతో మూలాధారమునుండి లేవఁ గొట్టి యాజ్ఞయందు నిల్పి, ధ్యానించి, సహస్రారమునకుఁ గొనిపోయి పూర్ణకాముఁడై యనఁగా నైకట్యలాభముచే నానందభరితుఁడై యుండి మరల స్వస్థతకు వచ్చి, అమ్మను ఆయుర్ద్రవిణబ్రహ్మవర్చస్సులను యాచించి విడిచినాఁడు. ఇదే యే దేవతపేరు పెట్టి భారతితో బ్రహ్మోపాసనము చేసి నను భారతులు పొందఁదగు చరమలాభము. సిద్ధి.

శ్లో॥ అనీతాంస్తాన్ త్వయా దేవి నిధీన్మే సంప్రదర్శయ।
అద్య తు క్షణేన సహసా దత్త్వా సంరక్ష మాం సదా॥

టీ॥ ఓ లక్ష్మీదేవీ! నీవు వచ్చునపుడు తేఁబడిన యానిధులను నాయెదుటఁ బెట్టుము. అంతేకాదు, తెచ్చిన యుత్తర క్షణమందే నాకిచ్చివేసి నన్నెప్పటికిని సంరక్షింపుము. అనఁగా శాశ్వతముగా సంరక్షింపుము.

వి॥ అమ్మా! నిధులను వెల్లగించి తెచ్చి నాయెదుటఁ బెట్టుమని మున్నె ప్రార్థించితిని. అనఁగా మూలాధారాది చక్రములను మీఱి వచ్చునపుడు ఆయా స్వాధిష్ఠానాది కేంద్రములను నీవు త్రొక్కుకొని వచ్చునప్పుడు, అనఁగా నీవు తాకుచు వచ్చినపుడు వివిధకేంద్రములయందు వివిధ శక్తు లుత్పన్నములగును. వానిని నన్ననుభవింపనిమ్ము". అని భావము. అంతేకాక అవ్యవధానముగా ఆశక్తులను

నాకుఁ జెట్టి, యనఁగా నాపె ననుభవింపఁజే[illegible]
నన్ను సంరక్షింపుము. [illegible] సాధకుఁడు కోరి[illegible]
సంరక్ష. అదియే యక్షవే[illegible]ము, మోక్షము. [illegible]
ముగా కుండలినీపరాశక్తి [illegible] పచ్చగించునపుడు శక్తు
లనుభూతములు కాకపోవు. వానిని క్రమముగాఁ దా ననుభ
వించునపుడే కొంచెకొంచెముగా నానందానుభవ మగు
చుండును. అనఁగా స్వస్వరూప ఛాయ ననుభవింపఁబడును.
జాగృతికానుభవములు మఱుగుపడుచుండును. అజ్ఞాన తెరఁ
గానే యింద్రియచాంచల్యము పూర్తిగా నణఁగిపోయి
"నేను" మాత్రము కొంత మిగులును. పైమంత్రముల
యందుఁ జెప్పినట్లు, అమ్మ యాజ్ఞాచక్రమందు నిల్చుటయే
భాగ్యవశమునఁ బ్రత్యక్షమగునపుడు, మఱి తడవు లేక
పరశివస్థానము (సహస్రారము) నుండి రమ్మని యాజ్ఞ
వచ్చును. అనఁగా తన నిర్మలానందావస్థ యిట్టే ప్రత్యక్ష
మగును. అపుడు 'నేను' అనునది పూర్తిగా లోపించి
యానందమే దేనిరూపమో ఆవస్తువే తాండవించును.
అనఁగా సాధకుఁడు తాను తానై నిల్వఁగల్గును. ఇదే ముక్తా
వస్థ. ఇదియే సాధకుఁడు కోరుకొన్న సంరక్ష. ఎప్పుడైనను,
భయమున్నప్పుడే సంరక్షను గోరుట. భయమనఁగా
పునర్భవభయమే. ఈ భయము మఱి లేకుండఁ జేయుటకు
యోగికముగా నింత సాధనము కావలయును. శ్రీదేవివలన
నింత యుపకారము, ననఁగా నభయము నొందినపుడే
శ్రీదేవి వరద యనఁబడును. నిధులను దెచ్చి యిచ్చుట,
చూపుట యను నుపకారములు జరుగుచున్నంత కాలము

శ్రీ [illegible] వ శ్లోకము

ఉపనిష [illegible] ష్పని

జ్ఞానమహా [illegible] పాదిం [illegible] అమ్మ చేయునది జాగతిక

వసతి [illegible] మ్మ [illegible]బడి సేవింపఁబడినపుడు

తొలఁ [illegible] చేయుచు, ఆశ పెట్టుచు

[illegible]వఁగా శ్రేష్ఠతరమైన మో[illegible]ము వరవరద యగును.

[illegible]ము నిచ్చును. స్వస్వరూపా

నందానుభవముఁ జేయ[illegible]యును.

[illegible]

శ్లో॥ మయి తిష్ఠ తథా నిత్యం యథేంద్రాదిషు తిష్ఠసి।
అభయం కురు మే దేవి మహాలక్ష్మి నమోఽస్తు తే॥

తా॥ మహాలక్ష్మీ! అమ్మా! ఇంద్రుఁడు మున్నగు వారియందు నీ వెట్లు నిల్చియుందువో, యటులే నాయందును నిల్వుము. నాకభయమిమ్ము. నీకు నమస్కారము.

వి॥ అమ్మా! ఇంద్రుఁడు (ఇద్ = ఐశ్వర్యే) ఐశ్వర్యవంతుఁడు. ఐశ్వర్యమనఁగా నీశ్వరభావము. అమోఘసంకల్పుఁడే యీశ్వరుఁడు. అట్టివాఁడై యుండుటే యీశ్వరత్వము. ఐశ్వర్యము. ఇంద్రాదులు అనఁగా దేవనాయకుఁడు మున్నగువారైశ్వర్యవంతులు. ఇంద్రుఁడు, విష్ణుఁడు, శివుఁడు, కుబేరుఁడు మున్నగు వారనేకులు శ్రీదేవి నుపాసించియే యైశ్వర్యవంతులైరి. అనఁగా బహువిధసామర్థ్యములు గలవారైరి. నీయుపాసనవలనఁగలిగిన యీసామర్థ్యములు తొలఁగిపోయెడివి కావు. అట్టి సామర్థ్యరూపముతోనే బ్రహ్మేంద్రాదులయందు నీవుందువు. అట్లే నాయందును అష్టైశ్వర్యరూపముతో నెల్లప్పుడు నిల్వుము.

దేవతలే చక్షురాదీంద్రియశక్తులు. ఇట్టి
చైతన్యవర్గముగా ననఁగా ఈ ఇంద్రియశక్తులుగ నుండెడు చైతన్యమయుడైన నీవే యున్నావు. ఇంద్రియములకు నాయకుడైన మనోరూపమును నీవే యున్నావు. "ఇంద్రియాణాం మనశ్చాస్మి" యని కృష్ణవేషముతో గీతల యందు నీవే చెప్పికొన్నావు. కనుక మనస్సు నీరూపమే. అనఁగా సర్వేంద్రియశక్తుల రూపముగా నీవే శోభించుచున్నావు. అదే సవింద్రియాదులయందు స్థిరముగా నుండుట. 'అవిచ్ఛిన్నముగా నే నాయందును నిల్వుము' - అనుదాని భావమేమనఁగా సర్వేంద్రియాధిష్ఠానచైతన్యవర్గమునకు నీవే నాయకవై "యీ ఖండఖండచైతన్యవర్గము నాకంటె వేఱు కా"దని నిత్యము నీవు మాకు బోధించుటయే. నిత్యము సర్వేంద్రియములను నీకడకు నయనము చేయుట యను పదియే మాకోరిక.

అమ్మా! నీవు నాకభయమిమ్ము. అఖండజ్ఞానాగ్ని శిఖాకారవగు నీవైదువిధములైన ఖండఖండజ్ఞానశిఖలుగా ననఁగా శబ్దస్పర్శాద్యల్పజ్ఞానరూపపంచశిఖలుగా వెలయుచున్నావు. ఈవిషయమునే శ్రీశంకరభగవత్పాదులు దక్షిణామూర్తిస్తవమునఁ జెప్పిరి.

శ్లో॥ నానాచ్ఛిద్రఘటోదరస్థితమహాదీపప్రభాభాస్వరం
జ్ఞానం యస్య తు చక్షురాదికరణద్వారా బహిఃస్పందతే,
జానామీతి తమేవ భాన్తమనుభాత్యేతత్ సమస్తం జగత్
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే

# శ్రీ సూక్త హృదయము

ఈసత్యమును మేమెఱింగికొనఁగల్గినపుడే యఖండ జ్ఞానమహాదీపాకారమున లోన 'నే'నను పేర నీవే యున్నా వనెడి సత్యము మా తలకెక్కినపుడే జీవత్వాహంకారము తొలఁగి 'నేను' పేరితో నున్న దెవ్వరో పూర్తిగా నెఱింగి కొని "ఇదమహం మామమృతయోనౌ సూర్యే జ్యోతిషి జుహోమి స్వాహా" అనుచు ఉబుచ్చి నేనను (మహాలక్ష్మి యనెడి) నీవే యనెడి పెద్దనేను నందుఁ జేర్చివేయుదుము. నిన్నీవిధముగా నారాధించి స్వస్వరూపజ్ఞానము నొందినపుడే శరీరమనెడి పురమందు ఇంద్రియములనెడి జనమే కాక కామక్రోధాదులనెడి సర్వశత్రువులు లొంగిపోవుదురు. ఇంద్రియవిజయమే ప్రధానసాధనమై కామాదులకుఁ జిక్క నీయక సంసారభయము తొలఁగుటకైన పరికరము నందిచ్చును. ఆపరికరమే "నేను, నాది" యనెడి యహంకార మమకారములఁ దొలఁగించి, సర్వము అమ్మయే - సర్వము అమ్మదియే యను యథార్థజ్ఞానమును గలిగించి అమ్మయే 'నేను', "నేనే" యమ్మయనెడి యథార్థజ్ఞానముఁ గల్గించును. ఆజ్ఞానమందు నిల్చుటే అభయము. ఇదియే స్వస్వరూపజ్ఞాన సిద్ధి. దీని ఫలముగానే సంసారమువలనిభయము తొలఁగుట, "అమ్మా! ఈయభయమునే నాకిమ్ము" – అని యాత్మార్పణము చేయుచున్నాఁడు.

శ్లో॥ సమాగచ్ఛ మహాలక్ష్మి శుద్ధజాంబూనదప్రభే।
ప్రసీద పురతః స్థిత్వా ప్రణతం మాం విలోకయ॥ ౫౦

తా॥ శ్రీదేవీ! మహాలక్ష్మీ! పుట[illegible]న బంగారు కాంతివంటి కాంతిగలదానా! రమ్మా; నాకుఁ ప్ర[illegible]న్నురాల వగుము. నా యెదుర నిల్చి ప్రణతుఁడనైన నన్నుఁ జూ[illegible]ము.

వి॥ శుద్ధజాంబూనదప్రభ కలదానా! పుటము పెట్టిన బంగారుకాంతి యెఱ్ఱగా నుండును. ఇదియే శ్రీసూక్తమందు తొలిమంత్రమున 'హిరణ్యవర్ణాం' అని వర్ణింపఁబడినది. "హిరణ్యాం విష్ణురాఖ్యాతం, తస్యవర్ణస్తు వైష్ణవీ" హిరణ్య మనఁగా విష్ణువు. సర్వత్ర ప్రకాశవిమర్శశక్తిస్వరూపమున వ్యాపించియున్నవాఁడు పరమేశ్వరుఁడు. అతనిశక్తి హిరణ్యవర్ణ. అనఁగా పరమేశ్వరశక్తి యని యర్థము. మహాత్ములైన బ్రహ్మాదులచే సైతము లక్షింపఁబడునది, కనుకనే మహాలక్ష్మి. బ్రహ్మాదులశక్తులన్నియు నీయమే. సృష్టిస్థిత్యాదికార్యములకుఁ గారణభూతమైనది యీయమయే. అనఁగా సృష్టిస్థితిలయతిరోధానానుగ్రహములనెడి శక్తులను బురుషులనుగా గౌరవించి వానినే బ్రహ్మవిష్ణురుద్రమహేశ్వర సదాశివులని పేర్కొనిరి. సర్వకారణభూతశక్తియై, పరమేశ్వరునికంటె భిన్న కాని యీలక్ష్మియే శ్రీగురుని "శ్రీసుప సర్వకారణభూతా శక్తిః" పిండాండమందు మూలాధారమున నెలకొని భక్తుల నెల్లరను లక్షించుచుండు నీమహాలక్ష్మి యనెడి పరాశక్తి యీమూలాధారమందు సాధకులచే హిరణ్యవర్ణగానే యనుభవింపఁబడును. సౌభాగ్యలక్ష్మీ హృదయమందును "యోనౌ కనకపుంజాభం హృది విద్యుచ్చయోజ్జ్వలం, ఆజ్ఞాయాం చంద్రసంకాశం, మహాస్తవ మహేశ్వరి" యని వర్ణింపఁబడినది. అమ్మా! నీతేజస్సు

మూలాధారమందు బంగారుముద్దవంటి కాంతి కలదిగాను, హృదయమునందు మెఱుపుఁదీవల గుంపువంటిది గాను, ఆజ్ఞాచక్రమందు (కనుబొమల నడుమ) చంద్రకాంతివంటిది గాను శోభిల్లును. ఈవిషయమే శ్రీసూక్తప్రథమఋక్కునందు సరిగా వర్ణింపఁబడినది. ఒకచోట హృదయమందు మెఱుపుల గుంపువలె నున్నదే, ఒకచోట(సువర్ణ రజతస్రజాం)బంగారు వెండిగొలుసులను ధరించినది యని వర్ణింపఁబడినది. కనుకనే సాధకుఁడు మూలాధారమునుండి లేచి రమ్మని ప్రార్థించుచు, అక్కడ జాంబూనద ప్రభ కలదానా! యని పిలుచు చున్నాఁడు. నాకుఁ బ్రసన్నవై నాయెదుర నిల్వుము. అనఁగా మన స్సత్త్వవిశిష్టమైన యాజ్ఞాచక్రమునందు దర్శనమిమ్ము. అచ్చోట చంద్రకాంతివంటి కాంతితో దర్శనమిచ్చుటే అమ్మ ప్రసన్నత. ఆజ్ఞాచక్రాదిగా సహస్రారాంతమువఱకున్న భాగమే చంద్రమండలముగా శ్రుతి, తంత్రాదులయందు వర్ణితము. పరాశక్తి యావిధముగా నచ్చట ననుభవింపఁబడినపుడే ప్రణతుఁడై పోవును. అనఁగా నాత్మార్పణశీలుఁడై పోవును. అనఁగా 'అమ్మా! ఉన్నది నీవే; ఈనేను మఱి లేను.' అను నిశ్చయజ్ఞానమునకు వచ్చును. ప్రణామతత్త్వమునుగూర్చి విపులముగా వ్రాసిన మాటలను నా ''సాధనసామగ్రి'' యను పుస్తకమునందును, 'దేవపూజారహస్య'మను గ్రంథమందును జూచునది. అటులు నీకుఁ బ్రణామము చేసిన, అనఁగా నాత్మార్పణము చేసిన నన్నుఁజూచుము, నీయనుగ్రహమునకుఁ బాత్రుఁడైనవానిగాఁ జేకొని నీయొడియందుఁ జేర్చుకొనుము అని భావము.

శ్రీ లక్ష్మీ [illegible]

శ్లో॥ లక్ష్మీ, భువి గతా భా[illegible] [illegible]ర హిరణ్మయీ।
తత్ర తత్ర స్థితా త్వ[illegible] [illegible] [illegible]పరిస్యందయోగం

తా॥ ఓజీవశక్తి! శాంతిస్వరూపిణి! భూ[illegible] [illegible]నున్న దానవు. నీ వెక్కడెక్కడ నడుగిడుదువో యాయాచోట్ల నిల్చినదానవై నీరూపమును నాకుఁజూపుము.

వి॥ ఓజీవశక్తి! (హిరణ్యరేతసః శంభోః శక్తిః ప్రోక్తా హిరణ్మయీ) అమ్మా! మాచే స్తుతింపఁబడి భూతత్వవిశిష్టమైన మూలాధారమునుండి లేచి వచ్చునపుడు సుషుమ్న యనెడి నీమార్గమందు నాడాడ నిల్చి నీరూపమును మాకుఁ జూపుము. సంధ్యావందనగ్రంథమందు నైతమిదే సాధకుల ప్రార్థనము. (స్తుతా మయా వరదా వేదమాతా ప్రచోదయంతీ పవనే ద్విజాతా) ఈవిషయమును మున్ను వివరించితిని. అమ్మ మనస్తోత్రమును విని, తానే యపానప్రాణములనెడి వాయుశక్తులకు ప్రేరణము చేసి లేచును. ఈరెండుశక్తుల ప్రేరణము లేక పరాశక్తి యుచ్చరింపదని తోఁచుచున్నది. అపనీయు నామెదే. ఆమె వేదమాత. స్వరూపజ్ఞానమును గలిగించుటే ఆమెపని. అందులకే మనము "అయాతు వరదా దేవి" అని పిలుచుట. స్వరూపజ్ఞానమును గల్గించితం గాని వరదానము—అనఁగా మోక్షదానము జరుగదు. ఆమె బ్రహ్మసమ్మితే. వరదానాధికార మామెదే. స్వరూపజ్ఞానలబ్ధి కాక మోక్షమబ్బదు (జ్ఞానాదేవ ముక్తిః). సుషుమ్నాపథమందలి యామె మెట్టుచోట్లు స్వాధిష్ఠానాది కేంద్రములే. ఏచోట నిల్చినను స్వరూపజ్ఞానమును గల్గించుటకే.

"ద్రవిణం బ్రహ్మవర్చసం దత్వా ప్రయాతు"- అని యచ్చ టను సైతము జ్ఞానమనెడి ధనమును దానివలననగు బ్రహ్మ వర్చస్సు మాత్రమే ప్రార్థింపఁబడినవి. ఈమంత్రమందును నదే ప్రార్థనము. ఆయా తావులందు నిలిచి; నీరూపమును జూపు మనుచున్నాఁడు. అనఁగా ప్రత్యేకశక్తికేంద్రమందును బరాశక్తిని నిల్పఁగలిగినపు డచ్చటి ప్రత్యేకత స్వరూపజ్ఞాన లాభమునకే యగును. మూలాధారమునుండి వెలచిన శక్తి మెఱుపుఁదీవవలెఁ జప్పున నడ్డులేక యుచ్ఛరించునందును, అచ్చటచ్చట నాగుట సహజమా! యందురేమో, అటు కాదు. పరాశక్తిని బ్రార్థించి, లేవగొట్టి, యాయాయా పద్మములందు నిలిపి, వివిధమానసోపచారములను 'అమ్మ యనుగ్రహమునకై చేయుటయే సమయాచారము. ఆవిధా నము సనత్కుమార వశిష్ఠసంహితా గ్రంథములందు విపుల ముగాఁ జూడనగును. "సమయా, సమయాంతస్థా, సమయా చారతత్పరా"-యని లలితాసహస్రనామస్తోత్రము. ఈ యాచారమును సాధకుఁడు ప్రయత్నముతో నభ్యసింపవలసి నదే. ఆజ్ఞాచక్రమందమ్మ నిల్చునపుడే నీరాజనోపచారము జరుగును. ఇచ్చటనే యంతర్జ్యోతిర్బహిర్జ్యోతు లేకీకృతము లగుట. అదే "నితరాం రాజనం" నీరాజనం. ఇప్పటికి సాధకుని కోర్కె సిద్ధించిన దన్నమాట. ఒక్కొక్క కేంద్రమందు నిల్పి యుపచరించినపుడు స్వరూపజ్ఞాన మింతేమో, యింతేమో, క్రమముగాఁ బొందుచునే యుండి సాధకుఁడు లాభము నొందుచు మంత్రపుష్పమును సమర్పించును. అనఁగా మనన స్థానమైన మనస్సును సమర్పించును. అనఁగా మనోలయమై పోవును. అదే సువర్ణమంత్రపుష్పసమర్పణము. త్వమేవాహ

మ్మనెడి సువర్ణములో ననఁగా శ్రేష్ఠ [illegible] ములతోఁ గూడిన మనస్సనెడి మంత్రపుష్పమును సమర్పిం [illegible] నైన ప్రణామ, మనఁగా నాత్మార్పణము. అప్రయ [illegible] గా సిద్ధించును. ఆత్మార్పణమన్నను, శరణాగతియన్నను, ప్ర [illegible] మమన్నను, ఒక్కటే. ఆత్మార్పణ మాస్థితికి వచ్చునపుడు 'తానే నేను'- అదుట దక్క వేఱొక్కటి లేదు. ఉన్నదంతయు నమ్మయే. ఇక్కడికి జీవుఁడు యాత్ర చేసి, చేసి, శరణాగతుఁడై నాఁడు. అనఁగాఁ దన యింటికిఁ దాను వచ్చినాఁడు, అనఁగా బ్రహ్మస్వరూపానుభవసిద్ధి నొందినాఁడు. నాసాధనసామగ్రియందీవిషయము ప్రణామతత్త్వమను శీర్షిక క్రింద వ్రాయఁబడినది. తరువాత మఱి యుపచారములే లేవు. ఇదే సమయాచారము. సమయానామక బ్రహ్మశక్తి నర్చించి కృతార్థుఁడగుట.

శ్రీదేవీస్వరూపసందర్శనమైచరమలాభమునొందుట, అమ్మ నిలుచు సర్వకేంద్రములయందును గానవచ్చునదిదీనిచేఁ దెలియుచున్నది. శరీరమే రాష్ట్రముగాను, ఈకేంద్రములే పట్టణములుఁగా భావింపఁబడి "అయోధ్యామథురా, మాయా, కాంచీ, కాశీ, అవంతికా, ద్వారవతీ"యనెడి పేళ్లతోఁ జెప్పఁబడినవి. ఇవి యన్నియు మోక్షదాయకములే, అనఁగా నాత్మజ్ఞానసిద్ధిదాయకములే. కనుకనే "సప్తైతా మోక్షదాయకాః" అని చెప్పఁబడినది. కనుకనే సాధకుఁడు "తత్ర తత్ర స్థితా త్వం మే తవ రూపం ప్రదర్శయ"-అని ప్రార్థించినాఁడు. ఈవిషయము మున్నొకచోట వివరింపఁబడినది.

శ్లో॥ క్రీడసి త్వం చ బహుధా పరిపూర్ణకృపామయి।
మమ మూర్ధ్ని తే హస్త మవిలంబిత మర్పయ॥ ౧౨

తా॥ పరిమితిలేని నిన్నే (బిడ్డ నెయ్యమే) రూపముగాఁగల దానా! నీవు బహువిధములుగా నాడుకొనుచుందువు. నా తలపైని నీచేతిని జాగు చేయక పెట్టుము.

వి॥ శ్రీదేవీ! నీవు లోకజ్ఞానము కలిగించుటకు బిడ్డలతోఁగన్నతల్లివలె నాడుకొనుచుందువు. నీవు తిరోధానము చేసియుంచి (కొన్నాళ్ళు కానరాకుండ నీలోపలికే తీసికొని అవ్యక్తముగా నుంచి) సృష్టించిన జగజ్జాలములోఁబైకి తీసి చిన బ్రహ్మాండములతో నయిదాట లాడుకొనుచుందువు. అవే సృష్టిస్థితిసంహారతిరోధానానుగ్రహములు. ఇవి నీలీలలు. ఈయాటలన్నియు మామేలునకే. స్వరూపజ్ఞానమును బెట్టుటకే. మాకు బుద్ధియోగమునిచ్చుటకే (బుద్ధిగఱపుటకే). విచారసాధనమును మప్పి క్రమముగా స్వరూపజ్ఞానమును గలిగించుటకే.

ఆయినను వేదమూర్తివై నీసాధకపుత్రుల నవిలంబితముగా నాడిని చేర్చుకొనుటకు పుత్రస్నేహముచే ముగ్ధవై జాగుచేయక పరమకృపతో నీ కృపామయత్వమును సార్థకము చేయుచుందువు. మఱియొక తల్లిపాల యాశ లేకుండునట్లు స్వరూపజ్ఞానమనెడి స్తన్యపానము చేయింతువు. నీవు నీబిడ్డలతోఁగూడి కులమందే (ఇంటియందే) యుందువు. కులము, శ్మశానము అనుపేళ్ళు సుషుమ్నామార్గమునకే యోగశాస్త్రప్రసిద్ధములు. ఇంటనే నిన్ను జూచుకొనక

"మాయమ్మ యేదీ?" యనుచు [illegible] కనులెత్తు మహా
సంతానము నుపేక్షించి [illegible] చుచు నీవు
నీమేడ నెక్కి దిగి వచ్చుటకై [illegible] ంచుచు
నది గాక సర్వదా నీవు రాకపోకలు చే[illegible] కార
ములయందు లక్ష్యముంచుచు మేమింటనే కూరుచున్నప్పుడు
నీదర్శనము సహజముగా నై పోవుచుండును, అట్టివారి ననఁగా
నీరూపమునే కనఁగొని కులమందే వెదకుచున్న బిడ్డలను
గుర్తించి ఆశీఃపూర్వకముగా నభయదానపూర్వకముగా
వారి మస్తకములయందు నీహస్తము నుంతువు. మేము
సర్వకారణభూతశక్తిస్వరూపవైన నీవే శ్రీగురుఁడవని
("శ్రీగురుః సర్వకారణభూతా శక్తిః") నమ్మి యున్నాము.
మేము గురుకులమును విడువము. కులమును విడువక
యార్జించుకొను విద్యయే విద్య. "పలువిద్య లెన్నియైనను
కులవిద్యకు సాటి రావు కువ్వలచెన్నా" యనిన కవివర్యునికి
నమస్కారము. ఈకులవిద్య నాసించిన యథార్థసాధక
పుత్రుఁడే "అమ్మా! వేగవచ్చి నాతలపై నీ చేయుంచుము"
అని ధీరముగా మొఱపెట్టుకొనఁగలవాఁడు. అనఁగాఁ గులకుండ
మనఁబడు మూలాధారమునుండి కన్యా, కుమారీ, బాలా
శబ్దవాచ్య త్రిపురసుందరివై శోభిల్లి, మణిపురము నతిక్రమించి
క్రమముగాఁ బ్రౌఢవై మహాత్రిపురసుందరివై ప్రశస్తినొంది
యాజ్ఞను దాటి లలితవై (సర్వమతీత్య లలతీతి లలితా)
సహస్రారమునకు వచ్చి నీలలితాశబ్దమును సార్థకము చేసి
కొనినప్పుడే శరణాగతుఁడను, ఆత్మార్పకుఁడనునై మఱియొక
తల్లిపాల యాశ లేకుందును. అనఁగా ముక్తి నొందుదును.

## త్రింశ్యధిక శతతమ

ఇంద్రియములు=శ్రీదేవి సదా రాకపోకలు చేయు దారులు.

(1) కులకుండాలయా (2) కులయోగినీ (3) కౌళమార్గతత్పరసేవితా (4) కులోత్తీర్ణా (5) కులరూపిణీ (6) కులాంతస్థాయీ మొదలగు నామములు అమ్మగారి కుల సంచారము ననుసరించియే కలిగినవని స్పష్టము.

(1) కులకుండాలయా:- మూలాధారము స్థానముగాఁ గలది.

(2) కులయోగినీ:- కులమనగా సుషుమ్నామార్గమందలి ఆరు పద్మములయందును హాకిని, సాకిని, కాకిని, లాకిని, రాకిని, డాకిని యను పేర్లతోఁ బిలువఁబడు శక్తుల రూపముతో నుండునది.

(3) కౌళమార్గతత్పరసేవితా :- సుషుమ్నామార్గమందు అమ్మను సేవించు నాసక్తిగలవారలచే నారాధింపఁబడినది. అనఁగా సమయాచారతత్పరులచేఁ బూజింపఁబడునది.

(4) కులోత్తీర్ణా:- కులమనగా సుషుమ్నామార్గమును గడచి సహస్రారమునకుఁ బోవునది.

(5) కులరూపిణీ:- సుషుమ్నయే రూపముగాఁ గలది.

(6) కులాంతస్థా :- సుషుమ్నయందే సంచరించుచు నుండునది.

ఇమ్మాటల విపులవ్యాఖ్య నెఱుంగఁగోరువారు శ్రీభాసురానందనాథుని వ్యాఖ్యానమును జూచునది.

శ్లో॥ ఫలభాగ్యోదయే లక్ష్మి [illegible]పురవాసిని
ప్రసీద మే మహాలక్ష్మి [illegible]ఖే॥ 23

తా॥ నీవు సుప్రసిద్ధవు [illegible]. కర్మ ఫలరూపమున ఫలించు భాగ్యముగా నుదయించుదానవు. నెరవేరిన కోర్కెలుగలదానా! నాకుఁ బ్రసన్నురాలవగుము.

వి॥ భక్తుల నోరకంటఁ జూచుచుండు లక్ష్మీదేవీ! నీవు సర్వశరీరములయందు నుండుదానవు. "ప్రాదుర్భూతోఽస్మి రాష్ట్రేఽస్మిన్" - నేనీ రాష్ట్రమందుఁ బ్రాదుర్భవించితిని - (శ్రీ॥ సూ) ఇచ్చట శరీరము రాష్ట్రముగా భావింపఁబడినది. అప్పుడు రాష్ట్రమందలి ముఖ్యపట్టణములుగా నెన్నఁబడిన అయోధ్యాదులైన యేడు నగరములే, మూలాధారాదులైన యేడుశక్తికేంద్రములు. అవియే యేడు పద్మములు. పరాశక్తి యీనగరములందన్నింటను పైనఁ జెప్పిన డాకినీ, రాకిణ్యాది యోగినీనామములతో వసించునది. (కుల యోగిని) కులమనెడి సుషుమ్నామార్గమున వెలయు శక్తి కేంద్రములే అయోధ్యాది నగరములని మున్నే చెప్పితిమి. అమ్మ వానియందన్నింటను వివిధశక్తుల రూపమునఁ జేరియుండును. శరీరము పురనామప్రసిద్ధము. అన్ని శరీరములందును నాత్మరూపమున వ్యాపించి యున్నది. కనుకనే సమస్తపురవాసిని యని సాధకుఁడు సంబోధించినాఁడు. వాని యందు వసించియుండు శ్రీదేవి పుణ్యకర్మఫలజన్యభాగ్య రూపమున నుదయించును, వృద్ధి నొందును. ఆయా కేంద్రములయందు వివిధశక్తిరూపమున నెలకొన్న యామె నారాధించుటచే సాధకుల మనోరథములు నెరవేరును, సాధకమనో

రథము యోగసిద్ధియే. అనఁగా 'నేను' అనెడి యల్పాహంత వస్తు వస్మయనెడి పరాహంతారూపమందుఁ జేరిపోవుటే ఇదే పరిపూర్ణమనోరథము. ఈయోగము పరిపూర్ణమగుటే మోక్షము. శివశక్త్యైక్యము. పరిపూర్ణమనోరథే – ఎవ్వని మనోరథము పరిపూర్ణమో వాఁడు పరిపూర్ణమనోరథుఁడు. మంత్రమందు 'పరిపూర్ణమనోరథే' యని దేవిని సంబోధించి నాఁడు– శ్రీదేవి కానట్టి మనోరథములును లేనిది కదా. ఈసంబోధనము తగి యున్నదా ? అమ్మ కోరికలు కలదే యైనచో దేహాకారణములైన మనోరథము లమ్మను సైతము బహుయోనిసంచారిణినిగాఁ జేసియే యుండును. ఆమె అజ. జీవుఁడు మాత్రమే మనోరథగ్రస్తుఁడు. కనుకనే తనయభీష్టమైన యజత్వమునకు జన్మరాహిత్యసిద్ధికై సాధన మారంభించును. కృపామయి కనుక సాధనసిద్ధికై సర్వకాలసర్వావస్థలయందును దనవైపే మొగముంచి నిరంతరయాత్ర చేయు సాధకుని మనోరథము సిద్ధింపఁజేయుటే శ్రీమాతృమనోరథము. కావున నీమనోరథము స్వార్థము కాదు. కనుకనే యమ్మను దేహాకారణము కాదు. కనుక నెరవేర్పఁబడిన భక్తమనోరథములు కలవియని యర్థము చేసికొనఁదగును.

నాయెడఁ బ్రసన్నవగుమనఁగా దయచేసి నాకు మోక్షమిమ్ము– అని భావము. ఇదే భక్తమనోరథము. ఇదే ఫలదాభ్యోదయము.

శ్లో॥ అయోధ్యాదిషు సర్వేషు నగరేషు సమాస్థితే।
నైభవై ర్వివిధై ర్యుక్తా సమాగచ్ఛ బలాన్వితా॥ ౫౮

తా॥ అయోధ్యాప్రముఖములైన పట్టణములయందు ఉన్నదానా! పలువిధములైన సామర్థ్యములతో శక్తులతో కూడినదానవై బలముతో కూడినదానవై రమ్ము.

వి॥ అయోధ్యమున్నగు నగరములను సేనలు, ప్రజలు నివసించుట సంచరించుట యనునవి, నచ్చుట యనునవి, మున్నగు విషయములు వెనుకటి మంత్రములయందు వర్ణింపబడినవి. ఇందును సాధకుని ప్రార్థనవిషయము విశేషించి లేదు. కాని "నీసేనతోఁ గూడిర"మ్మనుచున్నాఁడు.

శ్రీ. సూ॥ ప్రాదుర్భూతోఽస్మి రాష్ట్రేఽస్మిన్ "-తన శరీరమును రాష్ట్రముగాఁ జెప్పి శ్రీదేవి, శ్రీమహారాజ్ఞి, శ్రీమత్సింహాసనేశ్వరి, రాజరాజేశ్వరి, చక్రవర్తిని గనుక లెక్కలేని పలువిధములైన విభవములు కలదనియు సూచించి "అమ్మా! నీసేనలతోఁ గూడిర"మ్మని యీమంత్రమందుఁ బ్రార్థించుచున్నాఁడు. రాష్ట్రమే శరీరము. అమ్మ శరీరమైన మూలాధారాదిసహస్రారాంతమైన సుషుమ్నయే రాష్ట్రము. రాష్ట్రమనగాఁ బలుదేశములు పలుపట్టణములు కలిగి శోభించునది. అందందు బహువిధములైన విభవములతోఁ గూడియుండునది. బలముతో (సేనలతో) నుండుట చక్రవర్తినికి సాజము. విభుత్వమున్నది. ఈవర్ణనము సాధనవిషయమునమనో హారము. మూలాధారాదిచక్రములయందు వర్తించునది కనుకనే అమ్మ చక్రవర్తిని. ఈచక్రములే యయోధ్యాదులైన నగరములని మున్నె చెప్పియుంటిని. వీనియందుండుటయు, సంచరించుటయు, వివిధవిభవములతోనే యనఁగా విభూతిసర్వసామర్థ్యములతోనే. కనుక ఆసామర్థ్యము

లతోఁగూడియే యున్నదని యమ్మను గొనియాడుటే గాక, "నీసేనతోర"మ్మని కోరుచున్నాఁడు. శ్రీమాత రాజరాజేశ్వరి, చక్రేశ్వరి కావున తనముఖ్యపట్టణములయందుఁ దానున్నప్పుడును, దనరాష్ట్రమందుసంచరించునప్పుడును, సర్వరాజ్యాంగములతోను సేనలతోను గూడియే యుండును. మూలాధారాదిచక్రములయందు శ్రీమాతృసామర్థ్యములు వివిధముగా సాధకునిచే ననుభవింపఁబడును. ఒకచోట విద్యాప్రదశక్తి, ఒకచోట ఆరోగ్యప్రదశక్తి, ఒకచోట విజ్ఞానప్రదశక్తి, ఒకచోట కామక్రోధాదిశత్రూచ్చాటనశక్తి, ఒకచోట నానందప్రదశక్తి, ఒకచోట వైరాగ్యప్రదశక్తి, ఒకచోట మోక్షప్రదశక్తి, ఈవిధముగా లెక్కలేనన్ని శక్తులను చక్రములయందున్నదైన యమ్మ యునికినిబట్టి సాధకుఁడు పొందఁగలఁడు. "నీవు వచ్చునపుడు బలముతోఁగూడి రమ్మా!" యనుచున్నాఁడు. బలమనఁగా సేన. శ్రీరాజరాజేశ్వరియైన దేవి సృష్ట్యాదిమహాశక్తులేగాక అశక్తులను బ్రదర్శించునప్పుడు ఒక్కొక్క కార్యమందు లెక్కలేని శక్తులతో విరాజిల్లవలసియుండును. కనుక సేనాసహితవై రమ్మనుచున్నాఁడు. అనఁగా "నేను గోరునప్పు డెప్పు డేశక్తిరూపమున సంరక్షింపఁదగియుండునో, పోషింపఁదగియుండునో యాశక్తిరూపమున వచ్చి నన్నాదరింపు"మని సాధకుని భావము.

ఇపుడు సాధకులైన పాఠకులు శ్రీచక్రవిషయమును గురువువలన సమగ్రముగా శిక్షింపఁబడి బైందవస్థానాది భూపురాంతమువఱకునైన యావరణములందలి శక్తులు, దేవతలు, మాతలు, వాగ్దేవతలు, నిత్యలు,

యోగినులు మున్నగు వేళ్లే[illegible] శ్రీచక్రస్థానాలయ[illegible] గల పరివార దేవతల రహస్య[illegible]న్నచో, సమ్మగా[illegible] విభవములు, సేవలు ము[illegible]ర్థమంతయు హృదయంగమమై ఆనందము[illegible] నందున వివిధావరణాలతో[illegible]ము, విభవసంపన్నత మున్నగునానాళ్ళ [illegible] గురుముఖమువలనఁ జక్కఁగా నెఱుంగవలెను.

శ్లో॥ సమాగచ్ఛ సమాగచ్ఛ మహాంగే భవ సుస్థిరా।
కరుణారసనిష్యంది నేత్రద్వయవిలాసిని॥ ౫౫

తా॥ అమ్మా! రమ్ము! రమ్ము! దయారసము నిండు రెండు కన్నులతో విలసిల్లుదానా! నా యంగమందు నిశ్చలవై నిలువుము.

వి॥ అమ్మ రెండు కన్నులు గలదిగాను, ఆ రెండు కన్నులు దయారసము లుకుసవిగాను వర్ణింపఁబడినవి. జ్ఞానసిద్ధికొఱకుఁ దన్నాశ్రయించిన వారి యజ్ఞానమును దొలగించి జ్ఞానదృష్టిని బెట్టి ముందునకు నడిపించునవి. కనుక నే యవి నేత్రములు. అనఁగా నాధ్యాత్మికమార్గమందు ముందడుగు పెట్టించునవి. అవి యేవి యనఁగాఁ దనజగదాకార వ్యాప్తియును, ఆత్మాకారవ్యాప్తియునుగా నెన్నఁదగును. అనఁగాఁ దానే జగత్తుగా నుండుట, అందు జ్ఞానస్వరూపాత్మాకారముగా వ్యాపించి యుండుట ఈ రెండు వ్యాపకత్వములను మనము విచారించి చూచునపుడు నేత్రములై గమ్యమునకుఁ బగలిని జూపునవియే. ఆత్మవస్తుజ్ఞానలబ్ధికి రెండే మార్గ

దర్శులు. అట్టి రూపమేయైన "జగత్తు", 'నేను'. ఈ రెండు విధములు. 'వ్యాపించి ప్రకాశించువాఁడే విష్ణువు. తచ్ఛక్తి మనయమ్మ వైష్ణవి. తన్నాశ్రయించిన భక్తులయెడ దయామయియైన శ్రీదేవి, యజ్ఞానముచే గమ్యమునకు దారి వెదకుకొనుచున్న భక్తుల నీరెండు కన్నులతోఁజూచియే జీవుని యథార్థశరణమునకుఁ గొనిపోవును.

మఱియు అమ్మను జగచ్ఛక్తినిగాఁజూచినపుడు సూర్యచంద్రులే నేత్రములు. విశ్వముగాఁ దానే పరిణతినొంది సర్వోపాధులయందు "నేను" పేరితోఁ బ్రవేశించి తనకు సుఖమైన జగత్తును గాంచుచు నానందించుటకు దానే సూర్యచంద్రులుగా వెలయుటకు సంకల్పించినది. "సూర్యా చంద్రమసౌ ధాతా యథాపూర్వ మకల్పయత్" (శ్రుతి) చూచుటకు రెండు కన్నులు కావలయును. ఎల్లప్పుడు నొక్కవిధమైన జ్యోతిగానే ప్రకాశింపక యుష్ణజ్యోతియైన జ్యోతిగాఁ గొంతసేపును, మఱియొంతసేపు శీతకిరణజ్యోతిగాను, దానే వెలసి మార్గదర్శనసాధనములైన నేత్రములుగా వెలయుచున్నది. కేవల సూర్యుని జగదుపకారము చేయు తచ్ఛక్తులను విచారించినను ఆత్మతత్త్వము నెఱింగికొని ముందడుగు పెట్టఁగలము. స్వాశ్రితులయెడనైన దయ నొలికించుచు దారిఁజూపునవి యివియే.

ఈ రెండు నేత్రములతో విలసిల్లుచు నాయంగమందు నాశరీరమందు స్థిరముగా నిల్చెను. శరీరమందుఁ జంద్రసూర్యప్రకాశము ఇడాపింగళానాడీస్వరూపముననే యగును. చైతన్యమయమైన యీ చంద్రసూర్య నాడీప్రసారము

రసమనఁగా నానందమని శ్రుతులందును సుప్రసిద్ధము. "రసో వై సః" – ఈవిధముగా నన్ననుగ్రహించునపుడు నాకు మరణమే లేదు, అనఁగా జననమరణరూపసంసార బంధమే లేదు. అని సాధకపుత్త్రుఁడు తృప్తినొందుచున్నాఁడు.

శ్లో॥ సన్నిధత్స్వ మహాలక్ష్మి త్వత్పాణిం మమ మస్తకే।
కరుణాసుధయా మాం త్వమభిషించ [illegible]॥ ౫౮

తా॥ మహాలక్ష్మీ! నాశిరస్సునందు నీచేయి నుంచుము, కరుణామృతముచే [illegible] అభిషేకింపుము,

వి॥ శ్రీమాతా! [illegible]మస్తకమునందు నీపాణి నుంచుము. పుత్త్రాదుల నోదార్చునది కనుకనే చేతికి పాణియను నామము సార్థకమయ్యెను. తల్లిదండ్రులు మున్నగు పెద్దలు పరమాప్తులు మస్తకమందుఁ బాణి నుంచినపుడు మనమనుభవించు చల్లదనమును మంచుగడ్డయుఁగల్గింపఁజాలదు. యథార్థముగాఁ బరమాహ్లాదమును కలిగించు నాశక్తి పాణికిఁ జెందినది కాదు. దయానామకరస మెక్కడఁబుట్టునో యక్కడిది. ఆరసము ప్రసరించు మార్గము పాణి (చేయి) చేతివ్రేళ్ల కొనలయందుఁ బలువిధములైన శక్తులను [illegible]వస్తువందుఁ బాతము చేయు సామర్థ్యము కలదు. ఈశక్తిపాత సాధనములు రెండే. అవి చక్షువు, పాణి యనునవి. కృపామృతమునో, వ్యాధినిరహరణశక్తినో, శరీరాంతరమునకుఁ బాతము చేయుటకై యుపయోగించు చిమ్మనగొట్టముల వంటివి. కావుననే మంత్రపూర్వకముగా విషహరణ వ్యాధిహరణాదిశక్తులను బరశరీరములయందుఁబడఁజేసి సుఖమును

లేనప్పుడే మరణము. అద్వైతస్థమ [illegible]
వ్యవహృతము, హకారము [illegible]
సకారము చంద్రవాచకః [illegible]
హంస లేచిపోవును (మరణ [illegible]
ముఖ్యమైన అస్త్ర స్వరూప [illegible]
సత్పాను [illegible] ముకొరెండ [illegible]
నా [illegible] చేసినపుడు ప్ర[illegible]
కి క్షప్రాణము పొంది [illegible]
సహస్రారమునకుఁగొనిపోవు [illegible]
వర్తించునది యూయువే. సంధ్య [illegible]
చేసి "ఆయుఃపృథివ్యాం ద్రవిణం [illegible]
దత్వా ప్రయాతు" - అని యజ్ఞ [illegible] ము. కనుక
సూక్తములందెన్నిటను దీర్ఘాయుష్మా [illegible] గోరఁ
బడును. అలాభ మబ్బుటచే [illegible] ముసకు నసఁగా
జ్ఞానధనలబ్ధికిఁ గడు నవకాశము [illegible]ను. జ్ఞానధన[illegible]
లభించినంతనే యవిలంబముగ బ్రహ్మవేర్పును [illegible]
కనుక అమ్మ యిదాకింగ ([illegible]) [illegible]
స్వయమార్గమునఁ గృపారస [illegible]
వర్ణనము గదా.

అంగమనఁగా మత్తె [illegible] అనఁగా [illegible]
[illegible]కముగా సహస్రారమున [illegible] కృపా[illegible]
ములకు నీ రెండు నేత్రములు. [illegible] సహస్ర
ముందు నిశ్చలముగా నుంచుచే [illegible] పను
దును, నీనేత్రములనుండి రాలు [illegible]

కలిగించుటకై తెలుచుగాఁదమహాగ్ర [illegible] సాధనముగాఁ గైకొందురు. మంత్రపూర్వకముగాఁగ [illegible] ఆశీర్వాద [illegible] [illegible] ముసు (మస్తకముపై) [illegible]లు, పూ [illegible] బుగాశీలు, వెన్నె నిమురుట. [illegible] మును [illegible] నట మున్నగునవి [illegible] ముగా [illegible], అను విచిత్ర కార్యములు [illegible] పరశరీరమునందుఁ [illegible] శక్తిని హస్తాగ్రముల ద్వారా శక్తిపాతము చేయుట మనము కనుచున్నాము. [illegible] శిష్యు[illegible]లయందు నిల్పి శక్తి [illegible] మంత్రశిక్షాదానము చేయు సమర్థగురువులు [illegible] ముఖముఁ బర చక్షువులయందును, హానిపూర్ణమున మస్తకమునందును శక్తిపాతము (తలలో సంచితము చేసికొన్న తపశ్శక్తిపాతమును) చేయుట తప్పదు. శక్తిపాతవేళనైన స్పందనములు శిష్యశరీరమంతటను సూక్ష్మవిద్యుత్తరంగములవలెఁ బ్రసరించి కుండలినీశక్తిని ఉత్థ మేల్కొల్పును. సమర్థతకలైన గురువులు హస్తమస్తక సంయోగము చేయకయే కేవలసునిశితదృష్టిప్రసారము చేసి శక్తిపాతము చేయుదురు. సమర్థతములైన గురుమహా శయులు కొందఱు పరమకరుణాపూర్వకముగా స్థలాంతర మందున్న శిష్యమూర్తులయందు సయితము శక్తిపాతము చేయుట నెఱుఁగుదుము. శక్తిపాతమనఁగాఁ దపశ్శక్తిని శిష్యశరీరములయందుఁబదవేయుట యను నర్థమే కాక, కుండలినీశక్తిని జపృన లేవఁగొట్టుట యనియు, నొక రహ స్యార్థము గలదు. ఈవిషయమున నొకో ప్రాయఁదగి

యున్నది. కాని, యిచ్చట నింతతోఁ జాలింతము. (అమ్మ కృపచేఁ ద్వరలోనే వెలువడనున్న "శక్తిపాత" మను గ్రంథమందీ విషయము సమగ్రముగాఁ జూడఁగలరు.)

ఇమ్మంత్రమందు సాధకుఁడర్థించినది తన మస్తకమందు అమ్మపాణిని యొక్కటిగా నిల్పుటే. మస్తకమందుఁ జాగ్రత్ సంఘట్టన ఫలము సాంత్వనమే. పుత్రాదులు పెద్దలవలన నపేక్షించునది యదియే. త్రివిధములైన తాపములతో నుడుకెత్తి యాందోళితమగుచున్న సాధకచిత్తమును జల్లఁ బఱచి స్థిరపెట్టునది శ్రీమాతృపాణిమస్తకసంయోగమే. అనఁగా గొంతతడవు పరాశక్తి సహస్రారమందు నిల్పుటే యని రహస్యార్థము.

సాధకుని రెండవ కోరిక శ్రీమాతృకృపామృతముచే నభిషిక్తుఁడగుట. సుఖముకొఱకుఁ బానము చేయఁబడునది సుధ. ఆనందలాభము దేనివలన నగునో యది సుధ. మరణము రాకుండఁ జేయునది యమృతము. భవమున్ననే మరణము. అభవమన్నను, అమృతమన్నను ఒక్కటియే. భవమరణములు లేకుండఁ జేయునది నీకరుణయే. కావున నీకరుణారసముచే స్నానమాడింపుము. పూర్తిగా నన్ను దడుపుము. నీవు హస్తమస్తకసంయోగము చేయుటచే నాకమృతాభిషేకమే యగును. నీవమృతేశ్వరివి. అనఁగా నానందమయివి. అమృతస్రావిణివి. నీయంగుళ్యగ్రములు నామస్తకము నంటినంతనే నాకమృతాభిషేకమగును. నా డెబ్బదిరెండువేల నాడులును నాప్యాయితము లగును. అప్పుడు మస్తకస్పర్శము చేసిన యానందమయవస్తువు తక్క మఱే

దియుఁ గానరానంతగా జగత్తు మిథ్యగాఁగా యుండును. అమ్మా! పొరపాటు క్షమింపుము. అట్టి యానందమయావస్థలో నీవు తక్క మఱేదియు లేదనునట్లుగా అనుభవించువాఁడు, అనుభవింపఁబడునది, అనుభవము ననెడి త్రిపుటి జ్ఞాన మణఁగిపోయి యీ 'నేను' నను నది లేనిదగుచు జగన్మిథ్యాత్వమును మాత్రము నేనట్లు స్థిరీకరింపఁగలుగు అపుడానందము — ఆనందము.

అమ్మా! కరుణామృతస్నానము చేయించుట కాదు, నన్ను స్థిరునిగాఁ జేయుము. సాధకుఁడిమాట ప్రత్యేకించి చెప్ప నక్కరలేదు. ఏలన నానందాభిషేకఫలము స్థిరత్వమే. అమ్మ పాదములయందు సాత్మార్పణము చేయువాని కిదియే ఫలమని శ్రీశంకరాచార్యులు మున్నగు సాధకోత్తములే యనిరి.

"ఈశత్వనామకలుషాః కతి నామ సంతి ।
బ్రహ్మాదయః ప్రతిభవం ప్రళయాభిభూతాః॥
ఏకస్స ఏవ జగతి స్థిరసంస్థ ఆస్తే
యః పాదయోస్తవ సకృత్ప్రణతిం కరోతి॥

(శంకరాచార్యకృత పంచదశీ స్తవము)

ప్రళయాభిభవ మేనాఁడును లేనివాఁడు స్థిరుఁడు. అట్టివాఁడు శివుఁడొక్కఁడే. శివస్వరూపుఁడై యుండుట యనఁగా శివైక్యము నొందినవాఁడై యుండుట. సారాంశ మేమనఁగా మూలాధారమునుండి మహాలక్ష్మిని సహస్రారమునకుఁ గొని

పోఁగళ్లు సాధకపుత్రులకు స్థిరత్వమనెడి ముక్తస్థితి తప్పకగు నని భావము.

శ్లో॥ దీనస్య మస్తకే హస్తం మమ త్వం కృపయార్పయ।
ఆద్యాది శ్రీర్మహాలక్ష్మి విష్ణువామాంక సంస్థితే॥ ౫౭

తా॥ ఓమహాలక్ష్మీ! ఆద్యులనఁబడువారికి నాదియైన దానా! విష్ణు నెడమతొడయందు స్థిరముగా నున్నదానా! దీనుఁడనైన నామస్తకమందు నీచేతిని దయతో నుంచుము.

వి॥ అమ్మా! మహాలక్ష్మీ! ఆద్యులనఁబడు బ్రహ్మాదులకును నీవాదివి. అనఁగా బ్రహ్మవిష్ణ్వాదులకంటెను ముందున్న దానవు నీవే. ఆదిశక్తివైన నీవల్లనే బ్రహ్మాదులు కలిగిరి. అనఁగా సృష్టిస్థితిసంహారతిరోధానానుగ్రహములనెడి శక్తులు నీవియే. ఈశక్తులను పురుషులుగా నెంచి వానిని బ్రహ్మవిష్ణురుద్రమహేశ్వరసదాశివులని చెప్పిరి. ఈయెల్లరకును నీపంచవిధప్రధానశక్తులకును నాదిమూలమైనదానవు. నీవు సర్వకారణభూతశక్తివి. నీపేరు శ్రీ. శవర్ణరేఫఈకారములు చేరి యైనమాట, శ్రీ. శవర్ణము ఆనందమును, రేఫము తేజోవాచకము జ్ఞానమును, ఈకారము శక్తిని దెల్పును. కాఁగా జ్ఞానానందమయసర్వకారణభూతశక్తివి. కనుకనే యెల్లరు నిన్నాశ్రయింతురు. ''శ్రీయతే సర్వైరితి శ్రీః'' పైని చెప్పిన బ్రహ్మాదులే కాదు; సర్వదేవమనుష్యాదులును నిన్నే యాశ్రయింతురు. కనుక నీవు శ్రీవి. నీవు విష్ణువు నెడమ తొడయందు సుస్థిరముగా నుండుదానవు. విష్ణు వనఁగా నంతట వ్యాపించియున్నవాఁడు. వెలిని నామరూప

క్రియాసహిత సకలజగదాకారములోను, లోన జ్ఞానరూపమున నాత్మరూపమున నన్నిటను నిండుచు వ్యాపించియున్నవాఁడునైన పరమాత్మతో నెవాఁడును విడియుండని వాఁడునైన విష్ణుని వామాంకమందు (ఎడమ తొడయందు) నిల్చుదానవు. లేదా విష్ణుని సుందరమైన [illegible] (చిహ్నముగా) నున్నదానవు. అనఁగా బరమాత్మతో ననపాయినివి. విడి యుండని దానవు, స్థిరమై యుండుదానవు. మఱియు విష్ణుని వెదలఁగ్రక్కు (స్వరూపమును వెలిని బెట్టు) లక్షణముగా నున్నదానవు. అనఁగా విష్ణుతత్త్వము నెల్లరకుం దెలియఁజేయు జ్ఞానస్వరూపలక్షణముగా నున్నదానవనియుఁ జెప్పవచ్చును. అట్టి మహాలక్ష్మీ! దీనుఁడనైన,జ్ఞానదరిద్రుఁడనైన,దుర్గతినొందిన యనఁగా జననమరణరూపసంసారమనెడి దుర్గతిలోఁబడిన నాతలపైని దయతో నీచేతి నుంచుము. అనఁగా నాసహస్రారమును జేరుము. సాధకుఁడు సహస్రారమందు కుండలినీపరాశక్తిస్వరూప శ్రీదేవి చేరినపుడే సకల దారిద్ర్యములు తొలఁగి సంసారదుర్గతి లేక ముక్తుఁడగు నని భావము.

శ్లో॥ భవభీతి పరిత్రస్త భక్తత్రాణ పరాయణే।
ప్రత్యక్షం కురు రూపం మే రక్ష మాం శరణాగతమ్॥

తా॥ సంసారభయముచే నుద్వేగము నొందిన భక్తులను రక్షించుటే పనిగాఁగలదానా శ్రీదేవీ! నాకు నీరూపమును సాక్షాత్కరింపఁజేయుము. రక్షణమునకై వచ్చిన నన్ను రక్షింపుము.

ఏ భవభీతి పరిత్రాణముకొఱకైన (సంసారభయము వలన రక్షణమునకైన) యుపాయము కుండలినీ పరాశక్తి రూప శ్రీదేవిని "ఆయాతు వరదా దేవీ అక్షరం బ్రహ్మ సమ్మితం" అనుచు మంత్రజపస్తవసంకీర్తనాదులతో గానము చేయువారిని రక్షించునది. కనుకనే సార్థకగాయత్రీ నామముచే నొప్పు శ్రీదేవిని బిలిచి మేరూత్తమశిఖరమనఁబడు సహస్రారమునకు మూలస్థానమునుండి లేవఁదీసి తెచ్చి స్వరూపదర్శనము చేయింపుమని ప్రార్థించుటే యని సాధకుఁడు మున్నెన్నిసారులో సూచించెను. ఇప్పుడును నదే ప్రార్థనము. ఆప్రార్థనము తప్పక చెల్లించుటే శ్రీదేవి శీలము. స్వరూపదర్శనమనఁగా నేమి? దాని ప్రత్యక్షత యనఁగా నేమి? శ్రీదేవీస్వరూపము సత్యజ్ఞానానందములే. అద్వయ బ్రహ్మస్వరూపములేయైన పంచకోశాంతరస్థితమై, "అహం" (నేను) అనుపేర వెలయుచున్నది. కావున "నేను" అను దాని స్వరూపము స్థితము సత్యజ్ఞానానందములే కావలయును. దాని నీ నేనుఅనుభవింపవలయును. అదేప్రత్యక్షత. సాక్షాత్కారము. "అహం సత్యం" "అహం చిత్" "అహ మానందః" – అని తెలిసికొని తన సత్యత్వ, చిత్త్వ (జ్ఞాన స్వరూపత్వ) ఆనందత్వముల ననుభవింపవలయును. అనఁగా సత్యప్రతిష్ఠితుఁడును, చిత్ప్రతిష్ఠితుఁడును, నానందప్రతిష్ఠితుఁడును గావలయును. ఈవిషయమున నావ్రాసిన "మాతృకోశసంగీతము" పేరి చిన్న పుస్తకమును జూచునది. ఈ మహోపకారము గాయత్రీదేవి కృపచేతనే కావలయును. ఈగాయత్రీదేవి సాధకుని మస్తకమందు హస్తముంచి నపుడే తప్పకగును. వేగముగా నగును. ఈనిశ్చయముతోనే

సాధకపుత్రుఁడు తన యథార్థమైన [illegible] స్వరూపము
ననుభవింపఁగోరి "అమ్మా! నాశిరమున నీ [illegible]ము"
అని మాటిమాటికిఁగోరుచున్నాఁడు. "అమ్మా! [illegible]
గలుఁడను. అనఁగా రక్షణమునకై వచ్చి[illegible]
మనఁగా నిల్లు. ఇంటికి వచ్చినాఁడను. సత్యజ్ఞానానందము ల
నాస్వరూపమని యెఱింగికొన్నాఁడను. సాధకపుత్రుల కీయుప
కారము చేయఁ గరుణించుట పుత్రస్నేహముగ్ధవగు నీవని.
భవభీతిపరిత్రస్తులైన భక్తులను రక్షించుటే పనిగాఁగల
దాన"వని మఱియొక్కసారి ఘోషించినాఁడు.

శ్లో॥ సర్వరాజగృహేల్లక్ష్మి! సమాగచ్ఛ గుణాన్వితా।
స్థిత్వా తు పురతో మే౽ద్య ప్రసాదేనాభయం కురు॥

తా॥ లక్ష్మీదేవీ! సర్వరాజగృహములసముదాయము
నుండి నీవు గుణములతోఁగూడినదానవై రమ్ము. వచ్చి,
నాయెదుర నిలిచి నేఁడు (ఇపుడు) దయతోఁ బ్రసన్నవై నా
కభయ మిమ్ము.

వి॥ భక్తుల నోకకంట లక్షించుదానా! భక్తులచే
లక్షింపఁబడుదానా! రాజగృహసముదాయమునుండియనఁగా
రాజగృహసముదాయమును మీఱి యనఁగా రాజులనఁ
బడసి (రాజులుగా నెన్నఁబడిన) బ్రహ్మ, విష్ణు, రుద్ర, మహే
శ్వర, సదాశివుల నివాసములైన మూలాధారాది చక్రము
లను దాటి నీకు సహజగుణము లైన దయాళుత దీనరక్షా
పరాయణత, ఆర్జవము, మార్దవము, పుత్రస్నేహవిమూఢత
మున్నగు గుణములతోఁ గూడినదానవై వచ్చి నాయెదుర

నిలిచి యనఁగా నాజ్ఞయందు నిలిచి క్రమముగా సహస్రార మును జేరి నాకభయమిమ్ము. నన్ను నిర్భయునిగాఁ జేయుము. ఆనందమయునిగాఁ జేసి జననమరణరూపసంసారభీతి తొలఁగింపుము.

"గుణాన్వితా" యను చోట నీగుణములతోఁ గూడిన దాన వై యనఁగా నీయభ్యాసముతోఁ గూడినదాన వై భక్తులచేఁ బ్రార్థిత వై చిమ్మఁబడిన బాణమువలె మూలాధారాదులను వీడి యాజ్ఞకును, నాజ్ఞను వీడి సహస్రారమునకును, బోవుట నీయభ్యాసము. అదే నీగుణమనియును జెప్పికొన వచ్చును.

శ్లో॥ ప్రసీద మే మహాలక్ష్మి సుప్రసీద మహాశివే।
అచలా భవ సుప్రీతా, సుస్థిరా, భవ మద్గృహే. ౭౦

తా॥ ఓమహాలక్ష్మీ! నాకుఁ బ్రసన్నురాలవగుము. మహాశివా! నాయెడ మిగులఁ బ్రసన్నవగుము. మిగులఁ బ్రేమతో నాగృహమందుఁ జలనము లేనిదాన వై యుండుము. మిక్కిలి స్థిర వై యుండుము.

వి॥ పరమపూజ్యమైన లక్షణములు కలదానవును, మహచ్ఛబ్దవాచ్యుఁ డైన నారాయణునిచే లక్షింపఁబడుదానవును గనుక నీవు మహాలక్ష్మివి. నీవు మహాశివవు. మిక్కిలి మంగళస్వరూపవు. కనుకను, మహాశివుని శక్తివి కనుకను, శివాదిక్షితిపర్యన్తమైన ముప్పదియారు తత్త్వములకు మూలమైనవాఁడగు పరమాత్ముని (పరమశివుని) శక్తివి కనుకను మహాశివవు. మిక్కిలి పూజ్యమైన శివము మంగళము.

అదియే మోక్షము. శివశక్తుల యైక్యమే మోక్షము. అదే స్వరూపముగాఁగలదానవు. కనుకను నీవు నా ఎడ "శివశక్త్యైక్యరూపిణీ" (లలితా సహస్రము). ... స్వరూపిణివి, నాయెడల సర్వదా ప్రసన్నురాలవగుము. నిర్వికార బ్రహ్మానందస్వరూపిణివి కనుకను నీవు మహాశివవు నీవే యాత్మార్పణశీలురైన భక్తులయెడఁ బ్రసన్నవు కాకున్న మాకు ముక్తి యెటులబ్బును? కనుకనే నీప్రసన్నత కొఱకే పలుమఱు ప్రార్థించుచున్నాను.

అమ్మా! నాయింట నతీవ ప్రేమతోఁ జాంచల్యము వీడుండుము. మిక్కిలి నిల్కడ గలిగియుండుము. నాహృదయమందుఁ జాపల్యమును వీడి నిలువుము. చాంచల్యము, అస్థిరత్వముగలవానినే యచలురై స్థిరులై యుండుఁడని కోరుట. సాధకుఁడు అమ్మ యుచ్చారము మెఱపుఁదీవవలెనే సాగుట ననుభవించినవాఁడు కావుననే యతిప్రేమతో నిశ్చలవై యుండుమని ప్రార్థించుచున్నాఁడు. ఈచాంచల్యము శ్రుతియందును సుప్రసిద్ధమే. "విద్యుల్లేఖేవ భాస్వరా". కాంతిమత్త్వమే కాక చంచలత్వము సహితము మెఱపుఁదీవ లక్షణమే. కావున సాధకుఁడు నిత్యము నమ్మయొక్క స్థిరత్వమును ప్రార్థించుచునే యుండును.

శ్లో॥ యావత్తిష్ఠంతి దేహాశ్చ యావత్త్వన్నామ తిష్ఠతి,
యావద్విష్ణుశ్చ యావత్త్వం తావత్కురు కృపాం మయి॥

తా॥ అమ్మా! మహాలక్ష్మీ! ఎంతదాఁక దేవతలుందురో, ఎంతదాఁక నీపేరు నిల్చి యుండునో, సర్వవ్యా

పక శీలుఁడైన నీభర్త విష్ణు వెంతవఱకుండునో, నీవెంతవఱకుండువో, యంతదాఁక నాయెడ దయఁజూపుచునే యుండుము.

వి॥ అమ్మా! శ్రీదేవీ! దేవత లెంతదనుక నుందురో— వేలుపు లమరులు, వారు లేక పోవు టెప్పుడు? అనఁగా శాశ్వతముగా నన్నుఁ గరుణింపుము. పక్షాంతరమున దేవు లనఁగా నఖండచైతన్యస్వరూపిణియైన పరాశక్తియొక్క ఖండఖండచైతన్యవర్గమే. వారే యింద్రియాధిష్ఠానదేవతలు, వారుండునంతదాఁక ననఁగా నాయింద్రియములు నశింపకుండు నంతదనుక, ననఁగా నీశరీరమునకు మరణమనెడి యాఱవ వికారము రాకుండునంతదాఁక నని భావము.

నీవును లోకమున నిల్చియుండు నంతదాఁక లోకమందు శ్రీదేవి పేరుండకుండు టెప్పుడు? అనఁగా నమ్మ జగదాకారముతోడు, నుపాధులందు 'నే'నను పేరితోను, శ్రీదేవి వెలయుచున్నది. కనుక "నేను" అనెడి వస్తువు శరీరమందు నిల్చియున్నంతదాఁక నని భావము.

"యావద్విష్ణుశ్చ తిష్ఠతి" - సర్వవ్యాపకశీలుఁడైన పరమాత్మయే విష్ణువు. అనఁగా వెలిని నామరూపక్రియాసహితజగదాకారముతోను, లోన "నేను" పేరితో విమర్శశక్తిస్వరూపముతోను నుండువాఁడు పరమాత్మ. అతఁడు లేకపోవుటెప్పుడు? అనఁగా శాశ్వతముగా నని భావము.

"యావత్త్వం తిష్ఠసి" నీవెంతదాఁక నుండువో పరమాత్మశక్తియైన శ్రీదేవి లేకపోవుటెప్పుడు? పరమేశ్వరు

నితో శ్రీదేవి యనపాయిని. ఎన్నఁడును విష్ణు నెడ బాయనిది. బ్రహ్మసమ్మితయైన శ్రీమాత విష్ణువున కభిన్న. "శక్తి శక్తిమతో రభేదః" - అని శ్రుతి. విష్ణువు వలెనే నిత్య. "ఉభావప్యనాదీ, ఉభావప్యనంతౌ, ఉభావపి నిత్యౌ" - శ్రుతి. ఇరువురును సనాతనులు. కనుక శాశ్వతముగా నని భావము,

శక్తి శక్తిమంతులు సత్యులు. పైని జగత్తుండునంత దాఁక ననుమాటయందు జగత్సత్యత్వము దోఁచును. జగత్తు సత్యమాయను శంక పొడమవచ్చును. సత్యమే. "బ్రహ్మ సత్యం జగత్సత్యం" అనవలసినదే. "జాయతే గచ్ఛతే ఇతి జగత్." రాకపోకలు చేయుచున్నదే కాని జగత్తు లేకపోవుట లేదు, "సర్వం ఖల్విదం బ్రహ్మ" అనునప్పుడును నీజగత్తునకు సత్యత్వకల్పనము తప్పదు. దీనికి సత్యత్వమును నిరసించినప్పుడు బ్రహ్మమునకునుసత్యత్వము లేదని చెప్పవలసివచ్చును అది యసంభవము. లయకాలమందుఁ బరమాత్మలో బీజాకారమున నుండునేకాని; లేకపోవుట లేదు. తిరోహితమై యుండును. మయూరాండరసన్యాయముగ నెల్లకాలమందును నిల్చియుండును. కనుక శైవాగమములు జగత్సత్యత్వమునే ప్రతిపాదించినవి. సత్యమైన బ్రహ్మము నామరూప క్రియాసహిత జగదాకారపరిణతి నొందినదే కనుక జగత్తు సత్యమే. బ్రహ్మము తన జగదాకారమును సంహరించుకొనును. కాని, బీజరూపమున నయ్యది లేకపోలేదు. మయూరాండము (నెమలిగ్రుడ్డు) నందు రసము మఱలఁ జిత్రవిచిత్రవర్ణములతో నావయవముగా వెలికి వచ్చునట్లే

సృష్టికాలమందు బ్రహ్మము నామరూపక్రియాసహితచిత్ర జగత్తుగాఁ బ్రకాశించును. సాకారము, నిరాకారము నను రెండవస్థలే కాని దాని సత్యత్వమునకు భంగము లేదు. "బ్రహ్మ సత్యం జగన్మిథ్యా" - యను మాటకు గతి యేమి! యనవచ్చును, ఈవాక్యము శ్రుతులందుఁ గానరాదు. సర్వేంద్రియగోచరమైనప్పుడును గాకున్నప్పుడును నున్నదే కాని, లేకపోవుట లేదు. కనుక జగత్తు సత్యమే. శ్రీశంకరాచార్యుల యిమ్మాట—వారు తురీయతురీయాతీతావస్థలోఁ గొంతసేపుండి మరల దిగివచ్చినప్పుడు వ్రాసిన స్వానుభవమును దెలిపినది. కనుక "యావత్త్వన్నామ తిష్ఠతి" యని శ్లోకమందుఁ జెప్పఁబడినది. నామమున్నప్పుడు రూపముండును. ఈ రెండు నున్నప్పుడు క్రియ తప్పదు. కనుక నామరూపక్రియాసహితవై యనఁగా నామరూపక్రియాసహిత జగదాకారవై నీవుండునంతదాఁక యని వ్యాఖ్యానింపక తప్పదు.

శ్లో॥ చాంద్రీకలా యథా శుక్లే వర్ధతే సా దినే దినే।
తథా దయా తే మయ్యేవ వర్ధతా మభివర్ధతామ్॥ ౬౨

తా॥ అమ్మా! మహాలక్ష్మీ! ఆచంద్రకళ మాసశుక్లపక్షమందు దినముల వరుస నెట్లు పెంపొందునో యటులే నీ దయ నాయందే మఱిమఱిఁ బెంపొందుఁగాక!

వి॥ ఇచట "సాచాంద్రీకలా" ఆచంద్రకళ యను నపుడు మున్ను సుప్రసిద్ధముగా లోకమెఱింగిన చంద్రకళ యను నర్థముండఁగాఁ బరమాత్మకంటె వేఱుకానిపరమాత్మస్వరూపమే యైన 'చంద్రకళ' యనియు నర్థము చెప్పఁగొన

వలయును. చాంద్రీ=చంద్రసంబంధమైన. 'చది'-'రక' యను ధాతువులవలన (చది=ఆహ్లాదనే; రక=దీప్తౌ) ఆనందము, జ్ఞానము నను నర్థము లిచ్చు రెండు ధాతువులవలనఁ జంద్ర శబ్ద మేర్పడినది. దీప్తి యనఁగా నిచట జ్ఞానము. జ్ఞానానందములే స్వరూపముగాఁగల బ్రహ్మముయొక్క కళ. అనఁగా శ్రేష్ఠశక్తి. ఈకారము కామకలావాచకము. శ్రీసూక్త మందు "పద్మినీం ఈం శరణమహం ప్రపద్యే" యను సూక్తిలో ఈకారముచేత లక్ష్మి యనెడి బ్రహ్మశక్తియే చెప్పఁబడినది.

"తామీకారాక్షరోద్ధారాం సారాత్సారాం పరాత్పరామ్ ప్రణమామి మహాదేవీం పరమానందరూపిణీమ్"-అని మాతృకాస్తుతియందుఁ జెప్పఁబడియుండుటచే మహాదేవుని శక్తి సారాత్సారము, పరాత్పరము, పరమానందమే స్వరూపముగాఁగలది యని విస్పష్ట మగుచున్నది. శ్రీశబ్దవాచ్యమైన యీ బ్రహ్మకళ పరమానందస్వరూప శ్రీవిద్యయందీ చంద్రకళకు సాదాకళ, బ్రహ్మకళ, మహావైసర్గికీకళ, యను పేర్లు సుప్రసిద్ధములు. ప్రతిపదాదిపూర్ణిమాంతముగా దినముల వరుసను వైకిఁ బదునేను కళలు విడువఁబడుచుండును. కనుకఁ జంద్రుని పరాత్పరకళయే (శక్తియే) జగద్విసర్గము చేయుచుండును. కనుక "మహావైసర్గికీ" యనఁబడెను. దినదినక్రమవిసర్జితములగు పదునేను కళలు నిత్యాకళలనియు, శ్రీ కళ యనఁగా బదు నారవకళ మహానిత్యయనియుఁ జెప్పఁబడినది. శవర్ణ, రేఫ, ఈకారములు చేరి యైనది శ్రీశబ్దము. శవర్ణ

మానందమును, రేఫము తేజస్సును, ఈకారము పరమాత్మ కళను దెలుపును. జీవించియున్న ప్రత్యేక మనుజనామమునకు ముందుగా శ్రీశబ్దము చేర్పఁబడును. బ్రహ్మముకంటె వేఱు గాని శ్రీదేవియే సర్వశరీరములందు 'నేను' అను పేరితో వెలయుచున్నంతకాలము నామపూర్వమందు శ్రీశబ్దము చేర్చి గౌరవించుటయే గాక, "నేను" "అహం" అను పేరితో వెలయునది బ్రహ్మమే సుమా యని మహావాక్యార్థ బోధము విస్మృతము కాకుండఁ జేయుటకే పెంపారుల నామములను శ్రీశబ్దపూర్వముగానే వ్యవహరింతురు. 'తత్త్వమసి' నీవు తచ్ఛబ్దవాచ్యమైన బ్రహ్మమవే యైయున్నావు. "అహంబ్రహ్మాస్మి" నేను బ్రహ్మమునే యై యున్నాను. అను మేధ యెప్పటి కప్పుడే జాఱిపోవుచుండును. "బ్రహ్మాహమస్మీతి స్మృతిరేవ మేధా" యని శంకరులునిర్వచించిరి. సర్వవిధోపాసనము లీ తెలివి తొలఁగిపోకుండ నిల్పుటకే పుట్టినవి. జగద్విసర్గము చేయు మహాదేవశక్తిని దెల్పు వర్ణములు మంత్రశాస్త్రమందు ఆకార, ఈకార, మకారములు. "శక్తిః కుండలినీతి యా నిగదితా 'అ—ఈ—మ' సంజ్ఞా జగన్నిర్మాణే సతతోద్యతా" (త్రిపురాసారము) మహాదేవీశక్తియే చంద్రకళయే జగన్నిర్మాణాది సర్వకారణకారి యని చాంద్రీశబ్దమందలి తుది "ఈకారము" బోధించును. కనుకనే శ్రీవిద్యకు "ఈకారవాచ్య చంద్రకళావిద్య" యని వేదతంత్రాదులందు సుప్రసిద్ధము. అది నాయందు దినదినము వర్ధిల్లుఁగాక యని ప్రార్థింపఁగోరి చాంద్రీకళావృద్ధిని చాంద్రీకళోపమానమును సార్థకముగాఁ జెప్పెను.

మఱియు "మద్యేవ" అనఁగా నాయందే యను మాటయందలి సార్థము నెఱుంగవలయును. సాధకుఁడీ మంత్రమందు శ్రీదేవికృప తనయందే వర్తిల్లుఁగాక! యను నపుడు తనయోగ్యతను (అధికారమును) విస్పష్టముగాఁ జెప్పలేదు. శ్రీశంకరులు తమ పంచదశీస్తవమందు "అమ్మా! నీచూపులు నాపైనే పడుఁగాక! ఇతరునిపైఁబడకుండుఁగాక!" యనుచు నందులకై తనకుఁగల యోగ్యతను గారణమును 'సరోరుహాక్షి' అనునపుడు తామరలవంటి కన్నులు గలదానా! యనియే కాక "సరోరుహాణ్యక్షీణీతి-సరోరుహాక్షీ" తామరలయందు వ్యాపించుదానా! యను నర్థమునఁ బ్రయోగించి మూలాధారాది కులపద్మములయం దమ్మను వ్యాపించునట్లు చేయఁ దనకుఁగల సామర్థ్యము ననఁగాఁ గులవిద్యానిష్ఠతను సూచించుకొనిరి. ఇచ్చట నయితము సాధకుఁడు "సా చాంద్రీ కలా యథా శుక్లే దినేదినే వర్ధతే" అను దృష్టాంతమును జూపినాఁడు. ఈ చాంద్రీకలోపమానము, పైని యథాశక్తి వివరింపఁబడినది. నీవు "బ్రహ్మసమ్మితవు" అనుచు నది దినదినాభివృద్ధి నొందునదనుచు నీవే కామకళవని యుగ్గడించు నప్పుడు చంద్రఖండ మనఁబడు నాజ్ఞాదిసహస్రారాంతమైన భాగమున శ్రీదేవిని వెన్నెలవంటి కాంతి గలదానిఁగా సాక్షాత్కరించుకొన్నట్లును, నట్టి యోగ్యత తనకుఁ గలిగినట్లును, కులవిద్యానిష్ఠత తనకుఁ గలిగినట్లును, మనకుఁ దెలియును. కనుకనే "నీకృప నాయెడ మిగులఁ బెంపొందుఁగాక!" అనఁగల్గినాఁడు. శంకరాచార్యులవారి "సరోరుహాక్షి" అను సంబోధనమందుఁ దమ

యోగ్యత నిరుడిచ్చి చెప్పినట్లే యీసాధకుఁడును మంత్ర మండలి ప్రథమపాతమునఁగల యుపమానమంచే యిమిడ్చి నాఁడని యెఱుంగునది.

ఇచ్చట శ్రీ శంకరుల శ్లోకమునొక్కటి చదువరుల తృప్తికై వ్రాయుచున్నాను. "సంపత్కరాణి సకలేంద్రియ నందనాని, సామ్రాజ్యదానవిరతాని సరోరుహాక్షి! త్వద్వందనాని దురితాహరణోద్యతాని, మామేవ మాతరనిశం కలయంతు నాన్యం".

శ్లో॥ యథా వైకుంఠనగరే యథా వై క్షీరసాగరే।
తథా మద్భవనే తిష్ఠ స్థిరం శ్రీవిష్ణునా సహ॥ ౬౩

తా॥ విష్ణునితోఁగూడి వైకుంఠనగరమందును, క్షీరసాగరమందునువలె నాయింటఁ జిరముండుమమ్మా!

శ్లో॥ యోగినాం హృదయే నిత్యం యథా తిష్ఠసి విష్ణునా।
తథా మద్భవనే తిష్ఠ స్థిరం శ్రీవిష్ణునా సహ॥ ౬౪

తా॥ మఱియు విష్ణువుతోఁగూడి యోగుల హృదయమందు నిత్యము నెటులుందువో యటులే నాయింటను స్థిరముగా నుండుము.

వి॥ వైకుంఠనగరము-వికుంఠ యను నామె యందెవ్వాఁడు పుత్రత్వము నొందినవాఁడు కావున వైకుంఠుఁడు. (విష్ణుఁడు). ఇది పురాణగాథానుసారముగానైన వ్యుత్పత్త్యర్థము. వైకుంఠుని నగరము వైకుంఠ నగరము. మఱియు కుంఠయనఁగాఁ గ్రియలయందు మందలకలది. వికుంఠయనఁగా

క్రియలయందు మందత లేనిది. సృష్టిస్థితిలయాదిక్రియలయందు మందత (అలసత) లేనిది వికుంఠ. ఆమెయే శక్తి. ఆమెయందుఁ బుట్టినవాఁడు వైకుంఠుఁడు. క్రియామాంద్యము లేక సాగునట్టి సర్వవ్యాపకత్వశక్తిని బురుషుఁడుగా భావించినప్పుడదే వైకుంఠుఁడనఁబడెను. జ్ఞానస్వరూపమున నంతట వ్యాపించు విశిష్టశక్తిరూపే విష్ణుఁడు. "వ్యాప్నోతీతి విష్ణుః" ఆ వైకుంఠుని నగరము పిండాండమనెడి నా శరీరమునందు విష్ణువనెడి వ్యాపకశక్తితో నీవు చిరము నిలువుము.

క్షీరసాగరము లక్ష్మి యొక్క పుట్టినిల్లు; నివసించునిల్లు, పిండాండమందీ వైకుంఠనగర మనాహతపద్మముగా నెన్నఁబడినది. మూలాధారాదిమణిపురాంతమైనది బ్రహ్మఖండము, మణిపురాద్యాజ్ఞాంతమైనది విష్ణుఖండము. ఈ విష్ణుఖండమందలి ముఖ్యనగర మనాహతమనెడి హృదయపద్మము. ఇదే కాంచీ క్షేత్రము. ఈ హృదయపద్మవర్ణనము మంత్రపుష్పవర్ణన గ్రంథమందుఁ జక్కఁగాఁ జేయఁబడినది. నాభికిఁ దొమ్మిదంగుళముల మీఁదుగాఁ బద్మకోశప్రతీకాశమై హృదయముండుననియుఁ దేజోమాలాకులమై విశ్వుఁడను నాత్మ కది నిలయమనియు, నధోముఖముగా వ్రేలియున్న యాహృదయపద్మము మీఁది కొనను మిగుల సూక్ష్మమైన రంధ్రమున్నదనియు, దాని నడుమఁ దేజశ్శిఖయున్నదనియు, నాశిఖామధ్యమునఁ బరమాత్మ యుండుననియు, నతనికే బ్రహ్మ, విష్ణువు, శివుఁడు, ఇంద్రుఁడు, అక్షరుఁడు, పరముఁడు, స్వరాట్టు మున్నగు పేర్లు చెల్లుననియు, వర్ణింపఁబడినది. కనుక నదియే విష్ణుపురమనియు, వైకుంఠపురమనియుఁ జెప్పఁబడుచున్నది. "తద్విష్ణోః పరమం

పదగ్ం సదా పశ్యంతిసూరయః” జ్ఞానులు విష్ణుని యొక్క శ్రేష్ఠమైన పదము ననఁగా వ్యాపకశక్తినిఁ జూచుదురు. అనఁగా ననుభవింతురు. అది ‘పరమమ్’ అనఁగా “పరం మాతీతి పరమమ్”– మోక్షము నిచ్చునది. కనుకఁ బరమము. కను కనే యాత్మస్వరూపమున హృదయమందు వ్యాపించియున్న “సః” (వాఁడు) ఆత్మగానే “నేను” అను రీతిగ నున్న వాఁడని యనుభవింతురని భావము.

మఱియు సహస్రారమునకు యోగశాస్త్రముల యందును, బలు తంత్రముల యందును వైకుంఠము, క్షీర సాగరము, కైలాసము, బృందావనము ననుమాటల వ్యవహారము సుప్రసిద్ధము. ఏప్రక్రియయందును మొదట నీ యా విష్ణుశక్తి సహస్రారమునకు వ్యాపించునపు డాస్థానమే వైకుంఠ నగరమగును. అదే పరమపదము. ఆవ్యాపకశక్తి ననుభవించు సూరులు (విద్వాంసులు) పరము (మోక్షము) నొందుదురు. కనుకనే యది పరమపదము. ఇఁక క్షీరసాగరము లక్ష్మి పొడమినచోటు. క్షీరమమృతముగాను నమృతము క్షీరముగాను గ్రంథములందు వర్ణింపఁబడుట మనము పలుతావులఁ గనుచుందుము. రసము, అమృతము, సుధా– యను శబ్దములతో నానందము వర్ణింపఁబడుటయు మన మెఱుఁగుదుము. “రసో వై సః” “తదమృతం” అని పలు శ్రుతులయందును గానవచ్చును. మఱియు క్షీరాబ్ధి మథన కథారహస్యార్థమందుసహస్రారమే క్షీరాబ్ధి.మఱియు“సుధా సింధోర్మధ్యే” యనెడి సౌందర్యలహరి శ్లోకపు రహస్యార్థ మందుసహస్రారమేసుధాసింధువనియుగ్గడింపఁబడినది.కావున

క్షీరసాగరమందనునప్పుడు సహస్రారమనియే భావము. క్షీరసాగరమందు విష్ణువు శయనించునట. జ్ఞానానందస్వరూప పరమాత్మ విష్ణు వటనుండునపు డతనితో నిత్యానపాయిని యైన పరాశక్తియు నుండుట సహజము. కనుక విష్ణువుతో సుస్థిరముగా నుండునట్లు నాభవనమందు ననగా నా సహస్రారమందు నిలువుమని సాధకుఁడు ప్రార్థించుచున్నాఁడు.

ఇంతే కాక యోగుల హృదయమందు విష్ణువుతోఁ గూడి నీవు నిత్యము నెట్టులుందువో, యనుటలో భావమేమి? యోగులనఁగా 'నేను' అనెడి యహంకారము, "సః" (వాఁడు) అనెడి పూర్ణాహంతలోఁ జేర్చివేయువారు. వీరే సాధకులు. సర్వకాల సర్వావస్థలయందును బరమాత్మతో భిన్నత నెన్నక యాత్మ నర్పించివేయుటే సాధనము. సర్వహృదయములయందును బరమేశ్వరుఁడున్నాఁడు. కాని యాయుండుట "నే" యను పేరితోనే సర్వదా యున్నాఁడు. ఈవిధముగా సర్వవ్యాపకపరమాత్మతత్త్వము నెఱింగి నేను నేనై యుండుటే యోగము. ఇది యెఱుంగకుండుటే మనము పరమాత్మకుఁ జేయు నవజ్ఞ. కనుకనే భగవంతుఁడు గీతయందు "అవజానంతి మాం మూఢాః మానుషీం తనుమాశ్రితం" — అని "నేను" అనెడి వస్తువు"పరాహంతాస్వరూపుఁడనైన నాతో భిన్నముగా నెన్నువారే మూఢు"లనెను. "ఇతః కో౽ప్యస్తి మూఢాత్మా యస్తు స్వార్థే ప్రమాద్యతి" తన ప్రయోజనమందు సైతము ప్రమాదపడువానికంటె మఱిపోయిన వాఁడు (మూఢుఁడు) మఱెవ్వఁడు? మనువు సర్వేంద్రియజ్ఞానసంపూర్ణమైన యీమానుషశరీరముతో వచ్చినప్పుడే తన్నుఁదా

నెఱింగికొని యనఁగా 'అహం బ్రహ్మాస్మి' యనెడి మేధాసిద్ధి నొంది తరింపనివాఁడే మూఢాత్ముఁడు. అట్టి మౌఢ్యము నన్నంటకుండ నీ బ్రహ్మజ్ఞానస్వరూపమున నా హృదయమందు సదా నిల్వుమని సాధకపుత్రుఁడు ప్రార్థించుచున్నాఁడు. నా "సాధనసామగ్రి" యను గ్రంథమందు "యోగమన నేమి!" యను శీర్షిక క్రింద వివరణమును జూచునది.

శ్లో॥ నారాయణస్య హృదయే భవతీ యథాస్తే
నారాయణోఽపి తవ హృత్కమలే యథాస్తే।
నారాయణస్త్వమపి నిత్యముభౌ తథైవ
తౌ తిష్ఠతాం హృది మమాపి దయావతి శ్రీః॥ ౬౫

టీ॥ దయావతీ! శ్రీదేవీ! నారాయణుఁడును నీవును నొండొరుల హృదయకమలములయందు స్థిరముగా నున్నయటులే మీరుభయులును నా హృదయమందు స్థిరముగా నుందురు గాక!

వి॥ సమస్తము యభీష్టసిద్ధికై సర్వులు నిన్నే యాశ్రయింతురు. కనుక నీవు శ్రీదేవివి. జగజ్జననివి. కనుక నిరుపాధికదయాళుత్వము నీకు సహజము. కనుక నీవు దయావతివి. సకల (సర్వభూతముల) సముదాయమే నారము, అది అయనముగా (స్థానముగా) నున్నవాఁడు నారాయణుఁడు. అనఁగా అన్నిటియందును అన్న యను పేరితో వ్యాపించియున్నవాఁడు నారాయణుఁడు. మఱియు నారము (జ్ఞానము) అది అయనముగా (తన్నుఁ జేరు దారిగా) గలవాఁడు. అనఁగా "అహం బ్రహ్మాస్మి" "తత్త్వమసి" మున్నగు మహావాక్యముల యర్థ

జ్ఞానమే జ్ఞానము. అట్టి స్వరూపజ్ఞానమందు నిల్చుటయే భగవంతుని చేరు దారి. కనుకనే భగవంతుఁడు నారాయణుఁడు. అట్టి నారాయణుని హృదయమందు నీవును నీ హృదయమందు నారాయణుఁడును స్థిరముగా నిల్చి యుందురట. అన్నను, పురుషుఁడు ప్రకృతిని, ప్రకృతి పురుషుని విడిచి యుండవు. శక్తివైన నిన్ను సర్వదా చేర్చుకొని యుండకున్నఁ బురుషుని యాశయములు నెఱవేఱవు. నీప్రాపు లేకున్నచో, నిన్ను గుండెను సర్వదా కట్టుకొనకున్నచో, అతని కెందునను కర్తృత్వమే యుండదు. కదలనైనను గదలలేఁడు. "శివః శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం, న చేదేవం దేవో న ఖలు కుశలః స్పందితుమపి" (సౌందర్యలహరి) క్రియాశక్తివైన నీవు సృష్టిస్థితిలయాదిప్రకృష్టకృత్యముల యందే పరాయణవై యుందువు. అలసత యణుమాత్రము లేక పురుషునిచేఁ గృత్యములు సేయించుచునే యుందువు. ఈ విధముగా శక్తిశక్తిమంతులైన మీకు అవినాభావసంబంధమే కాక అభిన్నతయుఁ బ్రత్యక్షము. "శక్తిశక్తిమతో రభేదః" శ్రుతి. మీరు నారాయణీనారాయణులు. ఆశ్రయించిన వారికి ఆత్మజ్ఞానప్రదానము మీశీలము. ఆత్మపీఠిలో నుపాధి యందు నిల్చిన "నేను నీవే" యనెడి జ్ఞానము నాయందున్ నిత్యముగా దయతో నిల్పుమనియు, అది తక్క మిమ్ముఁ జేరు దారి మఱియొకటి లేదనియుఁ జెప్పికొని సాధకుఁడు ప్రార్థించుచున్నాఁడు.

శ్లో॥ విజ్ఞానవృద్ధిం హృదయే కురు శ్రీః
సౌభాగ్యసిద్ధిం కురు మే గృహే శ్రీః।
దయాసు పుష్టిం కురుతాం మయి శ్రీః
సువర్ణవృద్ధిం కురు మే కరే శ్రీః॥ ౬౬

తా॥ శ్రీదేవీ! నాహృదయమందు విజ్ఞానమును పెంపొందింపుము. నాయింట సౌభాగ్యము సిద్ధింపఁజేయుము. నాయందు నీదయను పెంపొందింపుము. నాచేత సువర్ణమును పెంపొందింపుము.

వి॥ శ్రీదేవీ! యని పిలిచి ప్రార్థనరూపకముగు నీశ్లోకమందుఁ దనలో విజ్ఞానమును, సౌభాగ్యమును, దయను, సువర్ణమును పెంపొందింపుమని కోరికొనుట చేఁదాఁ జేసిన సాధనము వలన (సాధనఫలముగా) అవన్నియు నింటియందే లభించియున్నను, అయదృచ్ఛాలాభముతో సంతుష్టినొందక వానిని పెంపొందింపు మనుచున్నాఁడు. వెనుకటి శ్లోకములయందుఁ గొన్నింట సాధనధనముఫలమైన వైరాగ్యమునే కోరినవాఁడు మరల నిప్పుడు విజ్ఞానాదుల పెంపునుగోరుట యసమంజసముగాఁదోచును. కాని శరీరధారియై వచ్చి భౌతికసంస్కారసంపర్కము పూర్తిగా విడిపోకున్నవాఁడు భగవతి నిట్లు ప్రార్థించుచుండుటయు సాధకుని సాధనవిశేషమే యని సమర్థించుకొందము. విజ్ఞానమనఁగా శాస్త్రజ్ఞానము. శాస్త్రజ్ఞానము సంపాద్యవస్తువైన యథార్థ సంవిత్తు పూర్ణమగుటకుఁ దోడ్పడుచుండును కనుక దానిని నాహృదయమందుఁ బెంపొందింపుమని కోరికొనుట యుక్తమే.

మఱి సౌభాగ్యమన నేమో మున్నెన్నిసారులో వివరించితిమి. ఆ సర్వజ్ఞత్వాదిశక్తులను గలదియే సౌభాగ్యవతి శ్రీదేవి. వాని సిద్ధి సర్వసాధకాశ్రయమైన శ్రీదేవివలననే కావలయును. కనుక తనగృహమందు అనఁగా శరీరములో నున్న తనలో వాని సిద్ధి కుదిరింపఁబడినపుడు సర్వజ్ఞత్వాది సర్వైశ్వర్యధామమైన శ్రీదేవితోడి యైక్యము సుగమమని యెఱిఁగినవాఁడు కావుననే సౌభాగ్యసిద్ధిని గోరినాఁడు.

అమ్మా! నాయందు నీవు దయ చూపుచునేయున్నావు. కావుననే నాయందు విజ్ఞానసౌభాగ్యాదులు కొంతవట్టు నాకనుభూతములుగానున్నవి. నీవు నాయందు దయను బోషించినచో వలసినంత యైశ్వర్యవృద్ధి నాయందగునను విశ్వాసముతో దయాపుష్టి ప్రార్థించుచున్నాఁడు.

శ్రీదేవీ! నాచేతియందు సువర్ణవృద్ధిని జేయుము. శాస్త్రజ్ఞానాదులను గోరినవాఁడు తుచ్ఛమైన బంగారును గోరఁడు. కావున నిచట సువర్ణమనఁగా శ్రేష్ఠమైన స్తుతి. స్తుతి బ్రహ్మచర్యము, జ్ఞానము, అనువానిలో ఒకటిగాని, మూఁడునుగాని కోరుకొనును. ముముక్షుఁ డాఁగోరిన మోక్షమునకుఁ బరికరము లివియే. అమ్మను జక్కఁగా స్తుతించునేర్పు మొదటిది. అమ్మ స్తోత్రప్రియ. బ్రహ్మసమ్మితమైన బ్రహ్మాభిన్నయైన శ్రీదేవియందే చరించుట బ్రహ్మచర్యము. సర్వము అనఁగాఁ దానును దనకంటె వేఱుగాఁదోఁచు జగత్తును శ్రీమయమే, బ్రహ్మమయమే యనెడి తెలివితో

వర్తించుటయే వర్గము. అదే బ్రహ్మచర్యము. ఆ తెలివిని పెంపొందించి అది తనయధీనమందు నిల్పుమని కోరుటయే నాల్గవ యర్థనము (కోరిక).

శ్లో॥ న మాం త్యజేథాః శ్రితకల్పవల్లి!
సద్భక్త చింతామణి కామధేనో!
విశ్వస్య మాతర్భవ సుప్రసన్నా
గృహే కళత్రేషు చ పుత్రవర్గే॥ ౬౭

తా॥ శ్రీదేవీ! నీవు నన్ను విడువకుమా. నీవు నీయాశ్రితుల యెడఁ గల్పలతవు. భక్తుల యెడఁ జింతామణివి. కామధేనువవు. విశ్వమును గన్నతల్లివి. నా యిల్లు ఇల్లాలు బిడ్డలు అను వారి యెడ సుప్రసన్నవగుము.

వి॥ సాధకుఁడు శ్రీదేవి యాశ్రితపక్షపాతిని యని కడు నమ్మియున్నవాఁడు. కనుకనే యాజ్ఞాభంగము కాదను విశ్వాసముతోనే ఈమంత్రమును దర్శించుచున్నాఁడు. అమ్మ కృష్ణవేషముతో గీతయందు "నా భక్తుఁడు నన్ను విడువఁడు. నేనాతనిని విడువను" అని యభయదానము చేసిన మాట స్మరించుకొనియే భక్తచింతామణీ! ఆశ్రితకల్పవల్లీ! కామగవీ! యని పిలుచుచున్నాఁడు. ఈమూడును స్వర్గమందుండు ఆశ్రితసర్వకామప్రదములగు వస్తువులని ప్రసిద్ధి. అమ్మ విశ్వమాత కావున ఇమ్మూడునైతము తాను గన్నవే. తన సంతానమైన కొన్ని జడవస్తువులయందును, పశువులయందును

సైతము ఆశ్రితకామపూర్ణలక్షణవదాన్యత్వముతో వెలసినది. పౌరాణికగాథ ననుసరించి ఒక కవి శ్రీదేవిని గొనియాడుచు—

“సీతోదన్ జనియించి తావె వెలసెన్ నిష్కల్మషా కీర్తిన్
ధాత్రీజంబును దోయి చెయ్యియు వదాన్యత్వంబునన్ నీమహౌ
దార్యత్వంబు నుతింప నాతరమె! చింతాసింధునిర్మగ్నునిన్
భృత్యున్ మానము నిల్పుమమ్మ! శ్రితకల్పస్వర్గవీ! భార్గవీ!

అని వ్రాసెను.

సముద్రమథనకాలమందు నీతోఁ బుట్టినవైన ఆవికిఁ జెయ్యికిఁ జెట్టునకు, వదాన్యత్వము సిద్ధమైనపుడు వానిని గన్నతల్లివైన నీయెడ నది యెంతదూరి? యనెడి విశ్వాసముతో వర్ణించినాఁడు.

శ్రీదేవీ! నాగృహమందును, కళత్రమునందును, పుత్రవర్గమునందును, మిగులఁ బ్రసన్నవగుము. ఇచట యథార్థసాధకుని భావమేమనఁగా నీసేవకై నాయాభౌతిక శరీరమును సుషుమ్నాపథమనెడి (శీలము) గృహమును నిన్ను సేవించి సంపాదించిన కళత్రములను, అనఁగా శక్తులను ఆకళత్రముతోఁ గూడఁగాఁ బుట్టిన పుత్రవర్గమును అనఁగా వివేకజ్ఞానాదిసంపదను జెనకఁడఁ బ్రసన్నురాలవై సంరక్షింపు మని భావము.

శ్లో॥ ఆద్యాదిమాయే! త్వమజాండబీజం
త్వమేవ సాకారనిరాకృతిస్త్వం।

త్వయా ధృతా శాస్త్రవిధానసంఘా
శ్చిత్రం చరిత్రం తవ దేవి విష్ణోః ।　　　౬౮

తా॥ శ్రీదేవీ! నీవాద్యవు; ఆదిమాయవు. నీవు బ్రహ్మాండమునకు బీజమవు. నీవే సాకారవు. నీవే నిరాకారవు. ఈ బ్రహ్మాండజాలమంతయును నీచేతనే ధరింపఁబడుచున్నది. సర్వవ్యాపిని యైన దేవీ! నీచరిత్రము చిత్రము. వింతగొల్పునది.

వి॥ అమ్మా! ఆద్యులనఁబడు బ్రహ్మవిష్ణురుద్రాదులకును ఆదివైన బ్రహ్మశక్తివి. వారినందఱిని గన్నదానవు. ఏనాఁడు నీకు సృష్టివాంఛ కలిగినదో; నిర్గుణవు, నిష్క్రియవు నైన నీకు మాతృత్వవాంఛ కలిగినదో; అప్పుడే నీవు "మాయ" వైతివి. సర్వకారణధారాశక్తివి నీవు. బ్రహ్మాండమునకెల్లను బీజము నీవే. అనఁగా కారణమవు. చెట్టంతయు సూక్ష్మరూపమున విత్తనందిమిడి యున్నటులే, బ్రహ్మాండజాలమంతయు నీలో నిమిడి యుండును. దానిని సృష్టించు అనఁగా వెలిని బెట్టు వాంఛ నీకుఁ గలుగఁగానే నీవు మాతృత్వమునొందినావు. మాయవు అనిపించుకొందువు. "మాతృత్వం యాతీతి మాయా" వృక్షబీజదృష్టాంతమును గ్రహించి నిన్ను అఖండబీజము వంటిమి. సమస్తజగత్తులు; అనంతకోటిబ్రహ్మాండములు, ఈయనాదిసృష్టిచక్రమునకు సంబంధించిన పరివర్తనశీలపదార్థముల కన్నిటికి నీవొక్కతివే కారణమవు. కారణము రెండు విధములు – నిమిత్తము, ఉపాదానము. ఈ రెండును నీవే. మేము స్వప్నదృష్టాంతముచేనిది యించుక తెలియఁగలము. స్వప్నమందుఁ గాన

వచ్చు పదార్థములకు నిమిత్తము అనఁగాఁ గర్తయు; ఉపాదానము అను రెండును మనస్సుకంటెను వేఱేమియుఁ గానట్టులే, యీజాగ్రదవస్థయందుఁగానవచ్చు (అనుభవింపఁబడు) జగత్ప్రపంచమునకు నిమిత్తోపాదానములు రెండును నీవే. ఆత్మవు మాయవును నీవే. నిన్నుఁగొన్ని వంతులుగాఁ జేసికొని ద్రష్టగాను, దృశ్యముగాను వెలయుచున్నావు.

అమ్మా! ఒకప్పుడు జ్ఞానవృద్ధులైన నీబిడ్డలు కొందఱు "ఆత్మ జగత్కారణము కాదు. ఆత్మ నిర్గుణము, నిష్క్రియము, దానియందెట్టి కారణత్వము నుండఁజాలదు. జగత్తునకుపాదానకారణము జడప్రకృతి; చైతన్యస్వరూపాత్మకు సమీపముగా నుండుటవల్ల, నీజడప్రకృతియందగు పరిణామమే యీజగత్తు. మఱి నిమిత్త కారణమును నీయాత్మయందు లేదు. ఏలనఁ బ్రకృతికగు జగద్రూపపరిణామమును దర్శించుటయు నాత్మధర్మము కాదు. దానియందెట్టి కోరికయు లేదు. స్వప్రకాశస్వరూపమైన యాత్మయొక్క సమీపతావశమునఁ బ్రకృతియందుఁ జైతన్యధర్మము భాసింపఁజొచ్చును. దాని పరిణామమే యీజగత్తు" అందురు. ఇటులనెడి వారితో మాకెట్టి విరోధమును లేదు. మేము వారి ధిక్కారములను సైతము సత్యజ్ఞానముతో స్వీకరింతుముగాని అమ్మా! నీవు మాముందుఁ గేవలము వ్యష్టి భావములో నిన్ను వెలయించుకొనలేవు. గురురూపమున నావిర్భవించి విశిష్టభావముతోఁ గానవత్తువు. అజడప్రకృతియు నీవే. ఆత్మా! మాయమ్మా! ఆత్మయే మాయమ్మ కనుకనే ప్రకృతిరూపములో జగదుపాదానమును నీవే; కాని మఱేదియుఁ గాదు.

పరమాత్మా! మాయనమ్మా! నీవు చైతన్యస్వరూపవు. చిచ్ఛక్తివి కదా. నీ ప్రకృతి జడము, అచేతనము నగునని యెటులంగీకరింతుము? ఎటుల నమ్మెదము? చేతనమైన ఆత్మయొక్క ప్రకృతి అచేతనము కాఁజాలదు సరి కదా అచేతనాకారమునఁ జేతనయొక్క ప్రత్యక్షజ్ఞానమును గలిగింపఁగలది త్రిగుణప్రకృతి ఆత్మకంటె వేఱుగా నుండఁజాలదని కనుగొనునప్పుడే జడసత్తాభాసము కాదు (జడసత్త ప్రకాశింపదు) సూర్యునకుఁ గిరణములకుంబోలి ప్రకృతికి నాత్మకును అవినాభావవ్యాప్తి కలదు. అపుడు మంట దానిని జడమెటులందుము, అమ్మా! ఈయాలోచన ముండునంత దాఁక నే "నేను" ఉండునంతదాఁక నే, నీవు త్రిగుణప్రకృతివి. "నాప్రకృతి" యని నోర నందురే కాని, వాస్తవముగా "నేనే" ప్రకృతి "రాహువు శిరస్సు" అనఁగా నే రాహువు కంటె శిరస్సువేఱనుకొనునట్లు ఆమ్మాటయు నున్నది పురుష ప్రకృతులు, బ్రహ్మమాయలు, ఆత్మశక్తులు మున్నగు యుగ్మవాచకశబ్దములు (జంటలను దెలుపు మాటలు) ప్రయోగింపఁబడినను వాస్తవముగానవి కేవల మభిన్నములు. ఆత్మయే ప్రకృతిరూపముతో, మాయారూపముతో, శక్తిరూపముతో వెలయునపుడే యది ప్రకృతి, మాయ, శక్తి యనఁబడును.

ఒక శంక కలుగవచ్చును విశుద్ధబోధ "జ్ఞ" స్వరూపాత్మ జడప్రకృతిరూపమున అనఁగా త్రిగుణాకారమున నాకారిత మగునా? యని దీనికి సమాధాన మేమనగా ఆ"జ్ఞ" వస్తువునందు జ్ఞాతృజ్ఞేయజ్ఞానముల నడి మాడు

విశిష్ట భావములు వెలయును. నిర్గుణావస్థయందది యవ్యక్త ముగా నుండును. కనుకనే ప్రకృతికి మఱియొక పేరు "అవ్యక్తము", "జ్ఞ" నుండియే జ్ఞాతృజ్ఞేయాదిధర్మములు వెలయును. అవే త్రిగుణములు. జ్ఞానము-సత్త్వగుణము, జ్ఞాత - రజోగుణము, జ్ఞేయము-తమోగుణము. ఈమూడు వస్తువులును ఎక్కడనో మఱియొక చోటినుండి రావు. ఆ "జ్ఞ" వస్తువునుండియే ప్రకాశితము లగును. మూడవస్థలుగాను "జ్ఞ" ఆత్మవస్తువు సరిగా అటులే యుండును. ఇఁక ఆత్మ యందే జ్ఞాతృజ్ఞేయాది ధర్మములు ప్రకాశించి నామరూపాత్మక జగత్తు ప్రత్యక్షమగును. కనుకే అమ్మా! ఏవైపు చూచిన నావైపే ఎచ్చటఁజూచిన నచ్చటనే నీవిచిత్రవిలాసమును గాంచి ముగ్ధుల మగుచున్నాము. కనుకనే ఎచట నమ్మా! యని మేము పిలిచినను అచటనే "ఓ-ఓఁ"యనెడి నీబదులుమాట విని నీస్నేహాదరముల గర్వము ననుభవించుచున్నాము. కనుకనే దేవతలు నిన్ను స్తుతించునపుడు "హేతుః సమస్తజగతాం త్రిగుణా" యని ప్రకృతిరూపిణివైన నీయరుణచరణములందు వ్రాలిరి.

అమ్మా! నీవు త్రిగుణమూర్తితో జగద్రూపమునఁ బ్రత్యక్షమగుట యింత సత్యమైనపుడు మేమును దేవతలవలె నిన్ను జగద్రూపముగా నెందులకుఁజూడము? కుండ, కూజా చూచుటతోనే మన్ను గానవచ్చునుగదా; కుండలములు చూచుటతోనే బంగారు కానవచ్చును గదా; అటులే యీజగత్తును గాంచినంతనే నీదర్శన మెందులకుఁగాదు?

చిన్మయీ! నీవే జగత్త్రయినవో, నీవే నామరూపము లయినవో, నిన్నెందులకుఁ గనలేరు!

దోషములు కారణముగా నిన్నెఱుంగరు. దోషము లేవి? మొట్టమొదటి దోషము సంశయము; రెండవది అవిశ్వాసము. మేము కేవల నామరూపములనే చూడఁగోరుదుము. మేమెల్లప్పుడును పరిమితరూపమైన జడజగద్రూపముగానే దీనిఁజూచు నభిలాషము గలవారము. కనుకనే నిన్నుఁ గానలేము. మఱి యెప్పుడేని మెఱుపు మెఱసినట్లు క్షణస్థాయియైన అమ్మదర్శనము చేయు నిచ్ఛ రవ్వంత పొడమినను ఎంత సందేహము! ఎంత యవిశ్వాసము! కన్నుల దుమ్ము కొట్టి యెదుర నిల్చి యేమైనది? ఈజడమ్మూర్తిక అమ్మయా? యనుచుందును. అయ్యో! ఈజడజలము చిన్మయి అమ్మ కాఁగలదా? అనుచుందును. ఈవిధముగా మమ్ముల నారెండును (దౌర్బల్యములు) మోసపుచ్చుచున్నవి. అదే నీయీ ప్రకటవిశ్వమూర్తివిషయమున జడత్వమనెడి దట్టమైన తెరను ప్రాల్చుచున్నవి. కనుక రవ్వంత కోరిక కలిగినను వింతలో నంతరించి పోవుచున్నది.

అమ్మా! ఇంకెంతవఱకు నీ త్రితాపదగ్ధజీవకులమును మోసపుత్తువు? నీవే దోషములను సృజింతువా! నీవే నీయవయవములను దోషములతో నడ్డుపెట్టి యుంతువా? సరే, దీనివల్లనే నీవు మాకుఁబట్టువడవు. నిన్ను దోషమయినిగాఁ జూచుటే మాకన్నులకుఁ జిరకాలమునుండి యలవాటైనది. కనుక గుణమయినిగాఁ గనలేకున్నాము. దోషములను గూడ అమ్మరూపములుగానే తలంపఁగల్గుదుమేని మాయను

కూడ అన్నరూపముగా నంగీకరింతుమేని, ప్రకృతిని కూడఁ బురుషుఁడనియే గ్రహింతుమేని, మనసును కూడఁ బ్రాణమనియే యాదరింతుమేని, విషయములను కూడ భోక్తృరూపమున భోగింతుమేని, దృశ్యమును కూడ ద్రష్టృస్వరూపముగా దర్శింతుమేని, జడమును కూడఁ జీవముగా ననుభవింతుమేని, దప్పక అమ్మా! నీదోషావరణము దూరమై పోవును. తల్లీ! నీవు తక్క మిగిలిన దంతయు దోషమే. సర్వరూపములతో నీవొక్కతెవే యున్నావని తెలియఁగల్గిన పైని దోషమెక్కడిది! దోషము నీకంటె వేఱో వేఱుగా నుండునంతవఱకే నీవు ''న జ్ఞాయసే'' - తెలియఁబడవు. ఇదిగో! అమ్మా! ఈదోషములను మిథ్య యని, భ్రాన్తి యని, అభ్యాసమని, కల్పనామాత్రమని, తలంచి కేవలము నీవైపునకే చూపు సారించువారియందు సైతము ఇంతో యంతో దోషము నిల్చిపోయినది. మిథ్యయే యనుము; భ్రాంతియే యనుము; దోషదర్శనమే యగును. కనుక దోషములను నీకంటె వేఱుగా-అనఁగా నీకావరణముగాఁ గన్నంతదాఁక నే నీవు ''న జ్ఞాయసే'' అంతవఱకే నీవావృతవై యుందువు. అమ్మా! గీతయందు ''నీవే కదా పొగచే నగ్ని క్రమ్మఁబడినట్లు, ధూళి తెరచే నద్దము క్రమ్మఁబడినట్లును మావిచే గర్భము చుట్టఁబడి యున్నట్లును అజ్ఞానముచే జ్ఞానమావరింపఁబడి యుండునని'' చెప్పితివి. అజ్ఞానమే దోషము; అజ్ఞానముండునంతదాఁక జ్ఞానము ప్రకాశింపదు. ఇది సత్యమే. కాని, పొగ అగ్నితోనే పుట్టిన (సహజాత) దోషమైనట్లే, ధూళి తెర యద్దమునకుఁ దప్పకంటు నాగంతుకదోషమైనట్లే, మావి గర్భమును సంరక్షించు సహజగర్భావరణదోషమై

నటులే యజ్ఞానము జ్ఞానమునకుఁదప్పకగు సహజదోషము. అజ్ఞానము కూడ! జ్ఞానమే యని తెలిసికొనుటతోనే దోషము దూరమై పోవును, జ్ఞాన ముదయించును. అపుడు మఱి నీవు "న జ్ఞాయసే" కావు. "జ్ఞాయసే" యగుదువు. అనఁగా అపుడు నీవు జ్ఞానరూపముతోనే నిన్ను వెలయించుకొందువు. అమ్మా! అఖండబీజమవును నీవే, సాకార నిరాకారవును నీవే అని నిర్ణయించు పనియందు నిన్నుఁదెలియుటెట్లు! పైని చెప్పిన వానిలోఁ గొండంత రహస్య మిమిడియున్నది. అది హృదయంగమము కానప్పుడు నీ నిరాకారత, సాకారతయు హృదయంగమములు కావు.

సర్వాశ్రయా! అమ్మా! ఇంత తెలియరానిదానవైనను మేము హతాశులము కాము. అగు హేతువు లేదు. ఏలన నీవు సర్వాశ్రయవు. నీవు సర్వమునకును నాశ్రయవై యున్నావు. మేము నీయాశ్రితులము. సాధారణ సంభాషణ మందు "నీవు మమ్ముల నాడి నుంచుకొన్నావు" అందుము. నీవు సర్వాశ్రయవు మేము నీయాశ్రితులము. మేమే కాదు. అబ్జభవాండసంఘము అన్నియు నిన్నాశ్రయించి నీయొడిలోనే యున్నవి. నీవే సర్వసత్తారూపముగా వ్యాపించియున్నావు. అన్నిఁటిని ధరించియున్నావు. తల్లి తన సంతానమున కాశ్రయమై దానిని ధరించుట యెన్నఁడును దప్పనిది కదా. కనుకనే మంత్రమందు "త్వయా ధృతాశ్చాబ్జభవాండసంఘాః" అని సత్యము ప్రతిపాదింపఁబడినది. నీవు దేవివి. సర్వరూపములతోఁ బ్రకాశింతువు. ప్రకాశితమగు సర్వమును ధరించుట పెంచుట మున్నగు పనులు నీవి. నీవు విష్ణువవు. (వ్యాప్తి

లేక విష్ణుః) జగదాకారముతోను, అంబాత్మకారముతోను వ్యాపించియున్నావు. కనుకనే విష్ణువవైన సర్వవ్యాపినివైన నీచరిత్రము చిత్రము, అని సాధకుఁడుగ్గడించిన ఈమంత్రము చిరస్మరణీయము.

శ్లో॥ బ్రహ్మరుద్రాదయో దేవా వేదాశ్చాపి న శక్నుయుః ।
మహిమానం తవ స్తోతుం మందోఽహం శక్నుయాం
కథమ్॥ ౨౯

తా॥ బ్రహ్మరుద్రాదులైన దేవతలును, వేదములును, నీమహిమను స్తుతించుటకు సమర్థములు కావు. జడుఁడనైన (బుద్ధిహీనుఁడనైన) నేను నిన్ను స్తుతింపఁజాలుదునా!

వి॥ ఆద్యులు ప్రభువులు నను విశేషణములతో నుగ్గడింపఁబడువారలు సైతము నిన్నుఁగొనియాడఁజాలరు. వారు నీ పెద్దకొడుకులు. యథార్థముగా నిన్ను నుతింపఁగలవారలు వారలే. వస్తువుతోఁబూర్ణపరిచయమును, దాని జ్ఞానమును గలవారలే దానిని స్తుతింపఁగలరు. అట్టివారలే నీస్తుతియుం దనసమర్థులఁట. వారియెడ నిన్ను స్తుతింపఁజాలని దోషము లుండవలయును. ఆదోషమేమై యుండును? మొట్టమొదటి దోషము సంశయము. రెండవది అవిశ్వాసము.

అమ్మా! మేము నిన్నుఁదెలియుటెట్లు? నీవు మాకే యజ్ఞేయువు కావు. బ్రహ్మవిష్ణురుద్రాదుల ధ్యానమునకును నీవగమ్యవు, కనుకనే నీవు మాస్తుతుల కందవు. ధ్యాత, ధ్యేయము, ధ్యానము, స్తోత, స్తుత్యము, స్తుతి, జ్ఞాత,

జ్ఞేయము, జ్ఞాతము, అనెడి త్రిపుటి ఉండునంతదాఁక నీ యథార్థస్వరూపము వెల్లడికాదు, కారియని, కాఁడని విశిష్ట బోధముండునంతదాఁక నీపరమాత్మస్వరూప మెటులు ప్రకాశించును! అహమ్మ 'నేను' ఉండునంతదాఁక నీవురావు. 'నేను' తొలఁగిపోయిన తరువాత నపుడు నీవు వత్తువు. అపార చిత్సముద్రమందు విశిష్టమైన ఈ "నేనను" బూర్తిగా నొక్కసారి ముంచివేయునంతదాఁక నేవిధముగాను నీవాత్మ రూపముతోఁ బ్రకటవు కావు. కనుకనే నీవు స్తుతికందకున్నావు. వేదములు అనఁగా ఆత్మానుభవజ్ఞానమును వెల్లడించు మాటలు వానియందైన స్తుతి నిన్నుఁగూర్చి వెలిలేక యున్నదా! యన్నచో "యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ" వేదవాక్యములును మనస్సుతో నిన్నుఁబొందఁ జాలక వెనుకకు మరలిపోయినవఁట. నీవు వేదవేద్యుడవని విను చుందుమే. ఇందసత్యమేది! మనసున నేదేనిఁ జిన్నదోష మంటియుండకున్న నది నిన్నుల పూర్తిగా నెఱుఁగజాలదు. నిన్నుఁగూర్చిన లక్ష్యార్థము దానికిఁ బూర్తిగా గోచరింప లేదేమో. అగుచు. దానినంటియుండు "నేను" చిత్సముద్ర రూపిణివైన నీలో మాఁడుమున్నలు పెట్టియుండదు. అణ వాది మాలిన్యములు పరిశోధితములై యుండవు. ఆవాక్య ములు నిన్నెంచి చెప్పఁబోయి ఇది కాదు, ఇది కాదు (నేతి నేతి.) యన్ననే కాని, ఇదే – ఇదే యనలేక పోయినవి. యుగయుగాంతరములనుండి, జన్మజన్మాంతరములనుండి, ఆ నేతి నేతి వాక్యభావములను సహితము హృదయంగమ మొనర్పలేని నేను నిన్నెట్లు నుతింపఁగలను. నీవు భాషా రూపిణివయ్యు భాషాతీతవు; జగద్రూపిణివయ్యు జగదతీతవు;

గుణమయియవయ్యు గుణాతీతవు. లలితవు. "సర్వమతీత్య లలతీతి లలితా" అన్నఁటని మాట ప్రకాశించుదానవు. అట్టి నిన్ను స్తుతింపఁబూనుట జేనతో నాకాశమును గొల్వఁబూనుట వంటిదే. కనుక దేవీ! నాజీవత్వాహంకారమును జంపి మానసికదోషములైన సంశయావిశ్వాసములను దుడిచి వేసి యపుడు వెలితిలేని భాషాసంపదను బ్రసాదించి నిన్నెంచు కంత స్తుతింప వలఁతిగాఁ జేయుమనుచుఁ బ్రార్థించుచున్నాఁడు.

శ్లో॥ అంబ! త్వద్వత్సవాక్యాని సూక్తాసూక్తాని యాని చ।
తాని స్వీకురు సర్వజ్ఞే! దయాళుత్వేన సాదరమ్॥ ౨౦

తా॥ అమ్మా! నీయాబిడ్డని మాటలు సూక్తములైనను అసూక్తములైనను నీసహజదయాళుత్వముతోను గన్నబిడ్డల యెడనైన సహజాదరముతోను గైకొనుము. (అంగీకరింపుము).

వి॥ శ్రీదేవీ! నీవంబవు. (అం = పరమాత్మానం, బమతి = వెడలఁ గ్రక్కునది = (తెలియఁజూపునది) అనఁగా ఆత్మజ్ఞానమును గల్గించునది. అంబ యనెడి సంబోధనముచే మాయాత్మవైన నీ తెలివిని నీవే పెట్టవలయును. "బుద్ధియోగం దదామ్యహమ్" అని ఒకప్పుడు నీవే యభయప్రదానము చేసితివి. కావున నిన్నుఁ దెలుపు మాటలెన్ని యున్నను, అంబాశబ్దమునకు సాటిరావు, అని యటులు పిలిచితిని. దయాళుత్వాదరములు అమ్మసొమ్ములు. ఈశబ్దమొక మహామంత్రము. (అమ్మతో ముచ్చటలు అను నా గ్రంథమందు దీనిని గూర్చి వ్రాసిన ఒకపద్యమును జూచునది.) అమ్మా!

ప్రేమమే నీస్వరూపము. అందఱు నీబిడ్డలు. అయినను వచ్చియు రాని తొక్కు పలుకులతో నుతింపఁబూను బిడ్డఁడనైన నేను నీపరమప్రేమదయాదిత్వములకుఁ బాత్రుఁడను. ఇంతవఱకు నేనాడిన మాటలలో సూక్తములు, నసూక్తములును గలవు. అవి ఎట్టివైనను నీవంగీకరింపఁదగు ననుచున్నాఁడు. సూక్తములనఁగాఁ జక్కఁగా అనుభవజ్ఞానముతో అన్వర్థముగా వెలువడుమాటలు. సు+ఊ+ఉక్తము= చక్కఁగా మహావిద్యేశ్వరినిగూర్చి చెప్పఁబడినది. "మహావిద్యేశ్వరీ శాంతిర్వ్యాధరాహ్వాణే మహేశ్వరః" (మంత్రాభిధానము.) ఊకారమునకు మహావిద్యేశ్వరి అని, మహావిద్యేశ్వరుఁడని అర్థములు గనుక జగజ్జననివియు, మహావిద్యేశ్వరివియు అయిన నిన్నుఁగూర్చి (మహాలక్ష్మినిగూర్చి) అనుభవజ్ఞానముతోఁ జెప్పఁబడిన శక్తికంటె వేఱుకాని మహేశ్వరునిగూర్చియు లెస్సగాఁ జెప్పఁబడినమాటలు. సూ+ఉక్తము= తల్లినిగూర్చి చెప్పఁబడినమాటలు. ఇఁక అసూక్తాని = అ+సు ఉక్తాని = అకారము విష్ణువును దెల్పును. అ=బ్రహ్మశక్తియైన "అ" శబ్దముచేఁ జెప్పఁబడు నిన్నుఁగూర్చి సు = లెస్సగా జెప్పఁబడినది, సమష్టివ్యష్టికుండలినీస్వరూపవైన నిన్నుఁగూర్చి చెప్పఁబడినది. "శక్తిః కుండలినీతి యా నిగదితా అ, ఉ, మసంజ్ఞా జగన్నిర్మాణే సతతోద్యతా (త్రిపురాసారము) సు+ఉక్తాని - కనుక విష్ణువునుగూర్చి" చక్కఁగాఁ జెప్పఁబడిన మాటలు. అ+సూ+ఉక్తాని జగజ్జనకులైన లక్ష్మీనారాయణులను గూర్చిన మాటలు. ఇన్నివిధముల భావములతో సాధకుఁడు "సూక్త, అసూక్త" అను మాటలను బ్రయోగించినాఁడు. అమ్మా! నామాటలు కొన్ని సూక్తములు కావు

అను నభిప్రాయముతోఁ గాదు. లక్ష్మీనారాయణులనెడి పేర్వఁ బరఁగు అభిన్నశక్తిశక్తిమంతులైన మిమ్ములఁగూర్చి యనఁబడిన మాటలని యభిప్రాయము. కనుకనే నీసహజదయాభ్యాదరములతోఁ గైకొనుమని ప్రార్థించుచున్నాఁడు.

శ్లో॥ భవతీం శరణం గత్వా కృతార్థాః స్యుః పురాతనాః।
ఇతి సంచింత్య మనసా త్వామహం శరణం వ్రజే॥ ౭౧

తా॥ అమ్మా! మున్నింటి సాధకులు మహర్షులు మున్నగువారు నిన్ను శరణు సొచ్చియే కృతార్థులైరనుట నెఱింగి అదియే పలుమారులు చింతించియే నేనును నీశరణము నొందుచున్నాను.

వి॥ పురాతనులనఁగా ఉపనిషదృషులు, వంశర్షులు, లేదితరులు నాకంటె ముందుండినవారు సర్వాశ్రయణీయవైన సర్వశరణ్యవైన నిన్నాశ్రయించి "అన్యథా శరణం నాస్తి" యని యాత్మార్పణము చేసి మోక్షలాభమనెడి ప్రయోజనము నొంది ధన్యులైరి. పరదేవతాశ్రితులకుఁ బరమఫల మిదియే

శ్లో॥ అనంతానంతసుఖద స్త్వద్భక్తా స్త్వత్పరాయణాః।
ఇతి వేదప్రమాణార్థి దేవి! త్వాం శరణం వ్రజే॥ ౭౨

తా॥ శ్రీదేవి! నీభక్తులు నీయందే పరానురక్తి చూపువారు. మనుజులు ఒకవస్తువునందో, ఒకవ్యక్తియందో, విషయములందో, నిరంతరాసక్తి చూపి చూపి, గానియందు సుఖము కానక ఆవిషయములు, ఆవస్తువులు, ఆవ్యక్తులు,

సర్వము నెవ్వరి స్వరూపముగో యూసత్యమును గనునంత దాఁక, సుఖముపేర దుఃఖమునే యనుభవించి ఆత్మజ్ఞాన ధుర్యజనతతో నపుడపుడు తాము చేయు సాంగత్య సంభాషణములవలన మేలొందుచుఁ గ్రమముగా సర్వము "శ్రీ" జ్ఞానానందస్వరూపశక్తివే—నీవే యని తెలిసికొన్నపుడు, కర్తృత్వభోక్తృత్వాదులన్నియు నీవియే యని కన్నవిడునపుడు, తమదృష్టి, మనస్సు, ఆలోచనము, మున్నగునవన్నియు, మున్ను పేనియందాసక్తములయ్యెనో ఆ విషయాదులనుండి మరలిపోయి నీయెడనే నిలచిపోవును. అపుడదే భక్తియనఁబడును, అదే పరానురక్తి యనఁబడును. అపరానురాగము కలవారే నీభక్తులు. ఇఁకఁ గ్రమముగా సర్వమందు నిన్నే చూచుచు నీవు కానిదియు, నీవు లేనిదియు లేదనెడి నిశ్చయగ్రహణముచేసి సర్వకర్మములు నీయందే యర్పించి నీయందే ప్రీతిఁజూపుచు, అప్రీతి,అనురక్తి,యనెడి తమలోఁ బెంపొందిన "శ్రీస్సర్వం" ఈనేనుసహితము "నీవే" యనెడినిజము మఱవకున్నవారే కీత్వత్పరాయణులు. అట్టివారు పొందెడి ఫలము అనంతానందసుఖమే. అంతములేని ఆనందమే. బ్రహ్మానందమే. శ్రీరూపానందమే. జ్ఞానానందమునే స్వరూపముగాఁగల నిన్నాశ్రయించిన సాధకులకు నిరానందచ్ఛాయ యైనను లేని నీ కాత్మార్పణము చేసిన భక్తులకు అనంతానందలాభమే ఫలమని వేఱ చెప్పనేల? అది సిద్ధము. దీని ననుభవించి చెప్పిన ధన్యతముల మాటలే వేదములు. బ్రహ్మభూతులైనవారు అనుభవజ్ఞానముతో లోకానుగ్రహకాంక్షతో వ్రాసి యుక్తిసంతతుల మేళవించి విడిచిన మాటల కూర్పులే గ్రంథములే వేదములు.

అమ్మా! లోకమాతా! విశ్వసనీయములు, అనుసరణీయములునైన యామాటలే నాప్రాణములై రక్షణము నీవల్లనే యనియు అనఁగా భవభయము తొలఁగుట నీవల్లనే యనియు నేను చేరఁదగిన కొంప నీవే యనియు నిన్నాశ్రయించితిని. "అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ"

శ్లో॥ తవ ప్రతిజ్ఞా మద్భక్తా న నశ్యంతీత్యపి క్వచిత్।
ఇతి సంచింత్య సంచింత్య ప్రాణాన్ సంధారయామ్యహమ్॥

తా॥ అమ్మా! నీభక్తులేనాఁడును నిన్నుఁబాసియుండరు, అనెడి మాటనే చింతించుచుఁ బ్రాణమును ధరించియున్నాను.

వి॥ అమ్మా! నీవొకప్పుడు శ్రీకృష్ణవేషముతో వచ్చుచు నితో "అన్నిఁటను నన్నే చూచుచు నాయందే యంతయునుఁ జూచు నాభక్తులను నేనట్టి యవస్థయందును, ఎట్టి వేళను, విడిచియుండను." అని నీవనిన మాటయే మాకుఁబ్రాణధారకమైన యభయవాక్యము. నీపైన యథార్థమైన భక్తి నిల్పుటకు సాటిలేని యుపాయమును అట్టి భక్తులకగు ఫలమును బోధించుచు, నీవనిన యమ్మాట యెంత మనోహరము, తల్లీ! ఆనీ యభయవాణి యెల్లప్పుడును స్మరణీయమే. మాహృదయములందుఁ దైలధారవలె నిరంతరముగా నదే చింతింపఁబడుచుండును. నిన్ను స్మరించినంతనే ఆయభయవాక్యము మాహృదయగుహాలందు మాఱుమ్రోగుచుండును. ఆ యుపాయమే, ఆనీ యభయవాణియే, ప్రాణధారకము గాకున్న నేనాఁడో నీతో నెడసిపోయి నిరాలంబులమై, వ్యర్థజీవులమై చెడియుందుము. ఏనాఁడో భక్తలోకమునుండి బహిష్కృతం

పఁబడి యుండుము. సర్వాశ్రయనీయవు, ధారణాశక్తిరూపిణి వియున్నైన నీవే మాలో సుస్మృతిరూపమున నిల్చి రక్షింపుము.

శ్లో॥ త్వదధీనస్త్వహం మాతస్త్వత్కృపా మయి విద్యతే।
యావత్సంపూర్ణకామః స్యాం తావద్దేహి కృపానిధే॥

తా॥ అమ్మా! నేను నీకు లోఁబడినవాఁడను. (అధీనుఁడను) నీకృప నాయెడఁగలదు. నేను సంపూర్ణకాముఁడనగుదాఁక; నీయాకృప నాయందుఁ బెట్టుచుండుము.

వి॥ అమ్మా! నీవే నాయేలికవు. ఏలికవైన నీకు లోఁబడి నీనియంత్రణమునే పాలించుచుందును. పైమంత్రమందు నీవు చూపిన యుపాయమును అనఁగా అంతట నిన్నే చూచుట, ప్రత్యేకపరమాణువు నిన్నుఁగానే చూచుట, నీయందే సర్వమును జూచుట, సర్వమునకు నీవే గుత్తగానున్నావని యనుభవించుట యను పరమోపాయమును మఱువకాచరించుటయే పనిగా నున్నవాఁడను. ఏలికవైన నీమాటకే లోఁబడియున్న భక్తుఁడను ఇట్టి యధీనత్వము నీకృపచేతనే కలిగినది. నీకృప నాయందున్నదని కృతజ్ఞుఁడ నగుచున్నాను. ఆనీ కృపయే నాయెడ లేకున్నచో నింతను విశృంఖలుఁడనై చెడియే యుందును. అంతట నిన్నుఁజూచుచు అంతయు నీయందుఁజూచుచుండు నేర్పు నీకృప లేనివారికిఁ గలుగదు. నీకృప నాయెడఁ జెదరకుండుట ననుభవించుచున్నాను. కావున నాప్రభ్వివైన నీకృప నేను పూర్ణకాముఁడ నగునంతదాఁక నాయభీష్టము పండుదాఁక అనఁగా నాకు ముక్తి లభించుదాఁక, జాఱ

నీకుమా. నీవు కృపాళువవి. తరిగిపోని దయయే నీస్వరూ
పము. అదియే సర్వమును లోఁబడఁజేయును.

శ్లో॥ క్షణమాత్రం న శక్నోమి జీవితుం త్వత్కృపాం వినా।
న జీవంతీహ జలదా జలం త్యక్త్వా జలగ్రహాః॥ 29

తా॥ అమ్మా! నీదయ లేనిచో క్షణమాత్రకాలమైనను బ్రతుకఁజాలను. లోకమున జలమందుఁబుట్టి జలమునే యాశ్రయించి యుండునవి జలమును వీడి బ్రతుకఁజాలవు.

వి॥ అమ్మా! నీకధీనుఁడనని, నీవే పాలికవగుటచేత నీకట్టుబాటులను మీఱక బ్రతుకుచున్నానని, నీకృప నాయందు నుండుట నిశ్చయమని ఆకృపాధార తెగకుండఁ జూడుమా యని చెప్పియుంటిని. ప్రాణమవునీవి, ప్రాణేశ్వరివి, నీకృపయే లేకున్న నాప్రాణము నిల్వదు. శవర్ణము, రేఫము, ఈకారము, అనువాని ఘటనమే శ్రీశబ్దము. జ్ఞానానంద స్వరూపశక్తివైన నీవే "నేను" అనిపేరితో నిందున్నంత కాలమే యాపేరిముందు శ్రీకారముండును, తరువాత నట్టి మహాత్ముని పేరును శ్రీపూర్వముగా నుండదు. నీవే మాయా శ్రయము. నీవే సర్వాశ్రయురాలవు. మఱియుఁ గృపామయి వైన నీలోనే పుట్టితిమి. నీలోనే యున్నాము. నీకృప లేనిచో చిన్మయువైన నీబిడ్డఁడు తానును చిన్మయుఁడని తెలిసికొన లేక శవప్రాయుఁడుగానే యుండును. ఎప్పటికప్పుడు మరణ భీతి నొందుచునే యుండును. దేహమే తానను కొనుచుండును. తన సత్యజ్ఞానానందరూపమును దెలియక క్లేశపడుచుండును. నీవే కరుణించి బుద్ధియోగమును బ్రసాదించి నా నిత్యత్వ

చిత్స్వజ్ఞానమును సడలనీయకున్నచో నా యానందరూపమప్పుడే తెలియఁబడును, అదియంతయు నీకృపచేతనే కలుగును. నీకృపయే మాకాధారము. ఈవిషయమునందుఁ బరిపూర్ణవిశ్వాసము మాకుఁ గల్గించుటకే నీసృష్టియందు జలమునఁబుట్టి జలమునే యాశ్రయించి యున్న జంతువులు ఆజలమును వీడినంతనే చచ్చుచుండుట మాకుఁ బ్రత్యక్షము చేయుచున్నావు. ఇచట జలజశబ్దమునకుఁ దామరలని చెప్పఁబూనినచో నది పొసఁగదు. ఏలనఁ దామరలను ద్రుంచి అనఁగా నీటినుండి తప్పించినపుడు వాడిపోయి చెడుట చూచుచున్నాము, కాని నీటినుండి తప్పింపక యున్నట్లె యుంచినను కొన్ని ఋతువులలో నవి తమంతనే శోభ చెడి దళములు రాలిపోయి నాళములు సహితము ఎండిపోవుట చూచుచున్నాము. కనుక జలజంతువులని గ్రహించుటే యుక్తము.

ఎటుచూచినను బరదేవీకృప గడింపనివాఁడు నిరాశ్రయుఁడై స్వస్వరూపజ్ఞానమును బొందఁజాలఁడనియు అది లేనపుడు పూర్ణకాముఁడు కాఁజాలఁడనియు నిశ్చయమను మాట సాధకుఁ డుద్ఘోషించుచున్నాఁడు.

శ్లో॥ హితా హి పుత్రవాత్సల్యాజ్జననీ ప్రస్నుతస్తనీ।
వత్సం త్వరిత మాగత్య సంప్రీణయతి వత్సలా॥ ౭౯

తా॥ శ్రీదేవీ! స్వభావముచేతనే తల్లి బిడ్డమేలు కోరునదే కదా. బిడ్డ నెనరుబికినంతనే తల్లి చన్నులు చేఁపును. అంతనే పరుగున వత్సమును సమీపించి పాలిచ్చి తనుపును.

ప్ర॥ కన్నతల్లీ! నీబిడ్డల మొఱ్ఱ నీచెవిని బడినంతనే నీచన్నులు చేఁపును. స్వభావముచే మాతృధర్మమది. కన్న దానవు కావునఁ బెంచెడిపని నీదియే. పోషణాద్రవ్యము నీతో సిద్ధముగా నుండును. ఆపోషణాద్రవ్యము తరుగని స్తన్యమనెడి జ్ఞానమే. అది నీస్వరూపమే. ఇప్పటి మాయాఁకలి తీర్చుటకు జ్ఞాన స్తన్యమే కావలయును. అది పెట్టి నీవే పోషింపకున్న మాకు శుష్కభావమేర్పడి (చిక్కిపోయి) నిన్నుఁబిల్వనైనను జాలనంతగా నీరసపడిపోదుమని నీవు చక్కఁగా నెఱుఁగుదువు. కావుననే పిల్పు మాఱిమునుబట్టి నిజముగా నాఁకలిగొన్నవాఁడెవ్వఁడో యెఱింగికొని తనివితీఱఁ బాలిత్తువు. లోకముల యాఁకటిమొఱ్ఱ విన్నంతనే నీమతి పోవును. కనుకనే పరుగున వత్తువు. ఇది నీశీలము. మమ్ములను సత్యమందుఁ బ్రతిష్ఠించి తొల్త బుద్ధియోగము నొసంగఁబూనుటే నీపాల చేఁపు. ఆపాళమునఁ బరుగున వచ్చి తనివార స్తన్యపానము చేయించుటే యథార్థస్వరూపజ్ఞానమును బెట్టుట. అప్పుడు మఱి మేము చిక్కిపోము. జ్ఞాన స్తన్యపానముచే నైన ప్రీణనము తఱుఁగదు. అశ్రద్ధ, అవిశ్వాసము, సంశయము, అనెడి దౌర్బల్యములు మఱి మాకుఁదోఁపవు. అమ్మా! నీవే జ్ఞాన స్తన్యపానము చేయింపకున్న "త్వమేవాహం" అనెడి సత్యమందెన్నఁటికైన నిల్వఁగల్గుదుమా! జననమరణచపేటముల వలనఁ దప్పఁగొనఁగల్గుదుమా! తల్లీ! జ్ఞాన స్తన్యపోషణచే మమ్ము రక్షింపుము. మామేలు కోరుదానవు నీవొక్కతెవే కదా.

శ్లో॥ యది స్యాం తవ పుత్రోఽహం మాతా త్వం యది మే రమే॥
పయోధరస్తన్యదయా సదాభి రక్షించ మామ్॥ ౨౨

తా॥ అమ్మా! రమా దేవీ! నేనే నీకొడుకునేని నీవే నాతల్లివేని జగజ్జననీ! నీపాలిండ్లవలన నట్లు స్తన్యమునకి దయామృతముచే సన్నాడింపుము.

వి॥ లోకమందు మనుజునకెట్టి దుఃఖము కల్గినను అమ్మా! యని లోఁ దల్లినే తలంచుట మాకనుభూతము. లెక్క లేని యోనులనుండి వెడలుచు వచ్చుచున్నాము. తల్లు లెందరైనో తండ్రు లెందరైనో చెప్పఁజాలము. శరీరధారులు దుఃఖము కల్గినపుడెల్ల అమ్మనే స్మరించుచున్నారు. కాని, తల్లి సాధారణదుఃఖములను బోఁగొట్టఁగలది కావచ్చును. కాని, సంసారదుఃఖమును బోఁగొట్టఁగలది కాఁజాలదు. అపని సకలజననియైన శ్రీదేవిదే. కనుక నే "రమే" - జన్మస్థితిలయతిరోధానానుగ్రహములనెడి యైదు జగత్క్రీడలు చేయుచు ఆనదించుదానా! యని పిల్చుచున్నాఁడు. సాధకుఁడు వెనుకటి మంత్రమందు స్తన్యపానము చేయించి తన్నుఁ బెనుపుమనెను. ఇపుడు అమ్మ పాలనెడి దయనే అమృతముగా భావించి దానితోఁ దన్నభిషేకింపు మనుచున్నాఁడు. జ్ఞానమనెడి స్తన్యముపెట్టి తనియింపు మనుటలో సాధకుఁడు తృప్తి నొందలేదు. ఏలనఁ దెలివిపాలు త్రావి తనియవచ్చును; గాని కాలకర్మవశమున ఆ తెలివి జాఱిపోవటాలు శ్రీమాత దయఁజూడకున్న నీగని కోరిక విఫలము కావచ్చును. కావునఁ దన్నంటిన అనాదియౌ మాలిన్యలేశము నిశ్శేషముగాఁ గడిగి

వేయఁజాలినవి. దేవీకృపామృతధారలే యగుటను వానితో స్నానము చేయింపు మనుచున్నాఁడు. అప్పుడే సంపూర్ణకాముఁడు కాఁగలఁడు. జననమరణబాధ మఱి కలుగనీయనిదే అమృతము. అది శ్రీమాతృదయయే.

శ్లో॥ మృగ్యో న గుణలేశోఽపి మయి దోషైకమందిరే।
పాంసూనాం వృష్టిబిందూనాం దోషాణాం చ న మే
మితిః॥ ౭౮

తా॥ అమ్మా! కొలటకే నెలవైన నాయందు వెదకఁ దగిన సుగుణము రవ్వంతయైనను లేదు. ధూళికణములకును వానచినుకులకును నాపాపములకును మేర లేదు.

వి॥ సాధకునకు దేవీసన్నిధిని నైచ్యానుసంధానము కంటె దయార్జనమునకును, దురితక్షయమునకును, వేఱొక యుపాయము లేదు. తన తప్పులను దానొప్పుకొనుటకంటె ప్రభుదయార్జనోపాయము త్రాణకారణము మఱియొకటి లేదు. కనుకనే ఎట్టి దేవీపూజయందును జేయు సంకల్ప వాక్యములందే దురితక్షయద్వారముననే భగవత్ప్రీతి కలుగు ననుచుఁబూజావసానమందు "పాపోఽహం పాపకర్మాఽహం పాపాత్మా పాపసంభవః। త్రాహి మాం కృపయా దేవి! శరణాగతవత్సలే॥ అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ। తస్మాత్కారుణ్యభావేన రక్ష మహేశ్వరి! యాని కాని చ పాపాని జన్మాంతరకృతాని చ, తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే..." అని తనపాపముల నొప్పుకొని శరణాగతవత్సలయైన దేవీసన్నిధిని దయాత్రాణముల

వేఁడుకొనుచున్నాము. ఇది నిత్యపూజలలో శ్లోక విధిగా సాగుచున్నది. పాపనిర్హరణమునకు అపరాధక్షమార్పణముతో దేవీకృపార్థనమేకర్తవ్యమని యెంచియే శ్రీశంకరాచార్యాద్యులైన సాధకోత్తములు అపరాధక్షమాకృపాభ్యర్థనమూలమే తరణోపాయమనుచు స్తోత్రగ్రంథము లనేకం వ్రాసిరి.

శ్లో॥ పాపినా మహామేవాగ్ర్యో దయాళూనాం త్వమగ్రణీః।
దయనీయో మదన్యోఽస్తి తవ కోఽత్ర జగత్త్రయే।

తా॥ అమ్మా! పాపులలో నేను మొట్టమొదటివాఁడను. దయాళువులలో నీవగ్రగణ్యవు. ఈ ముజ్జగములయందును నీకు దయనీయుఁడైనవాఁడు మఱొక్కఁడేడీ? నీయైశ్వర్యములలోను సర్వజ్ఞత్వము మొదటిది. కనుక పాపిసంఘమందు బ్రప్రథముఁడను నేనే యనుటకు మఱొక్క సాక్ష్య మక్కఱ లేదు. నీకే యెఱుఁగుదువు. నన్నుఁబోలిన పాపపంకనిమగ్నుల నెందఱినో దయతో నీవుద్ధరించుట విని కనియున్నాను. కాని దయాసుధాభిషేచనముచే రక్షితులైన వారటుండఁగా పాపిసంఘము వెలితి లేకుండఁ బెరిగిపోవుచునే యున్నది. అటులైనను నాయగ్రస్థానమును సంపాదించుకోనఁగల పాపి మఱెవ్వఁడును ముందునకు రాలేదు. దయామృతాభిషేకము చేసి రక్షింపఁగల వైశ్వర్యము నాది యనుచు మఱెవ్వరును ముందునకు రాలేదు. కనుక నే నాకంటె నీకు దయజూపఁ దగిన పాపి మఱెవ్వఁడును లేఁడని మనవి చేయుచు రక్షణమును గోరుచున్నానని నైచ్యానుసంధానపూర్వకముగా సాధకుఁడు ప్రార్థించుచున్నాఁడు. అమ్మా! అర్జునునకు బోధించునెపమున దయాపూర్వకముగా నీయభయహస్తము

నేత్రి, దయానవధిష్ఠైన నీవు, పాపావనపరాయణవైన నీవు, పుత్త్రోపకారధురీణమానసవైన నీవు పలికిన యథార్థమైన వాక్యములన్నియు మాకు స్థిరత గొల్పుటకే కదా. తల్లి వాత్సల్యము తెలుగనిదని విశ్వసించుటకే కదా. "అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ" యనెడి యార్తాక్రందనము నిన్నుఁ బుత్త్రస్నేహాభిముఖనుఁ జేసి పరువెత్తించి తెచ్చి దయాసుధాసారాభిషేచనపూతులఁ జేయు ననియే కదా మాయింత వేడికోలు.

శ్లో॥ విధినాహం న సృష్టశ్చే త్స్యాత్తవ దయా కుతః।
అగదో వా న సృష్టశ్చే దౌషధస్య స్పృహా కుతః॥

తా॥ దయావతీ! బ్రహ్మచేత నేనే సృష్టింపఁబడి యుండనిచో నీదయాశాలిత్వమునకు సార్థక్యమే లేకపోవును. లోకమందు వ్యాధులే లేకపోయినచో వ్యాధినిర్వారణశక్తి గల ఔషధుల పుట్టుకయే వ్యర్థము.

వి॥ నీసృష్టియందలి పదార్థములు సహజముగాఁ బరస్పరోపకారకములు, పరస్పరద్వేష్యములు, పరస్పరమైత్త్ర్యములునైనవి కానవచ్చును. అదిని "బహుస్యాం" అనుచు నీవు చేసిన బహుత్వసంకల్పమే ద్వంద్వములకుఁ గారణము. ఈవైచిత్ర్యము నీచిత్రలీల జగదుపాదానకారణములైన తత్త్వముల యందే యున్నది. పరస్పరవిరుద్ధములైన ద్వంద్వములే లేకున్నఁ బునస్సృష్టికి బీజములే లేకపోయి నీచేతఁ దగినంత పనియే లేకపోయెడిది.

అన్నిఁటిమాట ఏల? పాపపుణ్యములు, దయాళుతా
నిష్ఠురతలు, అను నీద్వంద్వముల విషయమే మనకుఁ బ్రస్తుతము.
అంతయుఁ బాపమే యైనను, అంతయుఁ బుణ్యమే యైనను, నీ
చిత్రలీలకుఁ దావే లేదు. కనుకనే దయాళుతానిష్ఠురతలు
పరస్పరాపేక్షితములు కాక పోయినవి. ఇంత యూహించి
నీదయాళుత్వమునకు సార్థకతఁ గల్పింప నిస్సమపాపప్రకృతిగా
నీవే ఉత్పన్నియందు వెలసితివి. కనుక నిప్పుడు దయా
ళుతకుఁ బనిపెట్టుము. అటు చేసితివేని పాపపుణ్యములనెడి
రెండును లేని నీకమ్మని యొడిలో హాయిగా నిద్రింతుము.
నీబిడ్డలకు హాయిని (ఆనందమును) గల్గించునది నీదయాశీలమే
అను నిశ్చయముతోనే పలుమారు నీదయనే కోరుచున్నాను.
అఖండసచ్చిదానందరూపిణివైయును, అజ్ఞానము, నిరా
నందము, పాపము – పుణ్యము, పగ, చెలిమి, చలువ,
వేడి, సుఖము – దుఃఖము, వెలుగు – చీకటి అను నీవేష
ములు నీబహుత్వసృష్టివాంఛచే నైనవే. నీస్వరూపమైన
యానందమందే పుట్టితిమి; ఆనందమందేయున్నాము; ఆనంద
మందే చేరిపోవుదము. ద్వంద్వదోషములను తొలఁగించి
ఆనందమయునైన "నీవేనేను" అనెడి మాట మాలో నిల్పఁజెట్టి
నన్నుకులమునందుఁ జేర్పఁగలది నీదయాళుతయే, యనెడి
నిశ్చయ విశ్వాసభావములు ఇప్పటికిఁ గుదిరినవి. కావుననే
"తస్మాత్కారుణ్యభావేన రక్ష రక్ష మహేశ్వరి" యని
ఆత్మార్పణము చేసి నిన్నింతగాఁ బ్రార్థించితిని.

శ్లో॥ కృపా మదగ్రజా కిం తే హ్యహం వా కిం తదగ్రజః।
విచార్య దేహి మే విత్తం తవ దేవి! దయానిధే! ॥ ౭౧

తా॥ ఓ జననీ! శ్రీదేవీ! నీకృప నాకంటె ముందు పుట్టినదా? నేను దానికంటె ముందు పుట్టితినా? ఇది చక్కఁగాఁ దలఁచుకొని నాకుత్తరము నిమ్ము.

వి॥ అమ్మా! తిరుగని దయయే నీస్వరూపమని నారద భక్తిసూత్రములు, భాగవతము, మున్నగు పురాణములు, శాస్త్రగ్రంథములు, ఎన్నియో నొక్కఁజాటుచున్నవి. జన్మాంతరజ్ఞానము నాకు లేకున్నను ఈపుట్టువునందు మాటిమాటికి నీదయనే యనుభవించుచు నానందించుచున్న నీబిడ్డఁడను గనుక నిన్నుఁ గృపానిధీ! యని పిలుచుచున్నాను. సర్వజ్ఞవు, విశుద్ధాఖండజ్ఞానస్వరూపవు నైన నీమహిమాదులను దీనార్తి విచ్ఛేదనము, దాసవత్సలత మున్నగు ననన్యసాధారణశీలము ను నీకుఁ దలఁపించుటయు నొక దోషమే యైనను దీనుఁడు దయనీయుఁడు నైన వాఁడిట్టుల ప్రార్థింపకుండఁజాలఁడు. శ్రీదేవివి, ఆత్మవిద్యాస్వరూపిణివి నైన నీదయ ముందు పుట్టినదా! నేను ముందు పుట్టితినా? విచారింపుమా యనుటలోనే పరమప్రేమస్వరూపిణివైన నీదయయే ముందు పుట్టినదని నాపరమవిశ్వాసము ప్రతీతమగుచున్నది. కనుక "అహం బహుస్యాం" అనుచు నీచేసిన సంకల్పానంతరమే ఈ "యల్పాహంత" "నేను" పుట్టినది, కనుక నే జగత్కారణమునైన నిన్నమ్మా! యని మాటిమాటికి సంబోధించుట మానఁ దప్పను. "అమ్మా!" యనఁగానే నీసహజదయామూర్తి మాహృదయములయందుఁ బ్రతిఫలించును. బిడ్డఁడు కోరునది పెట్టుటే అమ్మపని. 'దేహి' యని సమీపించిన బిడ్డనికి "నాస్తి" యననిది కన్నతల్లి యొక్కతె. నీవు శ్రీమాతవు

కావున నిన్ను నేను గోరునది విత్తమే. లౌకికధనధాన్యాదికము సైతము విత్తమే; కాని ఏవిత్తము నీవలన లభించి నపుడు "భక్తసామ్రాజ్యదాయినీ"యనెడి నీ ప్రసిద్ధనామము సార్థకమగునో ఆవిత్తమే "శ్రీ" యనెడి పేరితో వెలయు బ్రహ్మవిద్య. విద్ + త - కనకనే "తవ విత్తం దేహి" యనుచున్నాను. ఏవిత్తము తుచ్ఛమై క్షణస్థాయియగునో ఆవిత్తము కాదు నా వాంఛితము. ఏవిత్తమును కలసినంత తోడ్తోఁ బెట్టియే నాకు అమ్మా! నీవు కోరఁదగినది నాయథార్థవిత్తము. బ్రహ్మవిద్యారూపము సుమా యని దానినే నన్నడుగుమనెడి వృత్తిరూపమున నిపుడు నామనసున వెలసి ఆదేశించితివి. "యాదేవీ సర్వభూతేషు వృత్తిరూపేణ సంస్థితా" నమస్తస్యై, నమస్తస్యై, నమస్తస్యై, నమోనమః" యనెడి మహామంత్రము మఱువక త్రికరణశుద్ధిగా నీకు మ్రొక్కుచు బ్రహ్మజ్ఞానమనెడి విత్తమును నాకుఁబెట్టి మోక్షసామ్రాజ్యాభిషిక్తుని జేసి నీ శ్రీమాతృనామమును సార్థకముఁ జేసికొమ్మని ప్రార్థించుచున్నాను. (దీని వ్యాఖ్యకై నాసాధనసామగ్రి నాలవమాటఁ జూచునది).

శ్లో॥ మాతా పితా త్వం గురు సద్గతీ శ్రీః
త్వమేవ సంజీవన హేతుభూతా।
అన్యం న మన్యే జగదేకనాథే!
త్వమేవ సర్వం మమ దేవి! సత్యం॥ ౮౨

తా॥ శ్రీదేవీ! నీవే మాతల్లివి, మాతండ్రివి, మా గురుఁడవు,మాసద్గతివి, నీవే మాసంజీవనమునకు హేతువవు.

ఓ జగన్నాయికా! నిన్నుఁదక్క వేఱొక్కరిని దలంపను నా సర్వము నీవే. ఇది నిజము.

ఓ అమ్మా! సర్వాశ్రయనీయ! సకలాంబా! నీవే నా తల్లివి. నాకే నీవు తల్లివి కావు సర్వమునకు నీవు తల్లివే. నీవు ప్రకృతిరూపముతో - శక్తిరూపముతో నీజగత్తును గర్భమందు ధరింతువు, ప్రసవింతువు, పోషింతువు. గనుక నీవే తల్లివి. అమ్మా! నీవు నాకే పితవు గావు సర్వమునకుఁ బితవు నీవే. బీజప్రదుఁడైన తండ్రివి నీవే. ప్రకృతిగర్భమునఁ బ్రతిబింబరూపమున బీజప్రదానము చేయుదువు. కనుకనే నీవు పితవు. అమ్మా! పరమాత్మస్వరూపవైన నీయందేనాఁడు సృష్టివాంఛ స్ఫురించినదో ఆనాటినుండి నీవే సగుణపరమాత్మవు, తల్లివి. బీజరూపముగా నీలోనే నిలిపియుంచుకొన్న జగత్తును మరల సృష్టించునపుడు, అనఁగా వెలికి విడుచునపుడు నీవే జగములఁగన్నతల్లివి. వానిని బరిపాలించి పోషించుట నీపనియే. మరల లోనికిముడ్చుకొని బీజరూపమున నుంచినపుడు నీవే తండ్రివి. కనుక ''నీవే తల్లివి తండ్రివి.'' అనుచున్నాను. ఇదే నీమాతృత్వము. జగత్తును బరిపాలించుటయు అనఁగా ఈశ్వరివై మామేలుకొఱకే నియమించుటయు నీపనియే కనుక జగన్నాయికే! జగన్నాథే! యని పిలుచుచున్నాను.

నీవే మాగురుఁడవు. గర్భమున ధరించుట ప్రసవించుటే కాక హృదయమందు ధరించి జ్ఞానస్తన్యముచేఁబరిపోషించుట పూర్ణజ్ఞానావస్థకుఁదెచ్చి మనమాతృపుత్రసంబంధమును బోధించి మాకన్నులు విప్పి ''నీవే నేనని'' యనుభ

నింపఁజేయుదువు. కావున నీవే మాగురుఁడవు. ఇది తెలియక జన్మజన్మాంతరములనుండి విస్మృతమైన దానిని స్మరింపఁజేసి జననమరణరూపచక్రములను దప్పించుదానవు. మాయథార్థస్వరూపమైన యమృతత్వమును గురుఁడవై తెలిపించి సంజీవనహేతుభూత వగుచున్నావు.

అమ్మా! నీవే మాసద్గతివి. ప్రతిజీవుఁడును, ప్రతివేగమందును నీవైపునకే పరుగున వచ్చుచున్నాఁడు. సచ్ఛబ్దవాచ్యమైన బ్రహ్మమవు నీవే. ఉపలభ్యమానగతిరూపమున నీవే వెలయుచున్నావు. నీవు స్వరూపముచే నిరాకారవు. నీవు నిత్యస్థిరవైనను జీవుల గతిరూపమున భాసిల్లుచున్నావు. అంధజీవులు నీయొక్కగతిమూర్తిని గానలేకుండుటచే హాహాకృతులై, భగ్నోద్యములై, విషణ్ణులై చెడుచున్నారు; తెలిసియో తెలియకో జీవుఁడు నీవైపునకే వచ్చుచున్నాఁడనుట తెలియలేకుండుటచేతనే స్వజనముతోనో, విత్తముతోనో, యెడబాటు కల్గినపుడు దుఃఖపడి చెడుచున్నాఁడు. జీవుఁడు నిన్ను మఱచుచున్నాఁడు. గాని శ్రీగురు రూపిణివైన నీవు మాత్రము జీవులను మఱువవు. జీవుఁడు నీగతిమూర్తిని జూచి యుద్యమ ముడుగఁ గోరినేని వానిలోలోన యొక యసంతృప్తి, యొక యపూర్ణత సర్వదా తలయెత్తుచునే యుండును. అదే నీగతిమూర్తి. నిన్నుఁజూచి యనాదరించి ప్రణమిల్లి దూర్తియనుగా నెంచి మోసపోవుచున్నాఁడు. నీవెంత సులువుగా దాఁటుచున్నావో తెలియలేకున్నాఁడు. తనకోరిన వస్తువొకటి లభించిన యుత్తరక్షణమందే మఱల జీవునిలో నసంతృప్తి తలయెత్తుచుండును

ఈయసంతృప్తి నీయొకనే పరిసమాప్తి నొందును. నీయందుఁ బూర్ణముగా నాత్మవిస్మృతి కలుగనంతదాఁక మాయసంతృప్తి యణఁగదు. శుద్ధబోధస్వరూపవైన నీయందుఁ జేరిపోఁగల్గుట చేతనే మాయతృప్తి తొలఁగి పరితృప్తి లభించును. ఈయవస్థను జేరఁజాలనంతదాఁక నీవే గతిరూపవైన జననమరణ పరంపరను దాటించుకొని పోవుచుందువు కనుకనే గురువు సద్గతియు నీవయి యున్నావని తెలిసి నీకాత్మార్పణము చేయఁ గల్గినపుడు సంజీవనహేతుభూతవును నీవయి చేయూఁత నిచ్చి నీమణిమందిరములోనికిఁ గొంపోవుదువు.

తల్లీ! ఇప్పుడు నిన్ను జగదేకనాథా! యని పిలువ మానఁగలమా? నిన్నుపేక్షించి యనృతత్వలబ్ధికై మఱి యొకరిని దలంచి చేసాఁపఁగలమా? కనుకనే నిజముగా నీవే మాసర్వమని విన్నవించుకొనుచున్నాము. ఇది సత్యము.

శ్లో॥ ఆద్యాదిలక్ష్మి ర్భవ సుప్రసన్నా
విశుద్ధవిజ్ఞానసుఖైకదోగ్ధ్రి।
అజ్ఞానహంత్రి త్రిగుణాతిరిక్తే।
సుజ్ఞాననేత్రే భవ సుప్రసన్నా॥ ౮౩

తా॥ ఆద్యులకును ఆదివైన లక్ష్మీదేవి! నీవు నామొదలఁ గడుఁ బ్రసన్నవగుము. రజస్తమస్సుల సంపర్కము లేని విజ్ఞానమును సుఖమును మాకుఁ గోరినపుడు పుష్కలముగా నిచ్చుదానా! అజ్ఞానము నణఁచివేయుదానా! త్రిగుణాతీతా! సుజ్ఞాననేత్రా! మాకు మిగులఁ బ్రసన్నవగుము.

51 సాధకుఁడు శ్రీదేవి తత్త్వస్వరూపాదులను దెలుపు నైదు విశేషణములతోఁ బిలుచుచు నామె సుప్రసన్నతనే యాచించుచున్నాఁడు.

అమ్మా! నీవు త్రిగుణాత్మికవు; అనఁగా గుణాతీతవు. అనఁగా సత్త్వరజస్తమస్సు లనెడి మూఁడు గుణములను అనఁగా మూఁడవస్థలను మీఱియున్న దానవు.

అమ్మా! త్రిగుణప్రకాశిక! అమ్మా! సత్త్వము, రజస్సు, తమస్సు ననెడి మూఁడు గుణములచేత నీ వ్యష్టిసమష్టిప్రకృతి వెల్లడియగుచున్నది. అమ్మా! నిర్గుణా! నీవు మొట్టమొదట నేకత్వబోధముతో సంబద్ధ వగునపుడు ఏకగుణితవైతివి; అదే సత్త్వగుణము. మఱి నీవు అనేకములగుటకుఁ గ్రియాశక్తిని ప్రకాశింపఁజేసినపుడు ద్విగుణితవైతివి. అదే రజోగుణము. మఱి నీవు అనేకములగుటకుఁ గోరుటే కాక నీ చైతన్యమయస్వరూపమును జగదాకారమున పరిణమింపఁజేసినపుడు మూఁడవసారి గుణితవైతివి. అదే తమోగుణము. సత్త్వగుణముగా నీ సత్, రజోగుణముగా నీ చిత్, తమోగుణముగా నీ యానందము ప్రకాశించును. సచ్చిదానందమయీ! అమ్మ! నీవు విశిష్టభావములతోఁ ద్రిధా నిన్ను విభజించుకొని మూఁడు గుణములతో గుణితవై, సమష్టిచే మహతివై ఆసురీదైవీప్రకృతిరూపములతోను, వ్యష్టిచే జీవప్రకృతిరూపములతోను, ప్రకాశించెదవు. ఇట్లెనరాని యవ్యక్తస్వరూపవయ్యును, నీవు పుత్రస్నేహప్రేరణముచే గుణత్రయమును వెలయింపఁజేయు ప్రకృతివి. దర్శనకారులు మూఁడు గుణముల సామ్యావస్థయే ప్రకృతి యందురు. అది యవ్య

క్తము కావున నసాధ్యము. నిన్ను మేము స్థూలేంద్రియములతో భోగింపఁగోరుదుము, స్థూలులమైపోతిమి. కనుక నీస్థూలభావమును సేవించి తృప్తినొందుచున్నాము. కానఁ త్రిగుణాత్మికమైన నీవ్యష్టిమూర్తియే మాకారాధ్యము. ఇఁక సమష్టిదాఁక నెఱిఁగినవారు హిరణ్యగర్భులు. వార లున్నతాధికారులు. వారు నీసమష్టి ప్రకృతిమహాదేవీమూర్తిని భావింతురు. మేము క్షుద్రులము. తెలివిలేని శిశువులము. ఆటబొమ్మలను ప్రేమింతుము. కనుక సర్వభావమయము, సర్వేంద్రియయుక్తమునైన నీవ్యష్టిప్రకృతియనునీమూర్తియే మాకుఁ బ్రియము. కావున నీవు మాయొక్క గుణత్రయప్రకాశినివే యగుదు. నీయీమూర్తిని భావింపఁగల్గునపుడే నీ మహామూర్తి జాడ దొరకునని మేమెఱుఁగుదుము. ఏమన ఈమూఁడుగుణములను బూర్తిగా లయమొనర్చుటకే నీవు కాలరాత్రి, మహారాత్రి, మోహరాత్రిరూపమున వెలయుదువు. ఈరాత్రిరూపమున వెలయుదువు. ఈ రాత్రిరూపమున వెలయుటే గుణాతీతావస్థ, త్రిగుణాతీతావస్థ.

ఎప్పుడఁ గాలము నైజము ప్రకాశింపదో యది కాలరాత్రి. సత్త్వగుణము లయించు చోటినే కాలరాత్రి యందురు. ఇటులే రజోగుణలయస్థానమునే మహారాత్రి యనియు,తమోగుణలయస్థానమును మోహరాత్రియనియుఁ జెప్పుదురు. మోహము, తమోగుణముయొక్క బహిర్వికాసము, దాని రాత్రి యనఁగా అప్రకాశము, లయస్థానము.

గుణత్రయ ప్రకాశినీ! తల్లీ! వ్యష్టిప్రకృతిరూపముతో నీవు మాతల్లివే. మరెవ్వరి తల్లివికావు. మాతల్లివే యని యటులు నిన్ను (మాయమ్మను) భావింపఁగా నీమూఁడు రూపములుఁ గనుగొందుము. ఇచ్చటనే యామూఁడింటి పూర్ణాభాసము చేసితివి. నీయామూఁడురూపములు నందే భాసించినవి. నీకాలరాత్రిరూపమున వెలసిన మాకాలజ్ఞాన మును దొలఁగింపుము. భూతభవిష్యద్వర్తమానములనెడి త్రివిధకాలప్రతీతి, గంభీరము, నంధకారమునగు క్షేత్రమందు (అప్రకాశయోగ్యమందు) విలీనమగుఁగాక. సర్వమును వర్తమానముగానే ప్రతీతమగును. అపుడు నేను గాలా తీతుఁడనై మృత్యుంజయుఁడ నగుదును. నీయరుణచరణ ములను హృదయమందుంచుకొని శివుఁడనగుదును. జీవత్వము పూర్తిగాఁదొలఁగిపోవును. ఇదే సత్త్వగుణలయము. మఱి మహారాత్రిరూపముతో వెలసి నీవు మామహత్తత్త్వపర్యం తము విలయమొనర్పుము. అపుడు నాక్రియాశీలత (రజో గుణమువలనఁ గలిగిన చాంచల్యము) లోపించిపోవును. నాకు నైష్కర్మ్యము లభించును. అపుడు నేను కేవలచైతన్య మయమైన యగాత్మబోధమందే మెలఁగుచుందును. మఱి మోహరాత్రిరూపముతో వెలసి నాజగన్మోహము సంసార భయమును బూర్తిగా విలుప్తము చేయుము. అపుడు నేను జయింపరాని మోహమును జయించి నిత్యచిన్మయమూర్తి యందే యెల్లప్పుడును మోహితుఁడ నగుచుందును.

అమ్మా! నీయామూఁడుమూర్తులు దారుణములు; బహుభయంకరములు. అవలఁ గాలశక్తి దుర్ధము; ఉగ్రత్వ

కాశము సుప్తము, మోహశక్తి వినష్టము. నీకాల (కృష్ణ) రాత్రిమూర్తిని స్మరించినంతనే జీవుఁడు భయంపడును. అమావాస్యనాఁటి ఘోరకృష్ణమేఘము క్రమ్ముకొన్న రాత్రి సూచీభేద్యాంధకారమునందును రవ్వంత వెలుఁగుండును గాని, అమ్మా! నీయాకృష్ణమూర్తియందిదియు నుండదు. సర్వవిధముల వికాసము లుప్తమైపోవును. ("న తత్ర సూర్యోభాతి న చంద్రతారకం నేమా విద్యుతో భాంతి కుతోఽయమగ్నిః" అదెట్టిదారుణమూర్తియో! అయినను నీస్వయంప్రకాశము. అనంతశాంతిమయము. అహంకారశరీరము నంటియున్న సర్వవిధజంజాలమును దొలఁగించి మనోబుద్ధిచిత్తాహంకారముల రాజత్వమును వినిపించి కేవలాత్మబోధమునకు గొంపోయి యుచ్చుట నిల్పును. రాత్రిరూపిణీ! తల్లీ! నీయా మహిమాతిశయ మెంత లోధనీయము. దానిని మాటలతోఁ వర్ణించుటెట్లు? అది దేవీపురాణమందొక శ్లోకమునఁ గానఁబడును. "బ్రహ్మమాయాత్మికా రాత్రిః పరమేశలయాత్మికా" జీవుని మాట లెక్కయేమి. పరమేశ్వరపర్యంతము విలీనమై పోవును. ఆబ్రహ్మమాయ యొక్కటే నీస్వరూపము. నీవు త్రిగుణాలయమునకై జీవభావపటమున నత్యంతభయప్రదములగు కాలరాత్రి మహారాత్రి మోహరాత్రిస్వరూపములతోఁ బ్రకాశింతువు.

విశుద్ధచైతన్యమందు అనఁగా నిర్వికల్పనిరంజనపరమాత్మసత్తయందుఁ గొంచెముగా ననాదిసిద్ధమైన యజ్ఞానమండును. ఆయజ్ఞానస్వరూపము "నేను నన్నెఱుఁగను" అను నీయదియు జ్ఞానముపైనే యున్నది. వలన "ఎఱుఁగను"

అను నీయజ్ఞానము సైతము వాస్తవముగా నొక జ్ఞానమే. ఈజ్ఞానమును అజ్ఞానమును నపూర్వముగా ననాదిసిద్ధముగాఁ జేరియుండుటే మాయ, లీల, పురుషప్రకృతిసంయోగము అనఁబడును. జ్ఞానమే దేనిస్వరూపమో యని మనసునందు "నేనెఱుఁగను" అన్నచో మనసు చేయు నావిచారమును లీలయేయనవలయును. నవయువకుఁడైన తండ్రి తనజ్ఞాన గౌరవమును మఱచిపోకున్నను, శిశువులైన తనబిడ్డలతోఁ దాను నొక బాలకుని భాతి యాటలాడి నిర్మలానందము ననుభవించునటులే యుండియుఁగదా; సరే యగుఁగాక; పరమాత్మ-చిన్మయుఁ డన్న "నన్ను నేనెఱుఁగను" అని యెఱుంగుటకై యొక్క-సారి యులికిపడును. అనఁగా ఆత్మస్వరూపము నెఱుంగుటకై యొక్క-సారి స్వేచ్ఛచేనగు నొక స్ఫురణము నొందును. (అనఁబొందును) ఒక చంచలత గానఁబడును. దీనిపేరే రజోగుణము.

ఈమొదటి స్పందనముతోనే దాని యిరుపంకెల మఱి రెండు స్పందనములు బయలుదేఱును. ఒకటి ప్రకాశము. రెండవది స్థితి. ఆప్రథమస్పందనముచేఁ బరమాత్మయందుఁ బ్రకాశించు విశిష్టభావము వలన తన్నుఁదాఁదెలియుట పేరే ప్రకాశము. సత్త్వగుణము. ఆప్రకాశాత్మకరజోగుణమునిల్పి వేయఁగల స్పందనము పేరే స్థితి - తమోగుణము.

ఈమూఁడును నొండొంటి సంసర్గము గలవి. ఒకదానిని విడిచి రెండవది యుండఁజాలదు. ఒకటి మఱియొక దానిని బూర్తిగా నణఁచివేయఁ బ్రయాసపడుచుండును. ఈమూఁడు గుణములును బహిర్ముఖస్పందనధర్మమునుంగలవి, జ్ఞానాజ్ఞాన

ములు రెండును ధరియున్న సత్త్వముపైనే ఈ త్రివిధస్పందనము లగును. కనుకనే వీనికి అజ్ఞానమువంక వికాస మున్నట్లైతే, జ్ఞానము వంకనుండగలదు. ఏస్పందనములు అజ్ఞానమును - దన్నుదాఁ దెలియకుండుటను తెలిపినవో, వాని పేరే "అసురులు". మరే స్పందనములు జ్ఞానమును - ఆత్మసత్తను జాగృతమును జేయుటకు సాయపడునో అవే "దేవతలు". (దైవీసంపత్తి) ఈవిషయము కేవలము సులభము కాదు. శాస్త్రనిరతత్త్వవిచారమందభ్యాసము లేని వారలకిది తెలియుట కష్టమే. కావున సంక్షేపము గాను, సులభముగాను, మును జెప్పిన విషయమునే పర్యాలోచింతము.

"నన్ను నేనెఱుఁగను" అనుకొని తెలిసికొనుటకై చేయు నుద్యమము పేరే రజోగుణము, ఈ ప్రయత్న ఫలము గాఁ గొంచకొంచము తెలియుటయే సత్త్వగుణము, అందాబోధమును బట్టియుంచుటయే తమోగుణము. అవే యోగశాస్త్రమందు ప్రఖ్యా ప్రవృత్తిస్థితులనియు, శాంతఘోరమూఢావస్థలనియు వ్యవహరింపఁబడినవి. అవే గీతలందు ప్రకాశ ప్రవృత్తి మోహములను పేళ్ళతోఁ జెప్పఁబడినవి. 14 అధ్యా॥ 22 శ్లో॥ చక్కఁగా నమ్మదిగా నీత్రిగుణస్వరూపమును మనసునకుఁ బట్టించుకొనుటతప్ప దేవాసురసంగ్రామరహస్యము నెఱుఁగుటకు మఱియొక యుపాయము లేదు. సత్త్వగుణము ప్రకాశశీలభావము; రజోగుణము - క్రియాశీల భావము; తమోగుణము - ఈ రెండింటిని ధరించియుంచు (నిల్పియుంచు) భావము. ఇవి యెల్లప్పుడును బరిణామములు - పరివర్తనశీలములు. జడజగత్తు ఈమూఁడుగుణముల పరిణామమే. బ్రహ్మ

మొదలు జడపరమాణుపర్యంతము నంతయు నీమూఁడు గుణముల సంయోగ వియోగముల సమ్మిశ్రణములు తక్క మఱేమియుఁగాదు.

సుఖదుఃఖాదులును త్రిగుణాత్మకములే. ఎక్కడ అన్యాధిక క్రియాశీలత (చేష్ట) వలన అత్యల్పమైన యాత్మబోధ స్ఫురణమగునో, దానినే లోకమందు దుఃఖమందురు. ఏలనఁగా అచటఁ గ్రియాభావ మధికము. ప్రకాశభావము తక్కువ. ఎచ్చట సత్త్వగుణక్రియ-అనఁగాఁ బ్రకాశభావము అధికమును, రజోగుణక్రియ (చంచలత) తక్కువయో అదే సుఖము. మఱి తమోగుణక్రియ ప్రబలమై ప్రకాశభావము బొత్తిగానుండక సుఖదుఃఖము లింతయుఁ దెలియఁబడనప్పుడు దానిపేరే మోహము. సత్త్వగుణముయొక్క చరమపరిణామము అఖండప్రకాశము అనఁగాఁ కేవలాత్మబోధస్ఫురణము దానినే విశుద్ధాత్మబోధమందురు. ఆయవస్థను జేరునపుడే రజోగుణముయొక్కయును, చరమపరిణామము గూడను. దీని పేరే పరవైరాగ్యము, అనఁగా "నేనెవరు" అనుదాని నెఱుంగుటకైన యుద్యమము మఱి లేకుండుటయే. ఇట్టి తమోగుణముయొక్క చరమపరిణతి నిరోధము; అనఁగా మఱి రజోగుణము (జాగృతము కాకుండ) లేవకుండ నణఁగించి యుంచుటే.

ఈవిధముగా మూఁడు గుణములకు రెండు వైపు లేర్పడినవి. ఒకవైపు సృష్టిస్థితిప్రలయములు, జీవజగత్తు, జననమరణములు, సుఖదుఃఖములు, మున్నగునవి. ఇఁక రెండవవైపు—అఖండప్రకాశము; పరవైరాగ్యము, నిరో

ధము ఇంకను సరళముగాఁ జెప్పుచో—ఒకవంక భోగము; రెండవవంక అపవర్గము.(ముక్తి) మూఁడుగుణముల భోగాభిముఖగతి పేరే అసురభావము, అపవర్గాభిముఖగతి పేరే దేవభావము. ఏనాఁడీ సంగ్రామము సమాప్తమగునో యానాఁడే జీవుఁడు గుణాతీతుఁడై పోవును. భోగాపవర్గములు, బంధనముక్తులు, అనుభవము పూర్తిగాఁ దొలఁగిపోవును.

అమ్మా! ఈ త్రిగుణాతీతావస్థయే యథార్థసాధకుఁడు కోరునది. నీవు ప్రసన్నవైనపుడే మాలో ననుక్షణము జరుగు దేవాసురయుద్ధము శాంతించి నానాసద్భ్రమములు నణఁగి పోవును. కాని దానికిగు పరికరమును నీవు పట్టవలసినదే. కనుకనే "విశుద్ధ విజ్ఞానసుధైకదోగ్ధ్రి!" నిర్మలజ్ఞానానందామృతధారలచే మమ్ములను దనుపు కామధేనువ వని నీ యనన్యసాధారణ పుత్త్రస్నేహమును స్తుతించుచున్నాను. నీ ప్రసన్నతయే మా తెలివి కంటిని విప్పి యాత్ర తుదముట్టించి మఱలిరా నక్కఱలేని నీ మణిమందిరమును జేర్చును.

శ్లో॥ అశేషవాగ్జాడ్యమలాపహారిణి
నవం నవం స్పష్టసువాక్ప్రదాయిని!
మమైహి, జిహ్వాగ్రసురంగనర్తకి!
భవ ప్రసన్నా వదనే చ మే శ్రీః॥

తా॥ భక్తుల వాగ్జాడ్యమును బోఁగొట్టుదానా! ఎప్పటి కప్పుడే క్రొత్తలును గోమలములు నైన మేలిమాటల నిచ్చుదానా! మేలిమాటల రూపమున మానోర నుదయించుదానా! నానాలుక యనెడి రంగమందు నాట్యము చేయుదానా! రమ్ము, శ్రీదేవీ! ప్రసన్నవగుము.

వి॥ సాధకుఁడు క్రొత్తక్రొత్తమాటలతోను, బ్రాంతప్రాంత మాటలతోను నింతవఱకుఁ జేసినది స్తుతియే యైనను, స్తోత్ర ప్రియయైన శ్రీదేవిని స్తుతించియుఁ దనివి తీఱక భాషాస్వరూపిణియైన వాగ్దేవతవు నీవే యనుచు స్తుతిరూపమైన దేవీ ప్రసన్నత్వలాభోపాయమును గొప్పగాఁ బెట్టుమనుచుఁ గోరుచున్నాఁడు.

లో నిముడని యానందము వెలిని నాట్యరూపముననే వెల్లడియగుట యెల్లరకు ననుభూతము. అట్టి యానందమయి, వాగ్రూపిణి. ఆమె ప్రసన్నతను గోరి భక్తుఁడు స్తుతింప నెంచినపుడు మనోహరములైన యర్థయుక్తములైన మేలిమాటలే కదా; సాధనములు, ఆమాటలు సైతము శ్రీదేవీస్వరూపమే. స్తుతిసంకల్పము సైతము పరావాగ్రూపిణియైన యమ్మదే. ఏలన "నేను" రూపముతో నున్నదమ్మయే. సంకల్పము కలిగినంత నది తడవు లేక పశ్యంతి మధ్యమా వైఖరీ క్రమమున నుచ్చరించును. కనుకనే "స్మరామి తాం పరాం వాచం పశ్యంత్యాదిక్రమాశ్రయాం నానావిధమహాకార రసానుభవకారణాం" (సౌభాగ్య లక్ష్మీ హృదయస్తుతి) అమ్మా! పలువిధములైన యాకారములతో వెలయు శృంగారహాస్యకరుణాది నవరసముల యనుభవమునకుఁ గారణభూతమైనట్టియు, నానావిధమహాకారములతో వెలయు(రస)ఆనందస్వరూపబ్రహ్మము ననుభవించుటకు హేతువైనట్టియుఁ, పశ్యంత్యాదిక్రమము నాశ్రయించి మూలాధారమునుండి యుచ్చరించి విశేషరూపమున శ్రోత్రకర్ణపేయముగా వైఖరీనామముతో వెలువడు

పట్టియు నిన్ను స్మరింతునని సౌభాగ్యలక్ష్మిని శివానంద యోగీంద్రుడు పరావాగ్రూపిణిని శ్రీదేవిని స్తుతించెను. పరాశక్తియే మనుష్యునందు సంకల్పము కలిగినంతనే అకారాదివర్ణాకారంగ మాతృకాసన్నివేశరూపమును తద్వర్ణ ఘటనమైన పదరూపమును తత్పదఘటనమైన వాక్యములు అనువాని రూపముతో దానే వెలసి వాఙ్మయరూపిణియై సర్వరసానుభవకారణమై యొప్పుచున్నది.

భాషోచ్చారణాధికారులైన మనుష్యుల జిహ్వాలన్నియు భాషారూపిణివైన నీవు నర్తించుటకుదగిన రంగములే. నీ నాట్యరంగమైన నానాలుక సర్వదా నిన్ను స్తుతింపనే సిద్ధముగానుండి లాలసపడుచుండును. ఘల్లు ఘల్లుమనుచు సార్థములైన వాక్కుల వేగముతో వెడలుటే నీనాట్యము, నర్తకివి నీవే, నర్తనము నీవే, సిద్ధపురుషుడైన పోతన కవియు "తల్లీ నిన్ను దలంచి పుస్తకము చేతం బూనితిన్; నీవు నాయుల్లంబందున నిల్చి జృంభణముగా నుక్తుల్ సుశబ్దంబు శోభిల్లం బల్కుము నాదు వాక్కునను సంప్రీతిన్" అని ప్రార్థించెను. శబ్దమయీ! నానోట నీవును నటులే వెలువడి యర్థయుక్త మృదుమధుర శబ్దములరూపమున తాండవించుటకు ప్రసన్నవై రమ్ము. అప్పుడే మనసార నోరార నిను స్తుతించి కృతార్థుడ నగుదును.

శ్లో॥ సమస్తసంపత్సు విరాజమానా
సమస్త తేజస్సు విరాజమానా।
విష్ణుప్రియే! త్వం భవ దీప్యమానా
వాగ్దేవతా మే భవనే ప్రసన్నా॥ ౨౫

తా॥ ఓ విష్ణువల్లభా! శ్రీదేవీ ఎల్లసంపదల రూపమున విరాజిల్లుదానవును; సర్వతేజస్సుల రూపమునను శోభిల్లు దానవును; వాగ్దేవతారూపమునఁ బ్రకాశించుదానవును, నీవు ప్రసన్నురాలవై నాయింట నిలువుము.

వి॥ ఎట్టి సాధకజీవుఁడును మోక్షమునే కోరుచుండును. కనుక సాధకుఁడు మోక్షార్థియైనవానికి అవశ్యక పరికర మనుచు నీవే శ్రీకృష్ణ వేషముతో నర్జునునకు వివరించిన దైవీసంపదను (1) మృత్యుభయము లేకుండుట. (2) అంతఃకరణశుద్ధి. (3) ఆత్మజ్ఞానము కలిగియుండుట. (4) సాత్త్విక దానము. (5) బాహ్యేంద్రియనిగ్రహము. (6) తెలివితోడి ఈవి – ఇచ్చువాఁడు; పుచ్చుకొనువాఁడు; ఇచ్చుట; ఈయఁబడినది; యను నిమ్మూఁడును నీస్వరూపమే అను తెలివి. (7) వేదశాస్త్రరతి. (8) తపస్సు (9) నిష్కాపట్యము (10) ఏప్రాణికిని బాధ కలిగింపకుండుట (11) సత్యసంధత (12) కోపము లేకుండుట (13) కర్మఫలము నాశింపకుండుట (14) శాంతము (15) కొండెములు చెప్పకుండుట. (16) భూతదయ (17) విషయములందనాసక్తి (18) మృదుత్వము (19) లోకనిందితకార్యము లందెడ సిగ్గు (20) చంచల స్వభావము లేకుండుట (21) ప్రతిభ (22) ఓరిమి (23) ధైర్యము (24) బాహ్యాభ్యంతర శుచిత్వము (25) ద్రోహచింత లేకుండుట (26) అనభిమానముఁ గోరుచున్నాఁడు.

తేజస్సునకు మనము చెప్పికొనఁదగిన ప్రధానార్థము జ్ఞానము, మఱియు బలము. సాధకునకు వలసినది శ్రద్ధావిశ్వాసముల నెడి బలము. సర్వేంద్రియాధిష్ఠాన చైతన్యవర్ణ

ముగానుండి సకలకార్యక్షమముగా దాని నుంచుట యుక్త పనియే. కనక అట్టి తేజోరూపముతో నాలోఁ బ్రకాశింపుమని కోరుచున్నాఁడు. సర్వవ్యాపకశీలుఁడై విష్ణునామమున వెలయు పరమేశ్వరునకు నీవు వల్లభవు. శక్తి శక్తిమంతులైన మీకభేదమని యెఱింగియే, "విష్ణుప్రియే!" యని పిలుచుచున్నాను. దీప్యమానా = జాగతిక విషయాసక్తిని హరించు జ్ఞానరూపమున వెలుగుచున్నదాన వగుచు నాయెడఁ బ్రసన్నవై నాయింట-(నాభవనమందు) వార్దేవతవై నిలువుము. అనఁగా స్తుతించి స్తుతించియుఁ దనివితీఱకున్న నాలో నీవు హార్దేవతాస్వరూపమున నిల్చి మృదువులు; అర్థ్యములు; స్తుతియోగ్యములునైన మాటల కలిమిగా వెలయు దయఁజూడుము. అని యర్థించుచున్నాఁడు.

శ్లో॥ భక్త్యా నతానాం సకలార్థదే త్వం
ప్రభాసు లావణ్యమయాసు దోగ్ధ్రీ।
సువర్ణదే! త్వం సుముఖీ భవ శ్రీః
"హిరణ్మయే! మే భవ సుప్రసన్నా॥ ౧౬

తా॥ శ్రీదేవీ! భక్తితో నమస్కరించువారికి నాలుగు పురుషార్థముల నిచ్చుదానా! ధనము కుప్పలముగా నొలికించుదానా! కాంతి నిచ్చుదానా! జ్ఞానమును బెట్టుదానా! నాయెడఁ బెడమొగము పెట్టకుము. శివశక్తీ! ప్రసన్నురాలవగుము.

వి॥ ఆత్మార్పణము చేయు భక్తులకు ధర్మార్థ కామ మోక్షములనెడి పురుషార్థములను సిద్ధింపఁజేయుదువు.

జ్ఞానమనెడి కాంతిని బెట్టి ముఖమున బ్రహ్మ వర్చస్సును వెలయింతువు. సువర్ణాదిబాహ్యధనము నిచ్చుటే కాక శ్రేష్ఠమైన జ్ఞానము నిత్తువు. నీవు శివశక్తివి; హిరణ్మయివి; "హిరణ్యరేతసః శంభోః శక్తిః ప్రోక్తా హిరణ్మయీ! ధనార్థిభి రుపాస్యైషా జాతవేదసి సర్వదా" (శ్రీపురాణము) తేజస్సే వీర్యముగాఁగల శివుని శక్తియే హిరణ్మయి. ధనకాములు ప్రియతమవస్తువును గోరువారు మనుష్యులకుఁ బ్రియతమవస్తువు ముక్తియేగాన; దానిని గోరువారు జాతవేదునందు (పరమశివునందు) = స్వాధిష్ఠానగతాగ్నియం దుపాసింపవలయును.

అయ్యా! శివశక్తియైన ఉమయే లక్ష్మిగాఁ జెప్పఁబడుట యుక్తమా యందురేని – "లలితా శారదా లక్ష్మీరేకైవ భగవత్యుమా తత్తల్లక్షణసంయుక్తా పురుషార్థప్రదా నృణాం" అను దేవీపురాణోక్తినిబట్టి లలితా, శారదా, లక్ష్మీ నామములతో నొప్పునది శివశక్తియైన శ్రీమహాత్రిపురసుందరియే ఆయాలక్షణములతోఁ గూడినదై యుపాసకుల కాయా పురుషార్థముల నిచ్చును. కనుకనే "సకలార్థదే" యని పిలిచినాఁడు. లక్ష్మియే త్రిపురసుందరి. సౌభాగ్యలక్ష్మీ హృదయమును వ్రాసిన శివానందయోగీంద్రుఁడును ఈ లక్ష్మినే "త్రిపురసుందరీ" యని సంబోధించినాఁడు. త్రిపురసుందరి యనుపదమున కెన్ని విధములుగానో లక్ష్మియను నర్థము చెప్పవచ్చు నైనను బ్రకృతార్థము = త్రిపురము లనఁగా జాగ్రత్ స్వప్నసుషుప్తులనెడి స్థూలసూక్ష్మకారణ దేహములు. వానియందు విశ్వ, తైజస, ప్రాజ్ఞనామములతో జ్ఞానస్వరూపమున వ్యాపించి యుండువాఁడే, విష్ణునామ

ముతో వెలయు పరమేశ్వరుఁడు. అతని సుందరియే లక్ష్మి. కావున, నామమాత్ర భేదమే కాని, లక్ష్మి, పార్వతి, సరస్వతి ఇత్యాదినామము లన్నియు బ్రహ్మశక్తికిఁ జెల్లుట శాస్త్రము లందెల్లెడఁ గానవచ్చుచున్నది.

శ్లో॥ సర్వార్థదా సర్వజగత్ప్రసూతిః
సర్వేశ్వరీ సర్వభయాపహర్త్రీ।
సర్వోన్నతా త్వం సుముఖీభవ శ్రీః
హిరణ్మయే మే నయనే ప్రసన్నా॥ ౮౭

తా॥ శ్రీదేవీ! సర్వార్థముల నిచ్చుదానవు; సర్వజగత్తును గన్నదానవు; సర్వమునకును ఈశ్వరివి; సర్వభయములను బోఁగొట్టుదానవు. సర్వమును మీఱియున్నదానవు; నీవు నాయెడ సుముఖివై యుండుము. హిరణ్మయీ! నాకోర నీవు ప్రసన్నవగుము.

వి॥ అమ్మా! నీవు మాకోరిన కోర్కెల నన్నిఁటిని ధర్మార్థకామమోక్షముల నెడి పురుషార్థముల నిచ్చుదానవు. సమస్తజగములను గన్నదానవు. నీసంకల్పమాత్రముననే సర్వజగత్తులు పుట్టినవి. కనుక నీవే జగముల కన్నతల్లివి. ఈసర్వమునకు అధిపతివి నీవు. అనఁగా నీచేసిన కట్టుబాటు [illegible]కే లోఁబడి ఈజగజ్జాలము నడుచుచున్నది. సూర్యాది గ్రహములు నీకట్టుబాటు తప్పకయే నడుచుచున్నవి. వాయువు నీకట్టుబాటు తప్పకయే వీచుచున్నది. ఇంద్రాగ్ని యమాదులైన దిక్పాలకులు నీకట్టుబాటుల మన్నించియే పాలించుచున్నారు. అనఁగా నీవే అభయానామములతో జగ

త్పరిపాలనము చేయుచున్నావు. మృత్యువు సహితము నీ యాజ్ఞను లోఁబడియే పరువెత్తును. కనుక జగత్పరిపాలనము నీదియే. అమ్మా! జాగరికములైన సామాన్యభయములనే కాక సర్వాసురీభావభయమును గామక్రోధాదికాంత:శత్రు భయమును దురతు జననమరణరూప సంసారభయమును సంయితము బోఁగొట్టుదానవు. తల్లీ! నీవే సర్వోన్నతవు. అన్నిఁటిని మీఁటి ప్రకాశించు లలితవు. రాజరాజేశ్వరివి. నీవు నాయెడ! నన్నఁగురు జెడమొగము పెట్టుకొందుము. మాయక్కఱలు దీరుటకై యొక్కసారి మావైపై మా మొఱలను వినుము. నీవు హిరణ్మయివి, బ్రహ్మశక్తివి. కావున శారదాస్వరూపమును నీదియే. కావున నీవు శారదారూప మున సర్వదా నానోర వెలసి మృదుమధురార్థ యుక్తమైన వాక్సంపద నొసంగి నిన్ను మెప్పింపఁదగు స్తుతులరూపమునఁ బ్రసన్నవగుము.

శ్లో॥ సమస్త విఘ్నౌఘవినాశకారిణీ!
సమస్త విఘ్నోద్ధరణే విచక్షణా।
అనంతసౌభాగ్య సుఖప్రదాయినీ
హిరణ్మయే! మే వదనే ప్రసన్నా॥ ౮౮

తా॥ విఘ్నముల సముదాయమును తొలఁగించు దానవు. మావిపరీతపు టూహలను ఎత్తిచూపుటయందు నేర్పుకలదానవు. విఘ్నముల నున్మూలించుటయందు నేర్పుకల దానవు. అంతము లేని సౌభాగ్యమును ఆనందమును ఇచ్చు దానవు. శారదారూపశివశక్తీ! నానోర నీవు ప్రసన్నురాల వగుము.

వి॥ అమ్మా! శ్రీవిద్యయందు అనఁగా బ్రహ్మవిద్యా ప్రాప్తిసాధనమందు మాకగు నంతరాయములను దొలఁచు దానవు నీవే. స్తుతిముఖములైన మాచేయు సేవలయందు మాకగు విపరీతఫలితాలను దొలఁగించుదానవు. కావున అట్టి దోసఁగులను తొలఁచి యింతయు లేని సౌభాగ్యానంద మును కొట్టుదానవు నీవే. కావున నానోట వెడలు స్తుతిరూప కార్యమందు అశక్యయమారాక్యయాది దోషములను దొలఁగించి మావిపరీతఫలితాలను ఎత్తిచూపి దిద్ది మాస్తుతికృతిని అక్షుణ్ణతేక సాగింపుము. అనఁగా నానోట నిర్దుష్టస్తుతిరూపమునఁ బ్రసన్నురాలవై నీవే వెడలవలయు నని ప్రార్థించుచున్నాఁడు.

శ్లో॥ దేవి! ప్రసీద దయనీయతమాయ మహ్యం
దేవాధినాథ భవ, దేవగణాధివంద్యే!
మాత స్తథైవ భవ సన్నిహితా దృశోర్మే
పత్యా సమం మమ ముఖే భవ సుప్రసన్నా ॥ ౮౫

తా॥ దేవీ! దయఁ జూడఁ దగినవారిలో మొదటి వాఁడనైన నాయెడఁ బ్రసన్నవగుము. దేవనాయకుని చేతను; శివుని చేతను, దేవగణములచేతను, నమస్కరింపఁ బడు దానా! తల్లీ! నాకన్నుల యెదుట సన్నిహిత వగుము.

వి॥ నీపతితోఁగూడి నాముఖమందుఁ బ్రసన్నురాల వగుము. అమ్మా! నీ నెనరుఁజూపులకై యాశపడి వేచి యున్నవారు; నీవు కటాక్షింపఁదగినవారు పెక్కు రున్నను నందు నేనె ముఖ్యుఁడను. యాచకుఁడు ప్రభుసన్నిధిని దానే దయాపాత్రమని మొఱపెట్టుచుండుట సహజము. అమ్మా

నీకు హరిహరాదులును వేలుపుమూఁకలు మ్రొక్కుచుందురు. వారును నీకు దయనీయులే యైనందుననే దేవత్వము నొంది దిగధీశత్వాదిపదవులను నీవల్ల నందుకొని పూజ్యులైరి. నాకట్టి పదవుల యాశ లేశమైనను లేదు, నేను గోరినపుడెల్ల నా కన్నుల యెదుట నిలువుము. నీపతియైన నారాయణునితోఁ గూడి నా మొకమునఁ బ్రసన్నవై నిలువుము. స్తుతింపఁగోరినపుడెల్ల నానోర భారతీరూపవై వెలయుచుండుము, తల్లీ! నీకభివందనము చేసి దయాపాత్రులై పదవుల నందుకొన్నవారు దయనీయతములో; పదవులను ధిక్కరించి సర్వకాల సర్వావస్థలయందును నీదర్శనమునే కోరుచు నిను స్తుతించు ప్రయత్నమందు వాక్సంపదనే కోరుచుండు నేను దయనీయతముఁడనో, సర్వజ్ఞవు నీవు ఎఱుంగనిది కాదు, అని సాధకుఁడు చతురముగాఁ బ్రార్థించుచున్నాఁడు. శ్రీశంకరాచార్యులును పంచదశీస్తోత్రమందు "లక్ష్యేషు సత్స్వపి కటాక్షనిరీక్షణానామాలోకయ త్రిపురసుందరి! మాం కథంచిత్; నూనం మయా తు సదృశః కరుణైకపాత్రం జాతో జనిష్యతి జనో న చ జాయతే వా"

అమ్మా! నీదయకొఱకై చూపునకై ఎదురు చూచువారు లక్షలకొలఁదియున్నను రక్షకుఁడులేని నను జూడుము. దయైకపాత్రమైన నాయట్టి దీనుఁడు పుట్టి పోయినవారిలో నుండలేదు; పుట్టియున్నవారిలో మఱి యొకఁడు లేఁడు; పుట్టఁబోయెడు వారిలో నుండఁడు, అని సాధకజనసహజమైన స్తుతినే చేసిరి.

శ్లో॥ మా వత్స! భై రభయదానకరో೭ర్పితస్తే
హాలే మమేతి మయి దీనదయానుకంపే!
మాతః సమర్పయ ముదా కరుణాకటాక్షం
మాంగళ్యబీజమిహనూనుసృతం సమూాంతః. ౯౦

తా॥ "బిడ్డా! ఇదిగో! నాయభయహస్తము, నీశిరస్సుపై నుంచితిని భయపడకుము" అని నాయందు దీనరక్షణభావమును వాత్సల్యముచేనైన రవ్వంత కదలికయుఁ గేఁటపడు నట్లు మనస్సు సుఖాపాదికారణమైన నీగొప్పతనము ననుస రించునట్లుగా నీనెయ్యంపుఁ గ్రేగంటిచూపు నాపైఁ బఱపుము.

వి॥ అమ్మా! దీనులయెడల రక్షణభావమును వాత్స ల్యముచేనగు నించుకంత హృదయకంపనమును; నీవు సహజ ములు. నీ వొక్కసారి "బిడ్డా భయపడకుము. ఇదిగో నా యభయహస్తమును నీతల నుంచుచున్నాను." అనుచు నెనరితోఁడి గ్రేగంట నన్నొక్కసారి చూడుము, అప్పుడే ఆనందకారణమైన నీగొప్పతనమును నామనస్సు విడిచి యుండదు, భయమువల్లనే రక్షణము, భవభయమే భయము, శ్రీదేవియొక్క దీనరక్షణశీలము దీనులు పెట్టు మొఱ్ఱలచే నించుకంత హృదయకంపనము అనునవి అమ్మయందుఁ బిక నపుడే; ఆమె ఆర్తభక్తుల తలను జే యుంచును, అనఁగా సాధకపుత్త్రులు సహస్రారమును జేరి సుఖానుభూతి కల్గిం చును, అంతకంటె మాంగళ్యకారణము మఱి లేదు. సంసార భయము తొలఁగిపోవుటే జీవుని పక్షమున మంగళము, దానికి బీజమైనది మూలకారణమైనది నీకృపాకటాక్షమే,

దీనభక్తులయెడల నది ప్రసరింపఁజేయుచు నీగొప్పతనము, అది యితరులవలనఁగా రానిది. అట్టి నీగొప్పతనము నా మనస్సునంటియే యుండును, అని యోగసాధనఫలమునిచట మఱల వర్ణించుచున్నాఁడు. ఇచట మఱియొక మనోహరార్థము. "మాంగళ్య బీజమిహామనుస్మృతం కటాక్షం" మాంగళ్యబీజము "శ్రీం" సద్గురూపదిష్టవిధమున నీ బీజాక్షరమును ప్రణవపూర్వముగాను; నమోంతముగాను; నుపాసించినచో దానిఫలము శ్రీదేవి కృపాకటాక్షలాభమే యనియు సాధకుఁడు ఉపాయము నందించుచున్నాఁడు.

శ్లో॥ కటాక్ష ఇహ కామధుక్ తవ మనస్తు చింతామణిః
కరః సురతరుః; సదా నవనిధిస్త్వమేవేందిరే!
భవేత్తవ దయారసో రసరసాయనం త్వన్వహం
ముఖం తవ కళానిధి ర్వివిధవాంఛితార్థప్రదమ్॥ ౯౧

తా॥ శ్రీదేవీ! నీ కడగంటిచూపు నాకుఁ గామధేనువును చింతామణియు నగుఁగాక. నీచేయి నాయెడఁ గల్పవృక్షమే యగుఁగాక. ఇందిరాదేవీ! నాకు నీవే నవనిధిస్వరూపమవు. నీదయారసము నిత్యము నాయొక రసరసాయనమే యగుఁగాక. తఱుఁగని కళలుగల నీమొగము పలువిధములైన కోర్కెల పంట నిచ్చునది యగుఁగాక. సాధకుఁడు వెనుకటి మంత్రములలో వర్ణించిన తల్లి నెనరుతోడి కడగంటిచూపు ఎట్టిదో చెప్పుచున్నాఁడు. కామధేనువు (స్వర్గమందున్న యాఁబెయ్య) దానిని స్మరించినంతనే సర్వవాంఛితములను బెట్టునది యని ప్రసిద్ధము. అటులే చింతామణి యనుపేర స్వర్గమందొక విలువఱాయి కలదఁట. అదియు

స్మరించినంతనే చింతితార్థముల నిచ్చునదని ప్రసిద్ధము. నీ కటాక్ష మట్టిదయ్యు చింతితార్థములను సమకూర్చునదనుచుఁ దనవిశ్వాసమును వెల్లడించి దానిని దనపైఁ బఱపుమను చున్నాఁడు. ఎట్టిసాధకుఁడును దేవీదయావీక్షణమును అర్థింప కుండఁడు. శ్రీశంకరులును పంచదశీస్తవమందు అంబా కటాక్షము నెంతగాఁ గొనియాడిరో చూడుఁడు. "లబ్ధ్వా సకృత్త్రిపురసుందరి తావకీనం కారుణ్యకందళితకాంతిభరం కటాక్షం। కందర్పభావసుభగాస్త్వయి భక్తిభాజః సమ్మోహ యంతి తరుణీర్భువనత్రయేఽపి" త్రిపురసుందరీ! శ్రీదేవీ! కరుణావిలాసముగల నీకడగంటిచూపు ఒక్కసారి ప్రసరించిన భక్తులు మన్మథత్వము నొంది సుందరులై ముల్లోకముల యందలి స్త్రీలను మోహింపఁజేయుదురు. శ్రీశంకరాచార్యుని బోలిన సాధకశేఖరుఁడు దేవీకృపాకటాక్షము వర్ణించుట; తాను మన్మథునివలె సుందరుఁడగుటకును ముజ్జగమందలి ముద్దియలను మోహింపజేయుటకే కాదు, ఇఁక పరమార్థ మేమనఁగా మన్మథపర్యాయములైన కామ, కందర్ప మనోభవ కామరాజాదులు, శివపర్యాయములుగానే తంత్రాదులందుఁ జెల్లుచున్నవి. కావున శివభావము నొందిన వారలై సర్వశక్తులను లోఁబఱచుకొనఁగల వారగుదురని చెప్పఁదగును. ఇఁక అమ్మవేయి కల్ప వృక్షమనుచున్నాఁడు. దేవలోకమునందలి వృక్షము లలో నిది యొకటి. ఇదియుఁ బ్రార్థింపఁబడినపుడు కామ ధేను చింతామణులు వలెనే భక్తాభీష్టసిద్ధి నీయఁగలది యనెడి గట్టినమ్మకము గలవాఁడై తనతలపై దేవీకరము నుంచుమనుచున్నాఁడు. వెనుకటి మంత్రమందును దేవీ

కటాక్షమును హస్తమస్తక సంయోగమునే కోరుకొన్నాఁడు. విశేషించి అమ్మదయారసమును నిత్యసేవ్యమగు రసాయనముగా చెప్పుచున్నాఁడు, "యజ్జరావ్యాధివిధ్వంసి తద్రసాయన ముచ్యతే" ముసలితనమనెడి వ్యాధిని పోఁగొట్టు మందు రసాయనము. అంతియే కాని పాదరసముతోఁ జేయఁబడిన మందు మాత్రమే కాదు. రసరసాయన మను చున్నాఁడు. రసమనఁగా ఆనందము. అమ్మదయను రసముగా ఆనందస్వరూపముగా అమృతస్వరూపముగా చెప్పుచు దాని నిత్యసేవ నపేక్షించుచున్నాఁడు. అనఁగా సర్వకర్మనాశ మగు వఱకుఁ జిరకాలము ఉపాసనాసమర్థముగా ముసలి తనము క్రమ్మకుండఁ జేయుమని ప్రార్థించుచున్నాఁడు. తన యమృతకిరణములచే నాప్యాయనము చేయు కలానిధిని (చంద్రుని) బోలిన నీముఖము నాకైన వన్నెయు నొసంగు గాక. అనఁగా అమ్మా! నీవు కరుణించి నాయాజ్ఞయందు తేజోరూపమునఁ గానవత్తువేని దాని కెడముగా లేని నాసహస్రారమును జేరుదువేని నాకిహపరములయందు వెలితి రాదని తనగాఢవిశ్వాసమును వెలిపుచ్చుచున్నాఁడు. నీవు ఇందిరవు, సర్వైశ్వర్యసామర్థ్యకలితవు. నీవే నాకు నవ నిధిస్వరూపిణివి. సౌభాగ్యవిద్యతో నిన్నుపాసించియే సాధ కోత్తముఁడైన కుబేరుఁడు నవనిధుల కధిపతి యైనాఁడు, తఱుఁగని యైశ్వర్యములను బడసినాఁడు. కావుననే ఇతఁ డీశ్వరసఖుఁడని వ్యవహరించుట. సారాంశమేమనఁగా రమా దేవిని తాదాత్మ్యముతో నుపాసించు సాధకులకు ఐహికా ముష్మికసంపద లరచేతిదని భావము.

శ్లో॥ యథారసస్పర్శనతో౽యసో౽పి
సువర్ణతా స్యాత్ కమలే! తథా తే।
కటాక్షసంస్పర్శనతో జనానా
మమంగళానామపి మంగళత్వమ్ ॥ ౯౨

తా॥ అమ్మా! కమలాదేవి! స్పర్శవేదిరసము సంటిన ఇనుము సైతము సువర్ణత్వము నొందునట్లు నీకడగంటి చూపు పడినభక్తజనులయమంగళములన్నియు సుమంగళము లగును.

వి॥ ఈమంత్రమంను శ్రీదేవిని "కమలా" యని పిలిచినాఁడు. రెండు చేతులందును కమలములుగల స్త్రీ మూర్తిగా భావింపఁబడునపుడు తన్నాశ్రయించినవారికి ధనధాన్యాదిజాగతికలక్ష్మి నిచ్చునదియు, బ్రహ్మవిద్యనుబట్టి తన్మూలకమైన యశస్సును కమలగంధమువలె దెసలయం బ్రసరింపఁజేయునది యనియు, భావింపఁదగును. కమలా! అందరిచేతను కోరఁబడునది. ధనధాన్యములు కోరువారు ఆత్మజ్ఞానము కోరువారు, అమ్మనే (శ్రీదేవినే) యాశ్రయింతురు. కనుకనే కమలానామము సార్థకము. కం = బ్రహ్మమును; అలతి - అలంకరించునది = భూషించునది — అనఁగా బ్రహ్మమునకుఁ దనశక్తియైన లక్ష్మియే యలంకారముగనది కమల; యోగిశాస్త్ర మేమనఁగా మూలాధారాది సహస్రదళకమలము వఱకునైన కమలములను (శక్తికేంద్రములను) వ్యాపించునది యనుట. ఈ యర్థము నుద్దేశించియే "కమలా" యని పిలిచెను. శ్రీదేవిని కుండలినీరూపపరాశక్తిని జాగృతను జేసి స్వాధిష్ఠానాగ్ని పద్మము

లను దాటించి సహస్రదళకమలమునకుఁ గొనిపోఁగల సాధకుని యమంగళములు మంగళత్వమునే పొందును. జీవుని అమంగళములు — అశాంతి, అసమృద్ధి, కామక్రోధాదులు, వెనుకటి మంత్రమందుఁ జెప్పిన ఆసురీసంస్కారములు ఆత్మవస్తువిముఖత విషయలోలత మున్నగునవి. వీని మంగళత్వము అనఁగా విషయవిముఖత, శాంతము, నిర్లోభము, శౌచము, దయ; ఆర్జవము మున్నగునవి. ఈ యాసురీసంపద తొలఁగి దైవీసంపద యలవడుటే అమంగళములకు మంగళత్వము లభించుట. అమ్మ వైపు మొగ మైనంతనే ఈయమంగళములు మంగళములై పోవును. "అపిచేత్సుదురాచారో భజతే మామనన్యభాక్ క్షిప్రం భవతి ధర్మాత్మా" యిగుల దురాచారుఁడైనను ననన్యభక్తితోఁగొల్చువాఁడు తడవు లేకయే ధర్మాత్ముఁడగును. (గీత) జీవుఁడాత్మాభిముఖుఁడు కాకుండుటయే అమంగళము. ఆంతరములు, బాహ్యములునైన యలక్ష్ములు తొలఁగుటకు శ్రీదేవ్యారాధనమే అనఁగా గాయత్రీనామక శ్రీదేవిని అంతర్యాగసమారాధ్యను జేయుటయే యుపాయము. శ్రీసూక్తమందలి "ఆదిత్యవర్ణేతి" మంత్రమును జూడుఁడు. శ్రీదేవి తేజస్సువలనఁబుట్టిన మారేడుకాయకే బాహ్యాభ్యంతరములైన యలక్ష్ములను దొలఁగించు సామర్థ్యము గల దన్నప్పుడు శ్రీదేవీకరుణాకటాక్ష ప్రసారశక్తిమాట చెప్ప నేల. పరుసవేది యంటినంతనే ఇనుముయొక్క నికృష్టత తొలఁగి తడవు లేకయే ఉత్కృష్టత లభించుచున్నట్లు శ్రీవిద్యోపాసకుఁడు మంగళపాత్రుఁడగును. జ్ఞానలాభము తన్మూలకమైన మోక్షము అనునవే యథార్థమంగళములు. ఈమంత్రము

దీయఁబడిన దృష్టాంతమును జూచి వసస్పర్శనమాత్రమున ఆయసఖండమునకు సువర్ణత్వ మబ్బుట కేవలపు స్తోకజ్ఞాన మందురో! కాదు నేఁటికిని లోహాంతరములకు సువర్ణత్వ మును దెచ్చిపెట్టఁగలవారున్నారనుట బహుజనవిదితము.

శ్లో॥ దేహీతి నాస్తీతి వచః ప్రవేశా
ద్భీతో రమే! త్వాం శరణం ప్రపన్నః।
అతః సదా స్మిన్నభయప్రదా త్వం
సహైవ పత్యా మయి సన్నిధేహి.॥ ౯౩

తా॥ ఓ మంగళదేవతా! ఎక్కడ దేహీ యన్నంత నాస్తి యను మాట పుట్టఁగలదో యనుభయముచే నీకే శరణు చొచ్చితిని. నీవో యెల్లప్పుడును అభయప్రదవే. ఈ నీ బిడ్డనియెడ నభయప్రదవేవై యున్నావు. నీపతియైన నారా యణునితోఁ గూడి సన్నిధానము నిమ్ము.

వి॥ అమ్మా! భక్తుల హృదయమందే రమించుట నీ శీలము. అడిగిన యాశ్రితునకు లేదనకిచ్చుటే నీవ్రతము, శ్రీశబ్దము నీకే చెల్లినది. కామధేను, కల్పవృక్ష, చింతా మణులఁబోలి యాశ్రితవాంఛితముల నప్పుడే యీయఁగల దానవు నీవేయని మున్నే యంటిని. నీయభయప్రదానవ్రత మును భక్తరక్షణపరాయణతను మున్నన్నిసారులో యుగ్గ డించితిని, శ్రద్ధావిశ్వాసరూపమైన బలముగా నీవే నాలో నుండియుండి నా మొగము నీవైపునకే త్రిప్పికొనుచున్న నిన్ను మాని నే నేమకుఁబోయి చే సాఁచినను నాస్తివాదమే వినఁ బడునను భయము తప్పదను శంకగల్గుట సహజము. నిన్నా శ్రయించిన వారి కామక్రోధాద్యమంగళములు తొలఁగి

పోవుట నాకసుభూతములు, కావున నీవెల్లప్పుడును నాకభయప్రదవే యను గట్టినమ్మకముతో నిను వేడుకొనుచున్నాను. సకలజననివైన నీవు పుత్త్రస్నేహవిమూఢవై లౌకికభయములనే కాక పునర్భవభయమును సహితము తొలఁగింపఁగలవు. నీవు నారాయణ; హృషీకేశ, దైత్యారి, పుండరీకాక్ష, గోవిందేత్యాదిసార్థకనామ ప్రసిద్ధుఁడైన నీపతితో సదా సన్నిహితవై యుందువు, అంతే నాకోరిక. నారాయణుఁడు = జ్ఞానమే తన్నుఁ జేరు మార్గముగాఁ గలవాఁడు; హృషీకేశుఁడు = ఇంద్రియములను పాలించువాఁడు; దైత్యారి = అసురసంపద నణఁచువాఁడు; పుండరీకాక్షుఁడు = హృదయపుండరీకమందు వ్యాపించువాఁడు, గోవిందుఁడు = ఇంద్రియములను బరిపాలించువాఁడు — జ్ఞానమును బొందించువాఁడు.

శ్లో॥ కల్పద్రుమేణ మణినా సహితా సురాణాం
శ్రీస్తే కలాం మయి రసేన రసాయనేన।
ఆస్తాం యతో మమ న దృక్శిరపాణిపాద
పృష్ఠాః సువర్ణవపుషః స్థిరజంగమాః స్యుః ॥ ౯౪

తా॥ సర్వాశ్రయనీయ చిద్రూపా! కల్పవృక్షముతోను, చింతామణితోను, గూడినదై మిక్కిలి మనోహరమైన నీకళ రసాయనమైన రసముతో నాయందు నిల్చుఁగాక; పిదపఁగా దానివలన నానేత్రములు, శిరస్సు, చేతులు, పాదములు, వెన్ను అనునవి తేజోవంతములై స్థిరములయ్యు జంగమములు కాఁగలవు.

అమ్మా! చంద్రకళ, బ్రహ్మకళ, సాదాకళ, మున్నగు పేర్లతోఁ బ్రసిద్ధమైన నీ శేషశక్తి అనఁగా షోడశీకళ నాయందు నిల్చుఁగాక; ఊరక నిల్చుట కాదు ఆశ్రితులకుఁ గల్పవృక్షమైన అనఁగా సల్లకోర్కెలందీర్చు మణితోను, అనఁగా సౌభాగ్యవిద్య, చంద్రకళావిద్య, యను పేర్లతో ఉపనిషత్తంత్రాగమములందుఁ బ్రసిద్ధమైన సౌభాగ్యవిద్యతోఁగూడ బహుమనోహరమైనది. అదే మహజరామరణాదివ్యాధులఁ దొలఁగించు మంత్రౌషధ యోగానందమే స్వరూపముగాఁగలది. అట్టి యానందామృతరసాయనముచే నాదృష్టులు జ్ఞానస్థానమైన నాశిరస్సు, గ్రహణశక్తియుతములైన నా చేతులు, గమనశక్తియుతములైన నాపాదములు, మూలాధారమునుండి సిపతిమందిరమైన విస్తారాధానిమైన సహస్రారమునకు నిన్ను జేర్చు మార్గమైన సుషుమ్నయుఁ, దేజోవంతములై స్థిరచైతన్యవంతములై వెలయఁగలవు. అనఁగా నిన్ను గాంచుటకు నిన్ను గూర్చిన యాలోచనమునకు నీకైన నవావరణాదిసేవలకు నిన్ననుసరించుటకుఁదగు చైతన్యశక్తివంతములై వెలయఁగలవు.

సారాంశమేమనఁగా – బ్రహ్మకళాస్వరూపిణియైన శ్రీదేవిని సౌభాగ్యవిద్యతో సేవించు సాధకోత్తముల సర్వాంగములును చైతన్యవంతములై శ్రీదేవీసేవాపరాయణములై యానందామృతరసపానముచే జరామరణములను దొలఁగింపఁగలవి కాఁగలవని యమ్మకళ నేస్తుతించుచున్నాఁడు.

మూలమందలి మణిశబ్దమునకు శ్రీసూక్తభాష్యకారులైన పృథ్వీధర, విద్యారణ్యస్వాములు, సౌభాగ్య

విద్యయనియే వ్యాఖ్యానించిరి. "ఉపైతు మాం దేవసఖః కీర్తిశ్చ మణినా సహ" అని శ్రీసూక్తము. కళ యనునది కామకళయే. గుప్తమహాసారస్వతబీజము ఐంకారము.

శ్లో॥ ఆద్యాదిమిశ్రైః స్థిరధర్మపత్నీ
త్వమంబ! పద్మాసనము సన్నిధేహి
ఆద్యాదిలక్ష్మీ స్త్వదనుగ్రహేణ
పదే పదే మే నిధిదర్శనం స్యాత్ ॥ ౯౫

తా॥ అంబ! నీవాద్యవు. అవిచ్ఛిన్నమైనట్టియు బ్రహ్మానను అనపాయినియైన ధర్మపత్నివిగాఁ బ్రకాశించుచుంటి దానవు. నీవు నిజస్థానమున సన్నిహితవగుము. ఆద్యవు ఆది లక్ష్మివి. నీయనుగ్రహముచే నాకు మాటిమాటికి నిధులఁ గాంచు భాగ్యమబ్బుఁగాక.

వి॥ వెనుకటి మంత్రములందు ఆద్యాదిశ్రీ, ఆద్యాది లక్ష్మి, ఆద్యాదినామైక్య; మున్నగు సంబుద్ధులకుఁ బలు తావుల వ్యాఖ్యానము వ్రాయఁబడినది. నీవు అంబవు, కన్న తల్లివి. అంబ=జననీ, వననీ=అంబా=పరమాత్మయు వెడలఁ గక్కెడు దానవు. అనఁగా ఆత్మతత్త్వమును దెలియఁజూపు దానవు. అన్యులనఁగాఁ బ్రహ్మాదులకును అధిపుడు సర్వవ్యాపక లక్షణుఁడైన పరమేశ్వరుఁ (బ్రహ్మము) నీనాఁడును విడి యుండని సహధర్మచారిణివి. నీవు సర్వవిధముల బ్రహ్మా భిన్నవు. అధిష్ఠాన, అవస్థాన, అనుష్ఠాన నామరూపములందు బ్రహ్మసమ్మితవు అనుమాట చిననాఁడే నేర్చుకొంటిమి. "ఆయాతు వరదా; దేవీ అక్షరం బ్రహ్మసమ్మితం" (సంధ్యావందనము) సాధకుఁడు ఇచ్చుచు శ్రీత్యాదినామ

ములతోఁ బిలువఁబడు గాయత్రీదేవిని మూలాధారమునుండి సహస్రారమునకుఁ (మనుపర్యంత మూర్ధమునకు) రమ్మని కోరుచున్నాఁడు, ప్రార్థించిన భక్తులకు సన్నిధానమునిచ్చుట నీపతిధర్మమైనప్పుడు ఇదియు నీకర్మమే కదా.

నీవు అన్నవు. జగత్సృష్టికి పూర్వమందున్నదానవు. సృష్టి-బీజరూపజగత్తును వెలికి నెడుచుట నీపనియే కావున అన్యులకును అన్నవై నీసంతానమైన సమస్తమును లక్షించుచుందువు. నీసంతానము చేతను, నీపతిచేతను, లక్షింపఁబడు చుందువు కావున నీవు లక్ష్మివి. సంకల్పము నెఱవేఱుటకు నందఱును నీవైపు ముఖము త్రిప్పక తప్పదు. కనుకను లక్ష్మివి. సకలావలంబము చే సదు గడుగునకును నిధిని గనుభాగ్యమే నాకబ్బుఁగాక. నిధి యనఁగాఁ దరుగని ధనము. (ద్రవిణము) ఉపనయనసంస్కారము నాఁటినుండియు నీస్వరూపమేయైన జ్ఞాననిధినే కోరి కొనుట మాకులగురువులు నేర్పిరి. "ఆయుర్ద్రవిణం బ్రహ్మవర్చసం మహ్యం దత్వా ప్రయాతు" ఇది మాకుఁ గడుసల వాటు నైపోయినది. మూలాధారమును వీడి నీవుచ్చరించు నప్పుడు ప్రత్యేకశక్తికేంద్రమును దాఁటుచు మహారాజధానియైన సహస్రారమునకుఁ జేరఁబోవునంతలోఁ బలువిధముల జ్ఞానశక్తివికాసమును అనుభవించు సాధకపుత్త్రుఁడు "అమ్మా" యని చేసాఁచునప్పుడు అర్థించునది జ్ఞాననిధియే.

శ్లో॥ ఆద్యాదిలక్ష్మీహృదయం పఠేద్యః
స రాజ్యలక్ష్మీమచలాం తనోతి।

మహాదరిద్రోఽపి భవేద్ధనాఢ్య
స్తదన్వయే శ్రీః స్థిరతాం ప్రయాతి॥ ౯౬

తా॥ శ్రీమహాలక్ష్మీహృదయస్తోత్రమును పఠించు సాధకుఁడు చలనము లేని రాజ్యలక్ష్మిని బొందును. పరమ దరిద్రుఁడైనను ధనాఢ్యుఁడగును. అతనివంశమందు శ్రీదేవి స్థిరముగా నుండును.

వి॥ ఈ లక్ష్మీహృదయమును ప్రకటరహస్యార్థజ్ఞాన సహితముగాఁ బఠించువానికి రాజ్యలక్ష్మి సహజచంచల యైనను నిలుకడ గలదై యుండి యానందపెట్టును. ఇఁక మరణావస్థయందైనను పుత్రుఁ గదా రాజ్యలక్ష్మిస్థిరత; ఏలనఁగా శ్రీశబ్దమునకు ధనధాన్యాదిరూపయగు లక్ష్మియే అర్థముద్దేశించినది. విషయభోగలాలసుఁడైన వాని లక్ష్మిస్థిరత శరీరస్థితికాలమాత్రముతోడిదే.

ఇఁక నిష్కామునివలన సాధనరహస్యము। నెఱింగికొని మంత్రపరమార్థజ్ఞానముతో భావశుద్ధితో భావుకుఁడై రసికుఁడై శ్రీశబ్దమునకు జ్ఞానానందస్వరూపపరాశక్తి యనునర్థమునే గ్రహించి అంతర్యాగమారాధ్యముగాఁ జేయఁగల నిష్కామసాధకునిలో దైవీసంపల్లక్ష్మిగానుండి సాధనతీవ్రతనుబట్టి త్వరగానో, విలంబముగానో, మోక్షసామ్రాజ్యలక్ష్మినే యతనికిచ్చును. సకామసాధకుఁడు కడు లేనడిగొట్టినను గొన్నాళ్ళకుఁ జంచలలక్ష్మీరూపమైన ధనధాన్యాదులను మాత్రమే యనుభవింపఁగలఁడు.

నిష్కామసాధకుఁడు మంత్రచైతన్యమనెడి యథార్థజ్ఞానముతో శ్రీదేవిని కులమార్గమున (సుషుమ్నాపథమున) విష్ణురాజధానియైన సహస్రారమునకుఁ గొనిపోఁగల సామర్థ్యము గలవాఁడై ప్రళయాభిఘాతుఁడు కాక స్థిరమోక్షసామ్రాజ్యలక్ష్మినే యనుభవింపఁగలఁడు.

సకామసాధకుని యుపాసనము తీవ్రతమమైనప్పుడు వానిపుత్త్రపౌత్త్రాదులు సయితమనుభవింపఁగలంతగా లక్ష్మీసంపన్నుఁడగును.

నిష్కామసాధకుని సాధనము తీవ్రతరతీవ్రతమముగా సాగినప్పుడు తనకబ్బిన మోక్షసామ్రాజ్యలక్ష్మిని దనవంశ్యులును వారెల్లరును స్థిరముగా ననుభవింపఁగల్గునట్లు చేయఁగలఁడు. ఇచట "తనవంశ్యులను" అనఁగా శ్రీశబ్దమునకు జ్ఞానానందస్వరూపపరాశక్తియే యనియు, ఆమెయే మహాలక్ష్మి యనియు, శ్రీశబ్దవాచ్యబ్రహ్మవిద్యాస్వరూపసరస్వతియే యనియు, ఈపిండాండమందే యామె నివాసమనియు, ఆమెను దర్శించి యామె కృపను గడించుటకు నెక్కడికో పోనక్కఱ లేదనియుఁ జెప్పి అంతర్యాగక్రమమును జక్కఁగా బోధించి మనమార్జింపవలసినది మోక్షసామ్రాజ్యమే యనియు, నచ్చఁజెప్పి అంతర్యాగక్రమము నభ్యసింపఁజేసి తన వెనుక విడువఁబడినవారే * వానిపుత్త్రులు. వారివలన "పలువిద్యలెన్నియైనను గురువిద్యకు సాటి రావు గుర్వల చెల్లా!" యని యనుభవపూర్వకముగా బోధించి యానందమనుభవించువారే యానిష్కామసాధకుని పౌత్త్రులు. ఇదే వాని యన్వయము, వారే యడుగడుగున లక్ష్మీసాధాయుణ

సాన్నిధ్యము ననుభవించుచు జ్ఞాననిధిదర్శనము చేయుచు తరింపఁగలవారు. ఇదే ఈమంత్రార్థము.

శ్లో॥ యస్య స్మరణమాత్రేణ తుష్టా స్యాద్విష్ణువల్లభా।
తస్యాభీష్టం దదాత్యాశు తం పాలయతి పుత్రవత్॥

తా॥ విష్ణుప్రియయైన మహాలక్ష్మి స్మరణమాత్రము చేత నెవనియెడ సంతుష్టయగునో వానికిఁ దడవు లేక కోరినది యిచ్చి కన్నబిడ్డనువలెఁ బాలించును.

వి॥ సర్వవ్యాపక చక్రవర్తియగు మహావిష్ణువునకుఁ బ్రియురాలైన పరాశక్తిని మహాలక్ష్మిని స్మరించినంత మాత్రముననే సంతోషించి స్మర్తయైన సాధకుని కోర్కెలన్నియు నెఱవేర్చి కన్నకొడుకునువలెఁ బాలించును. ఇచ్చట స్మరణమనఁగా ఏనాఁడో మఱచిన విషయము మఱలఁ దలంపునకు వచ్చుటయే. యుగయుగాంతరముల నుండి జన్మజన్మాంతరములనుండి అమ్మా! "త్వమేవాహం" అనెడి పరమసత్యము విస్మృతమగుటచేతనే జీవునకు జనన మరణములనెడి తిరుగటిరాళ్ళలోఁబడి నలిగిపోవుట తప్పకున్నది. భగవన్నామములలో నొక్కనామమును అర్థజ్ఞానమనెడి చైతన్యము జారిపోకుండ "నీవే నేననెడి" మహావాక్యార్థము మఱలఁ దలంపునకు వచ్చుటే స్మరణము. ఇదియే మేధాజననము. శ్రీశంకరులును, "బ్రహ్మైవాహ మస్మీతి స్మృతిరేవ మేధా" యని నిర్వచించిరి. సాధకుని యభీష్టము మోక్షమే, అది జ్ఞానమువల్లనే లభ్యము. బ్రహ్మజ్ఞానమే జ్ఞానము, అదే పరావిద్య. జ్ఞానలాభమనఁగా నిచ్చట మున్ను లేనిది క్రొత్తగా వచ్చుట కాదు. మున్నుండినదే

చిరస్థాయి ముఖ్యమైనది ఇప్పుడు మరల స్మృతియైనది. తలంపునకు వచ్చినది. అదియుఁ బరమాత్మానుగ్రహమువల్లనే కాఁగలదు. ఉపాసనాప్రక్రియలన్నియు ఈ పేధాంశ్రికే. అది నిల్చి స్వస్వరూపానుభవము కలుగుటకే "నామస్మరణాదన్యోపాయం నహి పశ్యామో భవతరణే" అను నపుడు భగవంతుని దెల్పు విశేష్యమువంటి విశేషములను గ్రహించుచు ఈ విశేషములుగల "నీవే నేను" అని ముంచుచుండుటే యథార్థనామస్మరణము. అది సాధకునకు కానప్పుడు యథార్థస్మరణము కాలేకున్నను టనెం, బహునామములతో భగవంతుని దెల్పి ఆ విశేషములుగల "నీవే నేను" అనుచు "త్వమేవాహం త్వమేవాహం త్వమేవాహం న సంశయః" అని తలంచి తరించిన శ్రీ కాళిదాసుని స్వానుభవముతో సామ్యము కలిగిన సాధకుఁడైనచో ఆత్మస్వరూపుఁడౌ యోగ్యుఁడై యథార్థతనుఁడై సకలజనని కొలుచుకుండి మాటలు దిగిరాఁడు. ఇదే యథార్థస్మరణలాభము. అది లేక ఆకాశము బ్రద్దలగునట్లు భగవన్నామమును నలుదెసల మహాసంకీర్తనములు చేయుచుఁ దెప్పలు గొట్టుచుఁ జప్పటలు చరచుచు మిథ్యానందోన్మత్తి నొందుచున్నంతకాలము నిష్ఠాపల్లభ సంతోష్టు కాదు. అభీష్టము సిద్ధింపదు. అందులో నైక్యానుభూతి స్మరణము నడలిపోవట్టులే. జపసంకీర్తనాదులు సాగవలయును. ఈ యుపాసనా రహస్యమును సాధకప్రోత్సాహమునకై మనోహరముగా వ్రాసినాఁడు.

శ్లో॥ ఇదం రహస్యం పరమం సర్వకామఫలప్రదం।
జపః పంచసహస్రం తు పురశ్చరణముచ్యతే ॥ ౫౭

తా॥ ఈలక్ష్మీహృదయము సాధకులెల్లకోరికల నిచ్చునది. ఈహృదయమంత్రజప పురశ్చరణసంఖ్య అయిదు వేలుగాఁ జెప్పఁబడినది.

శ్లో॥ త్రికాల మేకకాలం వా నరో భక్తిసమన్వితః।
యః పఠేచ్ఛృణుయాద్వాపి సయాతి పరమాం శ్రియమ్॥

తా॥ ప్రతిదినము మూఁడుసంధ్యాకాలములయందేని, అశక్తుఁడైనచో నొక్కపూఁటయైనఁ గాని, భక్తితోఁ గూడినవాఁడై ఈలక్ష్మీహృదయమంత్రజపము చేయువాఁడు, శ్రేష్ఠమైన సంపదను బొందును. ఇచట ముక్కాలములయందు అన్నప్పుడు మూఁడుసంధ్యాకాలము లని గ్రహింపవలయు.

వి॥ ఈమహాలక్ష్మీయోగాంగమంత్రశ్లోకార్థమును "సమ్యక్ ధ్యాయతే ఇతి సంధ్యా" చక్కఁగా ధ్యానింపఁబడునది. సంధ్య; అహ్నికసంధ్యాకాలములే సమ్యగ్ధ్యానమునకు యోగ్యములని మహర్షినిర్ణయము. "భక్తిసమన్వితః" అనునప్పుడు జ్ఞానపూర్వకదేవపరానురక్తియే భక్తి, జ్ఞానమే భక్తికి మూలము. శ్రీశంకరులును దమ యుపదేశసాహస్రియందు జ్ఞానమే భక్తి యనిరి. జ్ఞానమనఁగా వస్తుజ్ఞానమే. అదిస్థిరపడినప్పుడే భక్తి యనఁబడును. అనఁగా ఈభక్తియు సోఽహం సోఽహం భావస్థితియే, "పరమాం శ్రియం" అనుచోట శ్రేష్ఠమైన ధనధాన్యాది తుచ్ఛలక్ష్మీ యని సకామసాధకుని పక్షమునను, నిష్కామ సాధకుని పక్షమునఁ బరమును (మోక్షమును) గల్గించునట్టి శ్రియం = బ్రహ్మవిద్య యనియుఁ దెలియవలయును.

శ్లో॥ మహాలక్ష్మీం సముద్దిశ్య నిశి భార్గవవాసరే
ఇదం శ్రీహృదయం జప్త్వా పంచవారం ధనీ భవేత్.

తా॥ మహాలక్ష్మి నుద్దేశించి "శ్రీమహాలక్ష్మీ పరదేవతాప్రీత్యర్థం" అనఁగా నాకు మహాలక్ష్మియందుఁ బ్రీతి యనెడి భక్తియే ప్రయోజనముగా భార్గవ (శుక్ర) వారము రాత్రి ఈలక్ష్మీహృదయమును ౫సార్లు జపించినవాఁడు ధనవంతుఁడగును.

వి॥ సాధకుఁడునకు చెప్పనియుండైన గొప్పయను రాగమే భక్తి. అది యున్నవాఁడు పరమప్రేమమే స్వరూపమైన భగవంతునివలన మఱల సాధకుఁడుకొనునది ప్రీతియే కావునఁ "పరమేశ్వరప్రీత్యర్థం" అనుచోట భగవంతునియందు నాకు భక్తి నిచ్చుట కేయని చెప్పకొనవలయును. ఈసందర్భమున నాఁ వ్రాసిన "దేవపూజారహస్యము" అనుగ్రంథమున పోలోత్సవము అనుదాని రహస్యముఁ జూచుకొనునది.

శుక్రవారము రాత్రి యనుదాని విశేషము నెఱుంగవలయును. ఆదిత్యాదివారము లేదు. ఏడుప్రధానగ్రహములు నధిదైవతములుగాఁ జెప్పఁబడినవి. శుక్రగ్రహము జ్ఞానప్రదానసమర్థమైనది. శుక్రుఁడు బ్రహ్మజ్ఞానప్రదాత. గీతావిభూతియోగమందు భగవంతుఁడు శ్రీకృష్ణుఁడు తన విభూతు లెందెందు నిర్దిష్టములో చెప్పికొనునపుడు నేను బ్రహ్మవేత్తలలో ఉశనసుఁడను (కవిని) శుక్రుఁడను. ఉశనసుఁడనఁగా దైత్యుల శ్రేయస్సును గోరువాఁడు. దితి సంతానమైనవారు దైత్యులు. దితిపరమాత్మతో నెనసియుండు

వనస్థయే షష్ఠి. ఆయవస్థయందున్నవారే దైత్యులు. వారి యజ్ఞానమును తొలఁగించువాఁడే శుక్రుఁడు. భగవంతుఁడే గురుఁడై యజ్ఞానమును తొలఁగించును గనుకనే దైత్య గురుఁడైన శుక్రాచార్యుఁడను పేరీయనకు. శుక్ర శబ్దము పరమాత్మకే చెల్లును. మఱియు నీదినము శుక్ర శోభావంతమైనదని ప్రసిద్ధి. కనుక నీదినము భక్తులకు దేవ దేవ్యనుగ్రహము నాపాదించునది. మఱియు నిశియందు జాగతికవ్యాపారములన్నియు చిత్తమునుండి తొలఁగి యుండును. కావుననే వ్రతము లనేకములు నిశాసమయమున నాచరించుట శ్రేయస్కరమని నిర్ణయింపఁబడినది. ముఖ్యముగా శక్తి (దేవీ)పూజలు రాత్రివేళ నగుచుండుట మన మెఱుఁగనిది కాదు. ఈఫలస్తుతియందుఁ జెప్పినట్లు అయిదు సారులు ప్రత్యేకశుక్రవారము రాత్రి జపుపువాఁడు ధనాఢ్యుఁడగును. ధనమనఁగా అభీష్టవస్తువు. సాధకుని అభీష్టవస్తువు జ్ఞానమే. దానివలన మోక్షమే.

శ్లో॥ అనేన హృదయేనాన్నం గర్భిణ్యామభిమంత్రితం।
దదాతి తత్కులే పుత్రో జాయతే శ్రీపతిః స్వయమ్॥

తా॥ లక్ష్మీహృదయమాలా మంత్రముతో నభిమంత్రింపఁబడిన యన్నమును గర్భిణికి భుజింపఁజేసినచో ఆవంశమందు శ్రీనాథుఁడు తానే పుత్త్రుఁడై పుట్టును.

వి॥ అనఁగా లక్ష్మీహృదయాభిమంత్రితాన్నమును భుజించిన స్త్రీయందుఁ బుట్టువాఁడు లక్ష్మీవంతుఁడగునని యభిప్రాయము. ఇది సంభవమా యని శంకింపవలదు. మంత్రజపవిధుల నెఱింగి ఇష్టదైవతా తాదాత్మ్యముతో మంత్రశాస్త్రమం

నుపదేశింపఁబడిన ఆయామంత్రములను బట్టికొని జపించునపుడు జపవేళ సాధకునిలోఁ బుట్టు ప్రాణస్పందనములు వానియందు సంక్రమించి సంకల్పితకార్యములను ఫలింపఁజేయు శక్తిగల వియై మహోపకారములగుట ఈ యవిశ్వాసకాలమందును మనము సాక్షాత్కరించుకొనుచున్నాము. ఎందఱో మంత్రసిద్ధులు భస్మము, అక్షతములు, జలము, క్షీరము, పుష్పములు, ఫలములు, మిఠాయిలు మున్నగువానిని చేతఁబట్టుకొని మంత్రశక్తిమంతములుగాఁ జేసి ప్రయోగించి సర్పవృశ్చికాది విషహరణము, వ్యాధినాశనము, గ్రహపైశాచికాది పీడాశాంతి, శత్రుమారణము, స్తంభనము, విద్వేషణము మున్నగు కార్యములను ఇంతగా నెప్పుడు నేఁడును గనుచున్నాము. వినుచున్నాము. అభిమంత్రించునపుడు సాధకుఁడు గురు మంత్ర మంత్రదేవతా మనఃప్రాణముల యైక్యానుసంధానము చేయఁగలవాఁడైనచో దప్పక యభీష్టసిద్ధి నొందఁగలఁడు. ఇది అనుభవైకవేద్యము. ఈవిషయమున నాయనుభవము లన్నియు వ్రాయఁదగియున్నది. కాని గ్రంథకళేబరము పెరిగిపోవునని విడిచితిని.

శ్లో॥ నరోనాఽప్యథవా నారీ లక్ష్మీహృదయమంత్రితే,
జలే చ పీతే తద్వంశే మందభాగ్యో న జాయతే॥ ౧౦౫

తా॥ అందుచేత, మగవాఁడేని లక్ష్మీహృదయ మంత్రపూతమైన జలమును నిత్యము త్రాగుచుండునేని వానివంశమున సౌభాగ్యవంతులే కాని మందభాగ్యులు పుట్టరు. లక్ష్మీహృదయమంత్రపూతమైన పవిత్రజలము త్రాగఁబడునపుడు అందలి పరమాణువులన్నియు ఆసాధకుల శరీరములందు

సుజీర్ణములై శక్తివంతములగుటచే సప్తధాతువులను శారీరక సర్వపరమాణువులను లక్ష్మీకరములుగాఁ జేయుటవలన వానివారి రజస్శుక్రధాతు సంయోగమువలనఁ బుట్టిన సంతానము సౌభాగ్యవంతమగుట వింత కాదు.

శ్లో॥ య ఆశ్వినే మాసి చ శుక్లపక్షే
రమోత్సవే సన్నిహితో భక్త్యా।
పఠేత్తథైకోత్తరవారవృద్ధ్యా
లభేత సౌవర్ణమయీం చ వృష్టిమ్॥ ౧౦౩

తా॥ ఏసాధకుఁడు ఆశ్వీయుజమాస శుక్లపక్షమున రమోత్సవములు (మహాలక్ష్మీపూజలు) దశరాత్ర; (దశాహర్) అను మాటలనుండి పుట్టినది దసరాపదము. భారతదేశమున విరివిగా జరుగుట యెల్లరెఱింగినదే. రమాశబ్దవాచ్య మహాలక్ష్మి. జగత్సృష్ట్యాదిక్రీడలు చేయుచు నానందించునది. కావున రమా; ఆపరాశక్తే; మహాలక్ష్మి ముగురమ్మల మూలమైన మహాలక్ష్మి. ఆమె నుద్దేశించి పూజలు జరుపువారు ఆపరాశక్తిని సరస్వతి, దుర్గ, కాళి యన్నగు వివిధ నామములతోఁ బూజింతురు. ఈసందర్భమున ఈ దుర్గా, మహాలక్ష్మీపూజావిషయము కడు విపులముగా గర్భితరహస్యోద్ఘాటనముతో సాధకులకుఁ దెలియఁదగిన పెక్కువిషయములతో వ్రాయఁబడినది. దేవపూజారహస్యమందుఁ బదునాలుపుటలుగా ముద్రితమైన దాని నంతటిని నిటఁ జేర్చినచో గ్రంథమూర్తి మిగులఁ బెరుగునని వెఱచి ఇందు విడిచి దీనితో ననేక దేవపూజారహస్యములను జదువవలెను నా దేవపూజారహస్య గ్రంథమును జూచి తెలిసికొనఁ గల

రనియు నాశించి వినుచున్నాను. (సారవచనలన్నియు
గుంటూరుజిల్లా, తెనాలి, సాధనగ్రంథమండలి యందు
లభింపఁగలవు.)

ఏకోత్తరవారవృద్ధిగాఁ బఠించుటవలని లాభమే
మనఁగా జడత్వవిశిష్టమైన త్రిగుణతత్త్వప్రాధాన్యముగల యీ
ఋతువునందు ఏకథ కీర్తో మానవచిత్తముల నాక్రమించు
జడత్వము తొలఁగి చిత్తమునందు రజస్తమస్సంపర్క
మణఁగిపోయి సత్త్వగుణవికాసమేయగును. విద్యామయుఁ
డైశ్వర్యమయుఁడు నైన శ్రీదేవి నర్పించు ఫలముగా సాధకు
లాత్మజ్ఞానపురంధరు లగుదురు. ఏకోత్తరవృద్ధిగాఁ బఠింప
ములు లక్ష్మీహృదయపాఠము అర్థజ్ఞానముతో అనఁగా
మంత్రచైతన్యముతో శతాధికముగా సాగును. సాధకు
డంతర్యాగ సమారాధనజనితానంద నిష్ఠాతుఁడై విజయ
వంతుఁడగును. అదిమొదలు విజయభేరి ప్రమోగించుచు ఆర్నె
లలు విధ్యుక్తముగా లక్ష్మీహృదయ పాఠము చేయుచుఁ
బోఁగా "శ్రీపంచమి" యనుపేరఁబరగు చైత్రశుద్ధపంచమి
నాఁటికి బ్రహ్మభూతుఁడై "ఆరునెలలు సహవాసము చేయుదు
రేని మీరు వారగుదురు" అనెడి సామెతను సార్థకము చేసి
"సకలం ఖ్రమస్మ్నితే బ్రహ్మైవ, సన్ బ్రహ్మేవైతి" యనెడి
ఫలమునుబూర్తిగాఁ బొందుదురు. ఇదే సకామముగా నైన
పుడు "లభేత సౌవర్ణమయీం చ వృద్ధిం" బంగారమున్నగు
ఐశ్వర్యానందకరధనసమృద్ధి నొందుదురు. కేవలము ముముక్షు
వులై చేయువారు సువర్ణమయవృద్ధిని అనఁగా బ్రహ్మానంద
రూపధనవృద్ధి నొంది శ్రీదేవివలన మోక్షసామ్రాజ్యాధి
పతు లగుదురు. సుశబ్దము బ్రహ్మమునకును, వర్ణశబ్దము

వర్చస్సునకును జెల్లను. "ఆయుః పృథివ్యాం ద్రవిణం బ్రహ్మ వర్చసం మహ్యం దదాతు" అని శ్రీదేవిని నర్థించినది తప్పక చేకూరును.

శ్లో॥ య ఏకభక్త్యా ఉన్వహా మేకవర్షం
విశుద్ధధీః సప్తతివారజాపీ।
స మందభాగ్యోఽపి రమాకటాక్షా
ద్భవేత్సహస్రాక్ష శతాధికశ్రీః॥ ౧౦౪

తా॥ ఏసాధకుఁడు కేవలము దేవియందే భక్తిగల వాఁడై నిర్మలచిత్తుఁడై యొకసంవత్సరము దినమునకు డెబ్బదిసార్లుగా లక్ష్మీహృదయపారాయణము చేయునో; యతఁడు మందభాగ్యుఁడై యుండినను శ్రీదేవి కడగంటి చూపువలన వేఁగన్నులవాని ఐశ్వర్యముకంటెను నూఱంతల సిరి ననుభవించును.

వి॥ ఈమంత్రమందు అవిచ్ఛిన్నపాఠము, తీవ్రతర పాఠము, అధికసంఖ్యాకపాఠము అనుమూఁడు ఫలములను అతిశయించి చెప్పుచున్నాఁడు. దినమునకు డెబ్బదిసార్లు పాఠము చేయుచుండుటయందుఁ దీవ్రత యుదయించునప్పుడే సర్వ లౌకికకార్యములయందును విముఖత ఏర్పడి ఆగ్రహముతోఁ జేయుటకు నధమము పండ్రెండుగంటలకాలము వెచ్చపడును. విన్యుక్తములుగాఁ బ్రకరణములను వత్సర కాలము శ్రీదేవిసేవకే వినియోగించునప్పుడు సాధకుఁడు రమా కటాక్షపాత్ర మగుననుట వింత కాదు. అతిశయోక్తి కాదు. తాదాత్మ్యముతో జపము చేయు సాధకుఁడు సర్వై శ్వర్యసంపన్నుఁడగు నింద్రుని సిరికంటెను శతాధికైశ్వ

ర్థ్యము నొందుట సహజమే కాని అతిశయోక్తి కాదు. ఇచట సహస్రాక్షరశబ్దమునకు బురుషోత్తముఁడనియే యర్థము చెప్పికొన్నను "లక్ష్మ్యా శ్రీ హరిణేతి లక్ష్మీః" అను వ్యుత్పత్త్యర్థమువలన భగవంతుఁడును దనసంకల్పసిద్ధికై తన కంటె వేఱుకాని తనశక్తియైన లక్ష్మినే లక్షించువాఁడగు టచే ఇమ్మాత్రమందుఁ జెప్పఁబడినట్లు సాధనము చేయు వాఁడు తాను లక్ష్మీస్వరూపుఁడే యగుటచే శతాధికైశ్వర్య వంతుఁడగుటయు నతిశయోక్తి కాదు. ఈవిధముగా శ్రీశం కర రామానుజాద్యాచార్యులు తమచేసిన వివిధ స్తుతు లందు భగవత్కటాక్షప్రసాదమహిమమును అతిశయోక్తులు కాని సూక్తులతో వర్ణించిరి.

శ్లో॥ శ్రీశాంఘ్రిభక్తిం హరిదాసదాస్యం
ప్రసన్నమంత్రార్థదృఢైకనిష్ఠాం।
గురోః స్మృతిం నిర్మలబోధబుద్ధిం
ప్రదేహి మే దేహి పరం పరం శ్రీః॥ ౧౦౫

తా॥ ఇమ్మంత్రమందు శ్రీదేవి నుద్దేశించి మున్ను చేసిన పలువిధములైన యుత్కృష్టవరములతోఁ దనివిదీఱక మఱి మూఁడువిద్యలతో అమ్మ నేమేమో యడిగికొను చున్నాఁడు. తల్లి వాని నిజ తనయులకు సహజమే.

వి॥ శ్రీమాతా! నీపతియైనట్టి విష్ణునిపాదభక్తిని నాకిమ్ము. నేను దరించుటకుఁ బ్రకాశవిమర్శరూపవ్యాపకశక్తులే విష్ణుని రెండుపాదములు, సంతతము వాని యాలోచనము వాని ధ్యానమే నాతరణోపాయము, కావున విష్ణుపాదభక్తి నిచ్చు నట్టి దయాళువైన నిన్నే యాశ్రయించుచున్నాను. అది

నన్ను విడకుండుటకు సంతతము హరిదాసులైనవారికి దాసుఁడనై యుండుటే రెండవ యుపాయము. అది నాకుఁ బెట్టుము. అంతేగాక జపస్తోత్రములందు జాఱని యర్థజ్ఞానము తోఁచుచుండుటే యుపాయము. "తజ్జప స్తదర్థ భావనం, మన్త్రే అర్థమనుస్మరన్" అను నిట్టి శాస్త్రోపదేశము లెన్నో యున్నవి. కావున మంత్రార్థజ్ఞాననిష్ఠ సాధకునకు మహోపకారిణి. కావున గిది నాకుఁ బెట్టుము. ఇది లభించుటకు శ్రీహృదయమంత్రోపదేశము చేసిన శ్రీగురుని సంతత స్మరణమే యుపాయము. అది నాయందు సఫలసేయకుము. వీనిచే నాబుద్ధియందు నిర్మలాత్మజ్ఞానము పొడకొనును. నీకటాక్షవీక్షణముచే నిట్టి లాభము కల్గినపుడు పరమపద మనెడి మోక్షము గహించుట నీవే యీయఁగలవు. ఈ వరము సిద్ధిప్రదానము నీవశమే. కనుక నిన్నింతగా నర్థించు చున్నాను.

శ్లో॥ పృథ్వీపతిత్వం పురుషోత్తమత్వం
విభూతివాసం వివిధార్థసిద్ధిమ్।
సంపూర్ణసిద్ధిం బహువర్షభోగ్యం
ప్రదేహి మే దేహి పరాంబికే త్వమ్॥ ౧౦౬

తా॥ శ్రీదేవీ! నాకు భూపాలకత్వము నిమ్ము. సాధకుఁడు అస్థిర భూపతిత్వమే కోరినప్పుడు రమాదేవి తప్పకీఁ గలదు. కాని అంతర్యాగ సమారాధన చేయుచున్న సాధకుఁడు కేవల భూపతిత్వము నర్థించుట హాస్యాస్పదము. యోగిక సాధనమందు అతిశీఘ్రమ సాధకుఁడు ముందుగాఁ గోరునది పృథ్వీతత్త్వవిశిష్టమైన మూలాధారవిజయమే కోరును.

కనుక నే సాధకులు దానిని బిందాంతరాష్ట్రసంకుల అయోధ్యా నగరముగా రూపించిరి. "యోద్ధుమశక్యా అయోధ్యా" భూతత్త్వవిశిష్ట మూలాధారమునుండి కుండలినీపరాశక్తిని భక్తిభావదార్ఢ్యముతోఁ బ్రాణాయామాది విశిష్టప్రయత్నములతో జాగృతను చేయఁగలుగుటే పృథ్వీపతిత్వము. ఆపైని విశిష్టప్రయత్నము లేకయే సాధకునకుఁ బురుషోత్తమత్వము లభించును.

వి॥ ఎటులనఁగాఁ బరాశక్తి తనస్థానమునువీడి వైకుంఠము, కైలాసము, సత్యలోకము మున్నగు పేర్లతో వెలయు సహస్రారమున కేగి మెఱపుఁదీగవలెఁ జొచ్చును. సాధనమంతంతగా నుత్కృష్టమైనవాఁడే పురుషోత్తముఁడు. విష్ణుఁడే పురుషోత్తముఁడు. సాధనపరమఫలముగా శ్రీతాదాత్మ్యము నొందిన వానికే విష్ణుత్వమబ్బుట వింతకాదు. ఈవిషయమున శ్రీశంకరులును సౌభాగ్యలక్ష్మ్యుపాసనసిద్ధి నొందిన సాధకుని గొప్పతనమును చిత్రముగా వర్ణించిరి.

శ్లో॥ "సముద్భూతస్థూలస్తనభరమురశ్చారుహసితం
కటాక్షే కందర్పాః కతిచన కదంబద్యుతివపుః।
హరస్య త్వద్భ్రాంతిం మనసి జనయంతిస్మ విమలాః
భవత్యా యే భక్తాః పరిణతి రమీషామియముమే ॥

(నా తెనిగింపు)

బలిసిన చన్నుదోయినగుఁ బక్వప నొప్పు
నురంబు, రమ్యమౌ
నెలనగవున్, గనుంగొనల నెందఱు మారులు,
కద్మ్రసారుతోఁ

బాలిచెడి మేనుఁగూడి శిశుబుద్ధికి నీవను భ్రాంతిఁ
గొల్చి ని
ర్మలులగు నీదు భక్తులను రాజులు మార్చిరి యే
సదాశివా!"

తా॥ అమ్మా! లక్ష్మీహృదయపాఠసాధనముచే నగు విభూతులు అనఁగా గొప్పతనము నాయందు నిల్వవలయును. పురుషోత్తమత్వలాభము కంటెను గొప్ప సిద్ధి మఱి యొకటి లేదు. అయినను ఐశ్వర్యమును గోరుచున్నాఁడు. "యస్యామోఘసంకల్పస్స ఈశ్వరః" ఎవ్వని కోరిక వ్యర్థము కాదో వాఁడీశ్వరుఁడు. అట్టివాఁడై యుండుట ఐశ్వర్యము. (విభూతి) మఱియు అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి; ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము అనునవి అష్టవిభూతులు. (సామర్థ్యములు) మోక్షార్థియైన సాధకునకుఁ దుచ్ఛములైన ఈ సిద్ధుల నర్థించుటలయని శంకింపరాదు. ఏలన గృహస్థుఁడు ఎప్పుడు దేనిపనిపడునో యని తనకు నిత్యోపయోగములుగాకున్నను గడ్డపార, బొరిగె, కత్తి మున్నగు వస్తువుల సంగ్రహించుకొనునట్టే భౌతికశరీరములో నున్నవాఁడు గావున సిశక్తులను ఇష్టదేవత నాశ్రయించి సంగ్రహించుకొని యుంచుకొనుట తప్పనిదిగానె తలఁచును. కావుననే చరమపురుషార్థమైన మోక్షమునకోఁదనకై విభూతులను సయితె మర్థించుచున్నాఁడు "వివిధార్థసిద్ధిం" అన్నప్పుడు ఐహికములైన ప్రయోజనములనియే కాదు, తనయుపాస్యదేవతాస్తుతిసంకీర్తనములను రమ్యముగాఁ జేసి దేవతోషణమును జేయఁదగిన రమ్యశబ్దార్థములను సయితము శ్రీదేవి వలనఁ గోరికొనుచున్నాఁడు ఇదియు సమంజసమే. మఱియు

సుచిరభోగ్యమైన సంపూర్ణసిద్ధిని అనఁగా ముక్తిసాధనమగు జ్ఞానసిద్ధిని సయితము పరిపక్వజ్ఞానమును ఇమ్ము తల్లీ! శ్రీమాతా! యని హృదయము కడు దయార్ద్రమగునట్లు ప్రార్థించుచున్నాఁడు.

శ్లో॥ వాగర్థసిద్ధిం బహులోకవశ్యమ్
వయఃస్థిరత్వం లలనాసుభోగం
పౌత్రాదిలబ్ధిం సకలార్థసిద్ధిం
ప్రదేహి మే భార్గవి! జన్మజన్మని॥ ౧౦౭

తా॥ శ్రీవిద్యోపాసనము పురుషులకుఁ చరమజన్మమందె యబ్బునని కాళిదాసశంకరాచార్యాదులు పల్కిరి. ఇట నీ సాధకుఁడు ప్రారబ్ధశేషభోగమున్నట్లు ఇంకం గొన్ని జన్మములు కాఁబోలునని యెంచియు అమ్మా! జన్మజన్మముల యందును నాకివి యిమ్మా యని యర్థించుచున్నాఁడు. నిన్ను స్తుతించుటకు యోగ్యమైన వాక్సంపదను, రమ్యార్థసంపదను నాకొసఁగుము. లోకులనేకులు నాకు వశపడునట్లు చేయుము. మఱియు భూలోకజన్మినైన నాకు భువరాదిసత్యలోకపర్యంతము నునికి సిద్ధించునట్లు చేయుము; అనియుఁ జెప్పవచ్చును. "వయఃస్థిరత్వం" అనఁగా అమరత్వమును సిద్ధింపఁజేయుము. "లలనాసుభోగం" అనఁగా విలాసవతులైన స్త్రీలతోడి భోగము నిమ్ము అనునపుడు జరావ్యాధి నన్నాక్రమింపఁజేయకుండఁజేసి లలనాసంభోగలాభమును గూర్చుమని కాదు. నీయుపాసనమువలనఁగలుగు శక్తి ననుభవింపఁజేయుము; అని చెప్పుట తగును. "పౌత్రాది లబ్ధి" మనుమలు, మునిమనుమలు పుట్టి నాకు జాగరితా

నందముఁ గూర్పఁ జేయుమనియే కాదు. నావంశమందలి శ్రీవిద్యాసంప్రదాయమును నావలనఁబడయు శిష్యప్రశిష్యుల సంఖ్య పెంపొందింపుమని యుకోరికయందలి రహస్యము; ఋషియుగమున, బ్రహ్మవిద్యాగురులైన శిష్యులు పుత్త్రులుగానే వ్యవహరింపఁబడినవారు. నైష్ఠికబ్రహ్మచారియైన కణ్వమహర్షి శకుంతలను దుష్యంతుఁడు తన యింటికిఁ గొనిపోవ వచ్చునని వేచివేచి యెప్పటికిని రామికి సైఁపలేక పుత్త్రికను తోడిచ్చి దుష్యంతు నింటికిఁ బోఁబంపెనని కాళిదాసకృతియందుఁ గానవచ్చును. నైష్ఠిక బ్రహ్మచారియైన యామహర్షికి ఔరసపుత్త్రికలుండుట యసంభవము. కావున నీసందర్భమున శిష్యులనే పుత్త్రికలని పల్కినాఁడు. పైని జెప్పినవన్నియు సిద్ధించుట సకలార్థసిద్ధి యని తెలియవలయును.

శ్లో॥ సువర్ణవృద్ధిం కురు మే గృహే శ్రీః।
కల్యాణవృద్ధిం కురు మే గృహే శ్రీః।
విభూతివృద్ధిం కురు మే గృహే శ్రీః।
సౌభాగ్యవృద్ధిం కురు మే గృహే శ్రీః॥ ౧౦౪

తా॥ శ్రీమాతా! నాయింట బంగారమును పెంపొందింపుము, సువర్ణము రజతరత్నాదులకు నుపలక్షకము. సాధక విషయమున నాలో శ్రేష్ఠమైన జ్ఞానమును బ్రహ్మవర్చస్సును పెంపొందింపుము.

వి॥ నాయింట శుభములను పెంపొందింపుము. సాధక విషయమున అతీవశుభమతియు జ్ఞానమును, కామక్రోధాది రాహిత్యమును దైవీసంపదయు మాత్రమే మంగళములు.

అవి నాలోఁ బెంపొందింపుము. సాధకులభ్యములగు శక్తుల గొప్పతనమే విభూతి దానిని పెంపొందింపుము. వెనుకటి మంత్రమున విభూతివిషయము విశేషించి చెప్పఁబడినది.

నాయింటి మంచి ఐశ్వర్యమును కీర్తి పెంపొందింపుము. సాధకపక్షమున సర్వజ్ఞత్వము, నిత్యతృప్తి, శ్రేష్ఠబోధము, అలుప్తి, సాధనపరాక్రమము, స్వతంత్రత మున్నగునవియే సౌభాగ్యము దానిని పెంపొందింపుము.

ఈలక్ష్మీహృదయస్తోత్రమందు గ్రంథకర్త సాధకుఁడు పరాశక్తిని శ్రీదేవిని అడిగినదే యడుగుటయుఁ జేసిన స్తుతియే చేయుటయుఁ, గానవచ్చును. ఇది పునరుక్తిదోషము కాదు. యథార్థసాధకుఁడు శ్రీదేవీసాన్నిధ్యమును గల్పించుకొని స్తుతించి యాచించునపుడు తృప్తి నొందలేఁడు. సాధకోత్తములైన శ్రీశంకరాచార్యులు చేసిన స్తుతులయందు సహితము ఇట్టి పునరుక్తులు ఎన్నియో కానవచ్చును. కాని భక్త్యావేశముచేతను, భగవన్మహిమచింతనము సదా యగుచుండుటచేతను మైమఱచి తృప్తిలేక యడిగినదే యడుగుచుండును, కోరినదే కోరుచుండును, చెప్పినదే చెప్పుచుండును. ఇది సాధకజనసహజము. నామతమున దోషము కాదు.

ఈహృదయస్తుతియందు "ఆద్యాది లక్ష్మీహృదయం పఠేన్నః" అనెడి మాటతో నారంభమగు తొంబదియాఱవ

శ్లోకము మొదలు నూటనాలుగువఱకు నైన ఫలస్తుతిప్రయోగాదులు గల శ్లోకములు తుద నుండవలసినవి వాని తరువాత మఱి నాలుగు ప్రార్థనపద్యములు చేరియుండుట కానవచ్చును. ఇది లిఖితగ్రంథమందలి లేఖకుల పొరపాటో, ముద్రాపకుల పొరపాటో అయియుండును కనుకఁ దుది నాలుగుశ్లోకములను ఫలశ్రుతిశ్లోకములకు అనఁగా పై శ్లోకములకు మున్నె ప్రయోగాదులు చదువుట సమంజసముగాఁ దోఁచును,

ఇది దేవ్యథర్వణరహస్యమందు
లక్ష్మీహృదయస్తోత్రము
సంపూర్ణము.

వ్యాఖ్యాత
శ్రీకాకుళవాసి
శ్రీ శ్రీయావందనాథుఁడు
అవ్వర్ధ్రసత్యనారాయణ శర్మ.

# సవరణ

| పుట. | పంక్తి. | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 1 | 5 | వినియోారము | వినియోగము |
| 2 | 18 | జాబూనాదా | జాంబూనదా |
| 2 | 19 | భూషోజ్వలాంగిం | భూషోజ్జ్వలాంగిం |
| 5 | 19 | షుభావహేమ్ | సుఖావహేమ్ |
| 6 | 10 | చెల్లును | చెల్లును |
| 6 | 22 | త్వ్యదాజాం | త్వ్యదాజ్ఞాం |
| 10 | 2 | బమునది | బడినది |
| 10 | 8 | బడినది | బడునది |
| 10 | 14 | గలమూర్గ | గలమార్గ |
| 12 | 20 | మాట నేర్పు | మాటల నేర్పు |
| 15 | 15 | సామకస్య | సామరస్య |
| 16 | 21 | పోల్చుబడు | పోల్చబడు |
| 26 | 23 | వ్యాషి | వ్యాప్తి |
| 30 | 22 | గోప | గొప్ప |
| 47 | 21 | నిదాగ్ని | నిద్రాగ్ని |
| 57 | 5 | రాప | రూప |

| పుట | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 60 | 2 | సీవాయు | సీవైయు |
| 68 | 4 | సర్వశ్రేష | సర్వశ్రేష్ఠ |
| 91 | 18 | యాత్పృత | యాత్రయుత |
| 102 | 13 | పూజాభాం | పుంజాభం |
| 106 | 21 | సరాది | స్వర్ణాది |
| 120 | 21 | మాత్రుకా | మాతృకా |
| 165 | 21 | ప్రమాద్య | ప్రమాద్యతే |
| 171 | 5 | త్వఁబున | త్వంబునన్ |
| 193 | 1 | దయానసధినైన | దయానవధినైన |
| 214 | 21 | సునూలించుట | సున్మూలించుట |
| 217 | 21 | సాధకపుత్రులు | సాధకపుత్రులు |
| 223 | 6 | క్ష్యతో | క్ష్యణో |
| 224 | 5 | వైశ్యాధ | వైశ్యాది |
| 224 | 9 | ,, | ,, |
| 230 | 6 | పేవనియమ | సేవనియమ |
| 237 | 13 | జతానినంద | జనితానంద |
| 240 | 1 | హరిదాసులైవారికి | హరిదాసులైన వారికి |